సమావేశము – IV
వాల్యూం – I
నెం. 4

వెల : రూ. 135–00
18 డిసెంబర్, 2024
బుధవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 01

2. ప్రభుత్వ బిల్లులు ... 23

1. 2024, తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల రికార్డు) బిల్లు – ప్రవేశపెట్టుట

2. 2024, తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం

3. స్వల్పకాలిక చర్చ : ... 39

"గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన" పై స్వల్పకాలిక చర్చ

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎన్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె. వినోద్‌కుమార్
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఆర్. రమణయ్య
		శ్రీ సిహెచ్. నాగరాజు
		శ్రీ పి. వెంకటేశం
		శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్
		శ్రీ పి.వి. సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాలుగవ సమావేశం – నాలుగవ రోజు)

బుధవారము, డిసెంబర్ 18, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

మిస్టర్ స్పీకర్:– ప్రశ్నోత్తరాలు. ప్రశ్న నెం.480.

ప్రశ్న నెం.480(21)

విద్యార్థులకు విదేశీ ఉపకార వేతనాలు

సర్వశ్రీ కె.పి. వివేకానంద్, మర్రి రాజశేఖర్ రెడ్డి, అనిల్ జాదవ్, విజయుడు, కల్వకుంట్ల సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు:– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా;

(అ) 2024–25 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణ విద్యార్థులకు మంజూరు చేసిన కొత్త ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల సంఖ్య ఎంత, ఆ వివరాలేమిటి;

(ఆ) ఆ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయడంలో జాప్యానికి గల కారణాలు ఏమిటి;

(ఇ) ఇప్పటికే ఓవర్‌సీస్ పథకంలో ఎంపికై, విదేశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత, వారికి రెండు,మూడు వాయిదాలలో చెల్లించేందుకు పెండింగ్‌లో ఉన్న పరిమాణం ఎంత, అందులో చెల్లించిన పరిమాణం ఎంత;

(ఈ) విదేశీ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా, అయితే సదరు ఇబ్బందులను తొలగించడానికి తీసుకోవలసిన చర్యలేమిటి;

(ఉ) ఈ విద్యా సంవత్సరానికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల ఎంపిక ప్రాసెస్‌ను పూర్తి చేయడ మయిందా? మొత్తాన్ని వారికి విడుదల చేయడమయిందా?

గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీమతి డి. అనసూయ):– (అ) విద్యార్థులు.. 1098

మొత్తం .. రూ.140.74 కోట్లు.

(ఆ) లేదండి.

(ఇ) ఎంపికైన విద్యార్థులు .. 8723

చెల్లించిన మొత్తం .. రూ.1396.25 కోట్లు.

(ఈ) అట్టి కేసులు ఏమీ లేవు.

(ఉ) ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ కె.పి.వివేకానంద్:– ధన్యవాదాలు అధ్యక్షా. మంత్రిగారు తమ సమాధానంలో .. సరే అది మిస్టేక్ అయి ఉంటుంది. అది 198 కాదు, 1098. అంటే the number of new overseas scholarships sanctioned to SC,ST,BC, Minority and Brahmin students in the year 2024-25 is 1,098 అని ఆన్సర్‌లో ఉంది. కాని మంత్రిగారు 198 అని చెప్పారు. మరి అది 198 నా, లేక 1098 నా చెప్పాలి.

శ్రీమతి డి. అనసూయ:– 1098 అధ్యక్షా.

శ్రీ కె.పి. వివేకానంద్:- థాంక్యూ. అధ్యక్షా, వారి సమాధానంలో ఎలాంటి పెండింగులు లేవు అన్నారు. The reasons for delay in sanction of those scholarships అంటే కూడా No అని చెప్పారు. వారి సమాధానంలోనే the amount due is Rs.104 crores అని చెప్పారు. Reasons for the delay అనేదానికిమాత్రం సమాధానం చెప్పలేదు అధ్యక్షా. మూడవది అధ్యక్షా, the number of students who got already selected in Overseas Scholarship Scheme and are studying abroad; the quantum of amount pending for payment to them for second and third instalments; the quantum of amount paid therein; అంటే మొత్తం నాకు తెలిసి ఇప్పటివరకు అయిన స్టూడెంట్స్ 8722 మంది ఇప్పటివరకు అయిన సంఖ్య. 2024-25వ సంవత్సరానికి అడిగినాము. అదే విధంగా whether it is fact అంటే No such cases అని చెబుతున్నారు అధ్యక్షా. అది వాస్తవం కాదు. ఈ సభ ద్వారా నేను వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే విదేశాల్లో విద్యార్థులు తమ second instalment, third instalment రాక ఇబ్బందిపడతా ఉన్నారు. చాలా అంటే చాలా. మాకు కూడా డైరెక్టుగా, మీ నియోజకవర్గాలకు సంబంధించిన వ్యక్తులకు కూడా ఈ ఇబ్బంది ఉందనుకుంటున్నాను. ఎందుకంటే second and third instalment ఎప్పుడొస్తుందని అడుగుతున్నారు. వారి సమాధానంలోనే the amount due is Rs.104 కోట్లు అని చెబుతున్నారు, మరోపక్కన ఏం లేదని చెబుతున్నారు. ఇందులో క్లారిటీ లేదు అధ్యక్షా. నేను స్పష్టంగా అడగదలచుకున్నాను. ఈ second and third instalments ఎప్పటివరకు ఇస్తారో క్లారిటీగా, స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే పేద ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటిలతో పాటు అగ్ర వర్ణాలకు చెందిన అందరు పేద విద్యార్థులకు చెందిన సమస్య ఇది. వాళ్లు అక్కడ ఇరుక్కుపోయి, second and third instalments రాక ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం.

రెండవ అంశం.. 2024-25లో మీ కొచ్చిన దరఖాస్తుల గురించి చెప్పడం లేదు. నాకు తెలిసి ఎంతోమంది పేద విద్యార్థులు దీని కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు పెట్టుకున్నారు. పేపర్ మీద ఎంక్వైరీ జరిగింది కాని, ప్రభుత్వం నుండి ఎలాంటి సంకేతం లేదు కాబట్టి, ఈ సంవత్సరానికి ఎలాంటి శాంక్షన్స్ ఇవ్వలేదని క్లియర్‌కట్‌గా పేపర్లో వచ్చిన సంగతి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అసలు ఈ స్కీంని ఉంచుతారా, ఎత్తేస్తారా స్పష్టంగా సమాధానం చెప్పాలని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే భవిష్యత్ తరాల మీద పెట్టుబడి అంటే విద్యార్థుల మీద చేసే ఖర్చు అని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కాని ఈ చర్య వలన వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా, అంధకారంగా కనబడుతున్నదని తెలియజేసుకుంటున్నాను. మన బడ్జెట్ మూడు లక్షల కోట్లు. ఒక వంద కోట్లు రూపాయలు పేద విద్యార్థుల మీద వెచ్చించడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతుందో చెప్పాలని అడుగుతున్నాను.

ఈ నిర్లక్ష్య వైఖరికి కారణం ఏమిటో చెప్పాల్సిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను. నేను ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ గురించే అడుగుతున్నాను. మీరిచ్చిన మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా పేద విద్యార్థులందరికి ఈ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ని రూ. 20 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటివరకు దాని ఊసే లేదు. ఐదు లక్షల మాటేమో గాని, కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు ఉన్న స్కీంకే పైసలు రావడం లేదు. దానికి సమాధానం చెప్పాలి.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా. అసలు ఎత్తివేతే లేనప్పుడు ఈ కొశ్చెన్లన్నీ ఎందుకు ఉత్పన్నమవుతాయి. మీ గవర్నమెంటులో మీరు పెండింగ్ పెట్టినవి మేము క్లియర్ చేశాము. రూ.244 కోట్లలో, మీరు పెండింగ్ పెడితే, మేము వచ్చిన తరువాత రూ. 140 కోట్లు క్లియర్ చెయడం జరిగింది. ఎత్తివేత అనేది ఉంటే, క్లియర్ ఎట్లా చేస్తాం అధ్యక్షా? ఉంచుతారా, ఉంచరా అంటే ఆల్ డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించిన విషయం కాబట్టి కొన్ని నిబంధనలు పెట్టి,

ప్రాసెస్ చేస్తున్నారు. క్లియర్ చేయడానికి మాకు మార్చి వరకు ఛాన్స్ ఉంది. ఎత్తివేసే కొశ్చనే లేదు. రూ.140 కోట్లు క్లియర్ చేశాము. ఇంకా రూ.149 కోట్లు పెండింగ్ ఉంది. మీరు పెండింగ్ పెట్టిన రూ.244 కోట్లలో మేము రూ.140 కోట్లు క్లియర్ చేశాము. ఈ సంవత్సరంలో అకడమిక్ ఇయర్ మార్చి వరకు మేము క్లియర్ చేసుకోవడానికి మాకు అవకాశం ఉంది. అవి కూడా మేం క్లియర్ చేస్తాం.

శ్రీ కె.పి. వివేకానంద్:– పేద విద్యార్థుల గురించి స్పష్టం చేయవలసిన అవసరం ఉంది అధ్యక్షా. ఎందుకంటే వాళ్లు విదేశాల్లో ఇరుక్కుపోయారో కాబట్టి, వాళ్ల సమస్యకి పరిష్కారం రావాలని అడుగుతున్నాను. అధ్యక్షా వారుచెప్పినట్లుగా డిసెంబర్ 2023 వరకు 7,801 మంది విద్యార్థులకు గాను రూ.1131 కోట్లు గత ప్రభుత్వం చెల్లించింది. వారు చెప్పినట్లుగా పెండింగ్ పెట్టింది కాదు. ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ చెలించడం జరిగింది. Second and third instalments మాత్రమే పెండింగ్ పెట్టడం జరిగింది. దయచేసి మంత్రిగారు సరిదిద్దుకోవాలని కోరుతూ ఉన్నాను. ఈ సంవత్సరం అప్లికేషన్లు క్లియర్ కాలేదు, second and third instalments పెండింగ్‌లో ఉన్నాయి. దీని గురించి స్పష్టత ఇవ్వాలని కోరుతూ, ఈ ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌తో పాటు ఫీజు రీయింబర్స్‌మెంటు కూడా పెండింగ్ ఉంది. డబ్బులు చెల్లించాలంటే.....,

10.10 ఉ. **మిస్టర్ స్పీకర్:–** ప్రశ్న అడగండి. ఎక్కడా కూడా డీవీయేషన్ కాకండి. ఇది ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం కాదు.

శ్రీ కె.పి. వివేకానంద్:– ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ గురించే మాట్లాడుతున్నాను. అధ్యక్షా ఈరోజు ఏ బకాయిలు చెల్లించాలన్నా, ఏ బిల్లులు చెల్లించాలన్నా [1] ***

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఎల్.ఏ. మినిస్టర్ గారూ..

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ మరియు వాణిజ్యం మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు):– అధ్యక్షా, గౌరవ సభ్యులు వివేకానంద గారు సీనియర్ శాసన సభ్యులు. ఎవరి పైనైనా అలిగేషన్ చేసే ముందు, ప్రభుత్వం పై నిందలు మోపే ముందు వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు.., ఇప్పుడు వారు వేసుకున్న డ్రెస్ చూశాము అధ్యక్షా. సంతోషం. నిన్న.....,

మిస్టర్ స్పీకర్:– కౌశిక్ రెడ్డిగారూ కూర్చోండి. ప్రతి దానికి జోప్‌లో ఎందుకు లేస్తావు? కూర్చోండి.

SRI D. SRIDHAR BABU:- Sir, we take it very seriously. As per Rules and Procedures .. ఏదో మా కౌశిక్ రెడ్డిగారు మాట్లాడితేనో, లేక ఇతర యువ శాసన సభ్యులు మొదటిసారి మాట్లాడితేనే అనుకోవచ్చు. వివేకానంద గారు సీనియర్ శాసన సభ్యులు అధ్యక్షా. రూల్స్, ప్రొసీజర్స్‌కి సంబంధించిన అన్ని విషయాల్లో వారికి అవగాహన ఉంది. రూల్స్ ప్రకారం కూడా వారు చదువుకొని ఉంటారు. Speaker Sir, As per Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, Rule 320 reads as follows:

"No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned."

సార్, ఇష్టారాజ్యంగా, అడ్డగోలుగా నోటికి వచ్చినట్లు, ఫ్లోర్‌ని ఉపయోగించుకొని ఈ విధంగా ప్రభుత్వంపై defamatory remarks చేయడం కరెక్ట్ కాదు అధ్యక్షా. మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాము. He has to come forward to withdraw his statement. సార్ మిమ్మల్ని కోరేదొక్కటే అధ్యక్షా. ఏ ఆధారం లేకుండా ఎవరిపైన అయినా మాట్లాడాలంటే without notice ఇచ్చే కార్యక్రమం జరగకూడదు. ఈ రూల్స్ మేము కాదు ఫ్రేమ్ చేసింది. ఈ రూల్స్ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వారే ఇక్కడ కూర్చొని ఫ్రేమ్ చేసారు. ఏ విధంగానైతే వారు డ్రస్ వేసుకొని వస్తున్నారో....., ఇక్కడ కూర్చున్నప్పుడు ఒక వేషాలు,అక్కడ కూర్చున్నప్పుడు అక్కడి వేషాలు. ఏంది అధ్యక్షా ఇది? నిన్న అయ్యప్ప స్వామి డ్రస్సులు వేసుకొని వచ్చారు. చాలా గౌరవంగా భక్తి హృదయంతో ఉంటారు

1*** Expunged as ordered by the Chair.

అనుకున్నాము. మళ్లీ మధ్యాహ్నం చూస్తే అదే లొల్లి, అదే గడబడ్ చేస్తున్నారు. ఈరోజు ఆటో సోదరులకు సంబంధించిన డ్రస్ వేసుకొని వచ్చారు. చాలా సంతోషం. వారి సమస్యలను గుర్తించారని అనుకుంటున్నాము. వారు ఇక్కడ కూర్చున్నప్పుడు ఏం చేశారు అధ్యక్షా? ఆటో రిక్షాలకు సంబంధించిన ట్యాక్సులు పెంచారు. వారికి కొత్త పర్మిషన్లు ఇవ్వలేదు. కొత్త ఆటోలు ఇవ్వలేదు. ఈరోజు ఇక్కడ కూర్చున్నప్పుడు ఒకటి, అక్కడికి పోయినప్పుడు...., ఆటో వారిని కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి మీ ద్వారా కోరుతున్నాను. We have every right to work. I am not telling and I am not disputing Sir. They have every right to work Sir. స్టాండ్ అనేది ఇక్కడున్నప్పుడు, అక్కడున్నప్పుడు ఒకే రీతిగా ఉంటే ప్రజలు కూడా విశ్వసిస్తారు. ఇక్కడ ఉన్నప్పుడు ఒక రీతిలో ఉండి, అక్కడున్నప్పుడు ఒక రీతిలో ఉండే విధంగా ప్రయత్నం చేయకుండా, ఈ రోజు మీరు మీకే ఆటోలకు సంబంధించిన అంశం విషయంలో మేము ఆటో డ్రైవర్లకు సంబంధించి గానీ, రేపు రాబోయే కాలంలో ఆటోకి సంబంధించి...,

(అంతరాయం)

మీరు పది సంవత్సరాలలో చేయలేదు. మమ్మల్ని పది నెలల్లో చేయమంటే ఎలా కుదురుతుంది. ఈరోజు మీరు ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి, చేయండి, చేయండి అంటే ఎక్కడ నుండి చేస్తారు? మేము గాడీలో పెట్టే ప్రయత్నం చేస్తాము. ఖచ్చితంగా చేస్తాము. ఖచ్చితంగా ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానం, సమయం తీసుకొని ఇచ్చిన 6 గ్యారంటీలుగానీ, మేన్యుఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని ప్రజలకు అందచేస్తాము, అమలు చేస్తాము. Before that, he has to withdraw his remarks Sir.

మిస్టర్ స్పీకర్:- కె.పి. వివేకానంద్ గారూ..., నిన్ననే సీనియర్‌శాసనసభ్యులు శ్రీ హరీష్‌రావు గారు వచ్చి రూల్-320 ప్రకారం ఒక అప్లికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. వారు చెప్పిన ప్రకారం మేము దానిలో నుండి వాటిని తొలగిస్తున్నాము. మీరు కూడా ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. ఇది రూల్-320కి విరుద్ధంగా ఉన్నది. తప్పకుండా వాటిని తొలగించే ఏర్పాటు చేస్తాము.

శ్రీ కె.పి. వివేకానంద్:- ఇది పేదవిద్యార్థులకు సంబంధించిన అంశం అధ్యక్షా. Yes, I am on my word, I am alleging, నేను ఆరోపిస్తున్నాను. [2]*** ఎస్.. నేను బరాబర్‌గా చెబుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఈరోజు ఇప్పటికీ కూడా గౌరవ సభ్యుడు ఆవిధంగా మాట్లాడడం సరికాదు. ఇప్పుడు వాటి గురించి చర్చ పెట్టమనండి అధ్యక్షా. 10 సంవత్సరాల కాలం పాటు ఎవరు ఏ విధంగా కమీషన్లు తీసుకున్నారు, ఏ సందర్భంలో తీసుకున్నారు, ఎక్కడ ఏ విధంగా తీసుకున్నారు, ఏ విధంగా నడిచింది ఖచ్చితంగా చర్చ చేద్దాము. తీసుకోకుంటే తీసుకోలేదు. ఈరోజు ఉట్టిగనే బట్ట కాల్చి నెత్తి మీద వేద్దామనే కార్యక్రమం చేస్తున్నారు, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పుడు వారు అడుగుతున్నది ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ గురించి. వారి దగ్గర సమాచారం లేదు. ఈ విధంగా మాట్లాడి సభ దృష్టిని మళ్లించే ప్రయత్నం ....., ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్‌కి సంబంధించి మా సహచర మంత్రివర్గ సోదరి చెప్పింది. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌కి సంబంధించి ఎక్కడా ఆపలేదు.

10.20 ఉ. ప్రాసెస్‌లో ఉంది అని చెప్పడం జరిగింది. ప్రాసెస్‌లో ఉందని అంటే, జరుగుతాయి. ఎక్కడా కూడా ఏ స్కాలర్‌షిప్‌లు ఆపలేదని చెబుతుంటే, దానిని ముందుకు తీసుకెళ్ళి, సమాచారం పూర్తి స్థాయిలో లేకుండా ఇష్టారాజ్యంగా defamatory statements ప్రభుత్వంపై చేయడం సరికాదు. Sir, you have to take it very seriously. Have a discussion on it. We are here, we will place everything before the House. Definitely..... ఏదో ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? ఏంటి అధ్యక్షా? మీరొక ప్రక్క చెబుతునే ఉన్నారు. సభాపతి గారు చెప్పే మాటలపైన కూడా గౌరవం లేదు, ఆ ఛైర్‌పైన గౌరవం లేదు. మీరు చెప్పిన అంశాలను

[2]*** Expunged as ordered by the Chair.

కూడా తొలగిస్తామని చెప్పిన కూడా, తొలగించకూడదు ఉండాలని అంటే మాకు కూడా అవకాశం ఇవ్వండి, మా సభ్యులు కూడా మాట్లాడుతారు. ఏ విధంగా అయ్యింది, ఏ విధంగా చేయాలో మాట్లాడుతారు. ఏంటి అధ్యక్షా? I request the Hon'ble Member to withdraw his remarks because we have to stand... వారు కూడా చదువుకున్న వారు, ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

నేను కౌశిక్ రెడ్డిగారిని కూడా కోరుతున్నాను. వివేకానంద్ గారు ఫస్ట్ టైం మెంబర్ కాదు, వారు సీనియర్ సభ్యులు. కౌశిక్ గారు మాట్లాడారు అంటే అర్థం చేసుకోవచ్చు. కానీ, వివేకానంద్ గారిని కోరుతున్నాను. Please withdraw. He has to withdraw his remarks that he has made. Time and gain..... Please take an action.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- (మైక్ లేకుండా) సార్, స్పీకర్ సార్, రెండవసారి నా పేరు తీసుకున్నారు. మైక్ ఇవ్వండి సార్.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- వివేకానంద్ గారు మాట్లాడిన అనుచిత వాఖ్యాలను రికార్డుల నుండి తొలగిస్తున్నాను. మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ప్లీజ్ మీరు మాట్లాడండి.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు వివేకానంద్ గారికి మైక్ ఇవ్వాలని స్పీకర్ గారిని కోరుతూ వారివారి స్థానాల్లో లేచి నిలబడ్డారు.)

దయచేసి మీరు వకాలత్ పలకకండి. మాట్లాడం అయిపోయింది. మర్రి రాజశేఖర్ రెడ్డి గారూ, మీరు మాట్లాడండి. రాజశేఖర్ రెడ్డి గారు మీ సభ్యుడు కాదా?

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు వివేకానంద్ గారి సమాధానం పూర్తి కాలేదని అంటూ, మైక్ ఇవ్వాలని స్పీకర్ గారిని కోరుతూ వారివారి స్థానాల్లోనే నిలబడ్డారు.)

క్వశ్చన్ అయిపోయింది ఆన్సర్ కూడా ఇవ్వడం జరిగింది. ప్లీజ్ ప్లీజ్ కేటీఆర్ గారూ, మీరు ఎందుకు సభా సమయాన్ని వృధా చేస్తున్నారు కేటీఆర్ గారూ? దయచేసి చేయకండి. ఒక మాజీ ఎల్.ఏ మినిస్టర్, ఒక సీనియర్ శాసన సభ్యులు ఈ విధంగా చేయడం మీకు భావ్యం అనిపిస్తోందా? దయచేసి కూర్చోండి. ప్లీజ్ ప్లీజ్ అయిపోయింది. మీరు వకాలత్ చేయాల్సిన అవసరం లేదు. అయిపోయింది. మర్రి రాజశేఖర్ రెడ్డి గారూ, లేవండి. ఇచ్చేది లేదండి. క్వశ్చన్‌కు ఆన్సర్ అయిపోయింది. లేదండి లేదు. ప్లీజ్ కూర్చోండి. ప్లీజ్ లేదు, లేదు. మీరు ఈ విధంగా అడిగితే ఇచ్చే ప్రసక్తే లేదు. దయచేసి సమయమంతా వృధా చేస్తున్నారు. సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. అనుచిత వ్యాఖ్యలు మీ సభ్యులు చేస్తున్నారు. సీనియర్ శాసన సభ్యులైన మీరు కూడా చేస్తున్నారు. మీరు కొత్త శాసన సభ్యులకు ఇదే నేర్పిస్తున్నారా? మర్రి రాజశేఖర్ రెడ్డి గారూ మాట్లాడండి.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు వివేకానంద్ గారి సమాధానం పూర్తి కాలేదని అంటూ, మైక్ ఇవ్వాలని స్పీకర్ గారిని కోరుతూ వారివారి స్థానాల్లోనే నిలబడ్డారు.)

కౌశిక్ రెడ్డి గారూ, మీరు మాట్లాడితే మిమ్మల్ని సస్పెండ్ చేస్తాను. సభ నుండే సస్పెండ్ చేసి పడేస్తా.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- (మైక్ లేకుండా) చేయండి సార్, చేయండి సార్.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. ప్లీజ్ కూర్చో. నువ్వు కూర్చో, నువ్వు కూర్చో. కూర్చో నువ్వు కూర్చో.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

కె.పి. వివేకానంద్ గారూ, మాట్లాడండి.

శ్రీ కె.పి. వివేకానంద్:- అధ్యక్షా, విదేశాలకు వెళ్ళి విద్యార్థులు ఇరుక్కుపోయారు. అక్కడ వారు ఇబ్బందులు పడుతున్నారు. అది బర్నింగ్ ప్రాబ్లమ్.

ఎందుకంటే, ఇక్కడైతే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిన్ననే అక్బరుద్దీన్ ఓవైసీ గారు చాలా స్పష్టంగా చెప్పారు. [3] *** వారు సీనియర్ శాసన సభ్యులే కదా అధ్యక్షా. ప్రభుత్వం వీటిని దృష్టిలో తీసుకొని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తే, పేద పిల్లలకు బాగుంటుంది. అది మా ఉద్దేశం తప్ప, రాజకీయాలు చేయాలనే అవసరం కాదు. నేను స్పష్టంగా కోరేదేమంటే, 2024-25కి సంబంధించిన దరఖాస్తులన్నీ ఇప్పటికీ కూడా కొత్తవి ఇవ్వలేదని మా దృష్టికి వచ్చింది. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత మందిని సెలెక్ట్ చేశారు? ఈ సంవత్సరం మొదటి విడతలో ఏమైనా ఇచ్చారా? దీనిపై స్పష్టత ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. వారు పది సంవత్సరాలదంతా కలిపి చెప్పడం కాదు ఈ సంవత్సరందే చెప్పాలని కోరుతున్నాను.

అదేవిధంగా నిన్న చెప్పిన ఫీజు రీయింబర్స్‌మెంట్ జరగకపోవడంతో ఉద్యోగాలు వచ్చి సర్టిఫికేట్స్ లేక.., కాలేజ్ నుండి సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నారు. వ్యవసాయదారుల కంటే ఎక్కువ మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకుంటున్నారు. కాబట్టి మీరు దయచేసి విద్యార్థుల పట్ల సానుకూలంతో పేద, మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క ప్రాణాలను హరించకుండా వారికి తక్షణం బిల్లు ఇవ్వాలి. మేము ఏవైతే ఆరోపిస్తున్నామో దాన్ని సరిదిద్దుకోవాలి. సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తే అందరికీ బాగుంటుంది తప్ప ఇవి రాజకీయ ఆరోపణలు కాదు అధ్యక్షా. With all proof, నేను నామాట మీద నిలబడుతున్నాను, [4] ***

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, వీళ్ళు మాట్లాడితే, ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక మాట్లాడుతున్న మాటలు తప్ప, వినేక్ గారు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలి. ఈ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో రాష్ట్రాన్ని గాడిన పెడుతోంది. గతంలో వీళ్లు ఈ రాష్ట్రాన్ని ధ్వంసం చేశారు, విధ్వంసం చేశారు. కమీషన్ కాకతీయ, కమీషన్ కాళేశ్వరం, కమీషన్ బర్లు, కమీషన్ గొర్లు, కమీషన్ చేపలు, టెలిఫోన్ ట్యాపింగ్‌లు, ఈ-కార్ రేసింగ్‌లలో.. ప్రతి దానిలో కమీషన్లకు అలవాటు పడ్డ పాత ప్రభుత్వం.. పచ్చ కామెర్లున్న వ్యక్తికి దేశమంతా పచ్చగా కనిపించినట్లు, వారు చేసినట్లుగా మేము చేస్తామనే ఆరోపణలు చేసున్నారు. ఇది శుద్ధ తప్పు. వారి యొక్క ఆలోచన విధానాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వారి మాటలను వెనక్కి తీసుకోవాలని మీరు చెప్పినప్పటికీ, ఈ మాటలు రికార్డుల నుండి తొలగిస్తామని మీరు చెప్పినప్పటికీ, పదే పదే వారు మాట్లాడిన మాటలు ఏవైతే ఉన్నాయో.., దళిత బంధు వారు తీసుకున్న కార్యక్రమాలు ఒకటి కాదు రెండు కాదు. పది సంవత్సరాలల్లో కమీషన్ల పేరిట వేల కోట్ల రూపాయలకు పడగెత్తిన వాళ్ళే ఈనాడు మా మీద మాట్లాడుతున్నారు. ప్రజలు వారిని తిరస్కరించి ప్రతిపక్ష పాత్రకు పరిమితం చేసినా, లోకసభ ఎన్నికలలో జీరోకు పరిమితం చేసినా, ఈనాడు డిపాజిట్స్ కోల్పోయినా, మనసు మార్చుకొని మాట్లాడక పోవడమనేది కరెక్ట్ కాదు. ఆ మాటలను తొలగించాలి. ఈ రోజు ఛైర్‌ను కూడా బెదిరించే విధంగా మాట్లాడుతున్నారు. మీరు మాట్లాడితే మీతో సమానంగా వారు మీపై మాట్లాడిన మాటలు సరైనవి కాదు. మీరు చక్కగా రూలింగ్ ఇచ్చి.. మేము కొత్తగా సభలోకి వచ్చాము. మాకు ఆదర్శంగా ఉండాల్సిన వీళ్లు, ఏమన్నా అంటే మేము 20 years of Industry అంటారు. 21 సంవత్సరాల నుండి సభలో ఉన్నామని చెప్పుకుని సూచన చేసే వీళ్ళు ఈ విధంగా మాట్లాడుతుంటే, ఖండించకుండా ఉండడం ఎంతవరకు సబబు? ఈ రోజు వారి విధానాన్ని ప్రజలు తిరస్కరిస్తున్నారు. హౌస్‌లో కూడా ప్రతి ఒక్కరూ ఖండిస్తున్న సందర్భం. వారి మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాను. లేదంటే, రికార్డు సరిచేసి ఆ మాటలను తొలగించాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి:- థాంక్యూ స్పీకర్ గారు. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ మంజూరులో చాలా ఆలస్యం జరుగుతోంది. ఇందులో ఈ సంవత్సరంలో కేవలం రూ.30

3*** Expunged as ordered by the Chair.
4*** Expunged as ordered by the Chair.

కోట్లు మాత్రమే విడుదల చేశారు. రూ.80 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఎందుకంటే రెండో విడత, మూడో విడత ఎంత త్వరగా విడుదల చేయగలిగితే విద్యార్థులకు అంత ఉపయోగకరంగా ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం ఈ అమౌంట్ ఇస్తుందని ఒక నమ్మకంతో వారు విదేశాలకు వెళ్ళడం, అక్కడ ఉద్యోగాలు దొరకక చదువును మధ్యలో ఆపేసి తిరిగి రావల్సిన పరిస్థితి నెలకొన్నది. మా దగ్గర మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో బ్రాహ్మణులు ఎక్కువగా ఉంటారు. వీరు ఈ స్కాలర్‌షిప్‌కు బ్రాహ్మణ పరిషత్ ద్వారా దరఖాస్తులు పెట్టుకున్నారు. దీని నుండి కూడా ఎటువంటి సహాయ సహకారాలు అందకపోవడం మూలంగా వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. దయచేసి మీ ద్వారా మంత్రికి నేను విన్నవించుకునేది ఏమిటంటే, రెండో విడత, మూడో విడత స్కాలర్‌షిప్ ఇస్తామని ప్రామిస్ చేయడం జరిగిందో, వాటిని త్వరగా విడుదల చేస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని నా యొక్క మనవి.

శ్రీ అనిల్ జాదవ్:- థ్యాంక్యూ అధ్యక్షా. ఏదైతే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మీద జరుగుతున్న చర్చ మీద.., ఈ స్కీమ్ చాలా బాగుండేది. విదేశాలలో చదువుతున్న పిల్లలు ప్రతి రోజు మాకు ఫోన్లు చేస్తున్నారు. రెండో విడత, మూడో విడత ఉన్న బకాయిలు చెల్లించక పోవడం వల్ల వారు విదేశాలలో నానా తంటాలు పడుతున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో గాని, నా నియోజకవర్గంలో గాని అన్ని కులాల వారు ఉన్నా ముఖ్యంగా గిరిజన విద్యార్థులు మాత్రం చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే వాళ్ళ తల్లిదండ్రులు మార్కెట్లలో ఎక్కడ రెండు రూపాయల వడ్డీతో డబ్బు దొరికితే వారికి పంపివ్వాలని వారు పడుతున్న గోసలు చూడలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే గిరిజన పిల్లలు వారు చదువుకోవాలని అప్పుడు పెట్టిన స్కీమ్ ఇది. అంత మంచి స్కీమ్‌ను కంటిన్యూ చేయలేకపోతున్నారు. వారికి రాష్ట్రంలో అయితే ఎక్కడో ఒక చోట డబ్బులు సర్దుబాటవుతాయి. కానీ విదేశాలలో ఎక్కడి నుండి తీసుకొస్తారు.

10.30 ఉ. ఇక్కడ రాష్ట్రంలో గానీ మన ప్రాంతంలో ఎక్కడ అయినా డబ్బులు దొరుకుతాయి కానీ విదేశాల్లో ఎక్కడ నుండి తెస్తారు అధ్యక్షా. డబ్బుల కోసం రాత్రి పగలు ఫోన్‌లు చేస్తున్నారు. ప్రభుత్వంతో మీరన్న మాట్లాడండి అని అంటున్నారు. ఖచ్చితంగా మాకు డబ్బులు అందించాలని అంటున్నారు. ఎందుకంటే వాళ్ళు చదివినా కానీ సర్టిఫికెట్ రావడం లేదు. ముఖ్యంగా వాళ్ళు చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి మేము విన్నవించుకుంటున్నాం. చదువుకుంటున్న గిరిజన పిల్లలకు స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. ఇంకా ముందు ముందు కూడా గిరిజన శాఖ ద్వారా ఎంత మందిని మనం స్కాలర్‌షిప్ ఇచ్చి చదువుకు పంపిస్తున్నామనేది క్లియర్‌గా చెప్పాలని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా స్కాలర్‌షిప్ వస్తే వేరే విధంగా రాష్ట్రంలో కూడా చాలా మంది డిగ్రి మరియు ఇంటర్మీడియేట్ పిల్లలకు స్కాలర్‌షిప్‌లు రావడం లేదు. చదువు పూర్తైనా కానీ వాళ్ళకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. దీనికి మీరు ప్రత్యేకంగా చొరవ తీసుకొని పరిష్కారం చూపించాలని కోరుతున్నాను.

(JANAB AHMED BIN ABDULLAH BALALA) جناب احمد بن عبداللہ بلعلہ: شکریہ اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ معلوم کرنا چاہتا ہوں کہ آپ نے اسکالرشپس کے تحت 8,723 طلبہ کا ذکر کیا، اس میں 1,396 کروڑ روپے دینے کی بات کی گئی ہے۔ ان 8,723 طلبہ میں ایس سی، ایس ٹی، بی سی اور اقلیتی طلبہ کتنے ہیں، اگر یہ تفصیلات فراہم کی جائیں گی تو مہربانی ہوگی۔ آپ نے جو اکاؤنٹ دیا ہے، ان 8,723 طلبہ پر آپ 1,395 کروڑ روپے خرچ کرنے کی بات کر رہے ہیں، جبکہ 8,723 طلبہ کا total amount 1,744 کروڑ روپے ہو رہا ہے۔ اگر آپ 1,396 کروڑ روپے دے رہے ہیں تو balance 348 بچے گا، لیکن آپ 104 balance بتا رہے ہیں۔ تو آپ کے جواب میں یہ wrong information ہے۔ آپ اس کو check کیجئے کہ total amount کتنا تھا۔ جب آپ reimbursement بتا رہے ہیں تو per student کے لحاظ سے 8,723 طلبہ کے 1,744 کروڑ روپے ہوتے ہیں۔ اس میں سے اگر آپ 1,396 کروڑ روپے reimburse کئے ہیں تو balance is 348، لیکن آپ یہاں Statement میں 104 بتا رہے ہیں۔ آپ اس کے بارے میں تھوڑا clarification دیجئے۔ اس میں کون کون سے طلبہ کتنے ہیں، یہ تفصیلات بھی اگر آپ فراہم کریں گے تو مہربانی ہوگی۔

శ్రీమతి డి.అనసూయ :- అధ్యక్షా, 2024-25వ సంవత్సరానికి సంబంధించి ఎంత స్కాలర్‌షిప్‌లు పే చేశారని

అన్నప్పుడు, బకాయిల్లో 140కోట్ల 74 లక్షల రూపాయలు చెల్లించామని చెప్పడం జరిగింది. ఆ 140 కోట్ల రూపాయల్లో మొదటి మరియు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ వాళ్ళు కలిపి అన్నారు. అదే విధంగా ఇప్పుడు మాకు 3,488 దరఖాస్తులు వచ్చాయి. అందులో మనం 1310 మంది విద్యార్థులను సెలెక్ట్ చేయవలసిన అవసరముంది. అది తొందరలోనే చేయడం జరుగుతుంది. ఎందుకంటే వివిధ శాఖల నుంచి కూడా తీసుకొస్తున్నాము. కొంతమంది సర్టిఫికేట్స్, డాక్యుమెంట్స్ వెరిఫై చేస్తున్నందు వల్ల కొంత ఆలస్యం అయింది. కానీ తప్పకుండా ఈ స్కీమ్ మరింత స్ట్రాంగ్‌గా చేయడం జరుగుతుంది. అదే విధంగా స్కాలర్‌షిప్ చెల్లించలేక ఇతరత్రా ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మీ ప్రభుత్వంలో లావణ్య అనే దళిత ఇంజనీరింగ్ స్టూడెంట్ ఆత్మహత్య చేసుకున్నది. ఉన్నత చదువులు చదువుకోవడానికి డబ్బులు లేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తల్లిదండ్రులకు వీడియో కూడా పెట్టింది. మరి ఈ రోజు వారు గొప్పగా మాట్లాడితే ఎట్లా? పది సంవత్సరాల్లో మీరు చేసిన బకాయిలు, మీరు పెట్టిన రకరకాల సమస్యలు కొనసాగుతున్నాయి. అటువంటి సమస్యలు రాకుండా చేయడం కోసం మేము ప్రయత్నం చేస్తున్నాము.

అదే విధంగా, ఇంతకు ముందు అన్నట్లుగా 244కోట్ల రూపాయలు వాళ్ళే పెండింగ్ ఇచ్చి పోయారు. వివేకనంద గారు, రాజశేఖర్ గారు, అనిల్ జాదవ్ గారు, బలాలా గారు కానీ అన్నట్లుగా వాళ్ళకు ఏ కమ్యూనిటీ నుంచి ఇప్పటి వరకు గత ప్రభుత్వంలో కానీ, ఇప్పుడు గానీ చెల్లించినవి పేపర్ రూపంలో ముందు పెట్టడం జరుగుతుంది. ఈ రోజు వాళ్ళు ఒక సబ్జెక్ట్ వచ్చి ఒక సబ్జెక్ట్ అంటున్నారు. మేము అల్‌రెడి 140 కోట్ల 74 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. మాకు ఉన్న దాని ప్రకారం 104 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. అవి చెల్లించడానికి మాకు మార్చి వరకు కూడా అవకాశం ఉంది. దానిలో మొదటి మరియు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్స్ క్లియర్ చేయడం జరుగుతుంది. వాటిని ఇంకా చెల్లించ లేదు అంటున్నారు కానీ, మేము ఏమీ పెండింగ్‌లో పెట్టలేదు. కొన్ని ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయి. మీరు ఇచ్చి పోయిన దాదాపు 4వేల 500కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ రోజు మమ్మల్ని అంటే ఎట్లా. మీరిచ్చినటువంటి ఆర్థిక వ్యవస్థ. మరి ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నది. అయినా కూడా చెల్లించే కార్యక్రమంలో ఉన్నాము. అది అర్థం చేసుకోకుండా ఏదో డైవర్ట్ చేయడము ఏంటి?

ఆటోల విషయానికి వస్తే, ఊబర్‌లు, బైకులు మొదలైనవి మీ తెలంగాణ భవన్‌లో మీరు ఓపెన్ చేశారు. అంటే మహిళలకు ఫ్రీగా పెట్టిన ఎర్ర బస్సులు బందు చేయాలా? అది కూడా చెప్పండి. ఆటో వాళ్ళకు మీరు పది సంవత్సరాల్లో ఏమి చేశారు? మీరు ఓలా, ఊబర్ బైకు, మెట్రో వంటివి వచ్చిన తరువాత చాలా మంది ఆటో వాళ్ళకి దెబ్బతిన్నది. అదే విధంగా మీ ప్రగతి భవన్‌లో బైక్ డ్రాపింగ్ సర్వీసులు వంటివి అన్నీ కూడా మీ హయాంలో జరిగాయి. కాబట్టి ఇక్కడున్నప్పుడు ఒక మాట, అక్కడున్నప్పుడు ఒక మాట కాదు. మీ పది సంవత్సరాల్లో ఆటో డ్రైవర్ల అభివృద్ధి కోసం, ఆర్థికంగా బలోపేతం కోసం ఏమి చేశారు. మేము ఉచితంగా మహిళలకు బస్సు ఒకటే తీసుకొచ్చాము. పేదింటి బిడ్డలు ఎక్కే ఎర్ర బస్సులను ఫ్రీగా పెట్టాము. అది తప్పా.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు అట్లా మాట్లాడారు కాబట్టే నేను చెప్పడం జరుగుతుంది అధ్యక్షా. ఖచ్చితంగా మా ప్రభుత్వంలో మేము డిటేయిల్స్ ఇస్తాము. మా ప్రభుత్వంలో ఇందులో ఏమీ పెండింగ్ లేదు. డిసెంబర్ ఎండింగ్ లోపు సెలక్షన్ క్లియర్ చేస్తాము. వివిధ డాక్యుమెంటేషన్ మరియు వివిధ శాఖల నుంచి రావాల్సి ఉంది. అంబేద్కర్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ అనేది ఒక డిపార్ట్‌మెంట్‌తో లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బ్రాహ్మణ ఇతర కులాల వారు కూడా ఉన్నారు కాబట్టి అవన్నీ కూడా తీసుకువస్తున్నారు. డిసెంబర్ ఎండింగ్ లోపు ఇవి క్లియర్ చేస్తాము. తప్పకుండా స్ట్రాంగ్‌గా ఈ పథకాన్ని కొనసాగిస్తాము.

ప్రశ్న నెం. 542 (22)

కరీంనగర్-కామారెడ్డి-ఎల్లారెడ్డి రహదారి జాతీయ రహదారిగా మార్పు

శ్రీ కె. మదన్ మోహన్ రావు, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) కరీంనగర్ – కామారెడ్డి – ఎల్లారెడ్డి రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చేందు కోసం రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఏమైనా పంపిందా;

(ఆ) అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదాన్నిచ్చిందా;

(ఇ) ఇందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

గౌరవ రోడ్లు మరియు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు (శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తేదీ 02.07.2022 లేఖ ద్వారా కొత్త ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ (ఎంఓఆర్‌టిహెచ్) శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ఇందులో 165 కి.మీ. పొడవు గల కరీంనగర్ (ఎన్‌హెచ్-563 వద్ద జంక్షన్) – సిరిసిల్ల – కామారెడ్డి – ఎల్లారెడ్డి- పిట్లం (ఎన్‌హెచ్-161 వద్ద జంక్షన్) రాష్ట్ర రోడ్డు ఒకటిగా ఉంది.

తెలంగాణ రాష్ట్రంలో 165 కి.మిలు పొడువు గల కరీంనగర్ నేషనల్ హైవే వద్ద ప్రారంభమై సిరిసిల్ల – కామారెడ్డి – ఎల్లారెడ్డి- పిట్లం మీదగా ఎన్‌హెచ్-161 వద్ద జంక్షన్ మీదిగా ముగిసే రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా 17.05.2016లో కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం సకాలంలో డిపిఆర్‌ని సమర్పించనందున 28.07.2020 రోజున కేంద్ర ప్రభుత్వం దీన్ని రద్దు చేయడం జరిగింది.

శ్రీ కె. మదన్ మోహన్ రావు:- అధ్యక్షా, ఈ రోజు ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వరప్రదాయినిగా మారబోతున్న కరీంనగర్ – కామారెడ్డి – ఎల్లారెడ్డి జాతీయ రహదారి గురించి ఈ ప్రశ్నను అడగడం జరిగింది అధ్యక్షా. జాతీయ రహదారిగా ప్రతిపాదిస్తున్న కరీంనగర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి కరీంనగర్ నుంచి మొదలై సిరిసిల్ల, కామారెడ్డి పట్టణాల మీదగా ఎల్లారెడ్డి పట్టణం వద్ద ముగిసి, పిట్లం వరకు వెళ్తుంది అధ్యక్షా. ఈ రహదారి చాలా ముఖ్యమైనది. ఎన్.హెచ్. 563 జంక్షన్ నుంచి ఎన్.హెచ్ 44 క్రాస్ చేసుకుంటూ మరి ఎల్లారెడ్డి పట్టణానికి ప్రవేశిస్తుంది. దీనిలో ఎన్.హెచ్ 161 కలుస్తుంది. దీని వల్ల మహారాష్ట్రకి, కర్ణాటకకి అలాగే ఈ రోడ్లు కామారెడ్డి నుంచి నిజాంసాగర్ రోడ్డుని వంద సంవత్సరాల క్రింద నిజాం గారు ఈ బండ్ల బాట వేసుకున్నారు. ఆ రోడ్డు మీదే బిటి వేసి అన్ని క్రాసుల నుండి ఎలాంటి geometrical design లేకుండా ఆ రోజు ఈ రోడ్డు ఏర్పడింది. ఎందుకంటే అదే ప్రాంతంలో నేను పుట్టి పెరిగాను. దాదాపు 60 సంవత్సరాల నుంచి విపరీతమైన యాక్సిడెంట్స్ అవుతున్నాయి. I have taken a report from Sadashivanagar Police Station, Yella Reddy Circle. A large number of accidents have been recorded there Sir. దీని వల్ల చాలా మంది చనిపోతున్నారు. జనాభా పెరిగిపోయింది. కామారెడ్డి నుంచి వెళ్ళే లింగంపేట్ నాలుగు మండలాలను కనెక్ట్ చేస్తుంది అధ్యక్షా.

10.40 ఉ. ఇది చాలా ముఖ్యమైన అంశం. గత ప్రభుత్వ హయాంలో వారు చేయలేదు. బీఆర్ఎస్‌కు చెందిన సభ్యులు చాలా సార్లు మాట్లాడారు. ఇలాంటి మేజరు రోడ్లు చాలా పుణ్యక్షేత్రాలకు వేములవాడ దగ్గర ఉన్న పుణ్యక్షేత్రం, సిరిసిల్ల, మా దగ్గర శబరిమాత, పుణ్యక్షేత్రాన్ని కలుపుకుంటూ పోతుంది. దీనివలన బిజినెస్ ఇంప్రూవ్‌మెంట్.....ఎల్లారెడ్డి చాలా వెనుకబడిపోయింది కనెక్టివిటీ లేకుండా ఉంది దీని గురించి గౌరవ మంత్రిగారితో మాట్లాడడం జరిగింది వారు వెంటనే అధికారులతో మాట్లాడి proposal has been submitted Sir. చాలా డీప్ కర్వ్స్ ఉండడం వల్ల కొత్త

డిజైన్‌లో నాలుగు లైన్‌లో తీసుకురావడం జరుగుతుంది. ఎల్లారెడ్డి అనే ప్రాంతానికి ఒక బైపాస్ పెట్టాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్య మంత్రిగారు కూడా మొన్ననే they have been to Delhi and spoke with Sri Nitin Gadkari, Hon'ble Central Minister for Road Transport and Highways of India కేంద్రమంత్రి గడ్కరీ గారితో మాట్లాడం జరిగింది. నా సహచర శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారిది వేములవాడ నియోజకవర్గం. ఇది చాలా ముఖ్యమైన నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దేవాలయాలలో ఒక ప్రముఖమైన దేవాలయం అక్కడ ఉంది. అక్కడ కూడా వారు కుదురుపాక బ్రిడ్జ్ నుండి వేములవాడకు 50కోట్ల రూపాయలతో సబ్‌మిట్ చేయడం జరిగింది దీన్ని కూడా మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా I am a first time MLA. Yesterday, Sri Harish Rao had said. In democracy, either it is you or me. We are coming from the constituency. నిన్న హరీష్ రావు గారు మాట్లాడుతూ, I am in this Assembly from 21 years అన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో మీసీటు గానీ, నాసీటు గానీ everybody is elected by the people. We have been elected by the people. We are not nominated by anybody. We are coming from the constituency. ఇక్కడ ఉన్న సభ్యులకు, everybody has the right to speak... నిన్న టూరిజం పాలసీ గురించి ఇది చాలా బ్యూటీఫుల్ పాలసీ నేను మూడు రోజుల నుంచి ప్రిపేరు అవుతున్నాను సభలో మాట్లాడడానికి. In 2014 when we formed Telangana Government, there is no policy on Telangana Tourism. మన రాష్ట్రంలో టూరిజం 9 శాతం నుండి పడిపోయింది, దాని గురించి సభలో మాట్లాడుతుంటే బో,బో, బో అని అరుస్తున్నారు ఏంది అధ్యక్షా ఇది ? Is this Assembly? Yes, everybody has a right to express. In this beautiful democracy everybody has a right to express. You can talk about it. You can present your anger ఏదో మీడియాలో మనం కనుబడాలి, పేపర్‌లో రావాలి , అది కాదు కదా, ఇక్కడ ఎంతో మంది శాసనసభ్యులం ఉన్నాము మనమందరం ..we have been elected by people. We are representatives of the people. We are answerable to the people. They are questioning us. When we are going to our Constituencies, they are questioning us. We are not able to talk. We are not able to talk in the Zero Hour. We are not able to talk in the Question Hour. When can we talk Sir? Why should we come to the Assembly? What is this nonsense Sir? Really, I am very deeply hurt when I am not able to talk. నియోజకవర్గాల గురించి మాట్లాడండి, క్వశ్చన్ అవర్‌లో ఏంది అధ్యక్షా ఒక్క క్వశ్చన్‌కు 45 నిమిషాలు తీసుకుంటే ఎట్లా అధ్యక్షా, ఇక్కడ ఎన్ని క్వశ్చన్‌లున్నాయి, ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలి. Are we doing in an organized way? Yes, everybody has a right in this democracy. We have a constitutional right to speak in this democracy. Yes, we have to express . ఈ ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరికి మాట్లాడే హక్కు ఉంది, వారి భావాలు తెలిపే హక్కు ఉంది, అరుపులు లొల్లులతో కాదు కదా ? నేనడిగేది ఒక్కటే please, we are the first time MLAs. They have been talking about 20 years industry. Yes, we respect. If you are a senior, we respect. But you have to organize the people how to conduct the Business. This is the House business Sir. This is not a joke. People are paying money for us. They are watching us. They are watching us on the TV. బయటికిపోతే సిగ్గు పోతుంది, ఏంది మీరు ఏం చేస్తున్నారని? We are here to question the people. I request you Speaker Sir and L.A Minister also, we are

here not to just pass the time. 2-2 hours... 3-3 hours... నిన్న పాలసీ గురించి మాట్లాడుదామనుకుంటే 10.2 ట్రిలియన్ ఎకానమీ, ఈరోజు మాట్లాడుతున్నాను తెలంగాణలో యావరేజ్ ఇండియన్ టూరిజం is 9.8 శాతం. మన తెలంగాణలో 6.4 శాతం ఉంది, మన తెలంగాణ రాష్ట్రంలో పడిపోయింది మన తెలంగాణ 9వ స్థానంలో ఉంది.

మిస్టర్ స్పీకర్:- దీని గురించి జీరో అవర్‌లో తీసుకుందాం.

శ్రీ కె. మదన్‌మోహన్ రావు:- సార్ దయచేసి నాకు సమయం ఇవ్వండి, నాకు సమయం ఇవ్వకపోతే my expression is that I am not able to talk about it. ఒక సైంటిఫిక్‌గా, ఒక డాటాతో మనం మాట్లాడాలి. ఇది ఎవరి మనీ పబ్లిక్ మనీ..People are paying . Government is getting money from the people. People are paying the taxes. We are here for that. Thank you Sir.

డా.పాల్వాయి హరీష్ బాబు:- అధ్యక్షా, కరీంనగర్ జాతీయ రహదారి గురించి చర్చకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు మాట్లాడారు. అదే అంశానికి సంబంధించి ఒక సప్లిమెంటరీ క్వశ్చన్‌ను మీద్వారా మంత్రిగారిని అడుగదల్చుకున్నాను. హైదరాబాద్-కరీంనగర్-రామగుండం జాతీయ రహదారి 2012-2013 సంవత్సరంలో నిర్మించాము. ఇప్పుడు ఇరవై, ముప్పై మంది ఎమ్మెల్యేలు అదే జాతీయ రహదారి వర్గంలో వారి, వారి నియోజకవర్గాలకు వెళ్తుంటారు. ఆరోడ్డు ఎంత ప్రమాదకరంగా ఉందనేది మంత్రిగారికి తెలుసు, శ్రీధర్‌బాబు గారికి కూడా తెలుసు, సభ్యులందరికీ తెలుసు. పెద్దపల్లి టౌన్‌లో ఎంటర్ కాగానే చాలు, ఈ మూల నుండి ఆ మూల పోవడానికి అక్కడ దాదాపు గంట సమయం పడుతుంది. ఇది వరకు మాకు మంచిర్యాలలో అదే సమస్య ఉండేది. కానీ మంచిర్యాల నుండి మహారాష్ట్ర నేషనల్ హైవే నంబర్ 363 వలన ఇవాళ మంచిర్యాలకు బైపాస్ వచ్చింది. మేము మంచిర్యాల నుండి కాగజ్‌నగర్ పోవడానికి ఇదివరకు రెండు గంటలు పట్టేది, ఇప్పుడు ముప్పై నిమిషాలలో పోతున్నాము. నేనొక్కటే అడుగుతున్నాను స్టేట్ హైవే నెంబర్ వన్ ఇది. హైదరాబాద్ చాందార్ రోడ్‌లో భాగంగా నిజాం కట్టిన రోడ్ ఇది. నిజాం కాలంలో ఆయన కట్టిన మొట్ట మొదటి రోడ్ ఎందుకంటే ఆయన రాజ్యం, హైదరాబాద్ రాష్ట్రం చంద్రాపూర్ వరకు ఉండేది. కాబట్టి బి.ఓ.టి కంట్రాక్టరుకు ఇచ్చారు ఇప్పుడు ఇచ్చి పదిహేను సంవత్సరాలైంది. ఆయనకు 2036వ సంవత్సరం వరకు కంట్రాక్టు ఉంది. జాతీయ రహదారి సంస్థను సంప్రదిస్తే రీజనల్ ఆఫీసర్ గారిని, మినిష్టర్ గారిని, కేంద్రమంత్రి గడ్కరీ గారిని సంప్రదిస్తే వారు ఒక మాట చెప్పడం జరిగింది. మీరు ఆ కంట్రాక్టర్‌కు పరిహారం ఇచ్చి ఆ రోడ్డు మాకు ఇస్తే.... లేకపోతే ఆ రోడ్‌కు ఆల్టర్‌నేటివ్‌గా హైదరాబాద్, రాయపూర్ కారిడార్ its already notified. ఇది చాలా ముఖ్యమైనది. ఉత్తర తెలంగాణ డెవలప్ కావాలంటే మనకు ఇది జీవనాడి. ఈ కాంట్రాక్టరుకు పరిహారం ఇప్పియండి దానికి సమాంతరంగా నాలుగు లైన్ల జాతీయ రహదారి అవసరం మనకు. అక్కడ మాకు మంచిర్యాల నుండి మహారాష్ట్రవరకు ఆరు లేన్ల రోడ్డు అయిపోయింది. ఆ కాంట్రాక్టరుకు పరిహారం కొంత ఎక్కువ ఉంది. thats not viable, feasible అనే మాట మాట్లాడుతున్నారు. అటువంటి ఆలోచన చేయకండి. ఎందుకంటే బెల్లంపల్లి వరకు రోడ్ వేస్తే బెల్లంపల్లి నుండి గడ్చిరోలి మరియు రాయపూర్ వరకు బ్రహ్మాండమైన హైవేకు అవకాశం ఉంది. ఈ రోడ్డు వల్ల అక్కడ ఉన్నటువంటి మొత్తం మారుమూల ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా కన్వర్ట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ధన్యవాదాలు సార్. ఈ నేషనల్ హైవే మీద గౌరవ మంత్రిగారు మాట్లాడారు కాబట్టి నేషనల్ హైవే మీద నేను ఒక చిన్న ఔట్‌పుట్ ఇక్కడున్న సభ్యులందరికి తమరి ద్వారా చెప్పాలనుకుంటున్నాను.

మంత్రిగారేమన్నారంటే సిరిసిల్ల, కామారెడ్డి, ఎల్లారెడ్డి నేషనల్ హైవే గత ప్రభుత్వం సకాలంలో డిపీఆర్ ఇవ్వకపోడం వల్ల అది క్యాన్సిల్ అయ్యిందనే మాట మాట్లాడడం జరిగింది. నిజానికి ఏం జరిగిందంటే, అక్కడ ఏం జరుగతదంటే మొదటగా నేషనల్ హైవే గా మార్చమని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వానికి రిక్వెస్ట్ ఇస్తాయి. రిక్వెస్ట్ ఇచ్చిన తరువాత కేంద్రప్రభుత్వం ఒకవేళ ఓకే అనుకుంటే ఇన్‌ప్రిన్సిపుల్‌గా సూత్రప్రాయంగా అంగీకారం తెలుపుతాయి. మనం ఈ రోడ్డుకు రిక్వెస్ట్ పెట్టాము. వారు మనకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. తరువాత స్టేజ్ ఏముంటదంటే మనం అలైన్‌మెంట్ చేసి అలైన్‌మెంట్ అప్రూవల్ కోసం పంపిస్తాం. మన స్టేట్ గవర్నమెంట్ అలైన్‌మెంట్ అప్రూవల్ పంపించింది కానీ అక్కడ అలైన్‌మెంట్ అప్రూవల్ దగ్గర ఆగిపోయింది. అలైన్‌మెంట్ అప్రూవల్ అయిన తరువాతనే డిపిఆర్ ప్రపోజల్ తయారు చేసి పంపిస్తారు. అలైన్‌మెంట్ అప్రూవల్ నేషనల్ హైవే నుండి రాలేదు కాబట్టి ఆ ప్రపోజల్ అక్కడ పెండింగ్‌లో ఉన్నది. ఇది సార్ జరిగిన వాస్తవం దయచేసి తమరి ద్వారా గౌరవ సభ్యులను గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:– గతంలో గౌరవ సీనియర్ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు ఇదే శాఖను నిర్వహించారు. ఎందుకు ఆరోజు డిపిఆర్ సమర్పించలేదు, అలైన్‌మెంట్ ఫిక్స్ చేయలేదనే విషయం వారు చెప్పారు. దాని తరువాత 2013 నుండి ఇప్పటివరకు 2021లో గడ్కరీ గారు ఫౌండేషన్ వేసిన వికారాబాద్, మొయినాబాద్ రోడ్లకు టెండర్ అయి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వారు అలైన్‌మెంట్ ఫిక్స్ చేయలేదు, ల్యాండ్ అక్విజిషన్ కూడా చేయలేదు. ఇప్పుడు మేము దానిని పూర్తి చేసి పనులు ప్రారంభించాము.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎందుకు స్టార్ట్ కాలేదు? అధ్యక్షా వారు చేస్తే కేంద్రమంత్రి గారు గడ్కరీ గారు ఫౌండేషన్ వేస్తే .... మీ నియోజకవర్గం కూడా అక్కడే ఉంది, మీరు కూడా మమ్మల్ని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కొడంగల్ పోయే దారి అది. అక్కడ ఎక్కువ యాక్సిడెంట్‌లు అయ్యే జోన్. మేము వెంటపడి అక్కడ ఉన్నటువంటి ట్రీస్‌ని ట్రాన్స్‌లొకేట్ చేసి నిన్న మొన్ననే పనులు ప్రారంభించడం జరిగింది.

(ఎక్కడ అయ్యింది సార్. అని సభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు)

ఎక్కడంటే మీరు వెళ్లి చూడండి. నా దగ్గర వీడియోలు, ఫోటోలు కూడా ఉన్నవి, మీకు పంపిస్తాను. ఈ రోజు మదన్ గారు అడిగిన రోడ్డు విషయంలో సకాలంలో డిపిఆర్ పంపించి అపాయింటెడ్ డేట్ తీసుకొని వారు చేసి ఉంటే బాగుండేది. ఆ రోడ్డు 165 కిలోమీటర్లు. అది మూడువేల కోట్ల రూపాయల రోడ్డు. వారు దాని మీద రెవ్యూ చేసి చర్యలు తీసుకుంటే ఇప్పటికే ప్రారంభించబడేది. ఆ రోడ్డు మీద రెవ్యూ చేసి చర్యలు తీసుకుంటే ఇప్పటికే ప్రారంభమయ్యేది.

10.50 ఉ. శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (మైకులేకుండా):– అప్పటికీ ఇంకా అప్రూవ్ కాలేదు అధ్యక్షా.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:– అప్రూవ్ అనేది మన చేతులో ఉంటుంది. గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. వారు మంత్రిగా ఐదు సంవత్సరాలు పనిచేశారు. ఎక్కువగా నేను విమర్శించ దలచుకోలేదు. అయిపోయిన దాని గురించి మాట్లాడటం సమయం వృథా. పదేండ్లల్లో రాష్ట్రంలోని రోడ్లను విధ్వంసకరంగా చేసి అన్నీ గుంతల రోడ్లుగా మిలిల్చారు. గుంతలు లేని రోడ్డు లేదు. గౌరవ సభ్యులు కెటిఆర్ గారు గతంలో మాట్లాడుతూ ఎక్కడైనా గుంతలు చూపించండి వెయ్యి రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటికైనా ఎక్కడికైనా వెళ్లి చూద్దామంటే చూద్దాం. మేము ఇప్పటికీ కూడా గుంతలు పూడుస్తున్నాము. గుంతలు లేని రోడ్డు లేదు.

(మైకు ఇవ్వండి, సమయం ఇవ్వండి అధ్యక్షా, అన్నీ చెబుతాను.. అని శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు అన్నారు.)

సమయం ఇవ్వడం కాదు అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరూ రోడ్లమీద తిరుగుతున్నారు, సభ ద్వారా వారు వింటున్నారు. రాష్ట్రంలోని రోడ్ల పరిస్థితి ఏమిటో, పంచాయతీరాజ్ రోడ్ల పరిస్థితి ఏవిధంగా ఉందో ఒకసారి చూడండి. వాటన్నింటినీ

మేము ఒక ప్రణాళికాబద్ధంగా హ్యామ్ ప్రాజెక్టు ద్వారా కొన్ని, రాష్ట్రనిధులతో కొన్ని, మట్టిరోడ్డు లేకుండా చేయాలని చాలా ఫాస్ట్‌ట్రాక్‌లో పనిచేస్తున్నాము. అందులోని కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురావాలి.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- క్వశ్చన్‌కి ఆన్సర్ చెప్పమనండి సార్.

మిస్టర్ స్పీకర్:- ప్రశాంత్ రెడ్డి గారు అడిగిన దానికి సమాధానం ఇస్తున్నారు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- సమాధానం ఇవ్వడం జరిగింది. రోడ్లు చాలా ముఖ్యం సార్. మనిషి ప్రాణాలు పోతే భగవంతుడు కూడా తీసుకురాలేడు. డబ్బులు పోతే సంపాదించుకోవచ్చు, ఏది పోయినా మళ్లీ సంపాదించుకోవచ్చు. వాళ్లు ఏమి చేశారు అధ్యక్షా? నేను కూడా పార్లమెంట్ సభ్యుడిగా పని చేశాను. నా పార్లమెంట్ నియోజకవర్గం కింద సిద్ధిపేట జిల్లాలోని నాలుగు మండలాలు కూడా ఉండేవి. ఎక్కడికి పోయినా గుంతలు లేని రోడ్డు లేదు. ఐదేండ్లల్లో విధ్వంసం చేస్తే, ఈరోజు ఆ బాధ్యతను మేము తీసుకొని, ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవడం జరుగుతోంది. అంతెందుకు అధ్యక్షా, హైదరాబాద్ సెంటర్‌లో ఉప్పల్ నుండి ఘట్‌కేసర్ పోయే రోడ్డు.... ఉప్పల్‌నుండి ఆరున్నర కిలోమీటర్ల ఫ్లైఓవర్ అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- సార్ క్వశ్చన్‌కి ఆన్సర్ చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- మధ్యలో గౌరవ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి గారు లేచారు. కాబట్టి, ఆయనకు చెప్పవలసి వచ్చింది. ఏడు కిలోమీటర్ల ఫ్లైఓవర్‌లో పిల్లర్లు వేసి పెట్టారు, స్లాబ్ వేయలేదు. ఆ కాంట్రాక్టుమీద చర్యలు తీసుకోలేదు. ఈరోజు నేను ఆ కాంట్రాక్టర్‌ను ఒప్పించి మళ్లీ దానిని స్టార్ట్ చేపించాను. అలాగే హైదరాబాద్ – విజయవాడ రోడ్డును జాతీయ రహదారిగా ఆరు లేన్లు వేసేదుండే. అధ్యక్షా, వారికి ఏమైనా రోడ్ల మీద ఐడియా ఉందా? [5] *** రోడ్లు వేయడం ఏమైనా తెలుసా? మాజీ ముఖ్యమంత్రి గారు వెళ్లేటువంటి.... అధ్యక్షా, ఎంత బాధ అనిపిస్తుంది అంటే, వారు ఫాంహౌజ్ వెళ్లడానికి ఆరు రూట్లల్లో ఏడువందల కోట్లతోని ఎక్స్‌ప్రెస్ హైవే వేసుకున్నారు. ఆ రోడ్లు భువనగిరి నియోజకవర్గం పక్కకు వస్తాయి. ఆ రూట్లల్లో ఎక్స్‌ప్రెస్ హైవేలు. రాష్ట్రం మొత్తం వదిలిపెట్టి ఫాంహౌజ్‌కే ఏడువందల కోట్లతో ఎక్స్‌ప్రెస్ హైవే వేశారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (మైకు లేకుండా):- ఇదేంది అధ్యక్షా?

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- గౌరవ సభ్యులు డాక్టర్ హరీష్ బాబు గారు చెప్పిన రాజీవ్ రహదారి విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు, నేను సమీక్షించడం జరిగింది. మదన్‌మోహన్ గారు చెప్పిన రోడ్డు విషయంలో గానీ, శ్రీశైలం వెళ్లడానికి కల్వకుర్తి నుండి శ్రీశైలానికి 62 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా ఇన్ ప్రిన్సిపుల్ అప్రూవ్ చేపించి డిపిఆర్‌కి ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ మీదుగా ప్రకాశం జిల్లా ఆంధ్రాకి వెళ్లాలంటే ఆ రూట్‌లో 60కిలోమీటర్లు తక్కువ అవుతుంది. అది రిజర్వ్ ఫారెస్ట్ కాబట్టి, ఫారెస్ట్ వాళ్లు ల్యాండ్ ఇవ్వరని చెప్పి ఫ్లైఓవర్ నిర్మిస్తున్నాము. దానికి కూడా ఇన్‌ప్రిన్సిపుల్‌గా ఒప్పించాము. దాంతోపాటు విజయవాడ వరకు వేసే ఆరు లేన్ల రోడ్డుకు కూడా డిపిఆర్ పిలిచాము. హరీష్‌బాబు గారు చెప్పిన రాజీవ్ రహదారిని కూడా నేషనల్ హైవేగా తీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నాము.

మా టార్గెట్ ఒకటే అధ్యక్షా. ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సింగిల్ బిటి రోడ్డు. మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి టూలేన్ రోడ్డు. వాళ్లు పదేండ్లల్లో చేసింది ఏమీ లేదు.

(అవి 99 శాతం అయిపోయాయి అని శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.)

చేసింది ఏమీ లేదు అధ్యక్షా. అట్ల చెప్పడానికి కూడా.... ఒక్కనిమిషం అధ్యక్షా. 99 శాతం అయిపోతే, మాకు పనే లేదు. ప్రశాంత్‌రెడ్డి గారు అంటే మాకు గౌరవం. వారు ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా పనిచేశారు. వారు కెసిఆర్‌కు

5*** Expunged as ordered by the Chair.

చాలా దగ్గర మనిషి. చండీ యాగాలు, రుద్ర యాగాలు చేశారు గానీ రోడ్ల గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. వారు 99 శాతం చేసి ఉంటే, నాకేమి పని ఉండేది, మా సీతక్కకు ఏమి పని ఉంటుంది. ఉప్పల్ సెంటర్ పోదాం అధ్యక్షా. అక్కడి నుండి వరంగల్‌కు రోజు లక్షల మంది వెళ్తుంటారు, భువనగిరికి వెళ్తారు. యాదగిరిగుట్టకు లక్షమంది భక్తులు ప్రయాణిస్తుంటారు. ఏడేండ్లు అయింది. పదేండ్ల ప్రభుత్వం ఏమి చేసినట్లు.

శ్రీ టి.హరీష్‌రావు (మైకు లేకుండా):- ఏమిటీ అధ్యక్షా, ఇది క్వశ్చన్ అవరా? షార్ట్ డిస్కషనా?

(ప్రతిపక్ష సభ్యులైన శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, డా.సంజయ్, శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి... తదితరులు వారి, వారి సీట్లలో నిలబడి సార్, సార్, అధ్యక్షా, అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ పెట్టండి అధ్యక్షా)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- ఇంతకుముందు ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద మాట్లాడటం జరిగింది. ఈ రోడ్ల అంశం చాలా ముఖ్యమైనది. హరీష్ రావు గారికి మీద్వారా నేను రెక్వెస్ట్ చేస్తున్నాను. ఉప్పల్ నుండి ఘట్‌కేసర్ రోడ్డులో ఎంతోమంది చనిపోయారు.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- హరీష్ రావు గారూ, ఇది ఇంత ముఖ్యమైన అంశం. రోడ్లు అనేది చాలా ముఖ్యమైన అంశం. హరీష్‌రావు గారికి దబాయించడం ఒకటే తెలుసు. ఆయనకు పని చేసేది తెలియదు.

(ఈ సందర్భంగా శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, డా.సంజయ్, శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి వెల్‌లోకి వచ్చి షార్ట్ డిస్కషన్ పెట్టండి, మాట్లాడుతాము అని అన్నారు)

శ్రీ టి. హరీష్ రావు (తన స్థానం నుండి నిలబడి మైకు లేకుండా):- అధ్యక్షా, సభ నడిపే పద్ధతి ఇది కాదు, స్వల్పకాలిక చర్చ పెట్టండి.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి, మంత్రిగారు మీరు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- హరీష్ రావు గారూ, ఇది పద్ధతి కాదు. ఉన్న రోడ్ల గురించి చెబుతున్నాను. ఉప్పల్‌నుండి ఘట్‌కేసర్ రోడ్డు... [6] *** వారికేం తెలుసు సార్. హైదరాబాద్ చుట్టూ రూ. 6,500 కోట్ల జైకా నిధులతో ఓఆర్ఆర్ నిర్మించి హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, అదే ఏరియాలో ఎయిర్‌పోర్ట్ కడితే కోకాపేట్ అమ్ముకున్నారు అధ్యక్షా.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ వెల్‌లోకి రాకండి. ప్లీజ్ వెల్‌లోకి రాకండి, ప్లీజ్ వెల్‌లోకి రాకండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి :- సార్, ఇది మంచి పద్ధతి కాదు. నేను వాస్తవాలు చెబుతున్నాను. రోడ్లు వేసేది కాదు వారు. [7] *** నేను ఒకటే చెబుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (వెల్‌లో నుండి):- సార్, వారు ఏం మాట్లాడుతున్నరు సార్.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ ప్రశ్నకు పరిమితం కాండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- అధ్యక్షా, ఓఆర్ఆర్ అమ్ముకొని.... ఏడు వేల కోట్లకే లక్ష కోట్ల విలువ చేసే ఓఆర్ఆర్ అమ్ముకొని..... అధ్యక్షా, ఈరోజు గర్వంగా చెబుతున్నాను సార్.

11.00 ఉ. సార్, ఈరోజు మళ్ళీ చెప్తున్నా, గర్వంగా చెప్తున్నా, గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రివర్యులు గడ్కరీ గారి సహకారంతో ప్రపంచస్థాయి స్టాండర్డ్స్‌తో రీజినల్ రింగ్ రోడ్డుని... వచ్చే మార్చి నాటికి భూసేకరణ చేసి, రీజినల్ రింగ్ రోడ్డుని ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిర్మించబోతున్నాం.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

హరీష్‌రావు గారికి చెప్తున్నా, ప్రశాంత్ రెడ్డిగారికి చెప్తున్నా. మీరు చేయలే. ఒక్కపని చేయకుండా మీరు...

6*** Expunged as ordered by the Chair.
7*** Expunged as ordered by the Chair.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

వాస్తవాలు చెప్తే భయపడతారేంది? వాస్తవాలు చెప్తే భయపడతారేంది?

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్... మినిస్టర్ గారూ, ప్లీజ్...

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- ... వారు చేయనటువంటి పనులన్నింటినీ కూడా, చివరిగా త్రిబుల్ ఆర్-రీజినల్ రింగ్ రోడ్డుని దాదాపుగా రూ.38 వేల కోట్లతో వచ్చే నాలుగేళ్ళలో పూర్తి చేసి, హైదరాబాద్‌ని ప్రపంచ పటంలో పెట్టాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. థ్యాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యురాలు, శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారూ...

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, నాకు మైకిచ్చినందుకు ధన్యవాదాలు. లాస్ట్ అసెంబ్లీలో నాకు మైకివ్వనన్నారు. మొత్తం 4 సంవత్సరాలూ నాకు మైకివ్వరేమో అనుకున్నాను. మైకిచ్చినందుకు ధన్యవాదాలు.

అధ్యక్షా, ఈరోజు గౌరవ మంత్రిగారు సమాధానం చెప్తూ, కామారెడ్డి జాతీయ రహదారి గురించి... కరీంనగర్-కామారెడ్డి-ఎల్లారెడ్డి గురించి అడిగారు. కానీ, దాని తరువాత గౌరవ మంత్రివర్యులు అన్నీ వివరించి చెప్పారు. కానీ ఒకటి, మీరు పోతున్న రోడ్డు గానీ, నేను పోతున్న రోడ్డు గానీ, ముఖ్యమంత్రి గారు పోతున్న రోడ్డు గానీ.., హైదరాబాద్ టు బీజాపూర్ రోడ్డు అధ్యక్షా, మన్నెగూడెం నుండి బీజాపూర్ వరకు కంప్లీటయ్యింది. ఈ రోడ్డు కూడా శాంక్షన్ వచ్చి రెండు సంవత్సరాలైపోయింది. ఎన్నికల కన్నా ముందే రూ.1300 కోట్లు పెట్టి, ల్యాండ్ ఎక్విజిషన్ కూడా కంప్లీట్ చేసి ఉన్నాం. గౌరవ మంత్రిగారు ఇప్పుడొచ్చినంక ఏదో ల్యాండ్ ఎక్విజిషన్ చేసినామని చెప్తున్నారు. అది కరెక్టు కాదనేది మీ ద్వారా గౌరవ మంత్రిగారికి చెప్తున్నాను. వాళ్ళధికారులు తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటారు. రూ.1300 కోట్లతో అప్పుడే ల్యాండ్ ఎక్విజిషన్ చేసి ఉన్నాం. కానీ, ఎందుకు ఆగిందనేది, అక్కడ ఎంతమంది ప్రాణాలు పోతున్నాయనేది మనందరికీ తెలుసు. రెండ్రోజులకొక యాక్సిడెంట్ అవుతోంది, ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి. ఎన్.జి.టి.లో కేసు వేశారు. ఎన్.జి.టి.లో కేసు వేసినప్పుడు అధికారులు దానికి కరెక్టైన సమాధానమిచ్చి ఆ స్టేను వెకేట్ చేయించాలి. మొన్న 13వ తేదీన ఎన్.జి.టి.లో కేసుండింది. ఆ స్టే వెకేట్ అయ్యిందా? నిజంగా మీరు ఆ రోడ్డు స్టార్ట్ చేస్తున్నారా? వర్క్ స్టార్ట్ అయ్యిందా? ఆ క్లారిఫికేషన్ కావాలి. ఊరికే చెప్పడం కాదు అధ్యక్షా. ఎందుకంటే, 13వ తేదీన కేసుండింది, ఆ స్టే వెకేట్ చేశారా? వెకేట్ చేస్తే ఎప్పటి నుండి స్టార్ట్ చేస్తున్నారు? వెకేట్ అయ్యిందా అనేది మీరు చెప్పండి. ఎందుకంటే, అది స్టార్ట్ కాలేదు అధ్యక్షా. నేను మొన్న యాక్సిడెంట్ అయినప్పుడు గౌరవ కలెక్టరు గారితో మాట్లాడి, కనీసం సైడ్ బండ్స్‌అయినా క్లియర్ చేయండి, గడ్డితో... యాక్సిడెంట్ అవుతోంది, అది తియ్యండి అంటే, అది మాత్రమే క్లియర్ చేస్తున్నారు తప్పిస్తే, రోడ్ స్టార్ట్ అయ్యిందనేది కాదు. రోడ్ వర్క్ స్టార్ట్ కానే కాలేదు. ఒకవేళ నిజంగానే చెట్లు తొలగించడానికి ఇబ్బంది ఉందన్నప్పుడు, చెట్లు లేని దగ్గరైనా రోడ్ పనులు చేస్తామని అయినా క్లారిఫికేషన్ తీసుకొని, ఎన్.జి.టి. దగ్గర పర్మిషన్ తీసుకొని అయినా ఆ పనిని స్టార్ట్ చెయ్యాలి. ఆ రోడ్డు మీద ఎన్నో యాక్సిడెంట్లు అవుతున్నాయి. దయచేసి, ఆ రోడ్డు విషయమై క్లారిఫికేషన్ ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారూ, ప్రశ్నకు పరిమితమై జవాబు చెప్పండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- అధ్యక్షా, ఎప్పుడూ కూడా గౌరవ సభ ద్వారా, మీద్వారా ప్రజలను మిస్‌గైడ్ చెయ్యొద్దు. ప్రాజెక్టు కాస్ట్ రూ. 800 కోట్లు. ల్యాండ్ ఎక్విజిషన్‌కు రూ. 1300 కోట్లు వాళ్ళ ప్రభుత్వంలో చెల్లించారని చెప్తున్నారు, గౌరవ సభ్యురాలు... అంటే, చెప్పడానికైనా, రూ. 130 కోట్లు ల్యాండ్ ఎక్విజిషన్‌కు పే చేశారు. అప్పటికి అపాయింటెడ్ డేట్ రాలేదు. ఎన్.జి.టి.లో స్టే ఉన్నది. స్టేను మనం వెకేట్ చేయించి...

(తమకు ఒక్కసారి మైకివ్వవలసిందిగా బీఆర్ఎస్ సభ్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి:– సారీ, అధ్యక్షా. అది రూ.130 కోట్లే. సర్..., ఎస్. అగ్రీడ్. కానీ, ఎప్పుడు ఎక్వైర్ చేశారు? అది చెప్పాలి. అధ్యక్షా, మీ ద్వారా ఒక్కటే అడుగుతున్నాను. ఎన్నికలకంటే ముందే ల్యాండ్ ఎక్విజిషన్ చేశాం కదా. అదే నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. అప్పటి నుండి జరుగుతుంది కదా? ఎన్.జి.టి.లో కేసు ఏమయ్యిందని నేను సూటిగా అడుగుతున్నాను. ఎస్..., రోడ్డుకి రూ.840 కోట్లు మాత్రమే శాంక్షన్ అయ్యింది. దానిలో రూ.130 కోట్లు ల్యాండ్ ఎక్విజిషన్ చేసుకున్నాం. అది కరెక్ట్ అధ్యక్షా. అయిపోయింది. కానీ ఎన్.జి.టి.లో కేసు ఎప్పుడు వెకేట్ అవుతుందని మాత్రమే నేను అడుగుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:– అధ్యక్షా, ఎన్.జి.టి.లో క్లియరయ్యింది. నవంబరు 28 తేదీన అపాయింటెడ్ డేట్ ఇచ్చారు. మొన్న నవంబరు 29వ తేదీన వర్క్ స్టార్ట్ అయ్యింది. వారు అదే జిల్లాకు చెందినవారు. ఇప్పుడు పోయి చూసుకోవచ్చు, వర్క్ నడుస్తుందా, లేదా అని. మీరు ఎప్పుడూ కూడా వాస్తవాలు ఒప్పుకోవాలి. ఫుట్‌కేసర్ ఫ్లై ఓవర్... ఏడేళ్ళయ్యింది...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్... ప్లీజ్...

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:– మీ సంగతి చెప్పాలంటే, ఒక రోజంతా పడుతుంది.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్... మంత్రిగారూ, ప్లీజ్... కంక్లూడ్ చేయండి.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:– ... ఒక రోజంతా పడుతుంది. అన్నీ అబద్ధాలే. ఒక్క మంచి పని చేయకుండా రాష్ట్రాన్ని... వందేళ్ళ విధ్వంసం సృష్టించి, వీళ్ళు ఒక రోజు బేడీలేసుకుంటారు... బేడీలేస్తానికి పోలీసోళ్ళున్నారధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్... మినిస్టర్ గారూ, ప్లీజ్... కంక్లూడ్ చేయండి.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:– ...బేడీలేస్తానికి పోలీసోళ్ళున్నారధ్యక్షా. రేపో మాపో బేడీలేస్తారు. వాళ్ళు బేడీలేసుకునేదేంటి?

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్... మంత్రిగారూ, ఇది ప్రశ్నోత్తరాల సమయం.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:– అసలు బేడీలేసుకునేది ఇద్దరు. వాళ్ళు బేడీలేసుకోలే. అమాయకులకు బేడీలేశారు. బేడీలేస్తానికి రేపో మాపో పోలీసోళ్ళొస్తారు. బేడీలేసుకుని తీసుకపోతరు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్... మంత్రిగారూ, ప్లీజ్...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

హరీష్‌రావు గారూ...

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, దయచేసి మీ ద్వారా... అఫ్‌కోర్స్ మీరు కూడా రెండు సార్లు నేమ్ చేశారు. ఒక మంత్రిని స్పీకర్ గారు నేమ్ చేసే పరిస్థితి వచ్చిందంటేనే ఆ మంత్రి అవమానంగా ఫీల్ కావాలి. ఎందుకంటే, ఎల్.ఏ. మినిస్టరు పోయి పక్కన కూర్చొని అంగీ పట్టి గుంజినా కూర్చుంటలేడాయన. ఆయన పరిస్థితి అది. అయితే విషయమేందంటే... ఇందాక ఎల్.ఏ. మినిస్టరు గారు డైరెక్టుగా ఎవరి మీదా ఆరోపణలు చేయవద్దని రూల్స్ బుక్ తెచ్చి చూపించారు. [8] *** సుద్దులు నాకే చెప్పడం కాదు, సుద్దులు అందరికీ చెప్పడం శ్రీధర్‌బాబుగారు నేర్చుకోవాలి. ఇప్పుడు ఆ విషయం కూడా... మంత్రిగారు నా మీద చేసిన ఆరోపణల మీద చర్చ పెట్టండి, ఆన్సరిస్తా. మరి ఆయన, వెంకటరెడ్డిగారి [9] *** చదవమంటే నేను చదువుతా. కాకపోతే, నాకు విజ్ఞత ఉంది. నోటీసు ఇచ్చి చదువుతా. కాబట్టి, దయచేసి వారు మాట్లాడినటువంటి అన్ని వ్యాఖ్యలు..., ప్రశ్నకు సంబంధం లేని వ్యాఖ్యలన్నీ కూడా సభ రికార్డుల నుండి తొలగించాలని మీద్వారా కోరుతున్నాను. శ్రీధర్ బాబు గారూ, మీరు మా గురించి లేచి చెప్పడం కాదు, మీ మంత్రులు, మీ

8*** Expunged as ordered by the Chair.
9*** Expunged as ordered by the Chair.

సభ్యులు తప్పుచేసినప్పుడు కూడా మీరు లేచి చెప్పడం మీ బాధ్యత.

(మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు తమకు మైక్‌ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిష్టరు గారూ...

శ్రీ డి. శ్రీధర్‌బాబు:-అధ్యక్షా, సభా సాంప్రదాయాలకు సంబంధించి రూల్స్, ప్రొసీజర్స్‌కు సంబంధించిన విషయంలో... మేము వారికి కూడా తెలియజేస్తున్నాం. ఎవ్వరైనా రూల్స్‌కు గానీ, ప్రొసీజర్స్‌కు గానీ, కన్వెన్షన్స్‌కు గానీ, విరుద్ధంగా పోతే, తప్పకుండా మీకు వారిపైన చర్య తీసుకునే అధికారముంది. ఎవ్వరమైనా కూడా యాస్పర్షన్స్ చేసినా తప్పకుండా, రికార్డుల నుంచి తొలగించండి అధ్యక్షా. మేము కూడా ఖచ్చితంగా దానిపైన నిలబడతాం. ఎందుకంటే, సభాసాంప్రదాయాలను పాటించాలి. డెమోక్రటిక్ స్పిరిట్‌తో ముందుకెళ్తామని నేను గౌరవ సభ్యులు హరీష్ రావుగారికి కూడా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సమయం పదకొండయ్యింది...

(మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు తమకు మైక్‌ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి: అధ్యక్షా, హరీష్ రావు గారు ఒక మాటన్నారు. దానికి ఒక్కటే సమాధానం చెప్తాను. ఇంకోటి చెప్పను. ఆయన ప్రతిపక్ష నాయకుడై ఉంటే మాట్లాడేవాడిని. ఈ పిల్లలతో ఏం మాట్లాడతాం సార్?

(సార్, మళ్ళీ ఏంటిది సార్ ఇది...అంటూ బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

సార్, ఒక్కటే సార్, ఆయనొక మాటన్నాడు... [10] ***

(బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

నా మీద ఒక్క రూపాయి, నా రాజకీయ జీవితంలో ..

(రెడీ అంటూ బీఆర్ఎస్ సభ్యుల స్పందన)

రెడీ కాదు, ఇప్పుడు పోదాం, అడ్జర్న్ చేయండి... అరే... [11] ***

(సార్, ఏంది సార్ ఇది? [12] *** అటున్నారంటూ బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

వీళ్ళా అధ్యక్షా మాట్లాడేది? నా గురించి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-(మైకు లేకుండా) సార్, ఏంటి సార్ ఇది? మీరు బాగానే చెప్తారు. ఆయన మాట్లాడేది మాట్లాడుతున్నారు. మీరు మంచిగానే చెప్తున్నారు. వాళ్ళూ పాటించాలి కదా!

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిష్టరు గారూ....

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- గౌరవ స్పీకర్ గారిని కోరుతున్నాను, అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టే కార్యక్రమం చేయాలి. ఎవ్వరైనా, ఏ యాస్పర్షన్స్ అయినా, అట్నుంచి వచ్చినా, ఇట్నుంచి వచ్చినా... వుయ్ ఆర్ వెరీ క్లియర్. మనం సభాసాంప్రదాయాలని పాటించాలి.

(బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

డెఫినెట్లీ ఎవ్వరిపైన ఎవ్వరు ఆరోపణలు చేసినా, దానికి సంబంధించి మీరు రూల్స్ ప్రకారం ఏ విధంగా మీరు చర్యలు తీసుకోవాల్నో, ఏ విధమైన స్టెప్స్ తీసుకోవాలో... మీరు తప్పకుండా చెయ్యండి అధ్యక్షా. వుయ్ ఆర్ వెరీ క్లియర్. వుయ్ ఆర్ వెరీ ఓపెన్. నేనీరోజు సూక్తులు చెప్పడం కాదు.

(బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

చెప్పాను సార్, ఏది తప్పున్నా కూడా చెప్తామని చెప్తున్నాం కదా... ఈరోజు నేను హరీష్ రావు గారికి కూడా చెప్తున్నాను. వారు చేసినా, మీరు చేసినా, ఎవరు చేసినా, which is against to the principles of the Legislature, that should be... ఆ స్టేట్‌మెంట్స్‌గానీ, అవి గానీ, డెఫినెట్లీ...

(బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

డెఫినెట్లీ సార్, మేము కాదంటలేదు, మేము చెప్తున్నాం కదా.

11.10 ఉ. **మిస్టర్ స్పీకర్:-** సమయం 11 అవుతున్నది. ప్రశ్నోత్తరాలలో రెండు మాత్రమే అయ్యాయి. ప్రశ్నకు

10*** Expunged as ordered by the Chair.
11*** Expunged as ordered by the Chair.
12*** Expunged as ordered by the Chair.

పరిమితమై ప్రశ్న అడిగితే, జవాబుకు పరిమితమై జవాబు చెబితే పది ప్రశ్నలకు సభ్యులకు న్యాయం చేసినట్లయితది.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

ఈ విధంగా అయితే చేయలేము మేము.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్ నాదొక్కటే రిక్వెస్ట్. మీరు రూలింగ్ ఇవ్వాలి, అలా ఇస్తేనే, సభ రికార్డుల నుండి తొలగిస్తున్నాం అని అంటేనే అది పేపర్లలో, టీవీలలో టెలికాస్ట్ అవ్వదు. లేకపోతే ఇబ్బందవుతుంది.

ఇంకొక చిన్న సబ్మిషన్ సార్, మనం నార్మల్‌గా రోడ్ల మీద డ్రంక్ యండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తాము. [13] ***

(ఈ సందర్భంలో రూలింగ్ పార్టీ సభ్యులచే తీవ్ర అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ...పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారూ..

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (గౌరవ రెవెన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖామాత్యులు):- అధ్యక్షా, బాగా అనుభవజ్ఞులు, చాలా సీనియర్‌మోస్ట్ మాజీ మంత్రివర్యులు హరీష్‌రావుగారు ఇంతకు ముందు మాట్లాడిన వర్డ్ చాలా బాధాకరమైంది. సభకే కాదు సమసమాజం తలదించుకునే పదం వాడటం జరిగింది. సభలో మీరు ఒక పక్క కౌంటర్ చేసుకుంటూ, ఏదో ఒక సందర్భంలో మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఏదో, ఎవరినీ కోట్ చేయకుండా, ఈ [14] *** అనే సబ్జెక్ట్ మాట్లాడినదానికే మీరు గింజుకున్నారు. వ్యక్తిగతంగా, వ్యక్తులని పాయింట్ అవుట్ చేస్తూ అనుభవమున్న మీరు ఏదైతే మాట్లాడారో అది చాలా అభ్యంతరకరమైన పదం. తప్పకుండా ఇది... మీరు మాట్లాడినా, మేము మాట్లాడినా వ్యక్తిగతంగా అది తప్పు. దీనికి సభా సాక్షిగా మీరు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

శ్రీ బీర్ల ఐలయ్య:- గౌరవ మాజీ మంత్రివర్యులు వచ్చి మాట్లాడింది ప్రతిపక్షనాయకున్ని ఉద్దేశించి మాట్లాడినట్లున్నారు. ఆయన ప్రతిపక్ష నాయకుని పాత్ర వహించక, [15] ***

(ఈ సందర్భంలో పలువురు బీఆర్ఎస్ సభ్యులు తమ తమ స్థానాల నుండి ముందుకు వచ్చి ప్రభుత్వ విప్ చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం తెలుపుతూ సభకు తీవ్ర అంతరాయం కలిగించారు)

మా గౌరవ మంత్రి మీద అలా మాట్లాడడం దుర్మార్గం. మా గౌరవ మంత్రిగారు గతంలో మంత్రి పదవిని త్యాగం చేసిన వ్యక్తి. [16] *** అంటే, మీకున్న అనుభవం మాకున్నదని మీరంటున్నారు. ఇది తప్పు. గతంలో చూడండి, [17] *** తెలంగాణ ప్రజలకు తెలువదా? [18] *** మరి మీ ప్రతిపక్ష నాయకుడు ఇవాళ ప్రతిపక్ష హోదా నిర్వహించకుండా[19] *** మీరా మా మంత్రిగురించి మాట్లాడేది? మీరా మా ప్రభుత్వం గురించి మాట్లాడేది? గౌరవనీయ కోమటిరెడ్డివెంకట్ రెడ్డిగారు మంత్రిగారు, గతంలో మంత్రిపదవికి త్యాగం చేసిన వ్యక్తి, ఆయన గురించి మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు.[20] *** ఇలా మాట్లాడడం దుర్మార్గం అధ్యక్షా. అవి రికార్డుల నుండి తప్పకుండా తొలగించాలి.[21] ***

(ఈ సందర్భంలో పలువురు బీఆర్ఎస్ సభ్యులు "అవసరమైతే చర్చకు రమ్మనండి" అని అంటూ ప్రభుత్వ విప్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలుపుతూ సభకు తీవ్ర అంతరాయం కలిగించారు)

అధ్యక్షా, తెలంగాణ కోసం వాళ్ళు డ్రామాలు ఆడితే, మంత్రి పదవికి త్యాగం చేశారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారు.

(పలువురు బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావుగారు మాట్లాడిన మాటలు గానీ, గౌరవ సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడిన మాటలు గానీ రెండింటినీ రికార్డుల నుంచి తొలగించడమైంది.

13*** Expunged as ordered by the Chair.
14*** Expunged as ordered by the Chair.
15*** Expunged as ordered by the Chair.
16*** Expunged as ordered by the Chair.
17*** Expunged as ordered by the Chair.
18*** Expunged as ordered by the Chair.
19*** Expunged as ordered by the Chair.
20*** Expunged as ordered by the Chair.
21*** Expunged as ordered by the Chair.

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారు మాట్లాడిన మాటలు కూడా పరిశీలించడం జరుగుతుంది.

MR.SPEAKER:- All the remaining Questions are deemed to have been answered.

LAQ.No.633 (24)

IMPLEMENTATION OF RESERVATIONS IN PRIVATE SECTOR

Sri K.R. Nagaraj.K, MLA:- Will the Minister (Industries and Commerce) be pleased to state:

(a) whether it is a fact that Government has allotted acres of lands to private companies in the State;

(b) whether it is also a fact that on subsidy basis, power and other facilities have been provided to the said private companies;

(c) if so, whether there is any proposal to implement reservations in the private companies who got subsidies and other facilities from the State Government;

(d) if so, the details of steps taken and to be taken in this regard?

HON'BLE MINISTER FOR INDUSTRIES AND COMMERCE (SRI DUDDILLA SRIDHAR BABU) :- (a) Yes Sir. Government is allotting lands to the private companies based on the requirement and assessment done by technical committee.

(b) Yes Sir. The Government is offering various incentives under T-IDEA and TPRIDE Schemes for promoting industries in Telangana.

The incentives include Investment subsidy, Stamp Duty reimbursement, Land conversion charges reimbursement, Land cost reimbursement in industrial parks, Power cost reimbursement, net SGST reimbursement, Pavalavaddi (Interest Subsidy), reimbursement of cost involved in skill upgradation and training, specific cleaner production measures reimbursement etc.

(c) & (d) There is no reservation in Private sector and no such proposal is under consideration. However, Government is offering additional incentives to the industries for employing more number of local persons.

Further, Government is imparting industry specific training to the youth through TASK, ATCS, DEET and Young India Skill University to improve the employability of the local youth.

LAQ.No.420 (25)

INTEREST FREE LOANS TO WOMEN

Smt Vakiti Sunitha Laxma Reddy, M.L.A.. Smt. Kova Laxmi, M.L.A.. Sri Thanneeru Harish Rao, M.L.A..Smt. Patlolla Sabitha Indra Reddy, M.L.A. and Sri Koninty Manik Rao, M.L.A.:- Will the Minister (Panchayat Raj & Rural Development) be pleased to state:

(a) whether it is a fact that the Government has announced to provide one lakh crores of Interest Free Loans to women groups in the next five years;

(b) if so; whether Interest Free Loans will be applicable to the total amount of loans to be taken by the women; the conditions applicable in this regard;

(c) the quantum of amount pending for disbursement towards Interest Free Loans and the time by which the amount will be disbursed; and

(d) the time by which the Scheme for paying Rs.2500/- per month to women under Mahalakshmi Scheme will be started?

HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (SMT D.ANASUYA):- (a) Under Indira Mahila Shakthi Policy announced by State Government vide G.O.Ms.No.16, dated: 14th March, 2024.

(i) Rupees One Lakh Crore loans will be arranged to SHGs in the next five years.

(ii) Vaddi Leni Runalu scheme will be re-introduced.

(b) The loans availed by SHGs from Banks and Stree Nidhi are eligible for Interest Subvention (Vaddi Leni Runalu) vide

G.O.Ms.No.27, dated 02.03.2015 up to loan outstanding of Rs.5.00 lakhs.

(c) The amount of Vaddi Leni Runalu pending in respect of rural SHGs under PR&RD Department is as follows:

(i) Rs.3549.31 crore Vaddi Leni Runalu pending for release for the period from April 2019 to November 2023.

(ii) Rs.298.04 cr VLR released for the period from December, 2023 to March, 2024.

(iii) Rs.474 crores VLR due for payment for April to September 2024 is under process of release.

(d) Under consideration of the State Government.

L.A.Q.No.656 (26)

RELEASE OF PENDING STAMP DUTY SHARE TO GRAM PANCHAYATS

Sri Anirudh Reddy Janampalli, M.L.A.:- Will the Minister (Panchayat Raj & Rural Development) be pleased to state:

(a) the quantum of income used to be received by Gram Panchayats earlier under Stamp Duty Share and Per Capita Income;

(b) the year in which lastly alloted funds to those Gram Panchayats under these schemes;

(c) the time by which, the Government will release these pending funds to the Gram Panchayats in this regard?

HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (SMT D.ANASUYA):-(a)(i) From 2014 to 2016 Stamp duty was allocated to Gram Panchayats directly by the concerned District Registrars. Thereafter it was released centrally to the local bodies upto 2017-18.

2016-17 Rs. 147.40 Crs.

2017-18 Rs. 200.90 Crs.

(ii) With regard to Per capita grant Govt. has released upto 2017-18.

2014-15 Rs. 2.90 Crs.

2015-16 Rs. 3.90 Crs.

2017-18 Rs. 1.95 Crs.

2017-18 Rs. 3.90 Crs.

(b) Government has released upto 2017-18.

(b)(i) The provision to collect the Stamp duty was deleted in Telangana Panchayat Raj Act, 2018.

(ii) Government is not releasing per capita grant from 2018-19 onwards.

L.A.Q No.628 (27)

ROAD UNDER BRIDGES (RUBs) IN MALKAJGIRI CONSTITUENCY

Sri Marri Rajashekar Reddy, MLA:- Will the Minister (Municipal Administration & Urban Development) be pleased to state:

(a) whether the Government has initiated any measures for effective coordination between the Railways and other relevant departments for the construction and approval of RUBs; If so, the details;

(b) whether there are any pending approvals from the Railways or other agencies, affecting the progress of RUB projects in Malkajgiri Assembly Constituency;

(c) if so, the details thereof;

(d) the steps to be taken in this regard?

HON'BLE CHIEF MINISTER - MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, GENERAL ADMINISTRATION, LAW & ORDER (SRI A REVANTH REDDY):- (a) Yes Sir.

Government is taking up various measures for the construction and approval of RUBs duly coordinating with the railways. Coordination meetings / Joint inspections are being held from time to time at various levels to address the issues.

(b) & (c) The following RUBS/ROBs at level crossings are being taken up in coordination with Railways.

1. RK Puram parallel ROB
2. RK Puram Addl. RUB
3. LC254, Shafilguda RUB

4. LC 255, Malkajgiri

5. BP9, Kakatiya Nagar

6. BP 10, Vinayak Nagar

7. LC6, Moula Ali Railway Station

8. LC2/MLY, Behind RPF Training Centre

9. BP8, Vajpayee Nagar

These works are carried out mostly on cost sharing basis or as deposit works. Coordination meetings / Joint inspections are held from time to time at various levels to address any concerns/ issues.

As per the present policy of Railways, ROB/ RUB works for elimination of LCS are to be sanctioned either on 100% cost of Railways or 100% cost of State Government / Road Owning Authority/Local Authority. Proposals at 100% Railway cost will be considered as per Railway's priority and availability of funds. Henceforth, Railways/GHMC has to take up these ROB/RUB works on their own cost as per their priority and criteria.

L.A.Q No. 577(28)

GLOBAL CAPABILITY CENTRE IN HYDERABAD CITY

Sri Malreddy Ranga Reddy:- Will the Minister (Information Technology, Electronics and Communications) be pleased to state:

(a) Whether it is a fact that several foreign companies like leading Global Provider of Technology Investment Solutions are willing to set up their Global Capability Centre (G.C.C.) in Hyderabad;

(b)If so, the details of such foreign companies and the modalities thereon; and

(c) The time by which, the G.C.C. will come into operation?

HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS AND COMMUNICATIONS (SRI DUDDILLA SRIDHAR BABU)

(a) Yes Sir.

(b) Many Global Capability Centres (GCCs) have already started their operations in Hyderabad such as Google, Amazon, Microsoft, Apple, Intel, Wellsfargo, Facebook, Pepsico, DBS, MassMutual, Goldman Sachs, Micron, FedEx etc. There are more than 200 GCCs in Hyderabad. In the last one year, major new GCCs started/announced for Telangana include Marriott, FedEx, Amgen, Cigna, etc.

(c) With already 200+ GCCs in Hyderabad, it is a continuous process to attract more GCCs to the State. The Government does a lot of initiatives and outreach activities to network with the global GCCs. The US delegations, attending World Economic Forum, inviting them for our events etc., are some of the networking platforms to showcase the advantage of Hyderabad.

L.A.Q No. 459(29)

DEVELOPMENT OF PHANIGIRI AND RUDRAMA CHERUVU AS TOURIST CENTRES

Sri Mandula Samel, MLA.:- Will the Minister (Tourism & Culture and Archaeology) be pleased to state:

(a) whether there are any proposals with the Government to develop the historical place Phanigiri and Rudrama Cheruvu as tourist spots in the Thungathurthy Constituency;

(b) if so, the details of works to be taken up; and

(c) the time by which, they will be made available for public visit?

HON'BLE MINISTER FOR TOURISM & CULTURE AND ARCHAEOLOGY (SRI JUPALLY KRISHNA RAO) :- (a) Yes Sir, With regard to Rudrama Cheruvu, no proposal has been received for its development

(b) Clearance of jungle and Conservation works to Phanigiri Buddhist Site, at Phanigiri Village, Nagaram Mandal, Suryapet District is being taken up with an estimated cost of Rs. 16.00 Lakhs under CSR funds.

Further, Government have submitted preliminary estimates to the Government of India for an extent of Rs. 1351.00 Lakhs, towards conservation of excavated structures including Tourist amenities, signages and statutory provisions.

(c) The Phanigiri Buddhist site and Site Museum are already available for the visitors.

The further works are also being taken up and are under Tender Process for the funds received under CSR.

Further, in-principle approval is awaited from the Government of India. Upon receipt of funds, works will be taken up.

L.A.Q No. 451(30)

BASIC FACILITIES IN I.T.D.A. MANNANURU AREA

Sri Chikkudu Vamshi Krishna, MLA, Sri Yennam Srinivas Reddy, MLA, Sri Balu Naik Nenavath, MLA:- Will the Chief Minister be pleased to state:

(a) Whether it has been brought to the notice of the Government that the people in several Tribal villages under the purview of Integrated Tribal Development Agency (ITDA), Mannanuru are facing severe hardships due to shortage of drinking water, lack of proper roads and basic medical facilities;

(b) Whether the Government has also noticed that due to lack of nutritious food, the tribal children are often suffering from health related problems in those tribal areas;

(c) If so, the details of such tribal villages identified; and

(d) the measures to be taken by the Government in this regard?

HON'BLE CHIEF MINISTER - MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, GENERAL ADMINISTRATION, LAW & ORDER (SRI A REVANTH REDDY):- (a) No, Sir.

There is no drinking water scarcity, since drinking water is being supplied under Mission Bagiratha by Rural Water Suppply (RWS) Department. All the villages are having road connectivity.

There are (10) Primary Health Centres, (2) Community Health Centres, (48) Sub Centres and (02) Birth Waiting Homes functioning for Tribal people residing in (88) habitations in Nagarkurnool including Scheduled area habitations. All the (75) Habitations are having pacca roads connectivity and (13) Chenchu habitations are connected with eastern roads.

(b) No, Sir.

There is no lack of nutritious food in the Tribal areas.

Nutritious food is provided to Children, Pregnant & lactating mothers in all (88) Chenchu habitations through Anganwadi Centers in (3) Integrated Child Development Scheme (ICDS) Projects of the area.

(c) Does not arise.

(d) The proposal is under examination for upgradation of health facilities, besides establishing birth waiting homes, central drugs store, exclusive separate ward for Particularly Vulnerable Tribal Groups (PVTGs), bike Ambulance and 109 vehicle, Trauma Call Centre, CT Scan machine and ventilators.

All the remaining questions are deemed to have been answered. Question hour is over.

Now, we will take up the Government Bills.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister, to move the motion.

SRI D. SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS)(DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

That the Sub-rule (4) of Rule 90 and Rules 97,98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in the

Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

1. "Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024."

2. "The Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024 listed in the Agenda for today, the 18th December, 2024 for the introduction, consideration and passing."

MR.SPEAKER:- Motion moved.

The question is:

That the Sub-rule (4) of Rule 90 and Rules 97,98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

1. Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024.

2. The Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024 listed in the Agenda for today, the 18th December, 2024 for the introduction, consideration and passing."

Those who are for the Motion,

Please say 'Ayes'

Those who are against, please say 'No.'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 are suspended for the time being in its application for the aforesaid Bill.

MR.SPEAKER:- I request the Minister for Revenue to introduce:

"That the leave be granted to introduce the Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024."

SRI PONGULETI SRINIVAS REDDY: (HON'BLE MINISTER FOR REVENUE, HOUSING AND INFORMATION & PUBLIC RELATIONS):- Hon'ble Speaker Sir, I beg to introduce:

"That the leave be granted to introduce the Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024."

Motion moved. The question is:

"That the leave be granted to introduce the Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024."

Those who are for the Motion,

Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Bill is carried and the Bill is introduced.

I request the Minister for Revenue to move the motion for taking into consideration of the Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024.

SRI PONGULETI SRINIVAS REDDY (HON'NLE MINISTER FOR REVENUE, HOUSING AND INFORMATION & PUBLIC RELATIONS):- Hon'ble Speaker Sir, I beg to move:

"The Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved.

I request the Minister to explain.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (గౌరవ రెవెన్యూ మరియు గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాల శాఖా మాత్యులు):- అధ్యక్షా... మీకూ, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ సభలో ఉండే సభ్యులకి, అదే రకంగా తెలంగాణ రాష్ట్రంలోని భూములున్న ఆసాము లందరికీ, ఈ బిల్లుని ఈ సభలో ప్రవేశపెట్టే అవకాశం కల్పించిన ఇందిరమ్మ ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను.

(హర్షధ్వానాలు)

ఈరోజు ఒక చరిత్రాత్మకమైన రోజు. అద్భుతమైనటు వంటి ప్రగతికి బాటలు వేసే రోజు. భూమి చుట్టూ మనిషి

జీవితం ముడిపడి ఉంటుంది. తరతరాలుగా మనిషి జీవితానికి భూమికి విడదీయరాని అనుబంధం ఉంది. భూమి పేదరికాన్ని దూరం చేస్తుంది. ఆత్మగౌరవంతో బ్రతికే అవకాశాన్నిస్తుంది. కష్టానికి తగిన ఫలితాన్నిస్తుంది. గ్రామాల్లో భూమే ప్రధాన జీవనాధారం. భూమిని నమ్ముకొని బ్రతికే కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలది. కానీ, గత ప్రభుత్వం దీనిని విస్మరించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు 1971లో తీసుకువచ్చిన ROR చట్టం, 49 ఏండ్లు విజయవంతంగా ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, రాష్ట్ర విభజన జరిగిన తరువాత కూడా సుమారు ఏడు సంవత్సరాలు ఆ చట్టమే ఉన్నది. ప్రజల అవసరాలే లక్ష్యంగా అసైన్డ్ ల్యాండ్స్ మొదలు అనేక విధాన నిర్ణయాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చింది. కాంగ్రెస్ అంటేనే ప్రజలకి ఒక భద్రత, భరోసా. అందుకే, ఇప్పటికీ ఇందిరమ్మన్నా, ఇందిరమ్మ ప్రభుత్వం అన్నా ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూస్తున్నారు.

(హర్షధ్వానాలు)

కానీ, వేలాది పుస్తకాలు చదివిన మేధావి, 2020 – ROR చట్టం ద్వారా తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో మూడేళ్ళలోనే లక్షలాది కొత్త సమస్యలు తలెత్తాయి. కొండ నాలుకకు మందు వేస్తే, ఉన్న నాలుక ఊడినట్లు ధరణి పరిస్థితి తయారైంది.

11.20 ఉ. రెవెన్యూ అధికారుల స్థాయిలో పరిష్కారం కావలసిన అనేక సమస్యలు కోర్టుల దాకా వెళ్ళవలసి వచ్చింది. నాలుగు గోడల మధ్య కూర్చుని వారికి అనుకూలంగా ఉండేలా ధరణిని అప్పటి పాలకులు బలవంతంగా ప్రజల నెత్తిన రుద్దిన మాట వాస్తవమా కాదా? అటుపక్కన ఉన్న నా సహచర సభ్యులకు కూడా ఆ విషయం తెలుసు. భూ యజమానికి తెలియకుండానే చేతులు దాటిపోయేలా చేసింది, కాళ్ళ క్రింద నేల కదిలిపోయినా పేదలు వారి ఆవేదన చెప్పుకోవడానికి మార్గమంటూ ఏమీ లేకుండా పోయింది. అందుకే మా నాయకుడు ఈనాడు పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీగారు ఎన్నికల సమయంలో..

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, ఒక్క నిమిషం..

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- ధరణిని అరేబియా మహాసముద్రంలో వేస్తామని హామీ ఇచ్చాం. మా హామీని తెలంగాణ ప్రజలు పూర్తిగా విశ్వసించి మాకు అధికారాన్ని అప్పగించారు. దానికి అనుగుణంగా గౌరవ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కానీయండి, మా ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కగారు కానీయండి, పాదయాత్ర చేసేటప్పుడు ఎన్నికల ముందు ఏదైతే ఇందిరమ్మ రాజ్యం వస్తే, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాం. అన్నమాట ప్రకారం మాట తప్పని ఇందిరమ్మ రాజ్యంలో కొద్దిగా లేటు అయినా ఇచ్చిన మాటను నెరవేర్చే దిశలో ధరణినే కాదు, ఇద్దరు వ్యక్తులు తయారు చేసిన ఆనాటి లోపభూయిష్టమైన ఆర్.ఓ.ఆర్ చట్టం-2020ని కూడా పూర్తిగా ప్రక్షాళన చేసి, ఇప్పుడు భూ భారతిని తెచ్చుకోవడం జరుగుతుంది. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా సి.ఎం రేవంత్ రెడ్డిగారి సూచనల మేరకు ధరణి కష్టాలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి భూ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాం. అనేకసార్లు వివిధ రాష్ట్రాలలో పర్యటించి అక్కడ రెవెన్యూ చట్టాలని క్షుణ్ణంగా..

శ్రీ టి. హరీష్ రావు:- సార్ ఒక్క నిమిషం, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్, ఒక్క నిమిషం ప్లీజ్..

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- ఒక్కసారి నేను మాట్లాడటం అయిపోయిన తరువాత మీరు మాట్లాడుదురు గాని.

శ్రీ టి.హరీష్ రావు:- సార్, నో కాంట్రావర్సీ.. ఒక్క నిమిషం ప్లీజ్.

మిస్టర్ స్పీకర్:- మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్ ఓన్లీ సబ్మిషన్. ఇంత ఇంపార్టెంట్ బిల్లు.. మీరు రూల్ సస్పెండ్ చేసి బిల్లు ప్రవేశ పెట్టారు ఇప్పుడే బిల్లు మీద డిస్కషన్ అంటే, బిల్లు కాపీయే మా చేతికి రాకుండా మేము ఏం మాట్లాడాలి సార్? మొన్న జరిగిన బి.ఏ.సిలో ఏమి మాట్లాడుకున్నాం సార్?

బి.ఏ.సి మినిట్స్ కూడా ఈ నిమిషానికీ మా చేతికి రాలేదు. బి.ఏ.సి మినట్స్ రావు, అసలు ఏ బిల్లు ఎప్పుడు పెడతారో తెలవదు. మీ ఇష్టం ఉన్నప్పుడు రూల్ సస్పెండ్ చేసి, బిల్లు టేబుల్ మీద పెట్టి ఇప్పుడే మాట్లాడండి అంటే అసలు ఆ బిల్లేమా చేతికి రాకుండా , బిల్లు మేము చదవకుండా ప్రతిపక్షం ఎట్లా చర్చలో పాల్గొంటది? మన రూల్ పొజిషన్ గురించి అసెంబ్లీ ఏమి చెపుతదంటే, ఏ బిల్లు అయినా సరే ముందురోజు ప్రవేశ పెట్టి, సభ్యులు చదువుకున్న తరువాత మరుసటిరోజు వచ్చి మాట్లాడాలి. అసెంబ్లీని ఇంకా రెండు మూడు రోజులైనా నడుపుతారు కదా మీరు. ఓకే., మంత్రిగారిని మాట్లాడమనండి. We will come prepared. ఈ బిల్లుమీద మంచి సూచనలు ఇస్తాం. చర్చ చేద్దాం. మంచేంది, చెడేంది మేం మాట్లాడతాం. దయచేసి సమయం ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- తప్పకుండా అధ్యక్షా. ఈరోజు గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు బి.ఏ.సికి సంబంధించిన సమాచారం గురించి అడిగారు. సభలో ప్రతి గౌరవ సభ్యుడి టేబుల్ మీద రిపోర్టును లెజిస్లేచర్ సెక్రటేరియట్ పెట్టడం జరిగింది.

శ్రీ టి. హరీష్ రావు:- రాలే, రాలే. మా టేబుల్ మీద పెట్టలేదు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అజెండాలో బి.ఏ.సికి సంబంధించిన అంశం పెట్టడం జరిగింది. సరే వారు సమయం కావాలని అడుగుతున్నారు. భూ భారతికి సంబంధించిన ఆబ్జెక్టివ్‌ని వివరంగా మంత్రిగారు చెప్పిన తరువాత విరామం ఇవ్వండి అధ్యక్షా. విరామం ఇచ్చిన తరువాత మళ్ళీ తిరిగి కంటిన్యూ చేయండి అధ్యక్షా. బిల్లు పరంగా పూర్తి స్థాయిలో చర్చ చేయండి, మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ టి. హరీష్ రావు:- ఈరోజు ఎట్లా అయితది సార్? స్పీకర్ సార్ ఒక నిమిషం..

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- గౌరవ మాజీమంత్రివర్యులు హరీష్‌రావు గారు ఏదైతే రెయిజ్ చేశారో, నేను కాంట్రావర్సీ మాట్లాడటం లేదు కానీ హరీష్‌రావుగారు కూడా వారి సూచనలు లిఖిత పూర్వకంగా మాకు ఇవ్వడం జరిగింది. వాటిని కూడా ఈ బిల్లులో పొందిపరచబడినాయి.

ఏదైతే హరీష్ రావు గారు ఆనాడు 2020 చట్టాన్ని తయారుచేసిన నాడు వారు అక్కడ ప్రధానమైన స్థానంలో ఉన్నారు. నాకు తెలిసి ధరణి పోర్టల్‌కి వారు ఛైర్మన్ అనుకుంటా. ఛైర్మన్ లేదా ఒక కమిటీలాగో ఏదో పెట్టారు. 2022వ సంవత్సరంలో కేసీఆర్ గారి నియోజకవర్గంలో ములకలపల్లి మండలంలో ఒక గ్రామాన్ని మోడల్‌గా మీరు తీసుకుని చేస్తే ఈ ధరణి మీద వచ్చిన అభ్యంతరాలు అన్నీ కూడా క్షుణ్ణంగా గౌరవ మాజీమంత్రివర్యులు హరీష్‌రావుగారికి కూడా తెలుసు. అక్కడ కూర్చున్న వాళ్లందరూ కూడా ఈ చట్టంతో ఆనాటి ధరణితో బాధితులే.

ఆనాటి దొరల గడీలలో కూర్చుని తయారు చేసిన 2020 చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలు కోరుకునే విధంగా తెలంగాణ భూభారతి డ్రాఫ్ట్ బిల్లుని ఇదే అసెంబ్లీలో, ఇదే సంవత్సరం ఆగస్టు 2వ తారీఖున ప్రవేశ పెట్టి, షార్ట్ డిస్కషన్‌ని కూడా ఈ అసెంబ్లీ సాక్షిగా , తమరి సాక్షిగా డిబేటు కూడా చేయడం జరిగింది అధ్యక్షా.

ప్రజల నుంచి రావలసిన ఉద్దేశాలతో అదేరోజు సిసిఎల్‌ఏ వెబ్‌సైట్‌లో కూడా ముసాయిదా బిల్లుని, డ్రాఫ్ట్ బిల్లుని వెబ్‌సైట్‌లో పెట్టి సుమారు 40 రోజులు ఆ వెబ్‌సైట్‌కి అనేకమంది కవులు, మేధావులు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, ఉద్యమకారులు అదేరకంగా ఇందాక నేను చెప్పినట్లు గౌరవ హరీష్‌రావుగారు కూడా ఏడు పేజీల లెటరు రాయడం జరిగింది. అదేరకంగా మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్ గారు కూడా ఐదు పేజీల లెటరు డ్రాఫ్ట్ చేయడం జరిగింది. ఈ రకంగా వందలాది రిప్రెంజెంటేషన్లు, సూచనలు ఈ డ్రాఫ్టు దానిమీద ఇవ్వడం జరిగింది. వాటిలో ప్రజలకు మంచి జరిగేవి, ప్రజలకు ఉపయోగకరమైనవి, ప్రజలకు మంచి

జరుగుతది అనుకున్న వాటన్నిటినీ ఈ డ్రాఫ్టులో పొందుపరచడం జరిగింది అధ్యక్షా.

అదేరకంగా ఈ డ్రాఫ్టుని ఒక వెబ్‌సైట్‌లో పెట్టడమే కాదు, లిఖిత పూర్వకంగా వారి అభ్యర్థనలు తీసుకోవడమే కాదు, 33 జిల్లాలలో, కలెక్టరేట్లలో దీనిమీద విస్తృతంగా ఒక రోజు డిబేట్ చేసి ఆ సూచనలన్నిటినీ కూడా తెప్పించుకుని ఈ కొత్త ఆర్.ఒ.ఆర్ చట్టం ఏదైతే భూ భారతి ఉందో దీన్ని ఈనాడు తమరి ద్వారా ఈ సభకి పరిచయం చేయడం జరిగింది అధ్యక్షా.

అదేరకంగా చివరికి 2020 చట్టంలో, ఒక చట్టం మీద ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి ఇన్ని రోజులు డిబేట్ చేసి, ఇంత క్షుణ్ణంగా పరిశీలించి, పరిపరి విధాలుగా దేశంలో ఉండే సుమారు 18 రాష్ట్రాలలోని ఆర్.ఓ.ఆర్ చట్టాలని క్షుణ్ణంగా పరిశీలించి ఈ డ్రాఫ్టు చట్టం తయారు చేయడం జరిగింది అధ్యక్షా.

అంతేకాదు, ఈ చట్టంలో గతంలో ఏ పొరపాట్లు జరిగాయో ఈ సభ ద్వారా గతంలో షార్టు డిస్కషన్ జరినపుడు చెప్పాను. మళ్ళీ కూడా తమరి ద్వారా ఈ సభకే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈరోజు లక్షలాది మంది చట్టం ఎలా ఉంటదని గడిచిన ఈ సంవత్సరం నుంచి ఎదురు చూస్తున్నారు. వారందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ఈ చట్టాన్ని ఈరోజు తయారుచేయడం జరిగింది.

ఉదాహరణకి మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలంలో నారాయణపురం అనే గ్రామం ఉంది. ఈ నారాయణపురం గ్రామంలో టి.ఆర్.ఎస్ పార్టీకి సంబంధించిన ఎం.పి.టి.సి ధరావత్ రవి అని ఉంటారు. ఈ ధరావత్ రవి ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత నా దగ్గరకే సుమారు ఒక వందమందితో ఒక నాలుగైదు సార్లు సెక్రటేరియట్‌లో ఉన్నప్పుడు వచ్చారు. వారి ఆవేదన, బాధ ఏంటి అంటే.. ఈ 2020 చట్టం రాకముందు, ఈ ధరణి పోర్టల్ లేనపుడు ఆ గ్రామంలో గిరిజనులకు సంబంధించిన సుమారు1398 ఎకరాల 3 గుంటలు, సర్వే నెం.149, 150, 154,165, 166. 168., ఈ సర్వే నెంబర్లు గల భూమి ధరణి రాకముందు.... పాస్ బుక్కులు ఉన్నాయి అధ్యక్షా. ఈ పాసు బుక్కులున్న భూమి ధరణి అనే కాన్సెప్టు ఏదైతే తీసుకువచ్చారో, ఏదైతే 2020 చట్టాన్ని తీసుకువచ్చారో, ఈ చట్టంతో ఆ నిరుపేదలైన గిరిజనులు వారికి తరతరాల నుంచి అనుభవిస్తున్న ఈ భూమిమీద మీకు ఏమీ హక్కు లేదు, ఇదంతా ఫారెస్టు ల్యాండు అని తేల్చడం జరిగింది.

11.30 ఉ. అది ధరణి వెబ్‌సైట్‌లో కూపించడం వల్ల. ఆ ఎంపిటిసి అనేక పర్యాయాలు, అనేక సందర్భాలలో ఆ ప్రాంతానికి పోయే మా సహచర మంత్రులను, ప్రజా ప్రతినిధులను కానివ్వండి వందలాది మంది ప్రజలు చెప్పులరిగేలా తిరిగారు. కాని వారు ఏర్పాటుచేసిన ధరణి, వారి ప్రజాప్రతినిధి ఎంపిటిసికి కూడా న్యాయం చేయలేనటు వంటి పరిస్థితిలో ఆ చట్టాన్ని, ఆ వెబ్‌సైట్‌ని వాళ్లు ఏర్పరచుకుని, బాధపడిన సందర్భాలు ప్రత్యక్షంగా ఇందిరమ్మరాజ్యం వచ్చిన తరువాత నాకు గాని, మిగతా నా సహచర మంత్రులకు గాని ఆ రవి అనే వ్యక్తి వచ్చి చెప్పడం జరిగింది. దాని పరిష్కార మార్గం చాలావరకు ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదోళ్ల ప్రభుత్వం కాబట్టి దాని పరిష్కార మార్గం కనుక్కునే విధానం చేపట్టడం జరిగింది. ఇలా ఒక ఉదాహరణ తమ దృష్టికి తెచ్చాను. లక్షలాది మంది ఈ తెలంగాణ రాష్ట్రంలో ఈ ధరణి వల్ల కాని, 2020 చట్టం వలన కాని ఇబ్బంది కలిగిన మాట ముమ్మాటికి వాస్తవం. అటు పక్కన కూర్చున్న సభ్యులు ప్రత్యక్షంగా చెప్పలేకపోవచ్చు. ఆ పేర్లు కూడా నేను కోట్ చెయ్యను. అనేక సందర్భాలలో నేను రెవెన్యూ మంత్రయిన తరువాత ఆనాటి ప్రభుత్వంలో జరిగిన ఇబ్బందులు, కష్టాలు వాళ్లు ప్రత్యక్షంగా చెప్పినవి కోకొల్లలుగా ఉన్నాయి.

అంతేకాదు, ఈ ధరణిని తీసుకొచ్చేటప్పుడు ఒక ఆలోచనతో కాకుండా, అర్ధరాత్రి ఈ ధరణిని ప్రమోట్ చేయడం వల్ల, వ్యవసాయేతర భూములైతే నాలుగు నెలలు రిజిస్ట్రేషన్లు లేవు. ఆ వ్యవసాయేతర భూ ఆసాములంతా రోడ్డెక్కారు. అదే విధంగా వ్యవసాయ భూములైతే సుమారు రెండు నెలల పాటు రిజిస్ట్రేషన్లు లేవు. దాంతో సామాన్య

ప్రజానీకం, భూముల మీదే ఆధారపడిన ప్రజానీకం ఆ భూమిలో కొద్దో గొప్పో అమ్మి కొడుకుల పెళ్లో, బిడ్డల పెళ్లి చేయాలనుకునే వారు ఆ సౌకర్యం లేని కారణంగా చదువుల కోసం ఆ కొద్ది ఆస్తిని అమ్మి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆ ఆస్తులను అమ్ముకోవాలంటే ఈ ధరణి పోర్టల్ వల్ల, 2020 చట్టం వల్ల సామాన్య ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారు అన్నది మనకు తెలియనిది కాదు. ఇది ఆ నాటి ప్రభుత్వాన్ని విమర్శించాలనో కాదు. ఉద్దేశపూర్వకంగా ఎన్నికల ముందు మేము అన్నాము కాబట్టి భేషజాలకు పోయి ఈ చట్టాన్ని మార్చాలనో మా ఉద్దేశం కానే కాదు అధ్యక్షా.

ఈ చట్టంలో మంచి అంశం కూడా ఒకటుంది. ఆ వివరాలు చెప్పేటప్పుడు తప్పకుండా మంచి చేసినదాన్ని ఆనాటి ముఖ్యమంత్రిగారు కానివ్వండి, వారికి సూచనలిచ్చిన సలహాదారులను కూడా తప్పకుండా పొగడడం కూడా జరుగుతుంది అధ్యక్షా. ఇక్కడ ఉద్దేశపూర్వకంగా, వ్యక్తిగతంగా ఏదో ప్రతిపక్షాన్నంటే మాకేదో కలిసొస్తుందనే ఆలోచన ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో మాకు గాని, మా నాయకులు రేవంత్‌రెడ్డి గారుగాని, మా సహచర మంత్రులకు గాని, సభ్యులకు గాని ఎవరికీ లేదన్నది తమరి ద్వారా ప్రధాన ప్రతిపక్ష నాయకులకి ఈ వేదిక ద్వారా తెలియజేస్తున్నాను. ఈ ధరణితో, ఈ 2020 చట్టంతో ఏదైతే అధికారంలోకి వస్తే, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత బంగాళాఖాతంలో వేస్తామన్న దాన్ని, గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రతి కుంట భూమి ఉన్న వ్యక్తి కూడా ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. ఎప్పుడైతే అనేక వేదికల్లో గౌరవ రేవంత్‌రెడ్డిగారు గాని, మిగతా నాయకులుగాని బంగాళాఖాతంలో వేస్తామన్న దాన్ని ఆనాటి ముఖ్యమంత్రిగారు, ఈనాటి ప్రధాన ప్రతిపక్ష నాయకులు అనేక వేదికల మీద చెప్పారు అధ్యక్షా, అద్భుతమైన చట్టాన్ని నేను తీసుకొస్తే, మీ అందరికీ ఉపయోగకరమైన చట్టాన్ని నేను తీసుకొస్తే, తెలివిలేని ఆ దద్దమ్మలు, ఆలోచన లేని ఆ మూర్ఖులు ఈ ధరణి చట్టాన్నట బంగాళాఖాతంలో వేస్తారట. మీరు బంగాళాఖాతంలో వేస్తామన్న ఆ పార్టీని, ఆ వ్యక్తులని బంగాళాఖాతంలో వేయమని అనేక వేదికల మీద, అనేక సందర్భాలలో ఆ గౌరవ మాజీ ముఖ్యమంత్రిగారు సంబోధించారు అధ్యక్షా. ప్రజలకు ఒక క్లారిటీ ఉంది. ఒక చట్టం చేసినా, ఒక జీ.వో. ఇచ్చినా, ఒక మెమో ఇచ్చినా, పరిపాలనాదక్షులుగా ఉన్న మనం మన సొంత అభిప్రాయాలు సామాన్య ప్రజల మీద రుద్దితే, సామాన్య ప్రజల అభిప్రాయాలకి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదనుకుంటా అధ్యక్షా. ఆ ఫలితాలు, ఏదైతే ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రం వచ్చిన దాంట్లో నాలుగు కారణాలుంటే, ఈ ధరణి, ఈ 2020 ఆర్వోఆర్ చట్టం అని తమరి ద్వారా ఈ సభలో ఉన్న నా సహచర మిత్రులకే కాదు, గడచిన ఎన్నికల్లో ఓట్లేసి, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చుకున్న ప్రతి ఒక్కరికీ తెలుసు కాబట్టి, మరొక్కసారి దాన్ని గుర్తు చేయాల్సిన బాధ్యత నా మీద ఉంది కాబట్టి తమరికి సవినయంగా ఈ సభలో ఉన్న సభ్యులకి వివరించుకుంటున్నాను.

ఈ తెలంగాణ భూ భారతి ఆర్వోఆర్–2024 చట్టంలో కొన్ని ప్రధానమైన అంశాలని తమరి ద్వారా ఈ సభలో ఉన్న సభ్యులకే కాకుండా, రాష్ట్రంలో ఉండే లక్షలాది రైతన్నలకు, భూమినే నమ్ముకుని, భూమే వారి జీవితం అనుకునే వారికి ఉపయోగపడే విధంగా కొద్దిగా సమయం తీసుకున్నా, అనుకున్న టైంకి ఇవ్వలేకపోయినా, సంవత్సరం అయింది, ఇంకా మీ చట్టం ఎప్పుడు తీసుకొస్తారు, ధరణిని ఎప్పుడు బంగాళాఖాతంలో వేస్తారని అనేక సందర్భాలలో అనేక మంది మిత్రులు వేదికల మీద కూడా వక్ర రూపంలో మాట్లాడారు. లేటయిన మాట వాస్తవం. నాకు తెలిసి ఈ ధరణిని, ఈ చట్టాన్ని తయారుచేసే దానిలో ఒక కమిటీని ఏర్పాటుచేశాము. ఆ కమిటీ అనేక పర్యాయాలు, నాకు తెలిసి 22,23 సార్లు ప్రజల నుండి వివిధ అభిప్రాయాలు సేకరించిన తరువాత కూడా డ్రాఫ్టులు మారుస్తూ, మారుస్తూ రాత్రి కూడా ఒకటి, రెండు అంశాల గురించి పరిపరి విధాలుగా ఆలోచించి సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ఈ చట్టాన్ని తేవాలని, ఆ దిశలో లేటయింది తప్ప, చట్టాన్ని సభలో

ప్రవేశపెట్టాలి అనుకుంటే, ఏదో ఒక చట్టం ప్రజల మీద, సామాన్యుల మీద రుద్దాలి అనుకుంటే ఇంత టైం పట్టి ఉండేది కాదు అధ్యక్షా. ఎందుకంటే ఒక చట్టాన్ని చేసేటప్పుడు, ఆ చట్టంలో గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ తిరిగి పునరావృతం కాకుండా ఉండే విధంగా పరిపరి విధాలుగా ఆలోచించి, ప్రతి లైను క్షుణ్ణంగా పరిశీలించి, అనుభవజ్ఞులైన అధికారులే కాదు, మేధావులతో చర్చించి ఈ చట్టాన్ని తయారుచేయడం జరిగింది అని తమరి ద్వారా ఈ సభలో ఉన్న సభ్యులకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను అధ్యక్షా.

11.40 ఉ. ప్రధానంగా కొన్ని అంశాలను తమరి ముందు ఉంచుతాను. ఈ 2020 చట్టంలోని తప్పులను అధ్యాయనం చేసి, ఈ 'భూ భారతి' ద్వారా ఈ రాష్ట్రంలో ఎవరైతే పూర్తిగా భూములున్న నిరుపేదలున్నారో, 5,10,20 గుంటల భూములున్నవాళ్లు, ఆ భూమి ఫిజికల్‌గా అంటే వాళ్లు పొజిషన్‌లో ఉన్నారే తప్ప, పేపర్ మీద లేకుండా ఇబ్బంది పడుతున్న భూములున్న ప్రతి వారికి, పూర్తి భద్రత కల్పించే విధంగా ఈ 2024 చట్టాన్ని తయారుచేశామని సవినయంగా మరొక్కసారి తెలియజేస్తున్నాను.

ధరణీలో 18 లక్షల 26 వేల ఎకరాలకు సంబంధించి పార్ట్-బి లో ఉంది. ఈ పార్ట్-బి లో ఉండే 18 లక్షల 26 వేల ఎకరాలను ఈ చట్టం ద్వారా అది ప్రైవేటు భూమి, గవర్నమెంటు భూమి, ప్రైవేటు భూమి అయి 2014వ సంవత్సరం కంటే ముందు పాస్‌బుక్స్ ఉంటే, ఏ కారణం చేత దానిని ఈనాడు పార్ట్-బిలో పెట్టారు? ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నట్లైతే దాని గురించి మనం దీనిలో చర్చించడం లేదు. ఎందుకంటే కోర్టు నిర్ణయించిన తరువాతే దానిని మనం పరిష్కరించగలుగుతాము. అదే రకంగా ప్రభుత్వానికి సంబంధించిన ఫారెస్ట్ ల్యాండ్, వక్ఫ్‌బోర్డు ల్యాండ్, దేవాలయ భూములు కావచ్చు, ఇతరత్రా ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలో ఉన్న భూములను బైఫర్‌కేట్ చేసి ప్రజలకు సంబంధించిన ఆస్తులకు పూర్తి భద్రత ఈ పార్ట్-బిలో ఉన్న వాటిని ఈ చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుంది అధ్యక్షా.

అదే రకంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే ఇండ్లు ఉన్న స్థలాలకు, ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండే స్థలాలకు ఏ రకమైన టైటిల్ ఉండదు, ఏ రకమైన పేపర్ ఉండదు. అటువంటి ఆబాదీ భూములు గానీ, గ్రామ కంఠాలు గానీ, వీటిని ఆబాదీ భూములకు, గ్రామ కంఠాల భూములకు పరిష్కార మార్గాన్ని కనుగొనేది ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది. ఈ ఆబాదీ భూములకు రాబోయే రోజుల్లో వాటికి కూడా చట్టబద్ధతతోబాటు వారికి హక్కు ఉన్న ఒక కార్డును పూర్తిగా ఈ చట్టంలో పేర్కొనబడింది. అదే రకంగా భవిష్యత్తులో భూ వివాదాలకు పరిష్కార మార్గంగా ఏదో ఒకటి కనుక్కోవలసిన అవసరం ఉంది. భూములు, పాస్‌బుక్కులు ఒకరి పేరుతో ఉంటాయి, పొజిషనల్‌లో ఒకరుంటారు. పొజిషన్ ఎక్కువ ఉండి పాసుబుక్కు తక్కువ ఉంటది, పాసుబుక్కు ఎక్కువ ఉండి పొజిషన్ తక్కువ ఉంటది. దీనికి పరిష్కారం పొజిషన్‌లో ఎవరికీ ఎంత భూమి ఉందో సర్వే చేయాల్సిన అవసరం ఉంది. దీనికి శాశ్వత పరిష్కారం తెలంగాణలో ఉండే ప్రతి ఎకరాకి భద్రత కల్పించాలంటే పొజిషన్‌లో ఎవరున్నారు అనేది సర్వే చేసి దానికి సంబంధించిన భూ రికార్డ్, పూర్తి హక్కులు కల్పించేది ఈ చట్టంలో పేర్కొనబడింది. ఇది కష్టంతో కూడుకున్న పనే. కొన్ని చోట్ల ఒక 5 శాతం, 10 శాతం వివాదాలొచ్చే మాట వాస్తవం. అయినా కూడా ఇప్పుడే కాకుండా ఒకపద్ధతి ప్రకారం దీనిని సేకరించే విధంగా చట్టంలో ప్రొవిజన్ కల్పించడం జరిగింది.

అదే రకంగా రిజిస్ట్రేషన్ చేసేటప్పుడే దస్తావేజులు ఉన్న రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడే ఆ భూమిని ఎవరైతే కొనుక్కుంటారో, వారికి అదే నిమిషంలో మ్యుటేషన్ కలిగే అవకాశాన్ని గత ప్రభుత్వం కల్పించింది. నాకు ఒక డాక్యుమెంట్ ద్వారా ఒక ఆస్తి సంక్రమిస్తే ఆ ఆస్తిని నేను వేరే వారికి అమ్ముకుంటే, అమ్ముకునేటప్పుడు నా ఆస్తి టైటిల్‌లో నా పేరు ఉంటే, వెంటనే ఆ ఆస్తిని కొనుక్కునే వారికి కూడా మ్యుటేషన్ చేసే అంశాన్ని అన్నింటికి అదే పెట్టారు. మేము ఈ చట్టంలో దీనిని మూడు రకాలుగా విభజించడం జరిగింది. మొదటి అంశానికి సంబంధించి ఏదైతే క్లియర్ టైటిల్‌తో భూములు

అమ్ముకునేటప్పుడు, కొనుక్కునేవారికి డాక్యుమెంటుతోపాటు మ్యుటేషన్ కూడా చేసే హక్కు 2020 చట్టంలో ఆనాటి మాజీ ముఖ్యమంత్రిగారు పెట్టడం జరిగింది. దానిని ఎటువంటి భేషజాలకు పోకుండా, అది మంచిది కాబట్టి, దానిని as it is గా ఉంచడం జరిగింది. అది ఒక్కటే ఈ 2020 చట్టంలో మంచి కార్యక్రమం. దానిలో కూడా ఒకటి మిస్ అయ్యారు. ఏం మిస్ అయ్యారంటే గౌరవ హరీష్‌రావుగారు రాసిన లెటర్లలో కొన్ని అంశాలలో ఇది కూడా మెన్షన్ చేయడం జరిగింది. దానిని కూడా ఈ చట్టంలో పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఏదైతే డాక్యుమెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ జరిగిందో, మ్యుటేషన్ అయ్యిందో దానిలో కూడా ఏమన్నా అబ్జెక్షన్స్ ఉంటే ఏదో ఒక ప్లాట్‌ఫారం మీద వాళ్లు అప్లై చేసుకునే విధంగా ఈ డాక్యుమెంట్ MRO గారి దగ్గర రిజిస్ట్రేషన్ అవుతుంది కాబట్టి, నెక్స్ట్ అప్పీలు అథారిటీ RDO గారికి, Collector గారికి పెట్టడం జరిగింది. ఎవరికైనా అభ్యంతరం ఉంటే అప్పీలు అథారిటీని ఈ చట్టంలో పొందుపరచడం జరిగిందని తమరి ద్వారా ఈ సభ్యులకు, ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.

అంతేకాకుండా, వారసత్వ పరంగా, వంశపారం పర్యంగా ఏ భూములైతే ఆ కుటుంబాలకు సంక్రమిస్తాయో, ఆ వచ్చే భూములను వారు రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు గత చట్టంలో ఇందాక డాక్యుమెంట్‌తో ట్రాన్స్‌ఫర్ అయ్యే విధంగానే, అంటే అదే విధంగా ఇక్కడ కూడా, ఆనాటి 2020 చట్టంలో ఉంది. దానితో వంశపారం పర్యంగా వచ్చే టైటిల్‌కు సంబంధించిన ఆస్తుల విషయంలో అనేక గ్రామాలలో, పట్టణాలలో ఈ విషయంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ కారణంగా వంశపారం పర్యంగా ఏ ఆస్తులైతే వస్తున్నాయో, ఏ ఆస్తులనైతే రిజిస్ట్రేషన్ చేస్తున్నారో దానిని as it is గా స్పాట్‌లోనే మ్యుటేషన్ చేయకుండా వంశపారంపర్యంగా ఎంతమందికి ఆ ఆస్తి మీద హక్కు ఉందో, ఒక్కసారి పునఃపరిశీలన చేసుకొని దానికి కూడా ఒక కటాఫ్ తేదీని పెట్టి, ఆ కటాఫ్ తేదీ ప్రకారం దానిని మ్యుటేషన్ చేయాలనేది ఈ చట్టంలో పొందుపరచబడింది. అక్కడి నుండి వారికి ఏదైనా సమస్య ఉంటే, ఎటువంటి ఇబ్బంది ఉన్నా, దానికి సంబంధించిన డాక్యుమెంటును RDO గానీ, కలెక్టర్‌గారు కూడా నెక్స్ట్ అప్పీలు అథారిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ రిజిస్ట్రేషన్‌లో ప్రధానమైనది మూడవ భాగం అధ్యక్షా. వారసత్వం, క్లియర్ టైటిల్‌తో కాకుండా, కోర్టుల ద్వారా, ORC ద్వారా 38-E, XIII-B ద్వారా.. ఇలా ఒక 14 రకాలైన అంశాలున్నాయి. ఈ 14 రకాల అంశాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు MRO గారు చేస్తే , రిజిస్ట్రేషన్ చేసిన MRO గారిది, మ్యుటేషన్ చేసే హక్కు ఆర్‌డిఓ గారికి పెట్టడం జరిగింది. ఈ ఆర్‌డిఓ గారికి పెట్టడం వల్ల ఒకసారి క్రాస్‌చెక్ చేయడం జరుగుతుంది, అదే రకంగా ఆర్‌డిఓ గారి పైన ఉన్న.....,

మిస్టర్ స్పీకర్:- అక్బరుద్దీన్‌గారూ..

11.50 ఉ. **SRI AKBAR UDDIN OWAISI:-** Hon'ble Speaker Sir, I just need one clarification from the Chair. The Bill has been introduced now. The salient features are being read by the Hon'ble Minister saheb. So, I would like to know whether we will be getting a chance for giving our amendments or not. Because, I was told and informed that it has been suspended and it has been announced by the Chair. I just went and asked the Secretary to State Legislature. He clarified that it has been announced in the House that the Bill will be introduced and today itself the Bill will be cleared. So, I would like to tell about the rule position Sir. The rule says that you have to give some time, and a minimum time of at least 12 hours needs to be given for the Members to submit their amendments.

Last night also at 12 'o' clock in the midnight, the Agenda was placed in the website of the Legislature Sir. We are receiving the Agenda in the midnight and this Bill is such a lengthy one. If sufficient time is given to us, we can prepare and give our amendments. We can give our good suggestions also in this Bill Sir. Because, earlier Government had committed big mistakes and

blunders and we do not want the Congress Government to repeat the same mistakes even now. So, I would like to kindly request the Hon'ble Speaker to give us time to submit our amendments. We can continue this Debate tomorrow after the briefing of the Hon'ble Minister on the Bill. Sir, for amendments also you kindly give us an opportunity.

శ్రీ టి. హరీష్ రావు:– (మైక్ లేకుండా) రూలింగ్ ఇవ్వరా సార్ ? మాట్లాడినదంతా ఈ రూల్ బుక్ క్లారిఫికేషన్ సార్. మేము ఏమి కొత్త రూల్స్ చెప్పట్లేదు. Just a few minutes Sir.

SRI AKBAR UDDIN OWAISI:- Speaker Sir, we are requesting you. You should tell us something.

MR. SPEAKER:- Owaisi saheb, after the Minister's briefing and clarification, you will get an opportunity.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:– గౌరవ సభ్యులు మాట్లాడిన అంశం చాలా విలువైనది. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఈ సభలో ఏ బిల్లు ప్రవేశపెట్టామో, మంచి సూచనలు వారు మాట్లాడినప్పుడు ఇస్తే, తప్పకుండా వాటిని ఇందులో కరెక్ట్ చేయడానికి ప్రభుత్వానికి భేషజాలు లేవు.(ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.) వెరీ క్లియర్ అధ్యక్షా. ఎక్కడా కూడా భేషజాలు లేవు.

SRI AKBAR UDDIN OWAISI:- Sir, will we have the opportunity to give our amendments? Will we be allowed to give our amendments or not?

SRI T.HARISH RAO:- Giving amendments is the right of the Members Sir. I am on a Point of Order Sir.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:– నేను మాట్లాడిన తరువాత మాట్లాడండి భయ్యా. First, let me introduce the Bill please.....

(అంతరాయం)

అధ్యక్షా, ఈ 14 రకాల అంశాలకు సంబంధించిన విషయాలు ఏవైతే ఉన్నాయో ఎమ్మార్వో గారు రిజిస్ట్రేషన్ చేస్తే మ్యుటేషన్ చేసే రైట్ ప్లేస్ అయినా ఆర్డీఓ గారికి ఇవ్వడం జరిగింది. ఈ చేసిన మ్యుటేషన్ మీద ఏవైనా అభ్యంతరాలుంటే, ఆ అభ్యంతరాలను నెక్స్ట్ అప్పీల్ అథారిటీ కలెక్టర్ గారు మరియు ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కలెక్టర్ గారు ల్యాండ్ ట్రిబ్యునల్‌లో కూడా అప్పీల్ చేసుకునే అవకాశాన్ని ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారూ మాట్లాడండి.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:– ఇక వెరీ ఇంపార్టెంట్ ఇష్యూ అధ్యక్షా. సాదాబైనామాలకు సంబంధించిన అంశంలో గత ప్రభుత్వంలో ఒక పొరపాటు జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 2020 చట్టం ఏర్పర్చడానికి ముందు ఒక మూడు రోజులు చట్టం ఏర్పడిన తరువాత ఒక ఎనిమిది రోజులు రాష్ట్రంలో ఉండే సాదాబైనామాలకు అప్పీలు చేసుకోవాలని ఆనాటి ప్రభుత్వం సూచన చేసింది. ఈ సాదాబైనామాలు ఆ పీరియడ్‌లో 2020 అక్టోబర్ 10 వరకు...

SRI AKBAR UDDIN OWAISI:- Speaker Sir, you have to come to our rescue. This is your responsibility. We would like to know whether we will be allowed to give our amendments or not?

MR. SPEAKER:- Akbar saheb, I will tell you. I will give you time to speak just now. Then you can speak.

SRI AKBAR UDDIN OWAISI:- Sir, I am not so genius to go through this entire lengthy Bill in such a short time. We require some time to read the Bill. Sir, you have to give us time. If sufficient time is not given to us, how can we prepare Sir? Please, give us some time Sir.

SRI PONGULETI SRINIVASA REDDY:- Akbar bhai, you are very sharp. అధ్యక్షా, ఈ సాదాబైనామాలకు సంబంధించి..,

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరారు.)

ఒక్క నిమిషం. ఇప్పుడేమి బ్రేక్ ఇవ్వడం లేదు కదా? ఇప్పుడప్పుడే ఆమోదం కావడం లేదు కదా, డిబేట్ ఉంటుంది. ఈ సాదాబైనామాలకు సంబంధించి ఆనాటి ప్రభుత్వంలో 2020 యాక్ట్‌లో నవంబర్ 10వ తారీఖు వరకు ఏవైతే ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు రిసీవ్ చేసుకున్నారో సుమారు 9 లక్షల 24 వేల అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో చట్టానికి ముందు..

మిస్టర్ స్పీకర్:- ఎల్ఏ మినిస్టర్ గారూ..,

శ్రీ టి. హరీష్ రావు:- సార్, సార్ ఒక్క నిమిషం, ఎల్ఏ మినిస్టర్ గారు వచ్చారు. అక్బరుద్దీన్ ఓవైసీ గారు అడిగినా, బీజేపీ అడిగినా, బీఆర్ఎస్ అడుగుతున్నది ఒకటే. రూల్ పొజిషన్ ఏం చెబుతుంది? రేపు డిస్కస్ చేద్దాము, మీరు అమెండ్‌మెంట్స్ ఇవ్వచ్చు అని ఎల్.ఏ మినిస్టర్ గారు చెప్పి పోయారు. కానీ, మీ సెక్రటరీ గారు ఏం అంటున్నారంటే there are no amendments, ఇవ్వాలే డిస్కషన్ పూర్తి చేస్తామని అంటున్నారు. బేసికల్‌గా మన శాసనసభ అంటేనే శాసనాలు చేసే సభ. మన ప్రాథమిక పని చట్టాల రూపకల్పన. మరి ఆ చట్టాల మీదనే కనీసం ప్రతిపక్షాలకు అమెండ్‌మెంట్ ఇచ్చే అవకాశం లేకుండా మాట్లాడే అవకాశం లేకుండా.., ఒక్క నిమిషం I am completing. Speaker Sir, as per Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, Rule 99 reads as follows:

"Provided further that no such motion shall be made until after copies of the Bill have been made available for the use of members and that any member may object to any such motion being made unless copies of the Bill have been so made available for two days before the day on which the motion is made".

రెండు రోజుల ముందు బిల్లు కాపీలు సభ్యులకు ఇవ్వకపోతే ఏ మెంబర్ అయినా లేచి అబ్జెక్షన్ చెప్పవచ్చు అని మన రూల్ బుక్ చెప్పింది. లేస్తే మాట్లాడితే మా ఎల్.ఏ మినిస్టర్ రూల్ బుక్ పట్టుకొని మాట్లాడతారు. మరి ఈ రూల్ బుక్‌లోనే రెండు రోజుల ముందు బిల్ పెట్టాలని అన్నారు. రెండు రోజులు కాదు, ఒక్క రోజైనా పెట్టండి. ఇంకోటి.. ఆ బిల్లులో ఏమైనా తప్పులుంటే, ఈ బిల్లే కాదు, అమెండ్‌మెంట్ ఇచ్చే హక్కు కూడా సభ్యులకు ఉంటుంది. దాని మీద మీరు రూలింగ్ ఇవ్వండని మేము పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబితే, మీరు ఏం చెప్పరు. ఎల్.ఏ మినిస్టర్ గారు ఏం చెప్పరు. మీరు బుల్డోజ్ చేస్తాము మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని అంటే మేము వెళ్ళిపోతాము. సభలో ఉండము. రూల్ ఫాలో కారా, బుక్ ఫాలో కారా మీరు? What is this Sir?

12.00 మ. **శ్రీ కూనంనేని సాంబశివరావు:-** అధ్యక్షా, థ్యాంక్యూ సార్. వాస్తవంగా ఈ బిల్లు చాలా ప్రాధాన్యత కలిగిన బిల్లు. మేమందరం ఏమనుకున్నామంటే ఈ రోజు బిల్లు ప్రవేశపెట్టి రేపు చర్చ పెడితే చదువుకోవడానికి అవకాశముంటుందని, అమెండ్‌మెంట్స్‌కు కూడా అవకాశముంటుంది అని అనుకున్నాము. ఎందుకుంటే ధరణిలోని వైఫల్యాల నేపథ్యంలో మళ్ళీ అదే తప్పు చేయకూడదని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దయచేసి అధ్యక్షా, ఈ రోజు చదువుకుంటాం, రేపు అవకాశమివ్వండి సార్.

SRI PALVAI HARISH BABU:- What Kaul and Shekdhar says regarding Business in the House, is very important. At page No. 484, Legislative Affairs Minister garu.. "Arrangement of Government Business" pertaining to Parliament which we have used over a period of time. The Secretary General is required to arrange Government business to be transacted on days fixed for Government business in such order as the Speaker may, after consultation with the Leader of the House, determine. Second point is very important Sir. The Leader of House is required to intimate the probable Government business for the two or three days of a session at least ten days in advance. Thereafter the List of Business is immediately drawn up and

circulated to members, so as to give them sufficient time to table amendments to the items of business included therein. A day or two before the commencement of the session, the List of Business for the first day is revised and the items of business are taken up. This is a standard practice.

సార్ అర్ధరాత్రి 12.00 గంటల తరువాత అజెండా పంపించారంటే మా హక్కులకు మీరు భంగం కలిగించినట్లే. అధ్యక్షా, నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను. నిన్న మనం సా.3.00 గంటలకు హౌస్‌ను adjourn చేసుకున్నాము. సా.5.00 గంటల వరకు టైం ఉంది. లాస్ట్ వర్కింగ్ అవర్ లోపు మాకు నెక్స్ట్ డే అజెండా మాకు ఇస్తే మేము ప్రిపేర్ అవ్వడానికి అవకాశముంటుంది. అర్ధరాత్రి 12.00 గంటల తరువాత మేము మొబైల్‌లో చూసుకొని పొద్దున హడావుడిగా ప్రిపేర్ అయి సభకు రావడం అంటే చాలా ఇబ్బంది. కాబట్టి...,

SRI AKBAR UDDIN OWAISI:- Sir, even till midnight, we are not receiving the Agenda. How can we prepare in such a short time Sir?

MR. SPEAKER:- No Akbar bhai, we will not do like that.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, We go by Rules of Procedure. గౌరవ సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు గారు మాట్లాడుతూ Kaul and Shekdharకు సంబంధించిన అంశం స్పష్టంగా చెప్పారు. కాదనడం లేదు. కానీ, ఈ రోజు బిల్లు తీసుకోవాలన్నప్పుడు స్పీకర్ గారి అనుమతి తీసుకొని, we have suspended Rules 90, 97 and 98. When we have suspended the Rules, then we have an opportunity for presenting the Bill, passing of the Bill and consideration of the Bill. Hon'ble Member, I am also bringing to the kind information of the Member. సార్,

రెండవది–వారికి సమయం కావాలని హరీష్‌రావు గారు మరియు అక్బరుద్దీన్ గారు కూడా చెప్పారు. గత పది సంవత్సరాలు అంటే ..., గత పది సంవత్సరాలని ఎందుకంటున్నానంటే 2014వ సంవత్సరంలోనే మీరు రూల్స్ తీసుకొచ్చారు. గత పది సంవత్సరాల కాలంలో చాలా సందర్భాల్లో రూల్స్ సస్పెండ్ చేసి బిల్స్ పాస్ చేశారు. అక్కడ హరీశ్ రావు గారు, వెనకాల ప్రశాంత్ రెడ్డి గారు ఉన్నారు. బిల్స్ పాస్ చేసినప్పుడు అమెండ్‌మెంట్స్‌కు అవకాశం ఇవ్వలేదు. మేము కూడా అడిగాము. కానీ ఈ రోజు మేము ఇంకా ప్రజాస్వామికంగా ఉండాలని, స్పీకర్ గారు అనుమతిస్తే..., ఎందుకంటే మా శ్రీనివాస్ రెడ్డి గారు ఇంతకు ముందే చెప్పారు. మాకు ఏ విధమైన భేషజాలు లేవు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా రేపు చట్టం ఉండాలనే ఆలోచన, యోచన చేస్తున్నాము. Definitely Sir, వారికి సమయం కావాలంటున్నారు. You are seeking time till tomorrow, definitely we will give you the time. సార్, మీరు అనుమతిస్తే మాకేమి ఇబ్బంది లేదు. ప్రతి సందర్భంలో కూడా ఇది precedent అయిపోతుంది. ఇది ప్రత్యేకమైన బిల్లుకు సంబంధించిన అంశం విషయంలో మీరు ఒక రూల్‌కు సంబంధించి సడలింపు చేసి ఇస్తే అమెండ్‌మెంట్ విషయంలో కూడా, we will take the amendments also. We are very open Sir. We just want to see that the common man is not being affected. If we go by the Rules Book..., Sir, we are going by the Rules Book which has been prepared by them వాళ్ళు ప్రిపేర్ చేసింది వాళ్ళే పాటించడం లేదు అధ్యక్షా. మేము పాటిస్తున్నాము.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు హరీష్‌రావు గారు రూల్ బుక్ చూపిస్తూ.. టూ డేస్ అని అన్నారు)

ఇక్కడ కూర్చొని పాటించాలని అన్నారు, అక్కడ కూర్చొని పాటించడం లేదు. ఈ రోజు దానికి మేము ఏమి చేయాలి అధ్యక్షా? ఇక్కడ కూర్చునప్పుడు ఒక రూల్, అక్కడ కూర్చునప్పుడు ఒక రూల్ అంటే ఎలా అధ్యక్షా? మేమింకా కూడా బ్రాడ్‌గా చెబుతున్నాము.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు)

సార్ ఇప్పుడు కూడా చెబుతున్నాము. మేమన్నాం అధ్యక్షా. హరీష్‌రావు గారు మరియు అక్బరుద్దీన్ గారు సూచన ఇచ్చారు. సాంబశివరావు గారు కూడా మాకు సమయం కావాలన్నారు. మీరు కూడా చూశారు. Akbar bhai, you have also seen. We were in the House for the last 10 years. We were not there for 5 years in between. Did they ever give such an opportunity like us? ఈ రోజు మీరు అనుమతిస్తే మా మంత్రి గారు కూడా రేపు సమయం తీసుకొని చర్చించి తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI AKBAR UDDIN OWAISI:- Hon'ble Speaker Sir. I thank the Hon'ble Minister for Legislative Affairs for rising, clarifying and giving us all the opportunity for amendments also. I would like to say just one thing and sit down Sir. The Hon'ble Minister for Legislative Affairs says that the Rules were prepared when TRS/BRS was in power. Yes Sir, that is right. Sir, we have never been in power, but at that time too, we had objected that this Rule is wrong. Sir, let me say this. You kindly think with your wisdom and thought as to why they are in the Opposition today. As they had committed mistakes, the people have sent them there and sent you here. If you also commit the same mistakes, you will also go there very soon. Two wrongs cannot make a right. People have given you mandate to correct the wrongdoings of these people. So, we have to correct that. That is very important. Once again I thank you very much Sir. I thank the Minister saheb also for accepting the amendments and giving us a chance. One clarification, Hon'ble Minister saheb has not given Sir. After the briefing and after the Minister saheb's speech are you going to adjourn the House and give us a chance next day to come prepared or not? Thank you Sir.

SRI DUDDILLA SRIDHAR BABU:- Sir, we told earlier also that we are very open. Today after you adjourn the House, we will meet tomorrow and will take up the discussion further, and the conclusion will be given by the Hon'ble Minister.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, ఏదైతే ఇంతకు ముందు ఒక ముఖ్యమైన అంశాన్ని డిస్టర్బెన్స్‌లో సభ్యులంతా కూడా వినలేదు. మరలా దాన్ని రిపీట్ చేస్తున్నాను అధ్యక్షా. సాదాబైనామాలకు సంబంధించి అక్టోబర్ 28 లేదా అక్టోబర్ 29, 2020 నాడో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఆ చట్టానికి ఒక రెండు రోజుల ముందు, తరువాత నవంబర్ 10వ తారీఖు దాకా సాదాబైనామాలను యాక్సెప్ట్ చేస్తామనే ఒక కమ్యూనికేషన్‌తో రాష్ట్రంలో సాదాబైనామాలతో భూములున్న ఆసాములు అప్లై చేయడం జరిగింది. అవి సుమారు 9లక్షల 24వేల అప్లికేషన్లు వచ్చాయి. ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్నారు అధ్యక్షా. చట్టంలో మాత్రం ఈ సాదాబైనామలకు సంబంధించిన అంశాన్ని ఎక్కడా క్రోడీకరించలేదు, పొందుపరచలేదు. ఆ కారణం చేత ఈ అంశాల మీద కొంత మంది సాదాబైనామలకు సంబంధించిన వారు Hon'ble High Courtని అప్రోచ్ అయితే అసలు చట్టంలోనే ఆ క్లాజ్ లేదు. ఆ క్లాజ్ లేకుండా మీకు సాదాబైనామాలు ఎలా అంగీకరిస్తారనే కోర్టు డిస్కషన్‌తో టోటల్‌గా ఆ సాదాబైనామాలకు సంబంధించి అలానే పెండింగ్ ఉన్నది. ఈ 2024-భూ భారతి చట్టంలో నవంబర్ 2010 వరకు ఏవైతే అన్‌లైన్‌లో అప్లికేషన్లు ఉన్నాయో, ఏవైతే ఎల్జిబుల్ ఉన్నాయో, ఎవరి పరిధిలో ఉన్నా, ఎమ్మార్వో పరిధిలో ఉన్నా, ఆర్డీవో గారి పరిధిలో ఉన్నా, కలెక్టర్ గారి పరిధిలో ఉన్నా గతంలో వివిధ కారణాల చేత ఏవైనా రిజెక్టు చేసినవి ఉండి ఉంటే వాళ్ళు ల్యాండ్ ట్రైబ్యూనల్‌లో అప్లై చేసుకొని అప్రోచ్ అవ్వచ్చు అధ్యక్షా. రిజెక్టు కాకుండా ఉండి ఉంటే అది డిసెంట్రలైజేషన్ ఏదైతే చేశామో ఆర్డీవో, కలెక్టర్ గారి పరిధిలో ఉన్నవి వాళ్ళ పరిధిలో న్యాయబద్ధమైన వాటిని క్లియర్ చేసే అంశాన్ని ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది. ఏదైనా అబ్జెక్షన్స్ ఉంటే ఈ సాదాబైనామాలకు గానీ, ఏవైనా ట్రాన్సాక్షన్‌కు గానీ అబ్జెక్షన్స్ ఉంటే ప్రాపర్ ఫ్లాట్‌ఫార్మ్ మీద

నెక్స్ట్ టూ స్టెప్స్ అబ్జెక్షన్స్ రెయిజ్ చేసుకునే అంశాన్ని కూడా ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది అధ్యక్షా.

12.10 మ. ఆబ్జెక్షన్ రెయిజ్ చేసుకునే అంశాన్ని కూడా ఈ చట్టంలో పొందుపర్చడం జరిగింది. ఇంకా అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే మనిషికి దేశవ్యాప్తంగా ఆధార్ కార్డు ఎలా ఉన్నదో ఈ చట్టంలో భూదార్ అంశాన్ని కూడా చేర్చడం జరిగింది. ఈ భూదార్ అంశానికి ప్రధానమైన అడ్వాంటేజ్ ఏమిటంటే ఏ వ్యక్తి అయినా ఏ వ్యక్తి గురించి అయినా తన ఆధార్ గురించి తన వివరాల గురించి చెక్ చేసుకోవాలంటే ఆధార్ కోడ్ కొడితే ఆ వ్యక్తికి సంబంధించిన డేటా మొత్తం ఏ విధంగానైతే విజువల్స్ ఉంటాయో ఈ భూదార్‌లో కూడా ప్రతి రైతుకు ఒక భూదార్ కోడ్ ఇవ్వడం జరుగుతుందనే అంశాన్ని ఈ చట్టంలో పొందుపర్చడం జరిగింది.

అదే రకంగా జమాబందికి సంబంధించి గ్రామ రెవెన్యూలో 2020 చట్టాని కంటే ముందు ప్రతి రెవెన్యూ గ్రామంలో ప్రతి సంవత్సరం జమాబంది జరుగుతుండేది. ఆ గ్రామంలో ఆ సంవత్సరం మొత్తం జరిగిన ట్రాన్‌జాక్షన్స్.. అది ఒకరి భూమి ఒకరికి అమ్ముకున్నా గాని, ఒకరి భూమి ఒకరికి గిఫ్టు ఇచ్చుకున్నా గాని, వివిధ కారణాలచేత ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నా గాని అది గ్రామంలోనే కూర్చుని ఆ రెవెన్యూ గ్రామంలో దానికి సంబంధించిన విషయాలన్నీ ఆ సంవత్సరానికి సంబంధించివన్నీ ఆ జమాబందిలో పొందుపర్చి క్లియర్ చేసుకోవడం జరిగేది. 2020 చట్టం వచ్చిన తరువాత దానిని పూర్తిగా ఎత్తేయడమే కాకుండా మన రాష్ట్రంలోని 10వేల956 రెవెన్యూ గ్రామాలలో అంతకు ముందు రెవెన్యూ వ్యవస్థలో ఒక మనిషి ప్రత్యేకంగా ఉండేవాడు. అది విఆర్ఓ కావచ్చు, విఆర్ఏ కావచ్చు. రమారమి ఈ విఆర్ఓ కావచ్చు, విఆర్ఏకు సంబంధించిన వ్యవస్థ మొత్తం రాష్ట్రంలో సుమారు 23వేల మంది ఉంటారు. ఒక అర్ధరాత్రి తన మైండులో వచ్చిన ఆలోచనతో ఒక కలం పోటుతో టోటల్‌గా ఆ రెవెన్యూ వ్యవస్థనే కుప్ప కూల్చడం జరిగింది. ఈ చట్టంలో జమాబంది కార్యక్రమాన్ని చేయాలన్నా గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలనుకున్నా గ్రామంలో ప్రైవేటు భూములకు కూడా రెవెన్యూ సైడు నుంచి ఒక వ్యక్తి అనేది అవసరం కాబట్టి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూకు సంబంధించిన వ్యక్తిని కూడా నియమించి ప్రతి సంవత్సరం జమాబంది కార్యక్రమాన్ని కూడా చేపట్టే అంశాన్ని ఈ చట్టంలో పొందుపర్చబడింది.

అదే విధంగా ల్యాండ్ ట్రైబ్యునల్స్....ఇందాకనే తమరికి విన్నవించాను, తమరి ద్వారా గౌరవ సభ్యులందరికి కూడా తెలియజేశాను. గతంలో ఏ సమస్య వచ్చినా, ఏ తప్పు జరిగినా ఒక రైతు మీద ఎమ్మార్వోకి కోపం వచ్చినా, ఆర్డీఓ గారికి కోపం వచ్చినా, కలెక్టర్ గారికి కోపం వచ్చినా, అక్కడ ఉండే అధికార పార్టీ నాయకులకు కోపం వచ్చినా ఆ రైతుకు సంబంధించిన భూమి ఆ రికార్డుల్లో కనబడేది కాదు. ఆ 2020 చట్టం పుణ్యమా అంటూ సదరు రైతు ఏ అధికారి దగ్గరికి వెళ్లి అతను ఒక పిటిషన్ ఇచ్చుకునే అధికారం కూడా లేదు. అప్పీల్ చేసుకునే సందర్భం కూడా లేదు. అప్పీల్ అథారిటీ అనేది అవసరమని తలంచి, ఏవైతే సమస్యలున్నాయో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో గాని గతంలో ఎప్పుడూ ఇన్ని సమస్యలు లేవు, ఈ సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడం కోసం ల్యాండ్ ట్రైబ్యునల్స్‌ను కూడా పునర్‌నిర్మించే కార్యక్రమాన్ని ఈ చట్టంలో పొందుపర్చడం జరిగింది.

అదే రకంగా ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు....ఇందాక తమరి ద్వారా సభ్యులకు తెలియజేసినట్లు అవి రెవెన్యూ భూములు కావచ్చు, వక్ఫ్ బోర్డు భూములు కావచ్చు, దేవాదాయ భూములు కావచ్చు, ఫారెస్టు భూములు కావచ్చు, ఇనాములు కావచ్చు, ఇతరత్రా చాలా అంశాలున్నాయి. ఈ అంశాలకు సంబంధించిన ఆస్తులు ప్రైవేటు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా గాని దాన్ని ఆక్రమించే కార్యక్రమాన్ని గాని చేపట్టినప్పుడు ప్రభుత్వ పక్షాన ఎవరు కూడా క్లెయిమ్‌కు పోరు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే కార్యక్రమంలో భాగంగా దీనిని కూడా సిసిఎల్ఏ ద్వారా రివిజన్ వేసే కార్యక్రమాన్ని ఈ ఆర్ ఓ ఆర్ చట్టంలో పొందుపర్చడం జరిగింది.

అంతే కాకుండా ఇంకొక ముఖ్యమైన అంశం ఉన్నది. అనుభవదారులు/ కాస్తు కాలమ్ను.. ఇది ఒక జటిలమైన సమస్య అయినప్పటికీ 2014కు ముందు పాసు పుస్తకాలు కలిగి ఉండి అనుభవదారులుగా ఉండి పొజిషన్లో ఉండి ధరణి వచ్చిన తరువాత ఆ పొజిషన్లో వారే ఉండి డాక్యుమెంటులో, రిజిష్టరులో గతంలో పాసుపుస్తకాలు ఉండి ఆ పాసు పుస్తకాలను నిర్దాక్షిణ్యంగా ఈ ధరణి పోర్టల్ ద్వారా వారిని రోడ్డు మీద నెట్టేసిన వ్యక్తులు ఎవరివైతే న్యాయబద్ధమైనవి ఉన్నాయో అటువంటి వాటి కోసం అనుభవదారుల కాలమ్ను కూడా ఈ చట్టంలో పొందుపర్చడం జరిగింది.

అంతే కాకుండా గతంలో ఆన్లైన్ సిస్టం ధరణి పోర్టల్ కాన్సెప్ట్ ఇతరత్రా లేనప్పుడు మనకు మ్యాన్యువల్గా పహాణీలు ఉండేవి. ఒకవేళ ఏ ఆఫీసరైనా ఉద్దేశపూర్వకంగా ఒక పహాణీని ఒక బుక్కును మిస్ చేసినా అంతకు ముందుదో ఆ తరువాతదో ఒక బేస్ ఉండేది. ఇప్పుడు ఈ ఆన్లైన్ సిస్టం అమలులోకి వచ్చిన తరువాత మ్యాన్యువల్కి సంబంధించిన అంశం ఈ 2020 చట్టంలో పొందుపర్చలేని కారణంగా ఆ వ్యవస్థ టోటల్గా అబాలిష్అయింది. దానిని ప్రతి సంవత్సరం ఈ ఆన్లైన్లో ఉన్న దానినే కాపీ చేసి భద్రపరిచే వ్యవస్థ ఎవరైతే రెవెన్యూ సైడ్ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామంలో ఉంటాడో అక్కడ భద్రపరిచే అవకాశాన్ని ఈ చట్టంలో పొందుపర్చడం జరిగింది.

అదే రకంగా అనేక అంశాలు...నేను కొన్ని విషయాలను మాత్రమే తమరి దృష్టికి తీసుకొచ్చాను. ఇంకా చాలా అంశాలను చాలా వివరంగా మెన్షన్ చేయడం జరిగింది. కొన్ని విషయాలను మాత్రమే తమరి దృష్టికి తీసుకొచ్చాను. చివరిగా ప్రభుత్వ అధికారులు ఎవరైనా...గత చట్టంలో కూడా ఉంది, ఈ చట్టంలో కూడా దానిని కొద్దిగా మాడిఫై చేసి కరెక్టు చేసి పెట్టాము. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా గాని ఏ రకమైన ప్రలోభాలకు గాని ఇతరత్రా ఇతరత్రా అవి ప్రైవేటు ఆస్తులు గాని ప్రభుత్వ ఆస్తులు గాని ఎవరికైనా ప్రాపర్ లింకు డాక్యుమెంటు ప్రాపర్ ఎస్టాబ్లిష్మెంటు చేయకుండా ఏ ట్రాన్జాక్షన్ జరిగినా అటువంటి అధికారి మీద కఠినమైన చర్యలు కూడా తీసుకునేది ఈ చట్టంలో పొందుపర్చడం జరిగింది. కొన్ని అంశాలకు సంబంధించి మాత్రం తమరి ద్వారా ఈ సభకు ఇప్పుడు తెలియజేయడం జరిగింది.

12.20 మ. అదేవిధంగా గతంలో ఈ ధరణిని ఏర్పాటు చేసేటప్పుడు అర్ధరాత్రి పూట మూడు మాడ్యూల్స్తో ప్రారంభించారు. ఈ మూడు మాడ్యూల్స్ కాస్తా మూడు సంవత్సరాల ఒక నెల వచ్చేసరికి 33 మాడ్యూల్స్గా మార్చడం జరిగింది. ఈ 33 మాడ్యూల్స్లో గ్రామీణ ప్రాంతంలో కొద్దిగా భూమి కలిగి ఉన్నటువంటి చదువురాని నిరుపేదలు, బక్కచిక్కిన రైతులు. వారు తెలిసీ తెలియక వారి భూమి కనపడడం లేదని ఒక మాడ్యూల్లో అప్పీల్ చేస్తే, ఇది అప్లై చేయాల్సింది ఈ మాడ్యూల్లో కాదు, 33 మాడ్యూల్లో చేయాలంటారు. 33లో చేస్తే, 27లో అని ఇలా రింగాట ఆడుకునేవాళ్లు. ఆనాటి ధరణిని స్వదేశీ సంస్థ అని చెప్పి ముందు ఒక కంపెనీకి ఇచ్చి, ఆ స్వదేశీ సంస్థ నుండి వారి స్వలాభం కోసం తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రెండు కోట్ల డెబ్భై ఆరు లక్షల చిల్లర ఎకరాల ఆస్తిని విదేశీ సంస్థ చేతిలో పెడితే, ఆ విదేశీ సంస్థ నుండి మొన్న డిసెంబర్ 1వ తేదీన పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన స్వదేశీ సంస్థ అయిన ఎన్.ఐ.సి.కి ఆనాడు పెట్టిన ఖర్చు కంటే తక్కువ ఖర్చుతో పూర్తిగా హ్యాండోవర్ చేయడం జరిగింది.

దీంతో రాబోయే రోజుల్లో ఈ భూ భారతి ద్వారా 33 మాడ్యూల్స్ బదులు ఎక్కువలో ఎక్కువగా 6 మాడ్యూల్స్తో దీనిని పునఃప్రక్షాళన చేస్తున్నాము. గతంలో మనకి పహాణీ నకళ్లు మ్యాన్యువల్గా వ్రాసేటప్పుడు 32 కాలాలు ఉండేవి. ఈ 32 కాలాల ఉద్దేశం ఏమిటంటే, ఆ భూమి స్వభావం, ఆ భూమి గతంలో ఎవరిదీ, దానికి పట్టాదారులు ఎవరు? ఇది మాగాణీనా? మెట్ట భూమా? ఇది సాగులో ఉందా? సాగులో లేనిదా? ఇది కొండలూ, గుట్టలూ, వాగులూ, వంకల్లో ఉందా? ఇలా 32 కాలాల్లో మెన్షన్ చేసేది. అటువంటిది ధరణీ పుణ్యమా అంటూ కేవలం ఒకే కాలం అధ్యక్షా. ఆ కాలంలో కనపడితే, కనపడినట్లు. కనపడకపోతే ఆ రైతు ఆత్మహత్య

చేసుకోవడమో, రోడ్ల పాలు అవడమో, మతి చెలించి రోడ్ల వెంబడి తిరిగేది. ఏదైతే ఈ భూ భారతీని ఎన్.ఐ.సి.కి అప్పగిస్తున్నామో, అందులో 11 కాలాలతో ఈ రికార్డుని ప్రక్షాళన చేసే అంశాన్ని కూడా ఇందులో పొందుపరచ బోతున్నాము.

అంతే కాదు. ఇంకొక ముఖ్య విషయం. ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడింది. నేనే రెవెన్యూ శాఖా మాత్యులుగా వచ్చాను. కానీ, ఆనాడు ధరణీ పోర్టల్ ఏదైతే ఉందో ఆ ధరణీ పోర్టల్‌లో నా ఆస్తి ఏమిటో అని నేను ఎప్పుడైనా చూసుకోవాలంటే నాకు కనపడదు. ఇంకా పక్కవాడు చూడటం వదిలేయండి. ఏమైనా తప్పులున్నాయని, ఏదైనా ఆబ్జెక్షన్ రెయిజ్ చేసి ఆ కలెక్టర్ గారికో, ఆ సంబంధిత ఇతరత్రా అధికారులకు ఒక లెటర్ ఇస్తే అది న్యాయమైతే ఆ కలెక్టర్ గారికి బుద్ధిపుట్టి ఇది చేయవచ్చు అని చేసిన తరువాత, మళ్లీ ఆ కలెక్టర్ గారు నిన్న ఏమి చేశానని ఈరోజు చూసుకోవాలంటే ఆ కలెక్టర్ గారికి కూడా ఆ వెబ్‌లో ఆ ఆప్షన్ కనపడదు. Everything is secret. బడా, బడా వాళ్లకి బ్యాంకుల్లో లాకర్లు ఉన్నట్లు. ఈ ధరణీలో ఎవరివైతే భూములున్నాయో, ఎవరైతే భూములను కొల్లగొట్టారో, ఆ కొల్లగొట్టిన భూములన్నీ ఈ సీక్రెట్ లాకర్లో పొందుపరచి ఏదీ డిస్‌ప్లే అయ్యే అవకాశం లేకుండా చేశారు. ఈ కొత్త చట్టంలో ప్రతి భూమి ఏ మండలం కానివ్వండీ, ఏ గ్రామం కానివ్వండీ, అది ఏ సర్వే నెంబర్ కానివ్వండీ ఈ రాష్ట్రంలో కాదు, ఈ దేశంలో కాదు, ప్రపంచంలో ఎక్కడైనా ఉండి ఆ సర్వే నెంబర్ క్లిక్ చేస్తే, ఆ సర్వే నెంబర్‌కి సంబంధించిన పూర్తి వివరాలు ప్రతి వ్యక్తి చూసేవిధంగా పొందుపరుస్తున్నాము. ఇక్కడ సీక్రెట్ డాక్యుమెంట్ అంటూ ఏదీ లేదు. కాబట్టి, ప్రతి వ్యక్తి చూసే విధంగా రాబోయే భూ భారతీలో నవరించడం జరుగుతుంది.

అదేరకంగా, ఈ భూ భారతీని ఎన్.ఐ.సి.కి ఇచ్చిన తరువాత ఏ గ్రామంలో అయినా, ఏ మండలంలో అయినా, ఏ జిల్లాలోనైనా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనా, ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేస్తే సామాన్య పౌరుడైనా ఈ భూ భారతీ ప్లాట్‌ఫారమ్ మీద తనకి తెలిసిన వివరాలని ఈ భూ భారతీలో అప్‌లోడ్ చేస్తే ఇక్కడ ఉండే ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి, నాకు డిస్‌ప్లే అవుతుంది. యుద్ధప్రాతిపదిక మీద ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించుకోవడం కోసం ఈ యాప్‌ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం జరుగుతుంది.

ఆ ప్రొవిజన్‌ని కూడా ఈ భూ భారతీలో పెట్టబోతున్నాము. అదేరకంగా ఎవరైతే దరఖాస్తులు పెట్టుకున్నారో, అప్లై చేసిన అప్లికేషన్ ఎవరి దగ్గర ఉందో, ఎవరి లాగిన్‌లో ఉందో కనిపించేది కాదు. ఎవరైతే అప్లై చేస్తున్నారో చేసే వారి ఫోన్‌కి టింగ్, టింగ్, టింగ్ అనుకొంటూ ఈ పేషీ నుండి ఇంకొక పేషీకి ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు ఆ ఫైల్ ఎక్కడుందో వారికి కనపడే విధంగా ఈ భూ భారతీ ప్లాట్‌ఫారం మీద పేద రైతన్నలకి మంచి జరిగే విధంగా ఆ సౌకర్యాన్ని పొందుపరచడం జరిగింది.

అదేవిధంగా భూ భారతీని పూర్తిగా ఆన్‌లైన్‌లో తీసుకువచ్చిన తరువాత, ప్రభుత్వ భూములకు సంబంధించి 2014 కంటే ముందు సబ్ రిజిస్ట్రార్ల దగ్గర ఏ రికార్డులైతే ఉన్నాయో, ఆ రికార్డులతో ఈ భూ భారతీని పూర్తిగా అప్‌డేట్ చేయడం జరుగుతుంది. ఆ రికార్డులని, ఈ భూ భారతీని సూపర్ ఇంపోజ్ చేసి ఏవైతే 2014కు ముందు ప్రభుత్వ భూములు అని రికార్డు అయి ఉన్నాయో, రికార్డు అయినటువంటి ప్రతి సర్వే నెంబర్‌ని క్షుణ్ణంగా పరిశీలించి ఆ సర్వే నెంబర్‌లో ఎన్ని వేల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయో వాటన్నింటినీ ఇందిరమ్మ ప్రభుత్వం తిరిగి తీసుకొని పేదవాడికి దానిమీద హక్కు ఉంది కాబట్టి పేదవాడికి ఇవ్వాలనే అంశాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం పరిశీలిస్తుంది.

అదేరకంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నా, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నా అదేవిధంగా ప్రభుత్వ భూములను తప్పుల తడకలతో రికార్డుల్లో చూపించి ఎవరైతే అన్యాక్రాంతం చేసుకున్నారో అటువంటి భూముల్లోని ఒక్క గజం కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

12.30 మ. అదేరకంగా, చివరిగా 2020లో... ఇది ప్రసాదం, మహా ప్రసాదం, అద్భుతమైన మహా ప్రసాదమని ఒక చట్టాన్ని చేశారధ్యక్షా. 2020 చట్టం. చట్టాన్నైతే చేశారు గానీ, 3 సంవత్సరాలపైన ఒక నెల అయినా కూడా ఆ చట్టానికి రూల్స్ తయారు చేయలేదు. కనీసం, రూల్స్ తయారు చేయాలనే ఆలోచన కూడా లేదు.

ఎప్పుడైనా చట్టం తయారు చేస్తే, ఎప్పుడైనా చట్టాన్ని తయారు చేసి రూల్స్‌ని క్షుణ్ణంగా ఇన్‌కార్పొరేట్ చేస్తే, ఆ చట్టం యొక్క ఫలితాలు ఆ పేదవాళ్ళకి ఎలా అందుతాయో మనకి ప్రత్యక్షంగా అర్థమవుతుంది. వాళ్ళు ఆ 3 సంవత్సరాల ఒక నెలైనా కూడా ఆ మహా ప్రసాదమనుకునే ఆ చట్టానికి రూల్స్ తయారు చేయకపోవడమనేది చాలా విడ్డూరం అధ్యక్షా..., విడ్డూరం అధ్యక్షా. అయినా, అదే చట్టం మహా ప్రసాదమని, అనేక వేదికల మీద అదే చట్టాన్ని, గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆనాటి ముఖ్యమంత్రి గారు రెఫరెండంగా పెట్టి ఎన్నికలకి పోతే ఏ ఫలితమొచ్చిందో మనకు తెలియంది కాదు.

ఈ చట్టాన్ని, ఏదైతే ఈనాడు ఈ సభలో బిల్లు ప్రవేశపెట్టామో, ఈ బిల్లు పాస్ అయిన తరువాత రాబోయే 3 నెలల లోపు ఇందిరమ్మ ప్రభుత్వంలో పూర్తి విధి విధానాలతో చట్టాన్ని కూడా రూపొందించడం జరుగుతుంది. రూల్స్‌ని తయారు చేయడం జరుగుతుంది. అదే రకంగా ఈ రూల్స్ ఏర్పరచుకున్న తరువాత ఈ చట్టం ప్రకారం ప్రతీ రెవిన్యూ గ్రామంలో, ప్రతి మండలంలో, ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో, ఈ సభలో ఉండే గౌరవ సభ్యులమందరం మన మన పరిధుల్లో తప్పకుండా ఈ కొత్త చట్టాన్ని తీసుకెళ్దాం. ఏదైతే, గతంలో చెప్పులరిగిందాకా కోర్టుల చుట్టూ తిరుగుతూ ఎక్కిన మెట్లు ఎక్కకుండా మిగిలిన ఆస్తి ఎకరమో అరెకరమో ఉంటే దాన్ని అమ్ముకొని రోడ్లపాలు అయ్యారో... అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా, ఈ చట్టం అప్రూవై రూల్స్ ఏర్పడిన తరువాత, ప్రతి రెవిన్యూ గ్రామానికీ నాతోసహా సహచర మంత్రులమందరం, ఇటు ప్రక్కా అటు ప్రక్కా ఎమ్మెల్యేలందరం, ప్రతీ గ్రామానికీ వెళ్ళి సామాన్య ప్రజలకీ, పేద ప్రజలకీ న్యాయం జరిగేవిధంగా ఈ చట్టంతో పాలుపంచుకునే అవకాశాన్ని కూడా కల్పించాలనుకుంటుంది, మన ఇందిరమ్మ ప్రభుత్వం.

అంతేకాదు, ఇంకొకటి, ఆనాటి ప్రభుత్వం మాటలకే పరిమితమయ్యింది. ఈ ప్రభుత్వం చేతలు చేసే దిశగా కూడా పయనిస్తోంది. రెవిన్యూ చట్టాన్ని 1971ని మార్చి చట్టం-2020 గా చేశారు. కన్వీనియంట్‌గా ఉండే విధంగా వారికి అధికారముంది, అధికారంతో ఏదైనా చెయ్యొచ్చని వారు చేశారు. చేసే సందర్భంలో ఆనాటి ఆ గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో చెప్పారు. ఒక్క చట్టాన్ని కరెక్షన్ చేయడమేందయ్యా, ఈ చట్టాలు ఐదో, ఆరో ఏవైతే ఉన్నాయో, ఈ చట్టాలన్నింటినీ కలిపి ఒకే చట్టాన్ని చేద్దాం మనం అని చెప్పడం జరిగింది. కానీ, అది ఆచరణ సాధ్యం కాలేదు అధ్యక్షా. చేయలేకపోయారు.

కానీ, ఇందిరమ్మ ప్రభుత్వం మాట తప్పని ప్రభుత్వం, మడమ తిప్పని ప్రభుత్వం. ఆలస్యమై ఉండొచ్చు, కొద్దిగా టైమ్ తీసుకొని ఉండొచ్చు. నిర్ణయం నేనొక్కడినో, ఇక్కడ ముందున్నటువంటి ఇద్దరు, ముగ్గురు మంత్రులమో కాదు అధ్యక్షా. అనేక పర్యాయాలు... నేనైతే వందసార్లకు పైగా ఈ చట్టం తయారుచేసే పనిలో పాలుపంచుకున్నా. మా మంత్రులమైతే, కేబినెట్‌లోనే కాదు, కేబినెట్ బయట కూడా అనేకసందర్భాలలో చర్చించుకున్నాం. చివరికి నిన్న సాయంత్రం కూడా ఫినిషింగ్ టచ్ ఇచ్చేటప్పుడు, మా ఉపముఖ్యమంత్రి గారు ఆనాడు పాదయాత్ర చేసేటప్పుడు, ఆదిలాబాద్ నుండి మొదలెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసేటప్పుడు వారు ఒక పెద్ద నోట్ తయారు చేసుకున్నారు. రాత్రి తీసుకొచ్చారు. ప్రతి అంశాన్నీ అధికారులూ, మేమూ కూర్చొని, క్షుణ్ణంగా చదివి, ఈ అంశాన్ని ఇన్‌కార్పొరేట్ చేశారా, లేదా? ఈ అంశం మీద మన చట్టం ఏమి చెప్తుంది? ఈ అంశంలో సామాన్యుడికీ, పేదవాడికీ మంచి జరుగుతుందా, లేదా? అని లాస్ట్ మినిట్ వరకు కూడా, చట్టాన్ని అసెంబ్లీకి పంపించే ముందు వరకు కూడా, కేబినెట్‌లో through అయ్యే ముందు, ప్రతీ అంశాన్ని, ప్రతీ లైన్‌ని, ప్రతీ విషయాన్ని ఎక్కడా పేదోడికి అన్యాయం జరగొద్దు అని, దీన్ని క్షుణ్ణంగా పరిశీలించాం.

ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏవైతే సుమారు 24 లక్షల ఎకరాలు..., ఆనాడు ఇందిరమ్మ ప్రభుత్వంలో శ్రీమతి ఇందిరాగాంధీ గారు పేదవాళ్ళ అభ్యున్నతి కోసం వాళ్ళకు భూమి ఇస్తే వాళ్ళొక భరోసాతో బ్రతుకుతారని ఇచ్చారో, అటువంటి ఆస్తులన్నీ అన్యాక్రాంతమయ్యాయి. అటువంటి ఆస్తులన్నీ దోపిడీకి గురయ్యాయి. నా పాదయాత్రలో ఇటువంటి అంశాలు అనేక గ్రామాలలో, మండల హెడ్ క్వార్టర్లలో వేలాదిమంది వచ్చి విన్నవించడం జరిగింది. మన ఇందిరమ్మ ప్రభుత్వంలో వాటిని పరిష్కరించాలి అని రాత్రి ఫైనల్ టచప్‌లో గౌరవ ఉపముఖ్యమంత్రిగారు కూడా సూచించి, వీటన్నింటినీ కూడా దీనిలో పొందుపరచడం జరిగింది.

అంతేకాదు, ఇద్దరు వ్యక్తులు 2020 ఆర్వోఆర్ చట్టాన్ని నాలుగు గోడల మధ్య, రహస్యంగా తయారు చేసుకుని, ఆ చట్టాన్ని, ధరణి అనే ఒక భయంకరమైన భూతాన్ని, ఏ పుణ్యమూ పాపమూ తెలియని సామాన్య ప్రజల మీద రుద్ది, ఏ చట్టాన్నైతే అద్భుతమైన చట్టమని చెప్పుకునేవారో అటువంటి చట్టాన్ని, సామాన్య ప్రజల మీద ప్రయోగించి, అనేకమంది ఆత్మహత్యలు, ఈ చట్టంలో ఉన్న అనేక లోపభూయిష్టమైన అంశాలతో అనేక హత్యలు, చిట్టచివరికి కుటుంబంలో భార్యాభర్తల మధ్య, అన్నదమ్ముల మధ్య, తల్లిదండ్రులకీ కొడుకులకీ మధ్య, ఇద్దరు బిడ్డలుంటే, ఇద్దరు బిడ్డలు కూడా మాట్లాడుకోలేని లోపభూయిష్టమైన 2020 ఆర్.ఓ.ఆర్. చట్టమే ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో ఉండే పేద ప్రజలకి ఒక మహాశాపంగా మారిందని, నేననడం కాదు అధ్యక్షా, ఏ ప్రాంతానికెళ్ళినా, ఏ మారుమూల గ్రామానికెళ్ళినా, ఏ గూడేనికెళ్ళినా, ఏ తండాకెళ్ళినా... పదిమందినడిగితే, పదిమందికి పదిమందీ ఈ చట్టంతో నేనింత నష్టపోయారని ఏదైతే చెప్పారో, ఆ చెప్పిన చట్టాన్ని ఇచ్చిన మాట ప్రకారం, ఇందిరమ్మ రాజ్యంలో మన ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన మాట తప్పకుండా మడమ తిప్పకుండా..., కొద్ది రోజులు లేటయితే అయ్యిండొచ్చు అధ్యక్షా, ఒక అద్భుతమైన చట్టాన్ని భేషజాలకి పోకుండా, ఫలానా ప్రతిపక్షంలో ఉండే అనుభవజ్ఞులైన నాయకులు ఇచ్చిన సూచనలు కూడా ఈ చట్టంలో క్రోడీకరించి ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా ఈ చట్టాన్ని తమరిద్వారా ఈ సభకీ, యావత్తు తెలంగాణ రాష్ట్రానికీ పరిచయం చేయడం జరిగింది.

ఈ భాగ్యం నాకు కలిగినందుకు నాకిచ్చిన ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి మరొక్కసారి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- Considering the mood of the House and exercising of powers vested in me under Assembly Rules, I am to announce to the House that the amendments to the Telangana Bhu Bharathi (Record of Rights in Land) Bill, 2024 will be received upto 3.00 PM today i.e. on 18.12.2024.

12.40 మ. **శ్రీ టి. హరీష్ రావు:–** సార్ 05.00 p.m. వరకు పెట్టండి సార్. (మైక్ లేకుండా)

మిస్టర్ స్పీకర్:– ఈ బిల్లు రేపు చర్చకు తీసుకోవడం జరుగుతుంది. Adjournment Motions..

వాయిదా ప్రతిపాదనలు

1. శ్రీ కె.తారక రామారావుగారు మరియు ఇతరులు .. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించాలని మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

('ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు సార్' అంటూ పలువురు బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

2. శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డిగారు .. ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయడం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనలు తిరస్కరించడమైనది.

3. శ్రీ కూనమనేని సాంబశివరావుగారు .. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

సభ్యుల కోరిక మేరకు అమెండ్‌మెంట్స్ సాయంత్రం 05.00 గంటల దాకా తీసుకుంటున్నాం. Short discussion will be taken up in the afternoon. Now the House is adjourned to meet again today at 03.00 p.m.

(Then, the House adjourned at 12.43 p.m.)

3.20 మ. (విరామం అనంతరం సభ తిరిగి సాయంత్రం 3.25 గంటలకు ప్రారంభమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

మిస్టర్ స్పీకర్ :- గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనపై స్వల్పకాలిక చర్చ. గౌరవ పంచాయితీరాజ్ మినిస్టర్ గారు...

గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనపై స్వల్పకాలిక చర్చ

శ్రీమతి డి. అనసూయ (గౌరవ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు) :- అధ్యక్షా, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన గురించి షార్ట్ డిస్కషన్‌లో పాల్గొనడానికి అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు. Education is the most powerful weapon which can be used to change the world' ఇది నెల్సన్ మండేలా గారు అన్నటువంటి కొటేషన్ సార్.

విద్య మానవులను సమున్నతులుగా చేస్తుంది, సమాజంలో మార్పులను తీసుకు వస్తుంది, ప్రగతికి దారులు వేస్తుంది అని డా బి.ఆర్.అంబేడ్కర్ గారు చెప్పిన గొప్ప స్ఫూర్తిదాయకమైన అంశం. ఆ విద్య అన్ని అనర్థాలకు మూలం. తరగతి గదిలోనే దేశం నిర్మితమవుతుంది. ఎవరికీ కనిపించని సంపద విద్య. మానవ వికాసానికి ఆలంబన చదువు. ఇలా అనేక గొప్ప గొప్ప స్ఫూర్తిదాయకమైన కొటేషన్లను కూడా మనం చూస్తుంటాము సార్.

సమాజ అభివృద్ధికి సాధనంగా పని చేసేది విద్య. ఆర్థిక, సామాజిక అంతరాలను విద్య ద్వారానే తొలగించబడుతాయి. ప్రభుత్వ రంగంలో విద్యని అందించినపుడే ఇది సాధ్యమవుతుంది. సమాజంలో ఆలోచించే శక్తిని, కదిలించే శక్తిని, పురోగమించే శక్తిని విద్య పెంపొందిస్తుంది. సమాజ మార్పుకు దోహద పడుతుంది. అందుకే ప్రభుత్వ విద్య బలోపేతం కోసం మా ప్రజా ప్రభుత్వం సి.ఎం.రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో బలంగా కృషిచేయడం జరుగుతుంది.

ముఖ్యంగా ఈ దేశంలో అక్షరాస్యత 1947వ సంవత్సరంలో 12 శాతంగా ఉండేది. కానీ ఇప్పుడు మన దేశంలో అక్షరాస్యత 77 శాతానికి పెరగడానికి వివిధ సందర్భాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నటువంటి గొప్ప గొప్ప మార్పులే కారణం అయ్యాయి.

వేల ఏండ్ల వెలివేతకు వేలిముద్ర సాక్ష్యం అన్నట్లుగా, దేశంలో విద్య పొందే అవకాశం అందరికీ రాలేదు. తరతరాలుగా కొన్ని వర్గాలకే విద్య పరిమితం అయింది. దేశ స్వతంత్రం వచ్చిన తరువాత ఆనాటి జవహర్‌లాల్ నెహ్రూ గారు, డా బి.ఆర్.అంబేడ్కర్ గారు ఇలా ఎందరో మహనీయులు సంస్కరణలు తీసుకురావడంతో ఈరోజు విద్య అనేది అందరికీ అందుబాటులోకి రావడం జరిగింది.

3.30 మ. అధ్యక్షా, యుపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధ విద్యను అమలు చేయడం కొరకు చట్టం కూడా తీసుకురావడం జరిగింది. తరతరాలుగా దేశంలో విద్యాపరంగా నెలకొన్నటువంటి వివక్షతను రూపుమాపేందుకు గతంలో తీసుకొచ్చిన అనేక గొప్ప సంస్కరణలతో పాటు, ఈ రోజు ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే అనేక రంగాల్లో అనేక రూపాల్లో వెంటాడినటువంటి ఇబ్బందులను తొలగించి ఒక నాణ్యమైనటువంటి విద్యను విద్యార్థులకు అందించి ఈ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంటుందనడానికి నిదర్శనంగా ఉండేలా ఆ బడులను గొప్పగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మన ప్రభుత్వం పని చేస్తుంది. మీకు తెలియనిది కాదు. మనలాంటి అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వాళ్లము. గతంలో విద్య అందని ఒక ద్రాక్షలాగా ఉండేది. కాని ఆ విద్యను ఎవరైతే అభ్యసిస్తారో వాళ్ల చెవుల్లో సీసం పోసినటువంటి పరిస్థితి మనం చూసినం. చరిత్ర మనకు

చెబుతుంది, ఏకలవ్యుడిలాంటి గొప్ప విజ్ఞానులు తమ బొటనవేలు కోల్పోయిన చరిత్ర, మన సంస్కృతి మూలంగా మనం ఎదుర్కొన్నాము. Icon of Knowledge అంటే అంబేద్కర్‌గారు. ఇవ్వాళ మనం గొప్ప ప్రజాస్వామ్యాన్ని మనం అనుభవిస్తున్నామంటే, రాజ్యాంగం మనకు ఇంత గొప్ప హక్కులిచ్చిందంటే దానికి కారణమైనటువంటి ఒక దళిత బిడ్డ, ఈ రోజు ఇంత గొప్ప రాజ్యాంగాన్ని రచించినటువంటి వ్యక్తి మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్‌గారు. చదువుకోవడానికి కూసం తరగతి గదుల్లోకి ఆయనకు ప్రవేశం లేనటువంటి పరిస్థితి. సో, ఈ విధంగా మహాత్మా జ్యోతిబా పూలేగాని, బాపుజీగారు కావచ్చు, నెహ్రూగారు కావచ్చు మరి, మొదటి దేశ విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం అజాద్ వంటి ఎంతోమంది మహనీయులు విద్యను అందరికీ అందించడం కోసం కృషిచేయడం జరిగింది అధ్యక్షా.

ఈరోజు మన ప్రభుత్వం వచ్చే నాటికి పరిస్థితి అందరికీ తెలుసు. కిటికీలు పగిలిపోయి, డోర్లు విరిగిపోయి, పై కప్పులు కూలి కింద పడే విధంగా, బాత్‌రూంలు లేక, ఇట్లా అనేక సమస్యలతో సంక్షోభంలో కూరుకుపోయిన విద్యావ్యవస్థ మీద సిఎం రేవంత్‌రెడ్డిగారు ప్రత్యేకంగా ఆ శాఖ ద్వారా వారు కొన్ని మౌలికమైన మార్పులు తీసుకొని రావడం కోసం కృషిచేయడం జరుగుతా ఉంది సార్. అందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వంలో 3751నైవాసిక పాఠశాలలను, 25,941 సాధారణ పాఠశాలలను రాష్ట్రవ్యాప్తంగా నడుపుతున్నది. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం, సమగ్రమైన అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని వారికి సమకూర్చడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం. అణగారిన వర్గాల పిల్లలకు నాణ్యమైన, సంపూర్ణమైన, విలువలతో కూడిన విద్యను అందించే అత్యాధునిక విద్యా సంస్థలను నిర్మించడం తద్వారా రాష్ట్ర భవిష్యత్తు కోసం పౌరులను తయారు చేయడం ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యము, ఉద్దేశము అని తెలియజేస్తా ఉన్నా అధ్యక్షా.

2024-25లో, గత కొన్ని సంవత్సరాలుగా చూస్తే రోజురోజుకి అన్ని వస్తువుల ధరలు పెరిగినాయి కాని, విద్యార్థులకు తదనుగుణంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల రేట్లు పెంచడం జరగలేదు. కాని మన ప్రభుత్వం వచ్చిన తరువాత, 16 సంవత్సరాల తరువాత, రెండు వందల శాతం కాస్మాటిక్ చార్జీలు పెంచిన ఘనత ఈనాటి మన ప్రజా ప్రభుత్వానిది. అదే విధంగా డైట్ చార్జీలు కూడా 40 శాతం పెంచడం జరిగింది. ఈ విప్లవాత్మకమైన మార్పుని సిఎం రేవంత్‌రెడ్డిగారు తీసుకువచ్చి పిల్లలకు మంచి భోజనం, మంచి విద్య, మంచి అవకాశాలు కల్పించాలనే ప్రయత్నం చేస్తున్నందుకు ఒక గిరిజన విద్యార్థినిగా, హాస్టల్‌లో ఉండి చదువుకున్న విద్యార్థినిగా నేను వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజెస్తున్నాను. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు 2017 వరకు, డైట్ చార్జీలు రూ. 950 ఉండేది. అది ఇప్పుడు రూ. 1330 కి పెంచడం జరిగింది. అలాగే ఈ డైట్ చార్జీలు 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు రూ.1100 ఉండేది. దానిని ఇప్పుడు రూ.2100కి పెంచడం జరిగింది. అదే విధంగా ఇంటర్ నుండి పిజి వరకు 2017 వరకు రూ.1500 ఉండగా, ఈ నాటి ప్రభుత్వం ప్రతి విద్యార్థి కొరకు రూ.2100 ఖర్చు పెట్టడం జరుగుతున్నది.

ఈ విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ విధంగా డబ్బుని పెంచుకోవడం జరిగింది అధ్యక్షా. సవరించిన కాస్మాటిక్ చార్జీలను చూసినట్లయితే 3వ తరగతి నుండి 7వ తరగతి బాలికలకు 2008వ సంవత్సరం వరకు రూ. 55 ఉంటే, దాన్ని సిఎం రేవంత్‌రెడ్డిగారు నిర్ణయం తీసుకుని రూ.175కి పెంచడం జరిగింది. అదే విధంగా 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు, 11 సంవత్సరాల వయసు పైబడిన బాలికలకు గతంలో రూ.62 ఉన్న కాస్మాటిక్ చార్జీలను నేడు దానిని రూ.275కి పెంచడం జరిగింది. బాలుర విషయానికి వచ్చినట్లయితే ఈ కాస్మాటిక్ చార్జీలు 3 నుండి 7వ తరగతి వరకు గతంలో రూ.62 ఉంటే, నేడు మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ

మొత్తాన్ని రూ.150కి పెంచడం జరిగింది. 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు బాలురకు గతంలో రూ. 62 ఉన్న కాస్మాటిక్ చార్జీలను రూ. 200కి పెంచడం జరిగింది.

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ఫుడ్ పాయిజన్ కారణంగా పిల్లలు అస్వస్థతకు గురి కావడం జరిగింది. అది వాస్తవమే అయినప్పటికీ, అది ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ఏర్పడినది కాదు. ఇది చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్నది, గత పది సంవత్సరాలుగా పెద్ద ఎత్తున జరుగుతూనే ఉంది. బల్లి పడింది, వానపాము పడింది, జెర్రి పడింది, ఇలా అనేకవేల మంది పిల్లలు అస్వస్థతకు గురికావడం జరిగిన మాట వాస్తవం. ఏది ఏమైనా ఇలాంటి పరిస్థితి రాబోయే రోజుల్లో రాకూడదు. ఇది అంతం కావాలి అనే లక్ష్యంతోటి పెను మార్పులను తీసుకురావాలనే ఉద్దేశంతోటి మన ప్రభుత్వం ఆహార భద్రత కమిటీ, టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటుచేయడం జరిగింది. ఆహారం కల్తీ కాకుండా నిరోధించడానికి, విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడడానికి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో టాస్క్‌ఫోర్సును, సంస్థాగత స్థాయి ఆహార భద్రత కమిటీలను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ ఆహార భద్రత కమిటీ నాణ్యత, పరిశుభ్రత పట్ల రోజువారీ పర్యవేక్షణను చేపడుతుంది. అక్కడ హెడ్ మాస్టర్‌గాని, ప్రిన్సిపల్‌గాని, వార్డెన్‌గాని తదితర సిబ్బంది అత్యున్నత ప్రమాణాలను సాధించడానికి, భవిష్యత్తులో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి ఓరియంటేషన్ మరియు అవసరమైన మద్దతును కూడా వారికి ఇవ్వడం జరిగింది అధ్యక్షా.

కామన్ డైట్, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ కూడా రాబోయే రోజుల్లో అమలు చేయాలని ఇప్పటికే మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, మొన్న మేమందరం ఎమ్మెల్యేలుగాని, మంత్రులుగాని, ఇతర ప్రజా ప్రతినిధులు గాని విద్యార్థులతో కలిసి నూతనంగా ఏదైతే ప్రారంభించామో డైట్ అండ్ కాస్మాటిక్ కార్యక్రమం అమలులోకి వచ్చిన సందర్భంగా వారితో కలిసి భోజనం చేసి , భోజనం నాణ్యత ఎలా ఉండాలో వాళ్లకు కామన్ డైట్ గురించి ఎక్కడికక్కడ స్కూళ్లలో, హాస్టళ్లలో బోర్డుల మీద రాసి, ఏర్పాటుచేయడం జరిగింది. కాబట్టి దాన్ని ప్రిన్సిపాల్స్‌గాని, వార్డెన్లుగాని కచ్చితంగా ఇంప్లిమెంట్ చేయాల్సిన అవసరం ఉంది. చేయాలి, చేయకపోతే వాళ్లు పనిష్మెంటుకి గురవుతారని కూడా ఈ సందర్భంగా తెలియజెస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడమయింది. డైట్ తయారీ, సర్వింగ్ మెథడాలజీని ప్రమాణీకరించడం, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల పాఠశాలల్లో పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఈ నిబద్ధత భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మనం ఏర్పాటుచేసుకోవడం జరిగింది.

అదే విధంగా స్టోరేజి ప్రాంతాన్ని ప్రమాణీకరించడం, కిచెన్ ఫ్లోర్ మేనేజ్‌మెంట్, సేకరణ, పంపిణీ ఏర్పాటుతో పాటు, డైనింగ్ ఏరియా నిర్వహణ, ఆహారం అందించే ప్రక్రియలు ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారించడంతో పాటు, ఆహారం కలుషితం కాకుండా ఫుడ్ పాయిజనింగ్ అవకాశాలనుతొలగించే విధంగా స్థానికంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వారివారి పరిధిలో కచ్చితంగా శుభ్రతను పాటించాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. ఆ రకంగా గైడ్ లైన్స్‌ను పాఠశాలలకు, నైవాసిక పాఠశాలలకు ఇవ్వడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం విద్య అనేది ఒక మూస పద్ధతిలో పోకుండా, మానవ వనరులను ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యా వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఈరోజు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అనే ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం జరిగింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని కూడా మనం ప్రారంభించుకున్నాము. ఈ స్కూల్స్ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబడుతున్నది. ఒక సంపూర్ణ కాంప్లెక్స్‌లో వివిధ సొసైటీల క్రింద నిర్వహించబడుతున్న నైవాసిక పాఠశాలలను సమ్మిళితం చేయడానికి

ప్రయత్నిస్తున్నాము. ఇది ఎంతో దూరదృష్టితో కూడుకున్నది అధ్యక్షా.

తెలంగాణ ప్రభుత్వం 2024-25వ సంవత్సరంలో 54 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసి, వాటి నిర్మాణం కొరకు రూ. 2500 కోట్లు మంజూరు చేయడం జరిగింది అధ్యక్షా. అలాగే ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే చాలా సమస్యలతో ఇబ్బంది పడుతున్న పాఠశాలలను బాగు చేయాలి, వాళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలి అనే లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి గారు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను కూడా ఏర్పాటుచేయడం జరిగింది.

3.40 మ. దానిలో ప్రధానంగా మహిళా గ్రూప్ సభ్యులతో ఆయా గ్రామాలలో ఉండే పాఠశాలల్లో అక్కడ లోకల్ ఎస్‌హెచ్‌జి మెంబర్స్‌తో కమిటీలను నియమించడం జరిగింది. ఆ కమిటీల ద్వారా రాష్ట్రంలో దాదాపు 25,941 ప్రభుత్వ పాఠశాలలు, 495 కెజిబివిల్లో అత్యవసర పనుల నిర్వహణ కోసం నిధులను కేటాయించి పనులను చేపట్టడం జరిగింది. అందులో త్రాగునీరు, తరగతి గదుల విద్యుద్ధీకరణ, చిన్నతరహా మరమత్తుల పనులు, ఉనికిలో లేని మరుగుదొడ్ల పునరుద్ధరణ నిర్వహణ పనులు, బాలికల మరుగుదొడ్ల నిర్వహణ వంటి పనులను చేపట్టడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను స్కూల్స్‌లో అక్కడ లోకల్‌గా ఉండేటటువంటి మెంబర్స్‌తో నిర్మాణం చేయడం జరిగింది. లోకల్ వాళ్లే పాఠశాల కమిటీలకు గ్రామ సంస్థ, ప్రాంతీయ స్థాయి సమాఖ్య అధ్యక్షుడు ఛైర్ పర్సన్‌గా ఉండేటట్లుగా నిర్ణయించడం జరిగింది. 14,737 పాఠశాలల అత్యవసర నిర్వహణ పనులు పూర్తి అయ్యాయి. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద దాదాపు 657 కోట్ల 9లక్షల రూపాయలను ఈ పునరుద్ధరణ, మరమత్తుల కోసం కేటాయించి పనిచేయించడం జరిగింది. అదే విధంగా బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు సాధారణ స్కూల్స్‌లో 10,006 పోస్టులను రాష్ట్రవ్యాప్తంగా భర్తీ చేయడం జరిగింది.

అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్న 10,225 పోస్టులను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో భర్తీ చేయడం జరిగింది. దాదాపు రెండు దశాబ్దాలుగా పదోన్నతులకు నోచుకోనటువంటి టీచర్స్‌కు ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ చేసిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అధ్యక్షా. సాధారణ పాఠశాలల్లో 8,630 లాంగ్వేజ్ పండిట్‌ల అప్‌గ్రేడు పదవులను ఇవ్వడం జరిగింది. 1,848 పిఈటిల అప్‌గ్రేడ్ పదవులతోపాటు 21,419టీచర్లకు పదోన్నతులు కల్పించడం జరిగింది. అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో 3,424 టీచర్లు, 63 మంది బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించడం జరిగింది. వివిధ ఇనిస్టిట్యూషన్స్‌లో లాంగ్వేజ్ పండిట్‌లవి దాదాపు 20 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న వారికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది. వివిధ ఇనిస్టిట్యూషన్స్‌లోని మిగిలిన టీచర్లకు 8 సంవత్సరాల తరువాత పదోన్నతులు కల్పించడం జరిగింది. దీని మూలంగా వారందరూ కూడా ఇంకా మానసికంగా ఉత్సాహంగా పనిచేస్తారు. మాకు అవకాశం ఉన్నా కూడా మాకు ప్రమోషన్స్ రాలేదు, అవకాశాలు ఉన్నా కూడా ఒకేచోట చాలా సంవత్సరాలుగా పనిచేసిన వారికి ట్రాన్స్‌ఫర్స్ చేసి వారి ఆత్మస్థైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపడం జరిగింది. గత ప్రభుత్వం చాలా మార్పులు తీసుకొచ్చామని చాలా గొప్పగా చేశామని చెప్పడం జరిగింది. కొన్నేళ్ల క్రితం గ్రామాలలో విద్యుత్తు సప్లై చాలా తక్కువగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో మన దేశంలో కేవలం 12 శాతం అక్షరాస్యతగా ఉన్న దానిని మనం పెంచుకుంటూ వచ్చాము. అదే విధంగా పాఠశాలలో గత కొంత కాలంగా మారుతున్న స్కూల్ ఎడ్యుకేషన్‌కు అనుగుణంగా కరెంటు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. కాబట్టి, ఉచిత విద్యుత్తును అక్కడ సంవత్సరం ఒక్కంటికి దాదాపు రూ. 118 కోట్ల వ్యయంతో 26,858 ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ కూడా సంవత్సరం ఒక్కంటికి దాదాపు రూ. 200 కోట్ల వ్యయంతో 3,242 రెసిడెన్షియల్ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్తును కూడా సమకూర్చడానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం 5.9.24వ తేదీన ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది. అన్ని పాఠశాలల్లో ఉచితంగా విద్యుత్తును అందించాలని, ఆ సౌకర్యాన్ని అన్ని పాఠశాలలకు కనెక్షన్స్ ఇవ్వాలని ఆదేశించడం

జరిగింది. మధ్యాహ్న భోజన పథకానికి కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా ఇవ్వడం జరుగుతుంది. వాటికి కూడా రేట్లను పెంచి 1-5వ తరగతి వరకు ఉన్న వారికి గతంలో రూ.5.45 పైసలు ఉన్న దానిని రూ.6.19 పైసలకు పెంచడం జరిగింది. 6-8వ తరగతి వరకు ఉన్న వారికి గతంలో రూ. 8.00 నుంచి రూ.9.28 పైసలకు పెంచడం జరిగింది. ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న వారికి గతంలో ఉన్న రూ. 10.67 పైసలు ఉన్న దానిని రూ.17.78 పైసలకు గుడ్డు ధరతో సహా వంట ఖర్చును పెంచడం జరిగింది.

అదే విధంగా అధికారంలోకి వచ్చి రాగానే పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ విషయాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని 1-10వ తరగతి వరకు ఉన్నటువంటి 21 లక్షల 19 వేల 4 వందల 39 విద్యార్థులకు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 9 లక్షల మంది విద్యార్థులకు, ప్రభుత్వం రెండు జతల యూనిఫామ్స్‌ను అందించడం జరిగింది. గతంలో కుట్టుకూలి రూ.50 ఉండగా, దీనిలో మధ్య దూరులు కూడా ఎంటర్ కాకుండా కుట్టుపనిని మహిళలను బలోపేతం చేయడానికి మహిళా సంఘాలకు ఇచ్చి రూ.75లకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు పెంచడం వలన దాదాపు 30 వేల మంది సభ్యులకు లబ్ధి చేకూరింది.

అదే విధంగా గతంలో స్కూల్స్ నిర్వహణను గ్రామ పంచాయతీలకు ఒప్పచెప్పడం జరిగేది. వారికి స్పెషల్ ఫండ్ లేకపోవడం వల్ల నిర్వహణ అనేది అస్తవ్యస్తంగా ఉండేది. ఇప్పుడు రాష్ట్రంలో మొట్టమొదటిసారి అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకు కూడా 2024-2025లో school facility maintenance grantను మన ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ గ్రాంట్స్ ద్వారా మరుగుదొడ్లను శుభ్రపరచడం, మొక్కలను పెంచడం, మొక్కలకు నీళ్లు పోయడం, పాఠశాల ఆవరణను శుభ్రపరచుకోవడం, స్కూల్ ప్రాంగణంలో ఉన్న అవసరాలు కోసం, సౌకర్యవంతంగా ఉండేందుకు, నీట్‌నెస్ కోసం మరియు విద్యార్థుల ప్రయోజనాల కోసం కూడా ఈ యొక్క గ్రాంట్‌ను మన ప్రభుత్వం కేటాయించడం జరిగింది. పాఠశాల పారిశుధ్య నిర్వహణ, మెరుగుదల కోసం రూ.136 కోట్ల 10 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పుడు మంజూరు చేయడం జరిగింది. మనం అమ్మ ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగినందున, వారి బిడ్డలే అక్కడ చదువుకుంటారు కావున, వారికి ఇవ్వడం ద్వారా స్పెషల్ కేర్ కూడా తీసుకుంటారనే ఉద్దేశంతో ఈ నిధులను ఎస్‌హెచ్‌జి గ్రూపుల ద్వారానే కేటాయించడం జరిగింది. గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, నిధుల కేటాయింపు, గురుకులాల్లో గతంలో కొన్ని పెండింగ్ బిల్లులు ఉన్నా కూడా మన ప్రభుత్వంలో క్లియర్ చేసి నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తు, వారే మానవ వనరులు అనే లక్ష్యంతో విద్య వ్యవస్థను పటిష్టపరచాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకెళుతుంది.

అదే విధంగా నేను ఒక మారుమూల గ్రామం నుండి వచ్చి నిత్య విద్యార్థిగా, recently I have completed my LLM from Osmania University successfully. ఎక్కడో ఉద్యమాల నుండి వచ్చిన నేను చదువు ముఖ్యమని నా జీవితంలో నేర్చుకున్న అంశం. మన దగ్గర ఉన్నవి అన్ని పోయినా కూడా ఎవ్వరూ గుంజుకోలేనిది చదువు, జ్ఞానము. మన జీవితంలో రకరకాల మార్పులు, వ్యక్తులు, వ్యవస్థలు, పదవులు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. చదువు అనేది మనతోనే ఉంటది. వేల మందికి మన జ్ఞానాన్ని పెంచవచ్చు. అలాంటి మానవ వనరులను తయారు చేయాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తుంది. దానిలో భాగంగానే ఆ మారుమూల గిరిజన ప్రాంతాల నుండి వచ్చి ఇప్పటికీ కూడా చదువుకోవాలనే తపనతో ఉన్న విద్యార్థులకు మేము ఇంకా చదువుకుంటూనే ఉన్నాం, ఇంకా చదువులు అపలేదని, మీరు కూడా బలంగా చదువుకోమ్మని మాలాంటి వాళ్లం కూడా చెప్పుకుంటూ ఉంటాము. ఆకలి ఎంత ఇబ్బంది పెడుతుందో తెలుసు కాబట్టి, అలాంటి పరిస్థితి ఉండకూడదని, చదువుకు బలహీనమైన ఆహారం ఉంటే వారు చదువుకోలేరని మన ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మాటిక్ ఛార్జీలు పెంచడం జరిగింది. దీనితోపాటు ఫుడ్ పాయిజన్ ఘటనలు

జరగకుండా ఎక్కడికక్కడ టాస్క్‌ఫోర్స్ కమిటీ, ఆహారభద్రత కమిటీలను ఏర్పాటు చేస్తూ, మిగతా అందరి సహాయ సహకారాలతో....., మనం ఏం చేసినా పిల్లల భవిష్యత్తు కోసమే కాబట్టి, ఈ దేశ భవిష్యత్తు పిల్లల చేతులో ఉంటుంది కాబట్టి ఈ పిల్లల్ని అద్భుతంగా రాణింపచేసేందుకు అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరం సమదృష్టితో సమన్వయంతో మన విద్యాలయాలను, విశ్వవిద్యాలయాలను అన్నింటిని విజయవంతంగా తీర్చిదిద్దేవిధంగా అందరూ సహకరించాలనే అవసరం ఉందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు, నమస్కారం అధ్యక్షా.

3.50 మ. **శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):**– నమస్కారం స్పీకర్ సార్. చాలా సంతోషం. మాట్లాడేందుకు అవకాశ మిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. దయచేసి తమ ద్వారా నేను కోరేదేమంటే, మీ మీద మాట్లాడితే రాజకీయ కోణంలో ఆలోచించకండి. విమర్శగా భావించకండి. దయచేసి దానిని సూచనగా భావించుకొని సరిపడే విధంగా భావి తరానికి భవిష్యత్తు అందించే విధంగా చేయాలని తమ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

గౌరవ మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ, నెల్సన్ మండేలా గారిని కోట్ చేశారు సంతోషం. అంబేడ్కర్ గారిని కోట్ చేశారు. చాలా సంతోషం. ఈ రోజు మాట్లాడుతూ డైట్ ఛార్జీల గురించి చెప్పారు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. హెయిర్ కటింగ్ ఛార్జీలు కూడా పెంచామని చెప్పారు చాలా సంతోషం. కిచెన్ ప్లాట్ ఫార్మ్ ఫ్లోరింగ్ ఛార్జీలు వంటి వాటన్నింటిని పెంచారు. కానీ, 15 రోజులు 15 సార్లు ఎలుకలు కొరికిన మా బిడ్డ భవాని గురించి మంత్రి గారు చెప్తారేమోనని మేము ఆశ పడ్డాము. ఖమ్మం జిల్లాలో 25 రోజులు వెంటిలేటర్ మీద ఉండి ఆసిఫాబాద్‌లో మా గిరిజన బిడ్డ శైలజ చనిపోయిన దాని గురించి చెప్తారేమోనని భావించాను. తమరి జిల్లా నుండి వచ్చి ఇప్పటికీ ఈ రోజు కూడా నిమ్స్‌లో ట్రీట్‌మెంట్ తీసుకున్న నీలావతి గురించి మాట్లాడతారని భావించాను. కాని, దేని గురించి మాట్లాడే పరిస్థితి లేదు. ఈ రోజు ఉదయం పేపర్లో వచ్చింది. నిర్మల్‌లో సుమారు 60 మంది డయేరియాతో ఆసుపత్రిలో జాయిన్ అయిన వారి గురించి మాట్లాడతారని అనుకున్నాను కాని, మాట్లాడలేదు. బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు చెప్పారు. అందరికీ విద్యను అందివ్వాలి, సమాజంలో అందరూ బాగుపడాలి, సంఖ్యాపరంగా, కమ్యూనిటీపరంగా అందరికీ విద్యను అందివ్వాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు చెప్పారు. కానీ, ఒకటి చెప్పాలి అధ్యక్షా. ఈ భూమి మీద ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు ఇప్పుడు పుట్టలేదు. భూమి పుట్టినప్పటి నుండి మేమందరం ఉన్నాము. కానీ, 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కూడా మేము ఉన్నాము. మాకు విద్యను అందించారా? మాకు చదువు చెప్పించారా? (ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులచే అంతరాయం) అధ్యక్షా, తమరు పోలేదని చెప్పాను. రన్నింగ్ కామెంటరీ చేస్తామని అంటే నేను కూడా చేస్తాను. నేను ముందే చెప్పాను. విమర్శగా భావిస్తే, అలాగే మాట్లాడతాను నేను అలా మాట్లాడతలేను కదా.. వ్యవస్థను మార్చే ఉద్దేశం ఉంటే మేము ఇచ్చే సూచనలు తీసుకోండి. మా బిడ్డలను మా భవిష్యత్తుగా భావిస్తున్నాము. మీరు భారంగా భావిస్తున్నారా? అదే చెబుదామని మేము.., (మైక్ కట్ చేయడం జరిగింది)

(ఈ సందర్భంగా గౌరవ సభ్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మైక్ ఇవ్వాలని కోరడం జరిగింది.)

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):– అధ్యక్షా, వారు జవాబు చెప్పే ముందు ఒక ప్రశ్నకు జవాబు చెప్పవనండి. 2004 నుండి 2014 వరకు మా ప్రభుత్వం అధికారంలో ఉంది. 2004 నుండి 2014 వరకు నేను చెబుతున్నాను. దాని తరువాత ఆనాడు మా ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ ఛార్జీల చెల్లింపు కావచ్చు మిగతా పనులన్నీ చేశాము. 2014 నుండి బకాయి పెడితే, దూరా సెలవుల్లో గురుకుల పాఠశాల అద్దెభవనాలకు తాళాలు వేస్తే, కూడా గట్టిగా చెప్పా, బుజ్జగించో, భయపెట్టో వారికి కిరాయిలిచ్చి మేము నడుపుతున్నాము. ఈనాడు నేను అడుగుతున్నాను. ఆరోజు టీఆర్ఎస్ హయాంలో భవనాలు లేకున్నా స్కూల్ శాంక్షన్ చేసి కిరాయి

కొరకు .. మేము 216 గురుకుల పాఠశాలలకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు పేరు మీద కడుతున్నాము. మీరు ఎలుకలకు సంబంధించి చెబుతున్నారు. సాక్షాత్తు హరీష్ రావు గారి నియోజకవర్గానికి చెందిన సిద్ధిపేటకు సంబంధించి (ఒక పేపర్‌రు చూపిస్తూ) ఇవన్నీ కాదా? తరువాత కేటీఆర్‌కు సంబంధించి.. ఎందుకంటే వాస్తవాలు మాట్లాడే ప్రయత్నం చేయండి. వారు ఎప్పుడు చదువుకున్నారు. కాంగ్రెస్ హయాంలో చదువుకోలేదా? గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి కరీంనగర్‌లో చదువుకునే అవకాశాన్ని.. ప్రభుత్వం అధ్యక్షా. ప్రైవేట్ పాఠశాలలో చదువుకున్నారు. మాలాగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకోలేదు. మీరు ఇవ్వాళ ఈ పరిస్థితి గురించి మాట్లాడితే.., బీసీ శాఖా మంత్రిగా బీసీల గురించి మాట్లాడుతున్నారు. బీసీలకు సంబంధించి ఏం జరిగింది. ఏందో చర్చ చేయాలని అనుకుంటే బరాబర్ చేస్తాము. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలకు సంబంధించి..తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు అసలు గురుకులాలను ప్రారంభించిందే పి.వి. నరసింహా రావు గారు. గురుకులాల కాన్సెప్ట్ తెచ్చి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పాత ఛైర్మన్ మహేందర్ రెడ్డి గారు కావచ్చు, ఇప్పుడున్న బుర్రా వెంకటేశం గారు కావచ్చు, మన ఆర్థిక శాఖకు సంబంధించిన రామకృష్ణ రావు గారు.. అందరం ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాము. మీకు ఏం తెలుస్తుంది? మీరు ప్రభుత్వ పాఠశాలలో చదవలేదు. మీరు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, హాస్టళ్ళలో చదవలేదు. మంత్రులు పోలేదట, పిల్లలు దవాఖానలో ఉన్నారని అంటున్నారు. ఈ పేపర్ కలెక్షన్లు మీకు పంపిస్తాను. ఒక్కొక్క దాని గురించి చెప్పాలంటే గంటసేపు చెప్పగలను. ఈనాడు మీరు సొంత భవనం కట్టకుండా ఒక్క రూపాయి మెస్ ఛార్జీలు పెంచకుండా ఒక్క రూపాయి కూడా ఇవ్వని పరిస్థితిలో ఉండె. క్వాలిటీ లేని ఫుడ్ .. ఈ రోజు మేము నిమ్స్ వంటి ఆసుపత్రిలో ఉండే డైటీషియన్స్ యొక్క సలహా తీసుకొని ఆఫీసర్లంతా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలంతా వేరు కాదు. నలుగురు కూర్చొని మెను తయారు చేయాలని రాష్ట్రం మొత్తానికి ఒక మెనూ ఇచ్చి వాస్తవాలకు దగ్గరగా ఉండే విధంగా చేశాము. ఒక గుడ్డు రూ. 5/- ఉంటే, రూ. 3/- పెట్టారు టెండర్లు. ఒక పద్ధతి లేదు. సప్లమెంటరీ ఏందో తెలియదు. మీరు బట్ట కాల్చి మీద పారేసి విద్యార్థుల పేరిట రాజకీయం చేస్తున్నారు. Yes, మా ప్రభుత్వాలను మీరు ఎప్పుడైనా అడగండి. మేము పార్టీ తరఫున సంబంధిత శాఖా మంత్రిగా ప్రభుత్వానికి ఈ అంశాలను సరిచేయండి, మేము చేయగ కొన్ని మిగిలాయని ఎప్పుడైనా సూచన చేశారా? వారు రాజకీయం చేసుకుంటూ మమ్మల్ని రాజకీయం చేయవద్దని అంటున్నారు. దీని వెనక కుట్ర కోణం ఉన్న పరిస్థితి ఉంది. నిన్న కూడా శాసన మండలిలో చర్చ జరిగింది. గతంలో కొంత మంది తిష్ట వేసుకొని కూర్చున్నవాళ్ళు, సంస్థకు చెడ్డ పేరు తేవడం ద్వారా, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేటువంటి కుట్ర జరుగుతుందనే అంశాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఏం మాట్లాడుతున్నారు? రాజకీయం కాదు అనుకుంటూనే గతంలో చదువుకునే అవకాశమే లేదని మాట్లాడుతున్నారు. చదువుకు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్.. చదువుకు సంబంధించి విద్యా హక్కు చట్టం అనేక రకాలుగా ఈ రోజు దేశంలో వందమంది హీరోలు ఉన్నారంటే, ఆనాటి నెహ్రూ గారి ఆలోచన మూలంగా ఇన్ని విద్యాలయాలు ఏర్పాటు చేస్తే, మీరు ఏం చేశారో చెప్పండి? వైస్ ఛాన్స్‌లర్ చేయలే, ఒక్క టీచర్ రిక్రూట్‌మెంట్ చేయలే. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. ఇది పరిస్థితి. దయచేసి వాస్తవాలు మాట్లాడమనండి. ప్రతి విమర్శ చేయవద్దని అనండి. ప్రభుత్వానికి సలహా ఇవ్వమనండి తీసుకుంటాను గాని, రాజకీయంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమనే మాటను తెలియజేస్తున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:– స్పీకర్ సార్, స్టార్ట్ అయి ఒక్క నిమిషం అయ్యింది. ఒక్క నిమిషం మాట్లాడినాము. నాకు అరగంటనో, 40 నిమిషాలో సమయమిచ్చారు. అరగంట, 45 నిమిషాల్లో వాళ్లు ఎన్ని సార్లు లేస్తారో

తెలియదు. మీరు రెండు రోజుల పాటు సభ్యులకు ట్రైనింగ్ పెట్టారు. [22] ***

(ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, నాకు సంస్కారం ఉంది. మేము ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడడం లేదు. దయచేసి ఎల్.ఏ మినిస్టర్ గారిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను ఎక్కడైనా పొరపాటుగా మాట్లాడితే మీరు సభాధిపతిగా నిర్ణయం తీసుకొని నన్ను బయటికి పంపండి. వారు ఏం మాట్లాడారు? వాళ్లు మాట్లాడిన దాని ప్రకారం [23] *** ఏమి తెలయదన్నట్టా, అజ్ఞానులు అన్నట్లా? జ్ఞానం లేదన్నట్లా? ట్రైనింగ్‌కి రాని మీరు ఇప్పుడు మాట్లాడుతున్నారా? ఏ మాట్లాడుతున్నారు అధ్యక్షా? [24] *** అయితే ఏం అయితది? పార్లమెంట్ మెంబర్‌గా చేశా, తెలంగాణ కోసం కొట్లాడినాను. మీ నాయకుడున్నాడు ఆనాడు. [25] *** అని మమ్మల్ని అనలే, మిమ్మల్ని అన్నాడు. తెలంగాణ ఉద్యమంలో పార్టీ మారినవాళ్లు ఈరోజు ఇలా మాట్లాడితే ఎట్లా? నేను నా కన్నతల్లి లాంటి పార్టీ. ఎన్ని కష్టలొచ్చినా పార్టీ మారలేదు. మీరు పార్టీ మారి వచ్చారు. నేను మూడు సార్లు ఎలెక్ట్ అయి వచ్చాను. [26] *** అని మాట్లాడిన మాటను వాపస్ తీసుకోవాలి. దానిని రికార్డ్ నుండి తొలగించాలి. మొదటిసారి ఎమ్మెల్యే అయిన మాత్రాన ఎక్కడైనా ఒక్క అన్‌పార్లమెంటరీ మాట మాట్లాడితే నాకు శిక్ష వేస్తారో వేసుకోండి. దయచేసి మీరు నిర్ణయం చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

4.00 సా. **శ్రీ డి. శ్రీధర్ బాబు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు కమలాకర్ గారికి తెలియనిది కాదు. ఒకటవ సారైనా, రెండవ సారైనా, మూడవ సారైనా సభా సాంప్రదాయాలకు సంబంధించి గౌరవ సభ్యుడు సభ్యుడే. రెండవది.. రెండు రోజుల పాటు శిక్షణ పొందడమనేది..., వారు రాలేదు అధ్యక్షా. రెండు సార్లు, మూడు సార్లు, నాలుగు సార్లు ఎన్నికైన వారు కూడా శిక్షణ పొందారు. ఈ రోజు రూల్స్‌కు సంబంధించి, ప్రోసీజర్స్ సంబంధించి వారు గౌరవ సీనియర్ శాసన సభ్యులైన మొదటి సారి వచ్చినా, రెండవ సారి వచ్చినా, మూడవ సారి వచ్చినా సభ్యులకు గౌరవమిచ్చే విధంగా ఉండాలి. రెండవది వారు పార్లమెంట్‌లో సభ్యులుగా ఉన్నారు. ఈ రోజు వారు అక్కడ సభ్యులుగా ఉన్నారు, ఇక్కడ కూడా సభ్యులుగా ఉన్నారు. దయచేసి please restrict your conversation to the topic అని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

వారు ఏమి మాట్లాడారు అధ్యక్షా. వారికి సంబంధించి చదువు ఎక్కడ మొదలైంది అని మాట్లాడారు. ఎక్కడ అన్‌పార్లమెంటరీ వాడారు? వారు అన్‌పార్లమెంటరీ ఎక్కడ మాట్లాడారు? అన్ పార్లమెంటరీ మాట్లాడితే... Speaker Sir, my point is గౌరవ సభ్యులను కోరుతున్నాము. మా ప్రభుత్వానికి ఎడ్యుకేషన్ అనే ఈ సబ్జెక్ట్ చాలా దగ్గర సబ్జెక్ట్. మీ ప్రభుత్వం విస్మరించింది. అది ప్రక్కన పెట్టండి. విద్యార్థులకు సంబంధించిన సబ్జెక్ట్ అది. మంచి సూచనలు, సలహాలు ఇవ్వండి. మేము వచ్చి సంవత్సరమైంది. ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేయాలి. మీకు గొప్ప అనుభవం ఉంది. రాష్ట్రాన్ని పది సంవత్సరాలు ఏలినోళ్లు. ఏమైనా గొప్ప అనుభవం ఉంటే సూచనలు, సలహాలు ఇవ్వండి తప్ప ఈ రోజు ఈ విధంగా ఎందుకు సార్? నేను కమలాకర్ గారిని సబ్జెక్ట్ గురించి మాట్లాడమని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- మీరు నాకు అవకాశమిచ్చారు నేను మాట్లాడుతున్నాను. [27] *** అధ్యక్షా, మీరు నాకు అవకాశమిచ్చారు గౌరవ మంత్రి సీతక్క గారు మాట్లాడారు కాబట్టి..., వారితో మాట్లాడితే అయిపోతుంది కదా, [28] *** మీరు చెప్పలేదా మంత్రులకు...,

శ్రీ పొన్నం ప్రభాకర్:- నాకు సంబంధించిన పార్లమెంటరీ ప్రొసిడింగ్‌లో పెప్పర్ స్ప్రే ఒరిజినలా, డూప్లికేటా

22*** Expunged as ordered by the Chair.
23*** Expunged as ordered by the Chair.
24*** Expunged as ordered by the Chair.
25*** Expunged as ordered by the Chair.
26*** Expunged as ordered by the Chair.
27*** Expunged as ordered by the Chair.
28*** Expunged as ordered by the Chair.

చెక్ చేయిద్దాము. ఈ మాటలు నేను మాట్లాడలేదు. [29] *** మీకు వీడియో చూపిస్తా. వాళ్ళ నాయకుడు.. ఇక్కడొక శాసన సభ్యుడు ఉన్నడు, ఆ రోజు తెలంగాణ ఉద్యమంలో [30] *** అని వాళ్ల నాయకుడన్నాడు. ఎవరి శవం కనబడితే వాళ్ళ దగ్గర ఏడుస్తారని వాళ్ళ నాయకుడు అన్నాడు అధ్యక్షా. ఆ మాట నేనన్నది కాదు. వాళ్ళ నాయకుడు అన్న మాట చెబుతున్నాను. నా ఉద్యమానికి సంబంధించి... స్పీకర్ గారు కానీ, ఆనాడు ఉన్నటువంటి... కాళ్ళు కూడా మొక్కాము అది కూడా చెప్పాలి. తెలంగాణ సాధనప్పుడు పార్టీ మారి నేను.. ఇంతకు ముందు విన్నాను, మా నాయకురాలు ప్రియాంకా గాంధీ గారు చెప్పినట్లుగా .. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కష్టమొచ్చినా నష్టమొచ్చినా బరాబర్‌గా కమిటెడ్‌గా ఉన్నాము. వీళ్లు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా.? వ్యక్తిగతంగా పోతే నేడు చాలా అంశాలున్నాయి. ఏ ఉత్సవాల పేరు ఏమేమి మాట్లాడారో చెబుతాం.

శ్రీ గంగుల కమలాకర్:- స్పీకర్ సార్, కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో కొట్లాటను అసెంబ్లీకి తీసుకువస్తే ఎలా అధ్యక్షా.?మీరు కరీంనగర్ పోండి. కరీంనగర్‌లో ఎందుకు ఓడిపోయారు, [31] *** అనే వర్డ్ నేను అన్నానా, ఎందుకు మాట్లాడాలి? కరీంనగర్ జిల్లా నుంచి ఎందుకు [32] *** అని నేను అన్నానా? నేను అన్నానా? ఆ వర్డ్ ఎందుకన్నారు? జిల్లా విడిచిపెట్టి పోతారా ఎవరన్నా?

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీమతి డి.అనసూయ:- అధ్యక్షా, ఇది పద్ధతి కాదు, మంత్రిగా చేశారు, మీ అనుభవాన్ని ఎక్కడ చూపిస్తున్నారు? అధ్యక్షా వారి అనుభవాన్ని చూపించడం లేదు. ఇంత మాట్లాడుతున్నారు కదా. నేను ఒకటే గుర్తు చేస్తాను. వీళ్ళ ప్రభుత్వ హయాంలోనే సాక్షాత్తు ఆనాటి విద్యా శాఖామంత్రిగా ఉన్న సబితమ్మ ఆధ్వర్యంలో ఒక స్కూల్ విజిట్ చేస్తే మా కేటీఆర్ గారి తనయుడు ఏంటి ఇది స్కూలేనా, ఇట్ల ఉంటాయా అని ముక్కు మూసుకున్నది మీ ప్రభుత్వ హయాంలో కానీ మా ప్రభుత్వ హయాంలో కాదు. సాక్షాత్తు ఆనాటి ఐటి మినిస్టర్, ఆనాటి ముఖ్యమంత్రి గారి యొక్క మనవడు మరలా సాక్షాత్తు విద్యా శాఖా మంత్రి గారే అక్కడ ఉన్నారు. ఇట్లాంటివి ఉన్నాయి. నేను నా స్పీచ్‌లో ఒకటే అన్నాను. చాలా జరుగుతున్నాయి, ఈ పాయిజనింగ్స్... ఆరంభం కాదు, కానీ, అంతం మాత్రం చేయాలి. దాని కోసమే ఇలాంటివన్నీ చేస్తున్నాం, మీరు సహకరించండని నేను అప్పీల్ చేశాను. అయినా కూడా మీరు దాన్ని కంట్రావర్సీ చేయడం ఎంతవరకు కరెక్టు? మళ్ళీ ఆయనను పారిపోయిండు, వెళ్ళిపోయిండు, ఇది కరెక్ట్ కాదు కదా. పొన్నం గారిని అలా అనడం కరెక్ట్ కాదు కదా. ఎక్కడైనా చేయచ్చు. ఎక్కడో ఎందుకు, మీ కేసీఆర్ గారు ఎక్కడికి పోయిండు? మీ కేటీఆర్ గారు ఎక్కడికి పోయిండు? హరీష్ రావు గారు ఎక్కడికి పోయారు? ఎక్కడ నుండి పోటీ చేశారు? ఫస్ట్ మీరే చేశారు కదా మీ పార్టీ నుంచి.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, హైదరాబాద్‌లో ఉన్న కేటీఆర్ గారు సిరిసిల్ల నుంచి పోటి చేస్తే తప్పు లేదు. కేసీఆర్ గారు ఇక్కడ ఉండి ఎక్కడ నుండో పోటి చేస్తే తప్పు లేదు. వాళ్ళు పారిపోయారా, పిరికిపందలా, చెప్పు అంటున్నా. వాళ్ళని అనలేక నన్ను అంటున్నావా చెప్పు. వాళ్ళు పిరికిపందలా, పారిపోయారా, హరీష్ రావు గారు నా దగ్గర సిద్ధిపేట నుండి పోటీ చేశారు. పారిపోయిండా? కేసీఆర్ గారు గజ్వేల్ నుంచి పోటి చేశారు, పారిపోయిండా? నీకు దమ్ముంటే రా, నెక్స్ట్ టైం అక్కడ నుంచి పోటీ చేయి. రాజకీయాల్లో పారిపోయిండు అని దయచేసి.., నేను ఇంతకు ముందే చెప్పాను, [33] *** అనే పదం మీరు తొలిగించాలి, లేదా వారు విత్‌డ్రా చేసుకోవాలి. దయచేసి సభ్యులకు సంబంధించిన గౌరవం, ఈ సభలో రెండు అంశాలకు సంబంధించిన విషయం, దయచేసి నేను మిగతా రాజకీయా పార్టీల వారిని కోరుతున్నాను. నేను మొదటి సారి ఎమ్మెల్యే అనే మాట, దాని తరువాత నేను వేరే నియోజకవర్గం పోవడం, చాలా మంది పుట్టిన జాగా నుండి రిజర్వేషను కలవడం లేదనో మరో కారణం చేతనో పోతారు. మీలాగా కోట్ల రూపాయలు నా దగ్గర లేవు. ప్రేమ ఉన్నది. డబ్బు సంచులు లేవు. నేను

29*** Expunged as ordered by the Chair.
30*** Expunged as ordered by the Chair.
31*** Expunged as ordered by the Chair.
32*** Expunged as ordered by the Chair.
33*** Expunged as ordered by the Chair.

అవన్నీ రాజకీయం చేయదలచుకోలేదు. నేను మళ్ళీ చెబుతున్నాను. వ్యక్తిగతంగా మాట్లాడితే పారిపోయిండు అనే మాట లేదు. ప్రజాస్వామ్యంలో ఏ నియోజకవర్గం నుంచైనా పోటీ చేయచ్చు. పి.వి. నరసింహారావు గారు మంథని నుంచి పోటీ చేశారు. ఆయనకు సంబంధం లేదు. ఆయనది వంగర గ్రామం. ఈ రోజు కొత్త విషయం చెప్పాల్సిన అవసరం లేదు. రాజకీయంగా నాకు దమ్ముంది, చైతన్యం ఉంది, నేను అక్కడకు పోయి గెలిచాను. నన్ను ప్రజలు గెలిపించారు. మీమేమి ఊరికే గల్లా గుద్దుకొని రాలేదు. దయచేసి స్పీకర్ గారికి రెండు చేతులు జోడించి కోరుతున్నాను. [34] *** అని అవమానకరంగా మాట్లాడుతూ, [35] *** అనే అంశాన్ని విత్‌డ్రా చేయించండి. దయచేసి రికార్డుల నుంచి తొలగించండి అధ్యక్షా. దయచేసి నా గౌరవాన్ని కాపాడటానికి ..., ఎందుకంటే [36] *** అనే విషయంలో అందరూ అర్థం చేసుకొని [37] *** అనే మాట వాపస్ తీసుకోండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వ్యక్తిగత దూషణలు కానీ, యాస్పర్షన్స్ గానీ, పొద్దుటి నుంచి ఒక మంచి వాతావరణంలో చర్చ జరగాలని చెబుతున్నాము. సార్, వ్యక్తిగత దూషణలకు సంబంధించిన అంశం విషయంలో నేను గౌరవ శాసన సభ్యులని, కమలాకర్ గారిని విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. You know it is a healthy precedent. వ్యక్తిగతంగా ఏది మాట్లాడినా కానీ మరొక సభ్యుడు లేచి వ్యక్తిగతంగా ఇంకొకసారి వాట్లాడే అవకాశముంటుంది. నేను ప్రశాంత్ గారిని కోరుతున్నాను Let us restrict to the subject. ఇంత సెన్సిటివ్ సబ్జెక్ట్. సరే కొన్ని ఇబ్బందులు జరిగాయి. ఆ ఇబ్బందులను ఏ విధంగా అధిగమించాలి. గత ప్రభుత్వానికి సంబంధించి పది సంవత్సరాల్లో అక్కడ వారికి ఉన్న అనుభవాలు, ఆ రోజు ఆ స్కూల్ హాస్టళ్ళల్లో జరిగిన అనుభవాలను చర్చించుకొని ఏ విధంగా చేద్దామని ముందుకు పోయే దశలో మా సీతక్క గారు చెప్పడం జరిగింది. దానికి వ్యక్తిగతంగా ఎందుకు తీసుకోవాలి? వ్యక్తిగతంగా ఎందుకు తీసుకోవాలి సార్? మీకు పిల్లల మీద ఇంట్రెస్ట్ లేదా? హాస్టళ్ళల్లో చదువుకుంటున్న పిల్లల మీద ఇంట్రెస్ట్ లేదా? వారి సంక్షేమం గురించి మాట్లాడేది లేదా? మీకు ఆ సబ్జెక్ట్ లేదా? కేవలం రాజకీయం చేయాలని అనుకుంటున్నారా? దయచేసి వ్యక్తిగతంగా పోకుండా సబ్జెక్ట్ రీస్ట్రిక్ట్ చేసుకొని మాట్లాడితే ఒక పద్ధతిగా ఉంటుంది. యావత్తు రాష్ట్రమంతా చూస్తుంది అధ్యక్షా. ప్రశాంత్ గారు మీరు హాస్టల్‌కు వెళ్ళారు. మీకు ఏమీ కనబడకపోయి ఉండచ్చు. కనబడలేదు అక్కడ. తప్పులు జరగలేదు. మీరు ఏదో ఒకటి మాట్లాడాలని మాట్లాడితే ఎట్లా అండీ? మీరు మాట్లాడితే ఎట్లా? నేను ఎల్.ఏ మినిస్టర్‌గా ఉండి హాస్టల్‌కి వెళ్ళి భోజనం చేసి వచ్చాము సార్.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

వా వెుత్తం గౌరవ సభ్యులందరూ కూడా మంత్రులతోబాటు వారితోని, వారి తల్లిదండ్రులతో కూర్చొని అక్కడ మెనూ చూసి భోజనం చేసి వచ్చాము. ఎట్లా సార్, ఏంటి సార్ ఇది? వారికి హాస్టల్ విద్యార్థినీ విద్యార్థుల పట్ల, వారి సంక్షేమం పట్ల ఇంట్రెస్ట్ లేదు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి, ఈ రోజు డైట్ చార్జీలు, కాస్మాటిక్ చార్జీలు కొత్త తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారి పెంచినందుకు హర్షించేదిపోయి, డైట్ చార్జీలు, కాస్మాటిక్ చార్జీలు పెంచినందుకు కమలాకర్ గారు ధన్యవాదాలు చెబుతారని అనుకున్నాను. ఇట్లా అయితే ఎట్లా అధ్యక్షా?

శ్రీ వేవుల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు ఎల్.ఏ మినిస్టర్ గారు సభలో సభ్యుల మధ్యలో ఆవేశకావేశాలు ఏమైనా జరిగితే వారు దాన్ని కొంచెం console చేసి మాట్లాడాలి. వారు కూడా అట్లనే మాట్లాడితే ఎట్లా? సార్, ఇది definite గా మంచి సబ్జెక్ట్. పేద పిల్లల విద్యకు సంబంధించిన సబ్జెక్ట్. దీని మీద మంచిగా చర్చ జరగనివ్వండి. ఇరువైపుల ఆవేశకావేశాలు జరిగితే, మాటలు దొర్లితే ఇద్దరిది పరిశీలించి తీసేయండి. ఇంతటితో ఇది ఆపేసి let him continue this discussion sir.

34*** Expunged as ordered by the Chair.
35*** Expunged as ordered by the Chair.
36*** Expunged as ordered by the Chair.
37*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- రికార్డులను పరిశీలించి వ్యక్తిగత దూషణలు ఏమైనా ఉంటే వాటిని తొలగిస్తానని తెలియజేస్తూ, గంగుల కమలాకర్ గారు మాట్లాడండి.

శ్రీ గంగుల కమలాకర్ :- నా గురించి సభలో అందరికీ తెలుసు అధ్యక్షా. నేను ఎప్పుడూ పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడను. డిగ్నిఫైడ్‌గా ఉంటాను సార్. నేను నాలుగు టర్మ్‌లు చేశాను సార్. నేనెప్పుడు చిల్లర చిల్లరగా మాట్లాడను సార్. నేను మాట్లాడుతూ సీతక్క గారిని హర్షించి, అక్కా మీరు మాట్లాడింది కరెక్టే, ఇంకొంచెం యాడ్ చేద్దామని..., పూనకమొచ్చినట్లు ఇదేమి పూనకం, కొత్త పూనకం చూశాను నేను. ఊగుతుండు, ఏమున్నది అందులో, అందులో ఏమున్నది అధ్యక్షా, దయచేసి అట్లాంటివి చేయకండి.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా గ్రామీణ ప్రాంతాల్లోని దళిత బిడ్డలకు చదువుకోవాలని తపన ఉండేది అధ్యక్షా. చదువుకోవాలని తపన ఉన్నా కూడా చదివించడానికి 1947లో...,

4.10 సా. **శ్రీ పొన్నం ప్రభాకర్**:- అధ్యక్షా, సభకు, సభ్యుల గౌరవానికి సంబంధించి పిచ్చి పిచ్చి మాటలు ఎవరు మాట్లాడారు? ఇప్పుడు మాట్లాడింది మేం ముగ్గురమే. ఈ విధంగా గౌరవ సభ్యులు వ్యక్తిగతమైన మాటలు మాట్లాడితే.....నేను మళ్లీ చెబుతున్నదేమంటే this is not the Forum. తప్పనిసరిగా పాలిటిక్స్‌లో మాట్లాడదాం, నేను కేవలం హాస్టళ్లకు, చదువుకు సంబంధించి మాట్లాడుతూ.....ప్రతిపక్ష సభ్యులు గతంలో అసలు చదువు గురించి ఒక వ్యవస్థనే లేదని మాట్లాడినందుకు మాత్రమే నేను చెప్పాను. పిచ్చి, పిచ్చి చిల్లర, చిల్లర అనే మాటలు సభ్యుని హోదాకు అతని సీనియారిటీకి తగదు. అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నాను. వారు మళ్లీ అలాగే మాట్లాడితే మాత్రం.....

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, మధ్యలో ఇంటరప్ట్ కాకుండా మీరు మా హక్కులను కాపాడాలి. ఇది వ్యక్తిగత దూషణలకు, బలా బలాలకు ఇది వేదిక కాదు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాల వారికి కూడా చదువుకోవాలనే తపన ఉంటుంది. కానీ వారు కులవృత్తుల మీద ఆధారపడి కొడుకుకు చదువుకోవాలని ఉన్నా తండ్రి దగ్గర ఆర్థిక స్థోమత లేక చాలా వరకు పిల్లలను చదివించే పరిస్థితులు ఉండేవి కావు. గ్రామీణ ప్రాంతాలలో స్కూళ్లు కూడా తక్కువగా ఉండేవి. బడుగు, బలహీన వర్గాల వారి పిల్లలు చదువుకోవాలన్నా ఎక్కువ స్కూళ్లు అందుబాటులో లేక వారి చదువులు అర్ధాంతరంగా ముగిసేవి. 1971, 1972లో స్వర్గీయ పి.వి.నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మనం గురుకులాలు పెట్టాలి, బడుగు, బలహీన వర్గాల వారికి సంఖ్యా పరంగా వాళ్లకు కూడా చదువు చెప్పించాలని దేశంలోనే ప్రప్రథమంగా నల్గొండ జిల్లాలో గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఆ తరువాత కూడా ఎక్కువ గురుకుల పాఠశాలలు లేవు. కానీ సంఖ్యాపరంగా బడుగు, బలహీన వర్గాల వారు చదువుకోవాలన్నా చదువుకోలేకపోయారు. It is the fact. 2014కంటే ముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కూడా మన తెలంగాణ రాష్ట్రంలో బి.సిలకు సంబంధించి మాత్రం కేవలం 19 మాత్రమే ఉండేవి. 10 గురుకుల పాఠశాలల్లో కేవలం 7వేలా 500 మంది మాత్రమే చదువుకునే అవకాశముండేది. గురుకుల పాఠశాలలు సరిపడినన్ని లేనందున లక్షలాధి మంది బి.సి విద్యార్థులు చదువుకోవాలని ఉన్నా చదువుకోలేకపోయారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్‌గారు బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలను కూడా చదివించడానికి గురుకులాలను ఏర్పాటు చేయాలని ఆలోచించి దేశంలోనే ప్రప్రథమంగా 2014లో గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. ఎవరైనా చదువుకునేందుకు ప్రభుత్వపరంగా అవకాశం కల్పిస్తే తప్పనిసరిగా వాళ్లను అప్రిషియేట్ చేస్తాము. 2016లో నాలుగు గురుకులాలను ప్రారంభించారు. 2017లో బి.సిలకు ఒక్కొక్క నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 గురుకులాలను ప్రారంభించారు. 2017లో మళ్లీ గురుకులాలకు డిమాండు బాగా ఉన్నది, ప్రతి గురుకులంలో బి.సిలు చదువుతున్నారని అర్థం చేసుకొని మళ్లీ కేసీఆర్‌గారు మరలా 119

గురుకులాలను బి.సిలకు ఏర్పాటు చేశారు. ఎందుకంటే గురుకులాలలో పిల్లలు చదువుతుంటే వారి తల్లిదండ్రులు సంతోషపడుతున్నారని తెలిసి మరలా 33 గురుకులాలను ప్రారంభించారు. అంటే మొత్తం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు 19 గురుకులాలు ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మొత్తం 294 గురుకులాలు కేవలం బి.సిలకే ఏర్పాటు చేయించారు.

గురుకుల పాఠశాలల్లో 10వ తరగతి వరకే అవకాశం ఉంటుంది. ఆ తరువాత మరలా బి.సి విద్యార్థులు ఇంటర్మీడియట్ కూడా పూర్తి చేయాలనే ఉద్దేశంతో అందుబాటులో ఉన్న ప్రతి గురుకులాన్ని ఇంటర్మీడియట్‌కు అప్‌గ్రేడ్ చేశారు. పదవ తరగతి పూర్తి చేసిన వారు కాలేజీకి వెళ్లాలని గురుకులాలను అప్‌గ్రేడ్ చేయడమే కాకుండా 33 డిగ్రీ కళాశాలలను కూడా ఏర్పాటు చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఎస్.సిలకు సంబంధించి కేవలం 135 గురుకులాలు ఉండేవి. కాని కేసీఆర్‌గారి ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా 130 ఏర్పాటు చేయించారు, అలాగే ఎస్.టిలకు సంబంధించి 2014 కంటే ముందు 95 గురుకులాలు మాత్రమే ఉండేవి, గారి ప్రభుత్వం వచ్చిన తరువాత 108 గురుకులాలను అదనంగా ఏర్పాటు చేయించారు. మైనారిటీలకు సంబంధించి 2014కంటే ముందు 12 గురుకులాలు మాత్రమే ఉండేవి. గారి ప్రభుత్వం వచ్చిన తరువాత 205కి పెంచడం వలన ఎంతో మేలు జరిగింది. 2014కంటే ముందు ఈ రాష్ట్రంలో గురుకులాలు 261 ఉంటే కేసీఆర్‌గారి ప్రభుత్వం వచ్చిన తరువాత 1029 గురుకులాలు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. 7,580మంది విద్యార్థులు చదివేవారు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇదే బీసీ బిడ్డలు రెండు లక్షల పదకొండువేల మంది విద్యార్థులు ఈరోజు గురుకులాలలో చదువుకుంటున్నారా లేదా అని అడుగుతున్నాను. ఈ గురుకులాల సంఖ్య పెంచినందుకు వారి తల్లిదండ్రులు ఏమనుకుంటున్నారంటే, మేము చదువుకోకున్నా నా కొడుకు చదువుకుంటున్నాడని సంతోష పడుతున్నారు. 1029 గురుకులాలను మేము నిజంగానే సంవత్సరానికి 119 గురుకులాలను పెంచుకున్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలమైంది. రాష్ట్రంలో గురుకులాల సంఖ్యను పెంచారా? ఈ రాష్ట్రంలో గురుకులాలను పెంచే ఆలోచన ఉన్నదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ప్రప్రథమంగా భారతదేశంలో ఎక్కడలేని విధంగా..... బిఎస్సీ అగ్రికల్చర్ చదువుకోవాలని తపన.. కానీ ఎక్కడ చదువుకోవాలన్నా ఒక్కొక్కకోర్సుకు సుమారు రూ.25లక్షలు పెట్టాలి. రూ.25లక్షలు పెట్టి చదువుకునే స్థోమత లేక చాలా మంది అగ్రికల్చర్ బిఎస్సీ చదువుకునే పరిస్థితి లేకుండేది. కానీ ప్రప్రథమంగా గారు ఈ రాష్ట్రంలో బీసీలకు గురుకుల డిగ్రీ కాలేజీలో అగ్రికల్చర్ బిఎస్సీ కోర్సును తీసుకొచ్చింది. కేవలం భారతదేశంలోనే రెండు కాలేజీలను తీసుకొచ్చింది. ఒకటి వనపర్తి మరొకటి కరీంనగర్ జిల్లాలోని భగ్దంపూర్‌లో బి.సిలకు సంబంధించిన అగ్రికల్చర్ మహిళా డిగ్రీ గురులకుల కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో ఎక్కడా లేదు. 25లక్షల రూపాయల ఖర్చు అయ్యే కోర్సుకు కేవలం 20వేల రూపాయల ఖర్చుతో బి.ఎస్.సి అగ్రికల్చర్ పూర్తి చేసుకునే పరిస్థితి వచ్చింది. నేనేం రిక్వెస్టు చేస్తున్నానంటే గతంలో బి.సిలకు సంబంధించిన బి.సి గురుకుల డిగ్రీ కళాశాలలు 3కోట్ల రూపాయలను మంజూరు చేసి నిధులు కేటాయించి ఒక కోటి 25 లక్షల రూపాయలను కేటాయించుకొని 40 ఎకరాల భూమిని చదరం చేస్తే దాని తరువాత ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం రిలీజ్ చేయలేదు. కాబట్టి పెండింగులో ఉన్న గురుకులాలను వెంటనే పూర్తి చేయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతే కాకుండా కాంట్రాక్టు టీచర్ల స్థానాలలో పర్మినెంట్ వాళ్లను నియమించాలని మా సోదరీమణి చెప్పారు. పర్మినెంట్ ఉద్యోగాలకు సంబంధించి కేసీఆర్‌గారు ఆరోజు సుమారు 1500 మంది టీచర్లను పర్మినెంట్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం కూడా ఇప్పుడు బ్యాక్‌లాగ్ పోస్టుల వేకెన్సీలను

కూడా నింపే పరిస్థితి లేదు. గురుకులాలకు మంచి ఫ్యాకల్టీ ఇస్తే విద్యార్థులు మంచిగా చదువుకునే అవకాశముంటుంది కాబట్టి పర్మినెంట్ పద్ధతిలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని కోరుతున్నాను. కేసీఆర్‌గారు పేద పిల్లల కోసం 60 క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తెచ్చారు. ఇదేదో నేను చెప్పడం కాదు. It is on record. ఈ వివరాలన్ని గురుకులాలలోని ఏ డైరెక్టర్‌ను అడిగినా చెబుతారు. కేసీఆర్‌గారు ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను ఈరోజు మూసేసే పరిస్థితికి తెచ్చారు. వీటి గురించి మేం గొడవ చేస్తే ఆ ప్రాసెస్ ఆపేశారు. దయచేసి స్పోర్ట్స్ అకాడమీలను క్లోజ్ చేయకుండా కంప్లీట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సమ్మర్ కోచింగ్ క్యాంపులను మన పిల్లల కోసం ప్రవీణ్ కుమార్ గారు, మల్లయ్య భట్ గార్ల వంటి వారు కూడా ఇష్టంగా, కష్టంగా పనిచేయలేదు. వాళ్లు పేద బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కసిగా పనిచేశారు. అందుకే మంచి రిజల్ట్ రావడం జరిగింది. సమ్మర్ క్యాంపులు పెట్టడం వల్ల దేశంలో ఉన్న గొప్ప యూనివర్సిటీలకు మన వాళ్లు వెళ్లి అడ్మిషన్ తీసుకున్నారు. ఇప్పుడు సమ్మర్ క్యాంపులు కూడా లేనందున ఢిల్లీ యూనివర్సిటీ వంటి వాటిల్లో అడ్మిషన్ తీసుక్కు పరిస్థితి లేదు. ఒకప్పుడు ఢిల్లీ యూనివర్సిటీలో మన వాళ్లు సుమారు 300 మంది అడ్మిషన్ తీసుకోవాలి కాని ఇప్పటివరకు కనీసం పది మంది కూడా అడ్మిషన్ తీసుకునే పరిస్థితి లేదు.

4.20 సా. మన రాష్ట్ర బిడ్డలంతా డిఫెన్స్ అకాడమీలోకి వెళ్లాలని, ఆర్మీలో సెలెక్ట్ కావాలని, పైలెట్స్ కావాలని భారతదేశంలో ప్రప్రథమంగా బీబీనగర్‌లో సాంఘిక సంక్షేమానికి సంబంధించి ఒక డిఫెన్స్ కళాశాలను బిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో ప్రారంభించడం జరిగింది. అక్కడ గొప్ప కళాశాల ఉందని, ఆ కళాశాలకు ఆర్మీ వాళ్లు పెద్ద, పెద్ద యుద్ధ ట్యాంకులు ఇవ్వడం జరిగింది. నెల క్రితం చూస్తే ఆ కళాశాల మూసి ఉంది. అందులో చదువుకున్న ఏడువేల మంది విద్యార్థులు డిఫెన్స్‌కు ఎన్నికయ్యారు. అందులో ఉన్న యుద్ధ ట్యాంకర్లు ఈరోజు చెత్తలో ఉండేటువంటి పరిస్థితికి వచ్చింది.

(చెత్తలో ఉన్నటువంటి యుద్ధ ట్యాంకర్ల ఫొటోలను సభలో ప్రదర్శించి గౌరవ సభాపతి గారికి అందజేయడం జరిగింది)

ఆ కళాశాలను మూసివేయడం వల్ల అందులో చదువుకుంటున్న పేద విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. కాబట్టి, బీబీనగర్‌లోని కళాశాలను పునఃప్రారంభించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వం యంగ్ ఇండియా అని తీసుకువస్తుంది, చాలా సంతోషం. 600 విద్యార్థులకే కలుషితమైన వాతావరణం, కలుషితమైన ఆహారం అన్నప్పుడు అదే సిబ్బందితో యంగ్ ఇండియాలోని 2,500 మందిని ఎలా మేనేజ్ చేయగలుగుతారు? లేదంటే సిబ్బందిని పెంచుతారా? గురుకులాలు ఉంటాయా? గురుకులాలను కూడా తీసివేస్తారా? దానిపై ప్రజలకు ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. గురుకులాలను అన్నింటినీ తీసివేసి యంగ్ ఇండియా సొసైటీ ఏర్పాటు చేస్తారా? ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలియజేయాలని కోరుతున్నాను. యంగ్ ఇండియాని ఏర్పాటు చేసినప్పటికీ, గురుకులాలను ఎట్టి పరిస్థితుల్లో నిలుపుదల చేయవద్దని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, జగిత్యాలలో ఒక సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీ బ్రహ్మాండంగా నడుస్తోంది. ఎందుకో అందులో ఈ ఇయర్‌లో అడ్మిషన్స్ తీసుకోలేదు. జగిత్యాల జిల్లాలోని social welfare degree collegesల్లో ఈ సంవత్సరం అడ్మిషన్స్ ఎందుకు call for చేయలేదు? వెంటనే అందులో అడ్మిషన్స్ తీసుకొని అక్కడి డిగ్రీ కళాశాలలను కంటిన్యూ చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సాధారణంగా శనివారం గానీ, నెలలో రెండవ శనివారం గానీ పేరెంట్స్ కమిటీలో భాగంగా విద్యార్థుల తల్లితండ్రులను పిలిచి ఏమైనా సమస్యలున్నాయా అని అడుగుతుంటారు. ఇప్పుడు కొత్తగా ఏమి చేశారంటే, తల్లితండ్రుల్లో తండ్రులు

రావద్దు, కేవలం తల్లులే రావాలి అని పెట్టారు. తండ్రులు ఏం పాపం చేశారు? కాబట్టి, ఈసారి తప్పనిసరిగా ఉమ్మడిగా తల్లితండ్రులను పిలిచి పిల్లల సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పుడు అన్నీ మూసేస్తున్నారు. ఏమీ లేదని చెబుతున్నారు. వారి ప్రభుత్వంలో అన్నీ ఓపెన్ చేశామని గౌరవ సభ్యులు చెబుతున్నారు. కానీ, వారు ప్రారంభించినవి అన్నీ కూడా రెంటెడ్ భవనాల్లో ఉండేవి. వారు చెప్పిన డిఫెన్స్ కళాశాలను జగద్గిరి గుట్టలోకి మార్చడం జరిగింది. గౌరవ సభ్యులు ఒకసారి అక్కడ సందర్శించాలని మీద్వారా వారిని కోరుతున్నాను. వారు ఏర్పాటు చేసిన కళాశాలకు స్వంత భవనాలు లేవు, మౌలిక వసతులు లేవు. కాబట్టి, రెంటెడ్ భవనాల్లో ఉన్నవి మారుతూ ఉంటాయి. అవి ఎక్కడికి మారుతున్నాయో గౌరవ సభ్యులు తెలుసుకొని మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:– అధ్యక్షా, నిజంగానే కంటిన్యూ చేస్తే సంతోషం. ఆ యుద్ధ ట్యాంకర్లు చెత్తలో ఉన్నాయి. కనీసం వాటిని తీసుకువచ్చి కొత్తగా మార్చిన ప్రాంతాల్లోనైనా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా ప్రభుత్వం ఉన్నప్పుడు బడుగు, బలహీన వర్గాలను దేశ ఆస్తిగా భావించి వారిని కాపాడుకోవాలనే బాధ్యతగా వ్యవహరించాము.

అధ్యక్షా, కోదాడ దగ్గర నడికుడి అనే ప్రాంతంలో కీర్తన అనే అమ్మాయి గురుకుల పాఠశాలలో చదువుతున్నప్పుడు తనకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి, ఆమె రెండు చేతులూ పూర్తిగా కాలిపోయాయి. అప్పుడు మా ప్రభుత్వంలో ఆ అమ్మాయికి రెండు కృత్రిమమైన చేతులు జర్మనీ నుండి తెప్పించి ట్రీట్‌మెంట్ చేయడం వల్ల ఇప్పుడు ఆ అమ్మాయి బ్రహ్మాండంగా చదువుతోంది. మేము ఆ అమ్మాయికి ట్రీట్‌మెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేపించాలని ఆలోచించలేదు. ఈరోజు కలుషిత ఆహారం వస్తే పిల్లలని ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకువెళ్లాలని అంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ లేకపోతే ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకువెళ్లద్దని హుకుం జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ లేనప్పుడు, ప్రైవేట్ ఆసుపత్రుల్లోకి పంపించడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది? కాబట్టి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన ట్రీట్‌మెంట్ లభించకపోతే ప్రైవేట్ ఆసుపత్రులైన నిమ్స్ కానివ్వండీ, యశోద కానివ్వండీ, ఎక్కడ ప్రైవేట్ ఆసుపత్రులు మంచిగా ఉంటే అక్కడ పిల్లలకు ట్రీట్‌మెంట్ ఇప్పించాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

గతంలో పిల్లలు క్రీడల్లో పాల్గొనేందుకు అంతర్జాతీయంగా వెళ్లినప్పుడు వారిని చూసి చాలా సంతోషపడేవాళ్లం. అగసారిక నందిని అనే ఒక బి.సి. బిడ్డ. ఆమె ఏషియన్ క్రీడల్లో కాంస్య పథకాన్ని సాధించడం జరిగింది. సంతోషం, అద్భుతం, గురుకుల బిడ్డ. ఈ ప్రభుత్వం, ఆమెను పట్టించుకునే పరిస్థితుల్లో లేదు. అలాగే నిఖత్ జరీన్‌ను సన్మానించారు, సంతోషం. ప్రభుత్వం ఆమెకు కోటి రూపాయలు ఇచ్చారు, 500 గజాల స్థలం కేటాయించడం జరిగింది. చాలా సంతోషం, ఆమెకు కూడా ఏషియాలో కాంస్య పథకం వచ్చింది. సిరాజ్‌కు ఇచ్చారు, చాలా సంతోషం. మా బి.సి బిడ్డ అగసారిక నందినికి కూడా కోటి రూపాయలు ఇచ్చి, 500 గజాల స్థలం ప్రభుత్వం ఎందుకు కేటాయించడం లేదని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మా బి.సి బిడ్డ అగసారిక నందినీకి ఏషియాలో కాంస్య పథకం వచ్చింది. కాబట్టి, ఆమెకు కూడా కోటి రూపాయల నజరానా ఇచ్చి, 500 గజాల స్థలాన్ని కేటాయించి ఆమెకు న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చదువుతోపాటు, మా బిడ్డల యొక్క ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. చదువు రాకపోతే ఈ కాలేజీ కాకపోతే ఇంకో కాలేజీకి వెళ్లి చదువుకుంటాం. కానీ, ప్రాణం పోతే ఎలా? ఈరోజు తల్లితండ్రులు భయపడే పరిస్థితి వచ్చింది. ఈ ఇయర్‌లో సుమారు రెండు లక్షల మంది డ్రాపవుట్‌కు వచ్చే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఒక నమ్మకం కలిగించాలి.

గురుకులాలకు రండి, మీ బిడ్డలను మేము చదివిస్తామనే ఒక నమ్మకం కలిగించేందుకు ఈ సభ ఉండాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మేము కమాండ్ కంట్రోల్ పెట్టాము. కమాండ్ కంట్రోల్ పెట్టడం వల్ల పిల్లల్లో ఎలాంటి ఆరోగ్య పరిస్థితి ఉందో 24/7 రికార్డు అవుతుండేది. ఇప్పుడు కమాండ్ కంట్రోల్ లేదు. కమాండ్ కంట్రోల్ లేకపోతే పిల్లల ఆరోగ్య పరిస్థితి ఎలా తెలుస్తుంది? కాబట్టి, వెంటనే కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేసి పిల్లలందరి ఆరోగ్య పరిస్థితి రికార్డు చేయండి. అవసరమైతే తగు చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

కొమురంభీం జిల్లాలోని వాంకిడీలో 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని ఆసీఫాబాద్ ఆసుపత్రి తరలించారు. వారికి సకాలంలో వైద్యం అందలేదు. అందులో శైలజ అనే గిరిజన బిడ్డ 25రోజులు వెంటిలేటర్ మీద అనారోగ్యంతో కొట్టిమిట్టాడింది. చివరికి ఆ అమ్మాయి చనిపోయింది. ఆ అమ్మాయి ఎలా చనిపోయిందని ప్రభుత్వం ఏమైన దర్యాప్తు జరిపిందా అధ్యక్షా? ఆ అమ్మాయి లేస్ తిని, చెగోడీలు తిని చనిపోయిందని ఒకరు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. చెప్పడమే కాదు, లేస్ తిని చనిపోయిందని హైకోర్టుకు రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. పోనీ లేస్‌మీద ఏమైనా ప్రభుత్వం దర్యాప్తు చేపట్టిందా? 50, 60 మంది కలుషితమైన ఆహారం తిన్నందుకు ఎవరిమీద చర్య తీసుకున్నారు అధ్యక్షా? ఒక హీరో వచ్చినప్పుడు తొక్కిసలాటలో ఒకరు చనిపోయినందుకు హీరోను అరెస్ట్ చేయడం జరిగింది. మరి, ఇంతమంది చనిపోతే ఎవరిమీద చర్యలు తీసుకున్నారు? శైలజ అనే మన బిడ్డ చనిపోయింది, బాధాకరం. ఆ కుటుంబానికి ఏమైనా ఎక్స్‌గ్రేషియా ప్రకటించారా? ఇవ్వకపోతే వెంటనే చనిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దర్యాప్తు కూడా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎవరి నిర్లక్ష్యం ఆ బిడ్డ చావుకు కారణమైందో, ఖచ్చితంగా వారిపై క్రిమినల్ కేసు బుక్ చేయాలని కోరుతున్నాను. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదని కోరుతున్నాను.

4.30 సా. అధ్యక్షా, కొన్ని రోజుల క్రితం, తమరి జిల్లా, సీయం గారి జిల్లా... తాండూరులో గిరిజన గురుకులంలో 15 మందికి ఫుడ్ పాయిజనింగ్ అయ్యింది. అందులో లీలావతి అనే అమ్మాయి ఇప్పటికీ నిమ్స్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటోంది. ఎందుకొరకు ఫుడ్‌పాయిజనింగ్ అయ్యిందనే విషయంలో ఇంతవరకు దర్యాప్తు లేదు. ఎందుకోసం జరుగుతోందో దర్యాప్తు లేదు. ఎంతమంది చావుకు కారకులో దర్యాప్తు లేదు. మరి ఇలా పోతూంటే..., తల్లిదండ్రులు బిడ్డలను ఎలా పంపుతారు? కాబట్టి, ఒక సమగ్రమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మళ్ళీ అందరూ గొడవ చేయగానే, ఇమ్మీడియట్‌గా గవర్నమెంట్ ఆసుపత్రి నుండి నిమ్స్‌కు షిఫ్ట్ చేసే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఇది ఎంత దుర్మార్గమంటే అధ్యక్షా, మనం సమాజంలో బ్రతుకుతున్నాం. ఖమ్మంలో ఒక బి.సి. బిడ్డ ఎలుక కరిచి అపస్మారకంలోకి వెళ్ళిపోయింది. ఎవరికైనా ఒక్కసారి ఎలుక కరుస్తుంది. ఆమెకు ఇప్పటి వరకు 15 సార్లు ఎలుక కరిచింది. ఒకటే అమ్మాయికి 15 సార్లు... మేము కాదు మీ గవర్నమెంట్ రిపోర్టు ఇచ్చింది.

(అధికారపక్ష సభ్యుల నుండి అభ్యంతరం)

మేము కాదు, మీ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వాళ్ళిచ్చారు, మేము కాదు. కారణం ఏమిటి అంటే, గవర్నమెంట్ హాస్పిటల్ వాళ్ళు చెప్తున్నారు.

అధ్యక్షా, దానవాయిగూడెంలో బి.సి. వెల్ఫేర్ హాస్టల్‌లో లక్ష్మీభవాని కీర్తి అనే అమ్మాయి 15 రోజుల నుంచి 15 సార్లు మొత్తం ఆమె మీద....(గురుకుల విద్యార్థినుల ఫోటోలు, మెడికల్ రిపోర్టుల కలర్ జిరాక్స్ ప్రతులను గౌరవ సభాపతికి చూపిస్తూ) అధ్యక్షా, ఇవి మీకు పంపిస్తున్నా...

(అధికారపక్ష సభ్యుల నుండి అభ్యంతరాలు)

నేను చెప్పడం లేదు. ఇది మీవాళ్ళిచ్చింది. (గురుకుల విద్యార్థినుల ఫోటోలు, మెడికల్ రిపోర్టుల కలర్ జిరాక్స్ ప్రతులను గౌరవ సభాపతికి చూపిస్తూ) ఎలుకలు కొరికాయి ఒకమ్మాయిని, ఇవి కూడా మీకు పంపిస్తాను.

(అధికారపక్ష సభ్యుల నుండి అభ్యంతరాలు)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల సంఖ్య, 54 మంది. ఈ 54 మంది వివరాలను జిల్లావారీగా మీకు పంపిస్తాను. జిల్లావారీగా, గురుకులం వారీగా ఆ పేర్లను మీకు పంపిస్తాను అధ్యక్షా. ఆ కుటుంబాలను ఆదుకోండి. ఎక్స్‌గ్రేషియా ప్రకటించండి. వాళ్ళకు మినిమమ్‌గా 10, 15 లక్షల రూపాయలివ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. (బెల్)

(అధికార ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదాలతో సభకు అంతరాయం)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గురుకులాలు ఏమి చెప్తున్నాయంటే, ఎలుక కాట్లు, పాము కాట్లు, కుక్క కాట్లు, కరెంటు షాకులు, ఫుడ్ పాయిజనింగ్... వీటి మీద ప్రభుత్వం వెనువెంటనే స్పందించి, it should not be repeated again. బిడ్డల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ఈరోజు ప్రభుత్వం మీద ఉంది. ఒక సినిమా హీరో వచ్చినపుడు..., ఒకామె చనిపోతే వెంటనే క్రిమినల్ కేసు పెట్టారు. ఇంత మంది చావుకి కారణమైన ఎంత మంది మీద కేసులు పెడతారో మీరే నిర్ణయం చేసుకోవాలి. (బెల్)

అధ్యక్షా, నేను ఎక్కడా డీవియేట్ కాలేదు.

మిస్టర్ స్పీకర్:– టైమ్ అయ్యింది. దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ గంగుల కమలాకర్:– అధ్యక్షా, మా బీఆర్ఎస్ పార్టీ పక్షాన మా మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డి గారు, సత్యవతి రాథోడ్ గారు, మా ఎమ్మెల్సీ ప్రవీణ్ కుమార్ గారు..., వీళ్ళందరూ మా బిడ్డను చూద్దామని వెళ్తే, ఒక అధికారి మాపైన క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించాడంటే, మాకు ఆ బిడ్డను చూసే అధికారం లేదా అధ్యక్షా?

అందుకే, మీరు మాకు అవకాశం కల్పించకున్నా కూడా, మేమందరం పోయి వాస్తవ పరిస్థితులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఒక నివేదిక తయారు చేశాం. అది మా మొదటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అందజేశాం. ఆ నివేదికను మీకు కూడా అంజేస్తాం. దాన్ని దయచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఆ సమస్యలను పరిష్కారం చేసే దిశగా, మీరు కూడా మా బడుగు బలహీనవర్గాల బిడ్డగా మీరు అవకాశం తీసుకుని ప్రభుత్వానికి అందజేయాలని, అవి రిపీట్ కాకుండా చూడాలని మనస్ఫూర్తిగా చేతులెత్తి దండం పెట్టి చెప్తున్నాను. జై తెలంగాణ.

మిస్టర్ స్పీకర్:– గౌరవ సభ్యులు శ్రీ యెన్నం శ్రీనివాస రెడ్డి గారూ..

శ్రీ యెన్నం శ్రీనివాస రెడ్డి:– అధ్యక్షా, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంపై లఘు చర్చకు నాకు అనుమతించినందుకు ధన్యవాదాలు.

"Great things are not done by impulse, but by a series of small things brought together". Vincent Van Gogh, European Painter. దీన్ని నేను తెలుగులో చెప్తాను. మహత్తరమైన పనులు హఠాత్తుగా జరగవు. కానీ, చిన్న చిన్న పనుల సమాహారంతో సాధించబడతాయి.

అందుకే అధ్యక్షా, మా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు, ప్రభుత్వ కాలేజీల్లో చదువుకున్నారు. ఆ చిన్న చిన్న సమస్యలు ఏమిటి అని అర్థం చేసుకున్నారు కాబట్టే, గత 10 సంవత్సరాలలో కూడా వాళ్ళు చేయని పనులన్నింటినీ కూడా ఆలోచించి అర్థం చేసుకుని, చేశారు. ప్రతిపక్ష నాయకులు అడగొచ్చు... ఏమిటా చిన్న చిన్న పనులు? సెక్రటేరియట్ బిల్డింగ్ కట్టారా? కమాండ్ కంట్రోల్ లాంటి బిల్డింగులు కట్టారా? ఆకాశమంత ఎత్తున ఇంకేమైనా చేశారా? ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టారా? అనంటే, అవి కాదు, అధ్యక్షా. చాలా చిన్నవి, అవేంటనేది ఇప్పుడు చెప్తాను. మా గౌరవ మంత్రివర్యులు సీతక్క గారు కొన్ని అంశాలు చెప్పారు. వాటి జోలికి పోకుండా, కవర్‌గాని కొన్ని అంశాలు మీ ముందుకు తీసుకొస్తాను.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేసుకున్నాం, మహిళలను అక్కడ ఇన్‌ఛార్జిగా పెట్టి ఎన్నో పనులు చేసుకున్నాం. 14,737 పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు చేసుకున్నాం. అత్యవసర నిర్వహణ పనులు అంటే ఏమిటి? అధ్యక్షా, అవి కూడా ఒకసారి రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలి. త్రాగునీటి సౌకర్యాలను కల్పించుట, తరగతి గదుల విద్యుదీకరణ, చిన్న తరహా మరమ్మతు పనులు, ప్రసుత్తమున్న నిర్వహణలో లేని మరుగుదొడ్ల పునరుద్ధరణ, బాలికల మరుగుదొడ్ల నిర్మాణం.

అధ్యక్షా, ఈ చిన్న విషయాలు వాళ్ళు ఎందుకు చేయలేకపోయారు? రూ.22 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టుకున్నారు. చాలా గొప్పగా చేశామని ఉదాహరణలతో సహా చెప్తున్నారు. మరి ఈ చిన్న చిన్న పనులు ఎందుకు చేయలేదనంటే, వీళ్ళు సామాన్యుల పక్షాన ఏరోజూ కూడా లేరు. బలవంతుల పక్షాన ఉన్నారు. కానీ, బట్ ఫర్ ఎ ఛేంజ్...., ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత సామాన్యుని పక్కన నిలబడడం అంటే ఏమిటో ప్రపంచానికి, తెలంగాణ ప్రజలకి మేము చాటి చెప్పాం. అందుకు ఒక ఉదాహరణ, మొన్న సంధ్యా థియేటర్ దగ్గర ఒక సంఘటన జరిగినప్పుడు, మా ముఖ్యమంత్రి గారు సామాన్యుల కుటుంబం ప్రక్కన నిలబడ్డారు. బలవంతుల ప్రక్కన నిలబడలేదు. మొత్తం ప్రపంచం పోయి ఆ సినిమా యాక్టర్ ఇంట్లో, కన్సోలేషన్ చేసి ఫోటోలు దిగారు తప్ప, ఎవ్వరూ కూడా హాస్పిటల్‌ను విజిట్ చేసి వాళ్ళకి ధైర్యాన్ని కలిగించలేదు. ఆ సామాన్యుల ప్రక్కన నిలబడడానికే మాకు తీర్పిచ్చారు. మేము పనిచేస్తున్నాం. ఇంకా చాలా ఉన్నాయి, చెప్పేవి. ఆ చిన్న చిన్న పనులేంటి అధ్యక్షా?

(అధికార ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదాలతో సభకు తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, మనమంతా రాజకీయ నాయకులం. మొదలు సర్పంచ్‌గా ఎన్నికవుతారు. తరువాత మంచి పనులు చేసి ఎంపీటీసీనో, జెడ్పీటీసీనో కావాలనుకుంటారు. ఆ తరువాత ఎమ్మెల్యే కావాలనుకుంటారు. పెద్ద పదవులు ఆశిస్తారు. అది సహజం. టీచర్లు ఎన్నో సంవత్సరాల నుంచి ఉద్యోగాలు చేస్తూ, ప్రమోషన్స్ ఆశిస్తారు. మరి ఆ చిన్న లాజిక్ వాళ్ళకు అర్థం కాలేదు. కానీ, మా ముఖ్యమంత్రి గారికి ఆ విషయం అర్థమయ్యింది. కాబట్టే, దాదాపుగా ఎంతో మంది లాంగ్వేజ్ పండిట్స్‌కి, పిఈటి టీచర్లకు, 21 వేల మంది టీచర్లకు మేము ప్రమోషన్ ఇస్తే, వాళ్ళు ఈరోజు ఉత్సాహంగా తమ బిడ్డలకు మంచి చదువులు చెప్పాలనే సంకల్పంతో చదువులు చెప్తున్నారు. ఇంకా చిన్న పని, మా సీతక్కగారు కూడా చెప్పారు. అయినా మళ్ళొకసారి చెప్తాను. విద్యుచ్ఛక్తి విషయంలో ఎలక్ట్రిసిటీ ఫ్రీ ఆఫ్ కాస్ట్ మనం పాఠశాలలకు ఇస్తున్నాం. ఎంతిస్తున్నాం? రూ.118 కోట్లు గవర్నమెంట్ స్కూళ్ళకు ఇస్తున్నాం. రూ. 200 కోట్లు రెసిడెన్షియల్ స్కూళ్ళకు ఇస్తున్నాం. ఇవి చాలా చిన్నవే కదా అధ్యక్షా, వాళ్ళెందుకు చేయలేదు? వాళ్ళ దృష్టిదీని మీద ఎందుకు రాలేదు? కానీ, మా దృష్టికి ఎందుకు వచ్చిందంటే, మేము సామాన్యుల పక్షాన నిలబడతాం, మేము ప్రభుత్వ పాఠశాలల విద్యావ్యవస్థను మెరుగు పరచాలనుకుంటున్నాం కాబట్టి, మా దృష్టికి వచ్చింది, మేము చేశాం.

అధ్యక్షా, ఇంకొక విషయం. గతంలో కూడా నేను చెప్పాను. లెర్నింగ్ అవుట్‌కమ్స్ అనేది చాలా పెద్ద అంశం. గత 10 సంవత్సరాలలో మొత్తం లెర్నింగ్ అవుట్‌కమ్స్ అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిపోర్టులలో ఉంటుంది. 35వ స్థానంలో మనం ఉండె.

4.40 సా. దానిని ముందుకు తీసుకురావడానికి, మన స్థానాన్ని పైకి తీసుకురావడానికి ఈ చిన్న చిన్న అంశాలన్నింటినీ కూడా ఈరోజు ఒక పెద్ద మిషన్‌తో పని చేస్తా ఉన్నాం. ఈ తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటా ఉన్నారు. ఎమ్మెల్యే అయినందుకు మాకు సార్థకత అనిపించింది. ఎమ్మెల్యేలందరం ముఖ్యమంత్రితో సహా రెసిడెన్షియల్ విద్యార్థుల పక్కన నిలబడి భోజనం చేస్తా ఉంటే, ఆ పిల్లల కళ్లల్లో ఆ వెలుగును చూస్తుంటే ఈ జన్మకిది చాలు అని చెప్పి అనిపించింది అధ్యక్షా. ఏం మెనూ ఇస్తున్నాం అధ్యక్షా అక్కడ? ఆ తల్లిదండ్రులతో మాట్లాడుతుంటే వారంటారు..

అయ్యా, మా ఇంట్లో కూడా మేమింత మంచి మెనూ పెట్టలేము. పొద్దున్నే లేచి కూలికి పోతాము, మేమింత మంచి మెనూ పెట్టలేము. శనివారం రోజు వాళ్ళకు పిల్లల్ని కలుసుకునే వెసులుబాటు ఉంటది. వారంటారు ఇప్పటి నుంచి మేము మా ఇంట్లో నుండి మేము జంతికలు తీసుకురానవసరం లేదు, స్నాక్స్ తీసుకురానక్కర్లేదు, ఊరగాయలు తీసుకురానక్కర్లేదు, మొత్తం ప్రభుత్వం చూసుకుంటా ఉన్నది. ఆరుసార్లు నాన్ వెజ్ కూరలు పెడ్తా ఉన్నారు, ఏ కుటుంబంలోని వ్యక్తి ఆరుసార్లు పిల్లలకు నాన్ వెజ్ పెడ్తారో చెప్పమనండి అధ్యక్షా. రాగి జావ ఇస్తున్నాము, పండ్లు ఇస్తున్నాము, ఎన్నో రకాలుగా ఇంప్రూవ్‌మెంట్ చేస్తున్నాము. ఇవన్నీ పది సంవత్సరాలలో కనపడలేదా? డైట్ చార్జీలు ఏడు సంవత్సరాలుగా ఎందుకు పెంచలేదు? 16 సంవత్సరాలు కాస్మెటిక్ ఛార్జెస్ ఎందుకు పెంచలేదు? ఆ సభ్యుల చూపులు ఆకాశం మీద ఉన్నాయి. వాళ్ళ చూపులు ఢిల్లీవైపున్నాయి. వాళ్ళ చూపులు రాజకీయం వైపున్నాయి. కానీ ఈ పిల్లల కడుపు మీద లేదు, వేసుకున్న బట్టల మీద లేదు, ఆ పరిసరాల మీద లేదు. మొట్టమొదటిసారిగా స్కూల్స్ మొదలైన మొదటివారంలోనే మేము యూనిఫాం ఇచ్చాం, టెక్స్ట్ బుక్స్ కూడా ఇచ్చాం. ఈ చిన్న చిన్న విషయాలు వాళ్ళు మరచిపోయారు. కానీ, మేమవి గుర్తు పెట్టుకొని ఒక్కొక్కటిగా పని చేసుకుంటా ఉన్నాం.

అలాగే, ఒక్క విషయం. మా పెద్దలు కమలాకర్‌గారు సీనియర్ శాసనసభ్యులు, మంత్రిగా పని చేసినారు, మాకు గౌరవముంది. కానీ, వారు కొన్ని లెక్కలని కన్వీనియంట్‌గా మరచిపోతా ఉన్నారు. కేసీఆర్‌గారి హయాంలో బీసీ గురుకులాలను పెట్టినను. కానీ ఈరోజు తెలంగాణ సమాజానికి తెలువాల్సిన అవసరమేమిటంటే ఎన్ని బీసీ గురుకులాలు కావచ్చు, సొంత భవనాలలో ఉన్నవెన్ని, అద్దె భవనాలలో ఎన్ని ఉన్నాయి? లెక్కలీరోజు మన ముందున్నాయి కదా అధ్యక్షా. ఈరోజు 66 శాతం గురుకులాలకు సొంత భవనాలు లేవు. అద్దె భవనాలలోనే, టెంపరరీ భవనాలలోనే ఉన్నాయి. పది సంవత్సరాలలో వారికది కనబడలేదా? ఒక్క సంవత్సరమే మా మీద మీరిది చేయలేదు, అది చేయలేదంటుంటే, మరి పది సంవత్సరాల్లో వీళ్ళు సొంత భవనాలను కూడా మన పిల్లలకు ఇవ్వకుండా, ఫెసిలిటీస్ ఇవ్వకుండా, వాళ్ళు కాలయాపన చేసిన విషయం ఈరోజు తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉన్నది కదా అధ్యక్షా. అందుకే కొన్ని విషయాలు నేను చెబుతాను.

CSIR... దాని కింద IICT ఉంటుంది. దాంట్లో చీఫ్ సైంటిస్ట్‌గా డా.కె.నాగయ్య గారు పని చేస్తున్నారు. వారు ఇంకా కొంత మంది పేపర్ పబ్లిష్ చేశారు. ఏమని చేశారంటే, ఈరోజు పాఠశాలల్లో ఎందుకీ అనర్థాలు జరుగుతా ఉన్నాయంటే, వారొక ఎంక్వైరీ చేసి రిపోర్ట్ చేశారు. శిథిలమైన భవనాలుండడంతో, అపరిశుభ్రమైన కిచన్ ఉండడంతో, ఎప్పుడో నిర్మాణమైన వాటర్ ట్యాంకులు, దానిలో బ్యాక్టీరియా చేరి రకరకాల వ్యాధులు పిల్లలకు ఆ వాటర్ ద్వారా రావడం, కంటామినేట్ కావడం. అలాగే వాటర్ క్వాలిటీ టెస్ట్ చేయని వాటర్ వారికివ్వడం ద్వారా, ఓపెన్ డెఫకేషన్.. అంటే ఆరుబయట టాయిలెట్స్ లేకపోవడం, అపరిశుభ్రమైన బాత్రూములు, కరప్షన్. వీటన్నింటి మీద కూడా గత పది సంవత్సరాల్లో వారు దృష్టి పెట్టినుంటే ఇటువంటి ఫుడ్ పాయిజనింగ్ కేసులయ్యేవా అధ్యక్షా? వారు దృష్టిపెట్టలేదు కాబట్టి అవన్నీ కూడా ఈరోజు మా నెత్తినబడి మా హయాంలో అవి జరుగుతా ఉన్నాయి. కానీ ఒక్కటి వారు ఎన్నో ఉదాహరణలు చెప్పినారు. ఈ ఒక్క సంవత్సరంలో జరిగిన ఉదాహరణలు. వాటికి కారణమేమిటని ఒక్కటైనా వారు విశ్లేషించుకొని చెప్పి ఉంటే బాగుండేది, వారు చెప్పలేదు, ఆ కారణాలివి అధ్యక్షా. అందుకే రాగానే 657 కోట్ల రూపాయలతోటి 14 వేల పాఠశాలలకు అకాడమిక్ ఇయర్ స్టార్ట్ కాకముందే మొదలే నిధులిచ్చేసి, మేమందరం కూడా పోయి అక్కడ చిన్న చిన్న పనులు టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ అందించడం వంటివి చేశాం. మార్పు మొదలైంది, మార్పు ఇంకా పూర్తి కాలేదు. అంతం కాదిది ఆరంభం.

ఈ నాలుగు సంవత్సరాల్లో మేం అద్భుతమైన ఫలితాలు ఎడ్యుకేషన్ సెక్టార్‌లో సాధిస్తాం అని చెప్పడానికి మాకెటువంటి

సందేహం లేదు. నిజాయితీగా పని చేస్తున్నాం కాబట్టి మేము ప్రజలకు జవాబుదారీగా ఉండదలచుకున్నాం. అలాగే, వాళ్ళెంతసేపు ఫుడ్ పాయిజన్ జరిగిందన్నారు కదా అధ్యక్షా. మరి మేము కూడా చెప్పకోవాలి కదా వాళ్ళ హయాంలో ఫుడ్ పాయిజన్ ఏం జరిగాయో? ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా ఉండాలి, ఈ సంవత్సరం జరిగిన కొన్ని ఉదాహరణలే తీసుకొని పది సంవత్సరాలలో వాళ్ళు ఏదైతే విస్మరించారో, ఏదైతే వారు చేయలేదో, దానిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తా ఉన్నారు. అందుకే ఒకసారి వాళ్ళ హయాంలో ఏమి జరిగినాయో వాళ్ళకి కూడా చెప్పదలచుకున్నాను. కొన్నే చెబుతాను, పది సంవత్సరాలది చెప్పలేను. 2017లో 244 మంది ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారు. 2018లో 135 మంది, 2019లో 571 మంది, 2020లో 102 మంది, 2021లో 373 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ జరిగి తీవ్రంగా అస్వస్థల పాలయ్యారు. మరి దీనికేమి సమాధానం చెబుతారు? మక్తల్‌లో జరిగిందనో, అక్కడ, ఇక్కడ అని చెబుతా ఉన్నారు, మరి నేను కూడా చెప్పాలి కదా అధ్యక్షా? 7 ఏప్రిల్, 2023 కొమరం భీం ఆసీఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మైనారిటీ గురుకులంలో పెరుగన్నం తిని 27 మంది విద్యార్థులకు అస్వస్థత..

(పేమ్ పేమ్ అంటూ అధికార పార్టీ సభ్యుల నినాదం)

9 మార్చి, 2023 మహబూబాబాద్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఫుడ్ పాయిజనై 51 మంది విద్యార్థులకు అనారోగ్యం, ఆసుపత్రిలో చికిత్స. 20 సెప్టెంబరు, 2022 కాగజ్‌నగర్ మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజనై 45 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత, 6 సెప్టెంబరు, 2022 వరంగల్ జిల్లా వర్ధన్నపేట గిరిజన గురుకుల విద్యాలయాల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి 40 మంది విద్యార్థులకు అస్వస్థత, 27 ఆగస్టు, 2022, సంగారెడ్డి జిల్లా నారాయణపేట్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులకు అనారోగ్యం. 31 జూలై, 2022 ఒక్కరోజే మూడు చోట్ల ఫుడ్ పాయిజన్ జరిగినాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పొత్తూరులో బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. సిద్దిపేట సాంఘిక సంక్షేమ గురుకులం స్కూల్లో ఫుడ్ పాయిజనింగ్, 22 విద్యార్థలకు అస్వస్థత. మహబూబాబాద్ గిరిజిన స్కూల్లో ఫుడ్ పాయిజనింగ్, 38 మంది విద్యార్థలకు అస్వస్థత. అప్పుడేమీ జరగనట్లు, అప్పుడంతా సక్రమంగా జరిగినట్లు, ఇప్పుడే ఏదో జరుగుతున్నట్లు, ప్రజలకు విషయాన్ని అర్థం కాకుండా చేసే ప్రయత్నం గౌరవ సీనియర్ శాసన సభ్యులు కమలాకర్‌గారు చేశారు. అందుకే ఇవి చెబుతా ఉన్నాను. చిన్న చిన్న పొరపాట్లు జరుగుతా ఉంటాయి. వాటిని ఎందుకు జరుగుతున్నాయని చెప్పి అర్థం చేసుకునే ప్రభుత్వం మా ప్రభుత్వం. అందుకే, గతంలో పెద్దలు బయట మా పార్టీ ఆఫీస్ జనతా గ్యారేజ్ అని చెప్పి చెప్పినారు. నేనదే విషయాన్ని మళ్ళీ చెబుతా ఉన్నా. జనతా గ్యారేజ్‌గా ఉండాల్సింది అధికారంలో ఉన్నప్పుడు. అధికారంలో ఉన్నప్పుడు మీరెక్కడి నుండి నిర్ణయాలు తీసుకున్నారో, మొత్తం తెలంగాణకు తెలుసు. ఈరోజు అసలైన జనతా గ్యారేజ్ ఎక్కడుంది? ఎందుకు సామాన్యుల పక్కన నిలబడుతా ఉన్నాం? ఎందుకంటే ముఖ్యమంత్రిగారిల్లు జనతా గ్యారేజ్. పొద్దుట నుండి సాయంత్రం దాకా అక్కడ విజిటర్స్ వస్తారు. ఎవరి రికమండేషన్ అక్కర్లేదు, రోజు 16 గంటల సమయం ప్రజలు ముఖ్యమంత్రిగారిని కలుస్తారు. సెక్రటేరియట్ అసలైన జనతా గ్యారేజ్. కొన్ని వందల వేల మంది రోజు అక్కడ మంత్రులను, ముఖ్యమంత్రులను కలుస్తా ఉన్నారు. అక్కడ సమస్యలు పరిష్కారమవుతున్నాయి. మన విద్యా వ్యవస్థ కూడా జనతా గ్యారేజీ నుంచి ప్రక్షాళన అవుతా ఉన్నది. ప్రతి మంత్రి ఇల్లు జనతా గ్యారేజ్ అధ్యక్షా. మా క్యాంపు కార్యాలయాల్లో ప్రతి ఎమ్మెల్యే ఉంటున్నాడు. గతంలో ఎవరున్నారు? ప్రతి క్యాంపు కార్యాలయం ఒక జనతా గ్యారేజ్ అధ్యక్షా. ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నాం. అధికారపక్షంలో ఉండి జనతా గ్యారేజ్ పనులు చేస్తా ఉన్నాం. వాళ్ళకు జ్ఞానోదయమైన తరువాత, ప్రతిపక్షంలోకి వచ్చిన తరువాత జనతా గ్యారేజ్ అని చెప్పి

బయటకు చెబుతా ఉన్నారు. అందుకే, ప్రజలు చాలా గమనిస్తా ఉన్నారు. ఎంత sincerity తో, ఎంత నిజాయితీతో ఈ ప్రభుత్వం పని చేస్తోందో, ఈరోజు ప్రతిపక్షం వాళ్ళు ఎందుకీ చిన్న చిన్న విషయాల మీద దృష్టిని పెట్టలేదని అనుకుంటూ ఉండవచ్చు. ఖచ్చితంగా ఈ చిన్న విషయాలే రేపు పెద్ద మార్పుకు ప్రారంభం అధ్యక్షా. ఒక్క అడుగుతోనే ఎన్నో వేల మైలు మనం సాధన చేస్తాం, మన యాత్ర సాగుతా ఉంది. అందుకే, ఈరోజు విద్యా వ్యవస్థ కోసం చాలా ఆలోచనలు చేస్తా ఉన్నారు. డిగ్రీ తరువాత ఏం చేయాలి? స్కూల్‌లో ఏం చేయాలి? కాలేజీలో ఏం చేయాల? ఎట్లా వాళ్ళని improve చేయాలని, education systemని improve చేయాలని చెప్పి నిరంతరం ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తా ఉంది.

చాలా విషయాలు మిగతా సభ్యులు మాట్లాడుతారు కానీ మొన్న చిన్న విషయాన్ని చాలా పెద్దయెత్తున ఏదో international issue అయినట్లు చూపించే ప్రయత్నం గతంలో జరిగింది. ప్రతిపక్ష సభ్యుల చర్యలను మేము కాదనము, అది వారి హక్కు కావచ్చు కానీ ఈ వేదిక ద్వారా గతంలో జరిగిన తప్పులను సవరించుకునే ప్రయత్నం మాత్రం మా ప్రభుత్వం నిజాయితీతో చేస్తున్నదని నిత్యం అని మా తెలంగాణ ప్రజలకు అర్థమవుతే అదే పది వేలని మేమనుకుంటా ఉన్నాం. భవిష్యత్తులో కూడా కుమలాకర్‌గారు సూచనలు చేశారు, ఖచ్చితంగా మా ప్రభుత్వం వారి సూచనలను, ఆచరణయోగ్యమైన సూచనలుంటే ఖచ్చితంగా పాటిస్తుంది. వారికా ప్రేమ ఉందా పిల్లల మీద? అంతకంటే ఎక్కువ ప్రేమనే ఈ ప్రభుత్వానికి, మా ముఖ్యమంత్రిగారికి, మా మంత్రివర్గ సభ్యులకుంది.

ఒక చిన్న ఉదాహరణ చెప్పదలచుకున్నాను. మొన్న నేను రాంరెడ్డిగూడెం అనే ఎస్సీ వెల్ఫేర్ బాలికల స్కూల్‌కు పోయాను. అక్కడొక టీచర్ ఒక మాట చెబితే నాకే కండ్లల్లో నీళ్ళు తిరిగాయి. ఆమేమన్నదంటే, పది సంవత్సరాల నుంచి నేను మొత్తుకుంటా ఉన్నా మా స్కూల్ ప్రాంగణం మొత్తం అడవి లాగా జమ్మి మొలిచిపోయింది. ఎంతమందికి విజ్ఞప్తులు చేసినా, రాజకీయనాయకులు గానీ, అధికార్లుగానీ ఎవరూ స్పందించలేదు. పది సంవత్సరాలు పాములు వచ్చి లోపలికి దూరుతా ఉంటే కిటికీలు, తలుపులు మూసుకుంటున్నామంటే మేం అక్కడే నిర్ణయం తీసుకున్నాం. మరుసటి రోజు మేము మా కర్యకర్తలతో వస్తాము, JCB లు, డోజర్లతోటి వస్తాము, శ్రమదానం చేస్తామని చెప్పి రెండు రోజులు శ్రమదానం చేసి మొత్తం క్లీన్ చేసి ఆ ప్రాంగణాన్ని ఇప్పుడు వాళ్ళకు అప్పచెబుతున్నాం అధ్యక్షా.

4.50 సా. మేము అప్పుడే నిర్ణయం తీసుకున్నాము అధ్యక్షా. మరుసటి రోజే మేము జెసిబి, బుల్‌డోజర్లతోని వస్తాము, మేము మా కార్యకర్తలు వస్తాము, శ్రమదానం చేస్తామని చెప్పి రెండు రోజులు శ్రమదానం చేసి మొత్తం క్లీన్ చేసి ఆ పరిసరాలను ఇప్పుడు వాళ్లకి అప్పజెప్తున్నాము అధ్యక్షా. అంటే స్పందించే గుణం, సమస్యకు అసలైన పరిష్కారం ఎక్కడుంది? ఇలాంటి చిన్న చిన్న విషయాలల్లో ఆలోచనా దృష్టి పెట్టే అవసరం వుంది. ఇప్పుడు అదే మా ప్రభుత్వం చేస్తున్నది అధ్యక్షా.

అందుకే మరొక్కసారి మా మిత్రులకు చెపుతున్నాను. ఇక్కడ మాట్లాడే పెద్దలు అక్కడ అది జరిగింది, ఇక్కడ ఇది జరిగిందని చాలా కోట్ చేస్తారు కానీ ఎందుకు జరిగింది, ఎట్లా జరిగింది, భవిష్యత్తులో అలా జరగకుండా మేము ఏమి చేయాలనే సూచనలు ఇస్తే, ఖచ్చితంగా మా ప్రభుత్వం దాన్ని పాజిటివ్ కోణంలో తీసుకొని సమస్యను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తది అధ్యక్షా.

అలాగే ఇంకొక విషయం.. నేను మా ప్రభుత్వంలో ఉన్నా కూడా మరొక్కసారి మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాము. భవిష్యత్తులో గట్టి నిఘా వ్యవస్థ ఒకటి ఉండాలి. కరప్షన్ లేకుండా ఏదైతే మెస్ చార్జీలను పెంచావో, ఫుడ్ క్వాలిటీ పెంచుతున్నామో అది నిరంతరం పర్యవేక్షణ చేసే లాగా చర్యలు ఉండాలి. ఏ అధికారి అయితే తప్పుచేస్తాడో వారికి కఠినమైన శిక్షలు ఉండాలి. ఒక ఎగ్జాంపుల్‌లా మనమందరం కూడా ఉండాలి. ఇక్కడ ప్రతిపక్షం అని పాలకపక్షం అని ఉండకుండా

మన పిల్లల భవిష్యత్తు కోసం మనందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరుకుంటున్నాను.

ప్రతిపక్షంలో ఉన్న ఎం.ఎల్.ఎలు కూడా స్కూళ్ళ విజిట్ చేయాలి, మేమందరం కూడా విజిట్ చేస్తున్నాము. మొత్తం తెలంగాణలో ఏ నియోజకవర్గం పిల్లలైనా మన పిల్లలే కాబట్టి, వారి భవిష్యత్తు కోసం వారి భద్రత కోసం వారి విద్య మెరుగుపడాల్సిన దానికోసం మనందరం కూడా చేయి చేయి కలపాలి, ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని తెలియజేసుకుంటూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి:- అధ్యక్షా, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా ఇది చాలా ఇంపార్టెంట్ విషయం అధ్యక్షా. తెలంగాణ సమాజానికి, భవిష్యత్తు భారత పౌరులకు., నేను ఎం.ఎల్.ఎ అయిన తరువాత ఈ స్కూళ్ళు, హాస్టళ్ళు తిరుగుతున్నాను. కానీ ఇప్పుడు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ సభ్యులు మాట్లాడిన తరువాత నాకు ఏమనిపిస్తుందంటే సమస్యలు ఏమీ లేవు అనిపిస్తున్నది. వీళ్ళు చెప్పిన తరువాత వాళ్ళు చెప్పిన తరువాత ఆ స్కూళ్ళు అన్నీ నా కళ్లల్లో ఇంకోలా కనిపిస్తున్నాయి అధ్యక్షా.

నా నియోజకవర్గంలో 193 స్కూళ్ళు ఉన్నాయి. 125 స్కూళ్లలో బాత్రూములు లేవు. ఎక్కడా కూడా కంపౌండు వాల్స్ లేవు, ఫర్నిచర్ లేదు, గోడలకు కలర్స్ లేవు, అంటే మాకిచ్చిన దాంట్లో రకరకాలుగా చెప్పారు. ఎలక్ట్రిసిటీ– ఒక్క పోల్ ఇవ్వడానికి ట్రాన్స్‌కో డిపార్టుమెంటు దగ్గర ఎలాంటి ఫెసిలిటీస్ లేవు అధ్యక్షా. ఇది చెపితే గౌరవనీయ మంత్రిగారు కావచ్చు, గౌరవనీయ ఎం.ఎల్.ఎ కావచ్చు, ఇప్పుడున్న ప్రతిపక్షపార్టీ సభ్యులు కావచ్చు. దీన్ని బట్టి అర్థం అవుతుంది అధ్యక్షా. పదివేల మంది టీచర్లను రిక్రూట్ చేస్తే రెండు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఎక్కడైనా ఉపాధ్యాయులను రిక్రూట్ చేస్తే విద్యార్థులు తగ్గిపోవడం తెలంగాణాలో ఇదే మొదటిసారి జరిగింది.

నా ఆర్మూరులో గత సంవత్సరం సుమారు 24 వేలమంది విద్యార్థులు ఉండేవారు, ఈ సంవత్సరం 3,500 మంది తగ్గిపోయారు. మరి టీచర్లను రిక్రూట్‌చేసినందుకా, లేకపోతే మీరు 40 శాతం డైట్ చార్జీలు పెంచినందుకా? ఒక్కటి మాత్రం చెపుతున్నాను. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. 40% డైట్ చార్జీలు, 200% కాస్మాటిక్ చార్జీలు.. మనస్ఫూర్తిగా చెపుతున్నాను అధ్యక్షా. నేను కూడా మొన్న పెరికిట పాఠశాలలో మిడ్ డే మీల్స్ అన్నం తిన్నాను. చాలా బాగా అనిపించింది. రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతున్నాను. కానీ ఇంకా ఎక్కడ సమస్యలు అక్కడనే ఉన్నాయి.

ఇప్పటివరకు ఈ ప్రభుత్వం కావచ్చు, టి.ఆర్.ఎస్ కావచ్చు, తెలుగుదేశం కావచ్చు, కాంగ్రెస్ కావచ్చు 34.05 శాతమే స్కూళ్లకు సొంత భవనాలు ఉన్నాయి. వేలాది కోట్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పులపాలు చేశాము. అందర్ పరేషానీ, అవసరం లేనివన్నీ వేలాదికోట్లు పెటి కట్టుకున్నాము. కానీ ఇంపార్టెన్స్ ఏమి ఇస్తున్నారు, దేనికి ఇస్తున్నారు? ఇదిగో మీరిచ్చిన దానిలోనే అనుబంధం -2 లో ఇంకా అద్దె భవనాలలోనే 655 స్కూళ్ళు అంటే 65%.. అంటే ఏ రాష్ట్ర ప్రభుత్వం అని మీరు సమర్థించుకోవచ్చు అధ్యక్షా. కానీ వీళ్ళు విద్యార్థులు కదా అధ్యక్షా. ఇందులో ఎవరున్నారు? గిరిజన సంక్షేమ శాఖ, వెనకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ శాఖ ఎస్.సిలు, ఎస్.టిలు, బి.సిలు.

ఇంకొక విషయం అధ్యక్షా. మిడ్ డే మీల్స్. ఇది కేంద్ర ప్రభుత్వ పథకమే కావచ్చు, కానీ ఆ పెంచిన చార్జీలు దేనికీ సరిపోవు. ఒకసారి కేంద్రప్రభుత్వం 30 రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని, కొన్ని వేరే రాష్ట్రాల నుంచి వచ్చే ఆదాయాలు వ్యయాలను బట్టి పెంచుతుంది కాబట్టి ఒకమేళ కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడంలో ఆలస్యం ఐనా ఎలాగైతే ఈ గురుకులాలలో, హాస్టళ్లలో పెంచారో ఈ మిడ్ డే మీల్స్‌కి కూడా ఒక 50% డైట్ చార్జీలను పెంచాలని మీద్వారా కోరుతున్నాను.

వేలాది కోట్ల బడ్జెట్, 1లక్షా 25 వేల కోట్ల అప్పు.. మధ్యతరగతి పేదపిల్లలకు వండే మిడ్ డే మీల్స్‌లో ఇంకొక 40% పెంచితే కడుపునిండా తింటారు అధ్యక్షా. గురుకుల హాస్టళ్ళలో ఒక పూట భోజనం ఖర్చు 26 రూపాయలు అవుతుంది. అదే మిడ్ డే మీల్స్‌కు కేవలం 11 రూపాయల 79 పైసలే అవుతుంది. దాన్ని కూడా 26 రూపాయలకు పెంచాలని మీద్వారా కోరుతున్నాను.

మీరు ఎన్ని చెప్పినా ఒక్క కాంట్రాక్టరు కూడ ముందుకు రావడం లేదు. అమ్మ ఆదర్శ పాఠశాల.. ఒక్క బాత్‌రూం కట్టడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. స్కూళ్ళు అంటేనే ఎవరూ రావడం లేదు. రోజు రోజుకూ విద్యార్థులు తగ్గుతున్నారు. ఈ రకంగా పోయిన సంవత్సరం 15% తగ్గి, ప్రతి సంవత్సరం 15% తగ్గితే.. ఏడు లక్షల మంది విద్యార్థులు తగ్గారని నిన్న గౌరవనీయ మంత్రి దామోదర రాజనర్సింహగారు అన్నారు. వసతులు పెరుగుతున్నాయి. వేలాదికోట్ల బడ్జెట్ పెంచుతున్నాము కానీ ఎవరికీ సర్దలేని వ్యవస్థ అయింది. దీనికి సంబంధించి ప్రత్యేకంగా గౌరవనీయ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు, మరీ ముఖ్యంగా గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. పేదలు మధ్యతరగతి పిల్లలుండే స్కూళ్లలో వసతులు బాగు చేయండి. అక్కడ మన పిల్లల్ని అయితే చదివించమనుకుంటా.. కంపౌండు వాల్స్ కావచ్చు, కలర్స్ కావచ్చు..

నేను ప్రయోగాత్మకంగా రూ.40 లక్షలు సొంతంగా ఖర్చు పెట్టి ఆర్మూరులో చేయించాను. నేను మొదటిరోజున ఎం.ఎల్.ఏలకు కూడా చెప్పాను. 650 మంది అమ్మాయిలు ఉన్న దగ్గర ఒక బాత్రూం ఉన్నది. 125 స్కూళ్లల్లో ..అంటే తెలంగాణ వ్యాప్తంగా కూడా ఇంతే ఉంది. ఇక్కడ గొప్పలు చెప్పుకోవడానికే తప్ప వాస్తవాలు వేరుగా ఉన్నాయి. నేను ఆరునెలల క్రితం అసెంబ్లీ సమావేశాలలో చెప్పాను. ఐలాపూర్ గ్రామంలో దళితులు ఉండే హాస్టల్ కూలిపోతున్నదంటే ఎటువంటి స్పందన లేదు అధ్యక్షా.

5.00 సా. అధ్యక్షా దళితులు 55 మంది పిల్లలు ఎప్పుడు చనిపోతారా అని భయపడే స్థితిలో ఉందక్కడ. చనిపోయినంక పరిహారం ఎందుకు అధ్యక్షా, ఇదెక్కడి ప్రభుత్వాలు? అంటే చనిపోయిన తరువాత ఎక్స్‌గ్రేషియా ఇస్తారా, ఆరు నెలల క్రితం మీ ద్వారానే అడిగాను అధ్యక్షా. పొద్దున లేస్తే ఫోర్త్ సిటీ , ఫిఫ్త్ సిటీ, 330 ఫీట్ల రోడ్లు , చదువు లేదు, విద్య లేదు, ఉపాధి లేదు ఏంటిది అధ్యక్షా? నేను ఎవ్వరిని విమర్శించడం లేదు. నన్ను శాసన సభ్యుడిగా గౌరవించి, మాట్లాడిస్తే, మాట్లాడతాను. మధ్యలో రన్నింగ్ కామెంటరీ చేయకండి. 65 పర్సెంట్ స్కూళ్లకి భవనాలు లేవు. ఇంకా 50 ఏళ్లుండే సెక్రటేరియట్ కూలగొట్టుకున్నారు. ముందు మనిషికి తిండి కావాలి. ఆడంబరాలు ఎందుకు? ఫోర్త్ సిటీ, ఫిఫ్త్ సిటీ ఎందుకు? ముందు ఇవన్నీ అయిన తరువాత సిక్స్‌త్ సిటీ కూడా కట్టండి.

పది వేల మంది టీచర్లని తీసేశారు. పాఠశాలలో పిల్లలు తగ్గుతున్నారు. ఎక్కడుంది లోపం? ఎలుకలు కొరికినయి, అవి కొరికినయి, బయటకు పోగానె మళ్లీ రొటీన్ మాటలు. నేను చెప్పేది ఒకటే. ఫస్టు కంట్రాక్టర్లకు బిల్లులివ్వండి అధ్యక్షా. మరి ఉదయమే పర్సెంటేజిల గురించి మాట్లాడారు. అది ఎక్కువనో, తక్కువనో నాకు తెలవదు. ఆ పర్సెంటేజిలను పక్కన పెట్టండి. చిన్నచిన్న కాంట్రాక్టర్లు. బాత్‌రూంలు కట్టేటోడికి డబ్బులు ఇవ్వడం లేదు. మొన్ననే షాపూరు వెళ్లాను. ఆయన సర్పంచుగా చేశాడు. ఇల్లు అమ్ముకున్నా, భార్య మెడలో మంగళసూత్రం కూడా తాకట్టుపెట్టానని చెప్పాడాయన. లక్ష కోట్ల అప్పు ఎందుకు తెచ్చారు? విద్యకి ఇవ్వండి, వైద్యానికి ఇవ్వండి, పేదోళ్లకి ఇవ్వండి. నా నియోజకవర్గానికి వస్తే హాస్టల్ భవనాలు లేవు. పక్కన పందులు, రోగాలు రాక ఏమవుతుంది? అందరు ఇంతగనం సానుభూతి చూపుతున్నారు. వేల కోట్ల బడ్జెట్‌లు, అనర్థాలకు పథకాలు, వేల కోట్ల అప్పులు.

ఒకటే అధ్యక్షా, తమరి ద్వారా కోరుతున్నాను. తెలంగాణలో రానురాను ఈ విద్య ఉండదు అధ్యక్షా. విద్య ఎంత అపురూపమైనదో సీతక్క లాంటి వాళ్లు చెప్పారు. లేని వాడికి అది పెద్ద ఆస్తి. అన్నిటికంటే విలువైనది. మాకు

బంగ్లాలున్నయి, కార్లున్నయి, ఫామ్ హౌస్‌లున్నయి, కాని పేదవాడికి ఉన్నది ఒకే ఒక్క ఆస్తి విద్య. కేవలం చదువు మాత్రమే. అందరు అసెంబ్లీలో మాట్లాడుతున్నారు. మీకు అంతా తెలుసు. మా ఆర్మూరు ఇంకా దారుణంగా ఉంది. మూడు వందల మందికి రెండు బాత్‌రూంలు. ఎవరు అడగాలి అధ్యక్షా వాళ్ల గురించి? నావిజ్ఞప్తి, నా ప్రార్థన, చేతులు జోడించి అడుగుతున్నా అధ్యక్షా. ఇన్ని చర్చలు పక్కన పెట్టండి. ఇకనుంచైనా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వండి. ఎవరికీ డబ్బులు రావడం లేదు. మీరు ఫ్రీ కరెంటు అంటున్నారు, అసలు అక్కడ కరెంటే లేదు. ఫ్యాన్ లేదు, స్విచ్చులు లేవు, ఫ్యూజులు లేవు, ఫ్రీ కరెంటు ఏం చేస్తారు అధ్యక్షా. మీరు ఇంకో నాలుగేళ్లుంటారు. మంచి చేసి పొండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:– అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదన వింటున్నాము. ఎక్కడెక్కడైతే, హా స్టల్ బిల్డింగులకి సంబంధించిన అంశాలు ఉన్నాయో, అక్కడ టాయ్‌లెట్స్‌కి సంబంధించిన అంశాలు వారి ప్రాంతానికిసంబంధించి, 125 స్కూళ్లకి సంబంధించి అన్ని అంశాలు నోట్ చేసుకోవడానికి మాకు ఓపికుంది. మీరిచ్చే రిప్రజంటేషన్ తీసుకోడానికి ఓపికుంది. తప్పకుండా పరిశీలిస్తాం, బిల్డింగ్స్ ఏర్పాటుచేసే ప్రయత్నం కూడా చేస్తాము. అవన్నీ కూడా సద్విమర్శలుగా తీసుకుని, రాబోయే కాలంలో బంగారు భవిష్యత్తును కల్పించడానికి మా ప్రయత్నం చేస్తాము. మీ ఆవేదన ఆవేశం రూపంలో వారు చూపెడుతున్నారు. Definitely we appreciate. మీరు మీ ప్రజల ద్వారా ఎన్నుకోబడ్డారు. కనుక మీకు చెబుతున్నారు. మేము వినడానికి ఉన్నాము. మాకు ఈ రోజు విద్య అనేది ఎంత ముఖ్యమైన అంశమో మీరే చూస్తారు. తప్పకుండా మేము నాలుగైదు సంవత్సరాల గురించి ఆలోచన చేయడం లేదు. చాలా దీర్ఘకాలపు ఆలోచన ఉంది. ఆ ప్రక్రియలో భాగంగానే ప్రజలకు మేలు చేసే ఆలోచనలో ముందుకు పోతున్నాము. చాలా సున్నితంగా చెప్పండి, బెదిరియ్యకండి, పాపం మా సభ్యులందరూ అమాయకులు. మా వాళ్లని బెదిరిస్తే ఎలా సార్?

6.10 సా. అదేవిధంగా మిడ్ డేమీల్స్‌కు సంబంధించి, మొత్తంగా బడ్జెట్ రూ. 666 కోట్లు అయితే, ఖర్చు

పెట్టింది రూ. 322 కోట్లు అంటే ఈ మిడ్ డే మీల్స్‌కు సంబంధించిన వాళ్ళు ఎప్పటికైనా మా ఉద్యోగం పర్మనెంట్ అవుతుందని చెప్పి వాళ్ళే అప్పులు చేసి, వాళ్ళు వంటలు వండుకోవాల్సిన పరిస్థితి. వాళ్ళకి సరైన డబ్బులివ్వరు. వాళ్ళు రోడ్డు మీద పడుతారు. వారిది క్రింది స్థాయి చదవు, ఆ చదువులో వారికి ఎఫెక్ట్ పడుతా ఉంది. అంగన్‌వాడీకి సంబంధించి అదే బాధితుల్లో ఎఫెక్ట్ పడుతా ఉంది.

డ్రాప్ ఔట్స్‌కు సంబంధించి ఈనాటికి కూడా సెకండ్ ఇయర్ ఎడ్యుకేషన్‌లో 11.95 డ్రాపౌట్స్ ఉన్నారు. 90,690 రూమ్స్ అవసరం. 26 వేల స్కూల్స్‌లో డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలు లేవు. టాయిలెట్స్ 25,520 స్కూల్స్‌లో లేవు. అదే విధంగా, గర్ల్స్‌కు సంబంధించి కూడా 25,259 స్కూల్స్‌లో టాయిలెట్స్ లేవు. 26 వేల స్కూల్స్‌లో ఎలక్ట్రిసిటీ లేదు. కాంపౌండ్ వాల్‌కు సంబంధించి 26 వేలకు పైచిలుకు లేదు. ప్లేగ్రౌండ్స్‌కు సంబంధించి 26 వేల పైచిలుకు లేవు. కిచెన్ షెడ్లు లేవు. ఇటువంటివి అనేకానేక ఇబ్బందులున్నాయి.

గురుకులాలకు సంబంధించి అప్పుడు రెండు వందలుండేవి, వెయ్యి పెరిగింది మనకి. వెయ్యి పెరిగినా 672 భవనాలకు ఇప్పటికి కూడా సొంత భవనాలు లేవు. కొన్ని ప్రైవేటు వాటిలో తీసుకుంటారు. ఆడటానికి ఏమీ ఉండదక్కడ. రూములే సరిగా ఉండవు. ఇరికించి పెడ్తారు. తరువాత టైం స్పెసిఫిక్‌గా చెప్పమన్నారు. ఇప్పుడు గురుకులాల్లో ఇంతకు ముందు 9 గంటలకు ఉండేది, ఇప్పుడు 8 గంట్లకు పెట్టారు. 8 గంట్లకు పెట్టడంవలన, బాత్రూములు లేకపోవడం వల్ల ఒకే బాత్రూములో 30 మంది ఒకసారే పోవాల్సిన పరిస్థితి రావడం వల్ల, మళ్ళీ టిఫిన్ అందదని కొంతమంది స్నానాలు చేయకుండా టిఫిన్‌కు వెళ్ళడం, టిఫిన్‌కు వెళ్ళిన వారికి స్నానాలు లేవు. ఈ విధంగా ఇవన్నీ కామన్ ఇష్యూస్, చిన్న చిన్న ఇష్యూస్, దాని మీద ఫోకస్ పెట్టేవారు లేరని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

హాస్టల్ పిల్లలని ఎలా చూడాలి? సరే,ఆ ప్రభుత్వంలో జరుగుతాయి, ఈ ప్రభుత్వంలో జరుగుతాయి. ఏ ప్రభుత్వం ఉన్నా మంచి చేయాలనే కోరుకుంటారు, పిల్లలు చదువులు బాగా చెప్పించాలని కోరుకుంటారు. చదువు బాగొస్తే ఆ ప్రభుత్వానికి మంచి పేరొస్తుందని వాళ్ళకు తెలుసు కానీ అమలులోకి వచ్చే సరికి తేడా వస్తా ఉంది. ఇవాళ హాస్టల్ పిల్లలను ఎలా చూడాలి? ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలే రెండవ శ్రేణి పిల్లల్లాగా ఫీల్ అవుతున్నారు. ఇంకా హా స్టల్‌లో చదివే పిల్లలు ఇంకా అన్యాయంగా ఫీలవుతున్నారు. వాళ్ళ భర్తలుగానీ, వాళ్ళ తల్లిదండ్రులంతా మనమే, టీచర్సే తల్లిదండ్రులు, 24 గంటలు మన ఆదీనంలోనే ఉన్నారు. వాళ్ళని ఎంత బాగా డెవలప్ చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలలకి ఏ ఎడ్యుకేషన్ సిస్టమ్స్ ఉన్నాయి? వాళ్ళు ఎలా చదివిస్తున్నారు? వారి స్టడీ సర్కిల్స్ ఎలా ఉంటాయి? స్టడీ అవర్స్ ఎలా ఉంటాయి? అటువంటివి ఏమైనా మనం పాటిస్తున్నామా? వాళ్ళకి బట్టలు ఎన్ని ఇస్తున్నాం. వాళ్ళకి బట్టలు సరిగా ఉన్నాయా? లేవా? ఒకసారి హాస్టల్‌కి వెళ్ళి తెల్ల బట్టలున్న చోట ఎంతమందికి బట్టలు తెల్లగా ఉన్నటువంటి వారు మనకు కనబడుతారు చూడండి. వారికి ఆటోమేటిక్‌గా అక్కడ చదవడం వలన సుపీరియారిటీ కంటే inferiority డెవలప్ అవుతుంది. వాళ్ళకి ఆత్మగౌరవంతోబాటు, ఆత్మాభివానం తోబాటు, యస్ ఇక్కడ నేను చదువుకున్నాను, మిగిలిన వారికంటే నేను తక్కువ కాదనే భావన కలగాలి. హాస్టల్‌లో చదువుకునే వారికి ఆత్మన్యూన్యతాభావం ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారికి ఆత్మన్యూన్యతా భావం ఉంటుంది. వీటన్నింటినీ మనం సరి చేసుకోకుండా ఈ విద్యా విధానం సరిచేసుకోకుండా ఈ సమాజం బాగుపడదు, ఈ దేశం బాగుపడదు, మన రాష్ట్రం బాగుపడదు. ఖర్చులన్నీ పెడుతానే ఉన్నాం. కానీ ఎక్స్‌పర్ట్స్ ఏమి చెబుతారంటే బడ్జెట్‌లో 20 శాతం ఇవ్వండంటారు. కానీ వాస్తవంగా we know the practical difficulties of every Government. ఎందుకంటే, వారు అన్ని రంగాలు బ్యాలెన్స్ చేసుకోవాలి. 20 శాతం అంటే పెట్టలేరు. వాస్తవంగా ఎడ్యుకేషన్‌కు సంబంధించి పోయిన సారి ఆరున్నర శాతం పెట్టారు, ఈసారి ఏడున్నర శాతానికి పెంచారు. కనీసం 12 శాతానికైనా తీసుకురావాలి.

అటు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్పించాలి. అన్నింటికీ మించి ఉద్యోగస్తులను హ్యాపీగా ఉంచాలి. వాళ్ళలో అంకిత భావం కల్పించాలి. అలా కల్పించాలంటే వాళ్ళకి వారు జవాబుదారీతనం నేర్పాలి. జవాబుదారీతనం నేర్పాలంటే వారు సంతోషంగా ఉండేట్లు చేయాలి. అదే విధంగా, పిల్లలకి వాళ్ళలో వారికి inferiority ని పోగొట్టి, వారు మేమెవరికంటే తక్కువ కాదనే మంచి భావన వచ్చే విధంగా ఏ పద్ధతిలో ప్లాన్ చేయాలో అకాడమిక్ ఎక్స్‌పర్ట్స్ ఉంటారు, వాళ్ళ సలహా తీసుకోవాలి. ఆ విధంగా తీసుకుంటే ఆరు లక్షల మంది విద్యార్థులకు గురుకులాల్లో వజ్రాలు లాగా తయారు చేసుకోవచ్చు. ఆ ఆరు లక్షల మందిని భారంగా తయారు చేస్తే వాళ్ళకు వారి కుటుంబానికి నష్టం, రెండవ పని చేసుకోలేరు. వ్యవసాయం చేసుకోలేరు. చదువుల్లో వెనుకబడుతారు. మనం చూస్తున్నాం చదువుకున్న వారు ఎంతమంది కరెక్టుగా ఉద్యోగాలకి, కాంపిటీటివ్ ఎక్జామ్స్‌కు పనికొస్తున్నారు? డిగ్రీలు, ఇంజినీరింగ్, పీజీలు చదివిన వారున్నారు. టెక్నికల్‌గా వారికి సర్టిఫికేట్స్ ఇస్తున్నాయి తప్పితే, ఆచరణలోకి వచ్చేసరికి స్టాండర్డ్స్ చాలడం లేదు. ఇది పెద్ద ఓపన్ అధ్యక్షా. గంట చర్చలో ఇది పూర్తి కాదు. ఈ విద్యా రంగంపైనా చాలా సార్లు కొఠారీ కమిషన్, రాధా కృష్ణ కమిషన్ ఇంకా చాలా కమిషన్లు ఇంతకు ముందు చాలా సూచనలు చేశారు. అమలు చేయడంలో ముఖ్యమంత్రిగారికి తపన ఉంది, అంతకు ముందు కేసీఆర్‌గారికి తపనుండేది. ఆయన ఫెయిల్ అయ్యాడు. ఈయన ఫెయిల్ కాకూడదని కోరుకుంటున్నాను. అదే తపన దీనికి సంబంధించిన మంత్రులకు కూడా ఉండాలి. ఎవరికే శాఖ అన్నది ముఖ్యమంత్రిగారి చేతిలో ఉంది. మంత్రులకి కూడా ఫ్రీడం ఉండాలి. ఎవరి శాఖ వారు ఛాలెంజింగ్‌గా నడిపించుకునే బాధ్యత ఉండాలి. IAS ఆఫీసర్లు , ఎడ్యుకేషన్‌కు సంబంధించిన సెక్రెటరీస్, పై అధికార్లు వారందరికీ కూడా అంకిత భావంతో ఉండాలి. నేనేమి చేస్తున్నాను, ఏమి చేయాలనే తపన ఉండాలి. ఎంతసేపు ఉద్యోగం అయిపోయిందా, 05.00 గంటలైందా, వెళ్ళిపోదాం అనేది కాకుండా ఇంకా సీరియస్‌గా వాళ్ళని వారు అర్పించుకోవాలి, అటువంటిది ఈ విద్యా రంగం. ఆ విధంగా అన్ని రంగాల కంటే విద్యారంగంలో పని చేయడం అనేది ఒక గొప్ప అదృష్టంగా అధికారులు భావించాలి. విద్యా రంగం కోసం కృషి చేయడం గొప్ప అదృష్టంగా పాలక వర్గాలు భావించాలి. ఈ మంచి సబ్జెక్ట్ ద్వారా కొంతైనా సమస్య పరిష్కారం జరగాలి. దానిపైన ఎక్స్‌పర్ట్స్‌ని కూర్చోబెట్టుకొని ఎక్కడెక్కడ ఎందులో లోపముంది, ఎక్కడెక్కడ మౌలిక వసతిలో లోపముంది, చదువులో ఎక్కడ లోపముంది, ఎన్ని ఖాళీలున్నాయి? తక్కువ జీతాలెంతమందికి ఇస్తున్నాం అనేవి చూసుకోవాలి. టీచర్లందరికీ సేమ్ క్వాలిఫికేషనే. కానీ ఒకరిని టైమ్ స్కేల్ టీచర్, ఒకరినేమో గెస్ట్ టీచరంటారు, ఒకరినేమో ఆనరోరియం టీచర్, ఒకరినేమో ఫుల్ టీచర్స్ అంటారు. వ్యవస్థ ఇలా ఉంటే బాగుపడదు. వీటన్నింటి మీద సమన్వయంతో ముందుకు తీసుకువెళితే ఖచ్చితంగా తెలంగాణ నెం.1గా ఉంటుంది. తెలంగాణ నెం.1 గా ఉంటే దేశంలో కూడా మన భాగస్వామ్యం ఉన్నట్లుంటుంది, దేశాన్ని నెం. 1గా తీసుకెళితే ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండటానికి అవకాశముంటుందని తెలియజేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను అధ్యక్షా.

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ నాటి బాలలే రేపటి పౌరులని స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు భావించినట్లు కేవలం విద్య ద్వారానే పిల్లల్లో విజ్ఞాన జ్యోతిని వెలిగించవచ్చు. తద్వారా సమాజంలో చీకట్లను, మూఢనమ్మకాలను తొలగించి యువత ఎప్పుడైతే విద్యా, ఉపాధి, ఉద్యోగాల వైపు సాంకేతికతతో అభివృద్ధి చెందుతారో అలాంటి దేశాలు మాత్రమే అభివృద్ధి పథంలో సాగుతాయని వారు భావించారు. అందుకే వారు 55 సంవత్సరాల క్రితమే గురుకుల పాఠశాలలు బండారుపల్లి, సర్వేల్, కిన్నెరసాని లాంటి ప్రాంతాల్లో, అదే విధంగా గురుకుల కళాశాలలు నాగార్జున సాగర్, కృష్ణసాగర్ లాంటి ప్రాంతాల్లో ప్రారంభించి, ఎంతో మంది గిరిజన, దళిత, బహుజన విద్యార్థుల్ని విద్య వైపు నడిపించారు. ఎంతో మంది డాక్టర్లు,

ఇంజనీర్లు, లాయర్లు, కలెక్టర్లు, ప్రజాపతినిధులుగా చలామణి అవుతున్నారంటే, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న విద్యా విధానాల వల్లేనని చెప్పక తప్పదు. అదే విధంగా అణగారిన వర్గాల్లో పేద వారంతా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అలాంటి వారందరూ కేవలం ప్రభుత్వ పాఠశాలల మీదనే ఆధారపడి విద్యను కొనసాగించే పరిస్థితి ఉంది. వారి ఆర్థిక స్థితిగతులు కేవలం సంవత్సరం మొత్తం సంపాదించిన ఆదాయంలో దాదాపు 90 శాతం ఆదాయం కేవలం విద్యకు, వైద్యానికి మాత్రమే వెచ్చించి నిరుపేదలు ఇంకా పేదలయ్యే పరిస్థితి ఈ రాష్ట్రంలో చూస్తున్నాము.

6.20 సా. గత పది సంవత్సరాల క్రితం ఉన్న ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని చెప్పి, విద్యను అందించకపోవడమే కాకుండా ఎలాంటి శాస్త్రీయత, సాంకేతికత్వం లేకుండా ఇరుకైన గదులలో అక్కడే స్టడీ రూములు, అక్కడే పడుకోవడం, అక్కడే మిగతా క్లాసు రూములు.. అట్లా ఇరుకిరుకు గదుల్లో పాఠశాలలని ప్రారంభించారు. ఇప్పటికీ వాటికి శాశ్వత భవనాలు కానీ, బోధనా సిబ్బంది కానీ, మౌలిక సదుపాయాలు కానీ కల్పించకుండా వారు వదిలేశారు అధ్యక్షా.

ఒక డాక్టరుగా నేను చెప్పేది ఏమిటంటే, జబ్బు ఒకేసారి రాత్రికి రాత్రే రాదు అధ్యక్షా. ఇంక్యుబేషన్ పీరియడ్ అనేది ఉంటది. వ్యాధి సోకిన కొంత కాలం తరువాత జబ్బులు బయటపడతాయి. అదేవిధంగా గత ప్రభుత్వం పది సంవత్సరాలల్లో ఆశ్రమ గురుకుల పాఠశాలలని, సంక్షేమ హాస్టళ్లని నిర్లక్ష్యం చేశారు కాబట్టే ఈరోజు హాస్టళ్ళల్లో పిల్లల ఎపిసోడ్స్ మనం గమనిస్తున్నాము.

గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల ఈరోజు పిల్లలు అవస్థలు పడుతున్నారు. ఒక కాంపిటేటివ్ స్పిరిట్‌తో ముందుకు పోయే పరిస్థితి లేదు. నాణ్యమైన విద్యను అందించకపోగా పిల్లలను గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు, పంది పిల్లలు అంటూ కుల వృత్తులవైపు దారిమళ్ళించడమనే కుట్ర చేశారు. గిరిజన, ఆదివాసీ గూడేలలో, దళిత వాడల్లో ఉన్న దాదాపు 5800 ఏకోపాధ్యాయ పాఠశాలలు అన్నీ గత పది సంవత్సరాలల్లో మూసివేయబడ్డాయి. అంటే పేద కుటుంబాల విద్యార్థులు విద్యకు దూరం కావాలనే ఒక ప్రమాదమైన కుట్రను గత కేసీఆర్‌గారి ప్రభుత్వం అవలంభించింది అధ్యక్షా.

వారు ఎన్ని కుట్రలు చేసినా ఇది ప్రజాపాలన. ఈరోజు మన రాష్ట్రంలో ప్రజాపాలనలో మన ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతికాలంలోనే ఎండా కాలంలో మండుటెండల్లో పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉన్నాకానీ నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పిల్లలకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకంతో వారికి అదనపు గదులు, వసతులు, మైనర్ రిపేర్లన్నిటినీ చేయించడం జరిగింది.

పాఠశాల ప్రారంభించే రోజునే గవర్నమెంటు సూళ్ళలో విద్యార్థుల అడ్మిషను పెంచడం కోసం ఈ సౌకర్యాలు కల్పిస్తూనే విద్యార్థులలో తెలంగాణ స్ఫూర్తిని, పోరాట స్ఫూర్తిని, తెలంగాణ ఖ్యాతిని వారి మనసుల్లో నింపే విధంగా "జయ జయహే తెలంగాణ – జననీ జన కేతనం" అనే గీతాన్ని ఒక రాష్ట్రీయ గీతంగా పిల్లలతో పాడించడం కూడా ప్రారంభించాము అధ్యక్షా.

ఇంతకు ముందు మా నాయకుడు చెప్పినట్లు విద్యతోపాటూ నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించడానికి నెలకు 24 రోజులు ప్రతీ రోజూ గుడ్లు, నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్‌ను విద్యార్థులకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తా వుంది. ఏదిఏమైనా కానీ పేద విద్యార్థులు బడుగు, బలహీన సామాజిక వర్గాల అణగారిన వర్గాల కుటుంబాల పిల్లలు ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుకుంటున్నారు కాబట్టి వారికొరకు ఇంకా కొన్ని ప్రణాళికలు రూపొందించాలని అధికారులను అదేవిధంగా ప్రభుత్వాన్ని నేను కోరుకుంటున్నాను అధ్యక్షా.

తప్పకుండా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పోరేటు విద్యాసంస్థలతో పోటీ పడే విధంగా లేరు. కాబట్టి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఐఐటిలలో 50% రిజర్వేషన్‌తోపాటూ

ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో కూడా ప్రభుత్వ పరంగా వారికి చేయూతనిచ్చే కార్యక్రమం చేపట్టాలి అధ్యక్షా.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే గిరిజన విద్యార్థులకు మెరిట్ మీద ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలంటే .. కార్పొరేటు విద్యాసంస్థల్లో చదివే పిల్లలకే ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ వచ్చే అవకాశాలు కనపడుతున్నాయి. మెరిట్‌ని చూడకుండా వారు ఏ స్కూళ్లల్లో చదివారు, వారి ప్రాతినిధ్యం ఏమిటి అని చూసిన తరువాతనే ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ కేవలం 100, 150 మందికి మాత్రమే ఇస్తే సరిపోదు. మినిమం ఒక వెయ్యి మంది గిరిజన, దళిత విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఇచ్చి విద్యని అందించాలని కోరుతున్నాను.

మన దేశంలో కావచ్చు, మన రాష్ట్రంలో కావచ్చు విద్యావిధానం మార్చాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంట్, నైపుణ్యతా కేంద్రాలు, ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్స్ ప్రారంభించాలనే ఒక మంచి సదుద్దేశంతో ఉన్నారు అధ్యక్షా. వాటితోపాటు పిల్లలు అన్ని రంగాలలో రాణించే విధంగా విద్యను బోధించే సమయంలోనే స్కూలు టైంలోనే వారిని క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

చైనా, జపాన్ లాంటి దేశాలలో అతి తక్కువ సమయంలో ప్రొడక్టివ్ జనరేషన్ పుట్టింది కాబట్టే ఆ దేశాలు అభివృద్ధి వైపు సాగుతున్నాయి. మనదేశంలో మన రాష్ట్రంలో కూడా పిల్లల ఎడ్యుకేషన్ సిస్టంని కొంత మార్చాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా పిల్లల జననాలు తగ్గిపోతున్నాయి. రాబోయే రోజుల్లో .. ఇప్పుడు జపాన్ ఇబ్బంది పడతావుంది. అక్కడ 60 సంవత్సరాలు పైబడిన వారే ఎక్కువ ఉన్నారు. భారతదేశంలో ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రొడక్టివ్ ఏజ్ ముఖ్యంగా యువత, అలాంటి యువత సంఖ్య తగ్గిపోతావుంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 40 సంవత్సరాల వరకు పెళ్ళిళ్ళు కాక, ఉద్యోగాలు రాక యువతను నిర్వీర్యం చేశారు, సరైన వయసులో పెళ్ళిళ్ళు కాక పుట్టే పిల్లల సంఖ్య కూడా తగ్గిపోతావుంది. అది భవిష్యత్తులో దేశానికి, రాష్ట్ర భవిష్యత్తుకు కూడా ప్రమాదకరమైన సంకేతాలని తెలియజేస్తూ, విద్య వైపు నిరుపేద కుటుంబాలని ముందుకు తీసుకువెళ్ళే కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ ముగిస్తున్నాను అధ్యక్షా. థాంక్యూ.

డా. పాల్వాయి హరీష్ బాబు:- తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాలల అంశంపై లఘు చర్చలో పాల్గొనడానికి అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒకటే హృదయవిదారకమైన సంఘటన. మా ప్రాంతం, మా బిడ్డ, మా జిల్లావాసి శైలజ అనే అమ్మాయి గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతూ ఫుడ్ పాయిజనింగ్ వల్ల నవంబరు 25వ తారీఖు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. వాంకిడి మండల కేంద్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి 60 మంది పిల్లలు వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడ్డారు అధ్యక్షా. చాలా దారుణమైన విషయం ఏంటంటే 25 రోజుల పాటూ ఆమె నిమ్స్ ఆసుపత్రిలో ఉంటే ఎవరూ వారిని పట్టించుకునే పాపాన పోలేదు..

శ్రీ పొన్నం ప్రభాకర్:- ఆసుపత్రికి సీతక్క గారు పోయారు, కొండా సురేఖ గారు పోయారు. అందరం మంత్రులం పోయి పరామర్శ చేసి డాక్టర్లతో మాట్లాడివచ్చాము. అట్లా తప్పు చెప్పకూడదు. నిమ్స్ ఆసుపత్రికి మేము వెళ్ళాము అధ్యక్షా.

డా. పాల్వాయి హరీష్ బాబు:- ఓ.కే., సబ్జెక్ట్ టు కరెక్షన్. 25వ తారీఖున మబ్బుల ఆమె చనిపోతే మేము అక్కడకు వెళ్ళాము. పూర్తి స్థాయి నష్టపరిహారం కూడా ఏమీ ఇవ్వకుండా పోలీసులను పెట్టి అక్కడ దహనం చేయించారు అధ్యక్షా. నేను, సాటి శాసన సభ్యురాలు కోవా లక్ష్మి గారు వెళ్ళాము. ఎంత దారుణం అంటే ఒక సంవత్సర కాలంలో 1000 మందికి పైగా ఈ గురుకులాలలో చదివే విద్యార్థులు ఆసుపత్రిపాలయ్యారు. 48 మంది చనిపోయారు.

(గౌరవ మంత్రి శ్రీమతి డి. అనసూయ ..లిస్టు ఇవ్వండన్నారు)

డా. పాల్వాయి హరీష్ బాబు:– ఇస్తాను, లిస్టు వుంది, ఇస్తాను.

మిస్టర్ స్పీకర్:– మీకు ఇచ్చిన రెండు నిమిషాలలో.. నిజంగా మీ దగ్గర ఏమైనా సమస్యలు ఉంటే ఒక్క రెండు నిమిషాలు తీసుకుని చెప్పండి. ఇప్పటికే చాలా సమయం అయింది. దయచేసి రెండు నిమిషాలల్లో ముగించండి. ఇంకా ఇద్దరు, ముగ్గురు సభ్యులు మాట్లాడవలసి ఉంది. రెండు నిమిషాలల్లో మీరు సలహాలు మాత్రమే ఇవ్వండి, స్పీచ్‌లు కాదు.

6.30 సా. **డా. పాల్వాయి హరీష్ బాబు:–** అధ్యక్షా, Ministry of Statistics and Programme Implementation ఏం చెబుతుందో ఒకసారి చూద్దాం. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వాళ్లు, అంటే బడి ఈడు పిల్లలు కేవలం 45 శాతం మంది పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. మిగతా 55 శాతం మంది చదువుకుంటున్నది ప్రైవేటు పాఠశాలల్లో. నేషనల్ యావరేజ్ ఎంతున్నది? 23.4. అయితే మన దగ్గరకు వచ్చే సరికి 55 శాతం. Fifty five per cent of school going students are in private schools. ప్రభుత్వ పాఠశాలల మీదున్న నమ్మకాన్ని ప్రోదిచేయాల్సిన అవసరముంది. ఈ సంవత్సరం enrolment రెండున్నర లక్షల మంది పిల్లలు. విద్యార్థులు తగ్గారు. పోయిన సంవత్సరంతో పోల్చితే 1863 ప్రభుత్వ పాఠశాలలు zero enrolment. ఇది నేను చెప్పింది కాదు. ఎప్పుడు బయటపడిందంటే Director, Mines and Geology గారు సింగరేణి C&M.D. గారికి ఉత్తరం రాశారు. Zero enrolment అయిన స్కూళ్లు 1863 ఉన్నాయి. వాటిని బాగుచేయవలసిన అవసరం ఉందని డైరెక్టర్ గారు సింగరేణికి రాస్తే, ఆ విషయం బయటకు వచ్చింది. తాగునీటి సౌకర్యం లేని పాఠశాలలు 37 శాతం, టీచర్ పోస్టు ఖాళీలు 27 వేలు, టాయ్‌లెట్లు లేని పాఠశాలలు 2 వేలు. మిడ్ డే మీల్ గురించి సీతక్కగారు చెప్పారు. 60 శాతం expenditure borne by the Centre, 40 per cent by the State. ఈ మధ్య డిసెంబర్ 1న కేంద్రం పెంచింది, దానికనుగుణంగా రాష్ట్రప్రభుత్వం కూడా పెంచింది. పి.ఎం. పోషణ్ అభియాన్ ద్వారా రూ.1,663 కోట్లు benefitting 20 lakhs per year in the last ten years Sir. కేంద్రం ఏమిచ్చిందని వారు అడుగుతారు, కేంద్రం ఏమిచ్చిందని వీరుడుగుతారు. కేజీబీవీలకు ప్రతి సంవత్సరం రూ.320 కోట్లు ఇస్తున్నది. కేంద్రీయ విద్యాలయాలకు రూ.120 కోట్లిస్తున్నది. జవహర్ నవోదయ విద్యాలయాలకు రూ. 30 కోట్లు, ఏకలవ్య మోడల్ స్కూల్స్ పూర్తిగా centrally sponsored schools. అలాగే సైనిక్ స్కూల్ కరీంనగర్‌కి వచ్చింది, ఇంకొకటి 2017లో ఎల్కతుర్తిలో.....

శ్రీ పొన్నం ప్రభాకర్:– అధ్యక్షా, వారు చెబుతున్న నిధులన్నీ ఒక్క తెలంగాణాకే ఇచ్చారా, దేశం అంతటా ఇస్తున్నారు. వేరే రాష్ట్రాలకు కూడా ఇవ్వడం లేదా? నవోదయ మరియు కేంద్రీయ పాఠశాలలు దేశం మొత్తం ఉన్నాయి.

శ్రీ కుంభం అనిల్‌కుమార్ రెడ్డి:– ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు గురుకులాలకు సంబంధించి, అక్కడి మౌలిక వసతులకి సంబంధించిన లఘు చర్చకు చేపట్టడం నిజంగా చాలా గొప్ప విషయం. తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉండే ఎస్సీ, ఎస్టీ,బీసీ పిల్లల భవిష్యత్తుకి సంబంధించి ఆయా గురుకులాల్లో చదువుతున్న పిల్లలకు సంబంధించిన అంశం అంటే భవిష్యత్తుకి సంబంధించినటువంటిది. 80 శాతం మంది పిల్లలు బలహీన వర్గాలైనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసి మరియు మైనారిటీలకు చెందిన వారే కాబట్టి ఈ అంశం పై చర్చించడం గొప్ప విషయంగా భావిస్తున్నాను. అధికారంలోకి వచ్చిన ఈ ప్రజాప్రభుత్వంలో కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికై, మా నియోజకవర్గంలో తిరుగుతున్నప్పుడు, మా భువనగిరిలో, హన్మాబాద్‌కేజీబివి గురుకుల పాఠశాల ఉంది. మేము అక్కడికి వెళితే, ఆనాడు అక్కడ కనీసం బెంచీలు లేకుండె.. తాగునీరు కూడా లేదు. కరెంటు సౌకర్యం కూడా లేకుండే.. బాలికల గురుకులంలో ఆ విధమైన పరిస్థితి ఉండేది. అలాగే వలిగొండకి పోతే అక్కడ కిచెన్‌లో ఎటువంటి వసతులు, వంట పరికరాలు లేవు. ఈ విధంగా ఉన్న గురుకులాల్లో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ మొంచి వాటిని ఏ విధంగాఅభివృద్ధి చేయాలని

ఆలోచన చేస్తున్నది. పదేళ్ల పాలనలో ఏమీ పట్టించుకోకుండా, కనీస వసతులు కల్పించలేదు. ప్రతిపక్ష సభ్యులు ఇంతకుముందుచెప్పారు మేము 200 వరకు గురుకులాలను పెట్టాము అని. కాని అక్కడ అవసరమైన వసతులు కల్పించారా, అక్క డ ఎటువంటి పరిస్థితులుండె? ఖమ్మంలో, ఇంతకుముందు ఒక సభ్యుడు చెప్పాడు అక్కడ ఎలుకలు పిల్లలలను కరుస్తున్నాయని. దానికి బాధ్యులెవరని అడుగుతున్నాను. అక్కడ భవనాల దుస్థితి కారణం ఎవరని ఈ సందర్భంగా అడుగుతున్నాను. నాటి పాలకులు కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఆ అద్దె భవనాలు నాటి బీఆర్ఎస్ పాలకులకు సంబంధించిన వాళ్లు అద్దెలకిస్తే, వాళ్ల రెవెన్యూ కోసం చిన్న చిన్న ఇళ్లమీద రేకులేసి, హాస్టళ్లకి అద్దెకిచ్చారు.

(బెల్)

అధ్యక్షా, ఇప్పుడే మొదలుపెట్టాను. నిన్న కూడా నాకు కొశ్చెన్ అవర్‌లో నాకు అవకాశం రాలేదు. ఒక్క రెండు నిమిషాలు. నేను ఒకటే మాట చెబుతున్నాను. ఈ సంవత్సర కాల ప్రజా పాలనలో మార్పులను కళ్లకు కొట్టొచ్చినట్లుగా జరిగింది. ఆనాడు పాఠశాలల్లో బాత్‌రూంలు లేకుండె.. గురుకులాల్లో ఫర్నీచర్ లేకుండె, వంటసామాగ్రి లేకుండె. కాని ఈ రోజు మన ప్రజా ప్రభుత్వం వచ్చినాక ఈ సంవత్సర కాలంలో ఏడున్నర కోట్లతోటి, ఎప్పుడు, ఎవరూ పెట్టలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఒక్కొక్క నియోజక వర్గానికి ఏడున్నర కోట్ల చొప్పునకేటాయించి, దాదాపు ఆరేడు వందల కోట్లు రాష్ట్రవ్యాప్తంగా ఖర్చుపెట్టి, పాఠశాలల్లో వసతులు కల్పనకు కృషిచేస్తున్నారు. మేము కూడా మా నియోజకవర్గ నిధుల నుండి రెండు కోట్ల రూపాయలను పాఠశాలల అభివృద్ధి కొరకు ఖర్చుపెట్టడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. దాదాపు తొమ్మిదిన్న కోట్లు పాఠశాలల కొరకు ఖర్చుచేయడం అంటే ఇది పెద్ద విషయంగా నేను భావిస్తున్నాను.

ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోతున్నది. కాని ఈ strength ఎక్కడికిపోతున్నది అంటే గురుకులాలకి పోతున్నది. ఎస్సీ గురుకులాలు, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ప్రతి గురుకుల పాఠశాలలో ఐదారువేల మంది పిల్లలు చదువుకుంటున్నారు. వాళ్లవసతుల గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి, Integrated Schools పెట్టడం కొరకు ఒక మంచివాతావరణం క్రియేట్ చేసి, ఒక indoor stadium, computer facilities and Labs వంటి సౌకర్యాలతో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఈ ప్రభుత్వం కార్యక్రమం చేస్తున్నదంటే ఇది చిన్న విషయం కాదు అధ్యక్షా. అంటే ఎటువంటి వసతులు లేని గురుకులాలను అంత గొప్ప స్థాయికి తీసుకువెళ్లే కార్యక్రమం ఈ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో తీసుకున్నది. ఈ స్కూల్స్ విషయంలో మేము కచ్చితమైన ఆలోచనతో ఉన్నాము. వాటిని అభివృద్ధి చేస్తూ, పిల్లలకు మంచి వసతులు ఇచ్చే కార్యక్రమం చేయబోతున్నాము.

అన్నిటికంటే ముఖ్యమైన విషయం 40 శాతం డైట్ చార్జీల పెంపుదల. గత పదేళ్లలో వాళ్లు అటువంటి ఆలోచన చెయ్యలేదు. ధనిక రాష్ట్రంగా ఉండి, లక్షల కోట్లు అప్పులు తెచ్చినప్పటికీ అడ్డమైన ప్రాజెక్టుల మీద పెడతారు గాని, పేద పిల్లల మెస్ చార్జీలు పెంచాల్సిన అవసరం లేకుండెనా? ఎందుకు చేయలేదని ఈ సందర్భంగా అడుగుతున్నాను అధ్యక్షా మేము మొన్న భువనగిరి ఎస్సీ హాస్టల్‌కి వెళ్లి పిల్లలతో కలిసి తిన్నాం. భోజనం ఎలా ఉందని అక్కడి పిల్లలను అడిగితే, మస్తుందని సంతోషంగా చెప్పారు. నిజంగా వారు ఆ విధమైన మంచి ఫుడ్ తింటున్నారు. అంతకుముందు చారుంటే, కూర ఉండకపోయేది, కూర ఉంటే చారు ఉండకపోయేది. కాని ఈరోజు ఒక్క కూర బదులు రెండు కూరలు, చారు, పెరుగు, సేవ్యా, గుడ్డు, సాయంత్రం ఆరుగంటలకు అరటి పండిస్తున్నారు, ఉదయం పాలల్లో బూస్టు ఇస్తున్నారు.

6.40 సా. | డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి:- అధ్యక్షా, మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెట్టిన తరువాత మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు మరియు మా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు అధ్యక్షా. మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంక్షేమ గురుకులాల్లో చదివే పిల్లలకు పోషకాహారం కోసం మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచినందుకు మన గౌరవ ముఖ్యమంత్రిగారికి

ధన్యవాదాలు అధ్యక్షా. నేనుఎంఎల్ఏ అయిన తరువాత మా నాగర్‌కర్నూలు నియోజక వర్గంలోని ఇప్పటివరకు గురుకుల స్కూల్స్‌ను, ప్రతి ఒక్క హాస్టల్‌ను విజిట్ చేసినప్పుడు అక్కడి హెడ్ మాస్టర్స్, అక్కడి టీచర్లు చాలా సమస్యల గురించి చెప్పడం జరిగింది. పాఠశాలలో గ్రీన్ బోర్డు కూడా లేవు. గత పాలకులు ఎందుకు వాటి మీద దృష్టిపెట్టలేదో తెలియదు అధ్యక్షా. కొన్ని గురుకులాల్లో బెంచీలు కూడా లేవు. చదువుకునే సమయంలో కూర్చొని చదువుకోవడానికి స్టూల్స్ కూడా లేవు. మన ప్రసంగాలలో నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చెప్పుకుంటాము కానీ, గురుకులాల ఏర్పాటు తరువాత విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలను ఇవ్వలేకపోయాము. దీని మీద సభలో షార్ట్ డిస్కషన్‌ను పెట్టినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

అధ్యక్షా, మీరు ప్రతి ఒక్క గురుకులాలలోని విజిటర్స్ బుక్‌ను పరిశీలిస్తే గత పది సంవత్సరాలో ఒక్క ఎంఎల్ఏ గానీ, ఒక్క ఎంపి గానీ, ఒక్క ప్రజా ప్రతినిధి కూడా ఎందుకు విజిట్ చేయలేదో తెలియదు. మా నియోజకవర్గానికి సంబంధించి మాట్లాడుతున్నాను అధ్యక్షా. మేము ఈ సంవత్సరంలో ప్రతి ఒక్క గురుకులానికి రెండు సార్లు విజిట్ చేయడం జరిగింది. టీచర్లు, ఉద్యోగులు పది సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేస్తున్నారు. వీరి గురించి గత పాలకులు ఎందుకు ఆలోచించలేదు? మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు పది వేల మంది టీచర్స్‌ను నియమించడం జరిగింది. ప్రస్తుతం బాగానే ఉంది కానీ, అక్బర్‌సాబ్ తెలిపినట్లు ఉర్దూ పాఠశాలల్లో, కళాశాలల్లో టీచర్స్ కొరత ఉందన్నారు అతిత్వరలోనే వారిని నియమించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మనందరం ఫుడ్ పాయిజన్ గురించి మాట్లాడు తున్నాము. మన జిల్లా, మండల కేంద్రాలలో పిహెచ్‌సిలు, హాస్పిటల్ ఉన్నందున వారు వారానికి ఒకసారి లేదా రెండు పర్యాయములు ఒక గురుకులాన్ని ఒక డాక్టర్ విజిట్ చేయాలని మేము గురుకులాలను విజిట్ చేయడానికి వెళ్లినప్పుడు అక్కడి టీచర్స్, హెడ్‌మాస్టర్స్‌తోపాటు నేను కూడా కోరుతున్నాను. మా బిజినేపల్లి మండలంలో సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ విజిట్‌కు వెళ్లినప్పుడు అక్కడి విద్యార్థులకు వసతులు లేనప్పటికీ వారు రాష్ట్రప్రభుత్వం నిర్వహించే నీట్, ఐఐటి వంటి కాంపిటేటివ్ పరీక్షలు రాసి విజయం సాధించారు. వారు అదే క్లాసులో పండుకోవాలి, అక్కడే వారి బెడ్స్ పెట్టుకోవాలి, అక్కడే వారికి కావలసినవి పెట్టుకోవాలి. ఇంత కష్టపడుతున్నవారికి మనం ఏం చేస్తున్నామన్నది ముఖ్యమైన అంశం. అక్కడి విద్యార్థులకు మనం వసతులు కల్పించాలి. మా ఫండ్ నుండి వారికి బెంచీలను ఇవ్వడం కోసం ఆర్డర్ చేయడం జరిగింది. గత పాలకులు పది సంవత్సరాలలో చేయనిది మనం ఒక్క సంవత్సరంలో చేయడం జరిగింది. వీటితోపాటు అతి త్వరలో ప్రతి ఒక్క సోషల్ వెల్ఫేర్ స్కూల్స్‌లో, కెజిబివిలలో, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మిగిలిన అన్ని వసతులను ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- భూపతి రెడ్డి గారూ... గౌరవ సభ్యులందరూ హాస్టల్స్ యొక్క పరిస్థితి గురించి చెప్పడానికి అందరూ రెండు, రెండు నిమిషాలు మాట్లాడండి.

డా. రేకులపల్లి భూపతి రెడ్డి:- సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పటివరకు వీటి గురించి చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం విద్యా రంగానికి ఎలాట్ చేసిన ఫండ్ గతంలో దాదాపు రూ. 10 వేల కోట్లను కేటాయిస్తే, ఇప్పుడు రూ. 22 వేల కోట్లను కేటాయించిందని అంటే నాకు తెలిసి రెండింతలయ్యింది. దీనిని బట్టి చూస్తే విద్యారంగానికి టాప్ ప్రియారిటీ ఇస్తున్నట్లు అర్థం అవుతుంది. గురుకులాల గురించి పెద్దలు ఇప్పుడు చాలా మంది మాట్లాడారు మళ్లీ చెబితే రీపీట్ అవుతుంది కానీ, ఒకటి, రెండు విషయాల గురించి వివరిస్తాను అధ్యక్షా.

మొదటి విషయానికి వస్తే కామన్ డైట్ ప్లాన్ అద్భుతమైన కార్యక్రమమని చెప్పవచ్చు. ఇటీవల ఈ కార్యక్రమం ఇనాగురేషన్‌కి వెళ్లినప్పుడు చాలా మంది పేరెంట్స్ కూడా వచ్చారు.

సోమవారం, మంగళవారం ఇలా రోజుకోక రకం చొప్పున వారానికి సరిపోనూ మెనును, ఒక నెలకు సరిపోను వివిధ రకాల డైట్ మెనూను పెట్టారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, 11 గంటలకు స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, నైట్ డిన్నర్ పెడుతున్న అన్నింటిని నేను ఒక డాక్టర్‌గా ఆ డైట్‌ను స్టడీ చేశాను. అది బ్యాలెన్స్‌డ్ డైట్ అని చెప్పవచ్చు. హాస్టల్స్‌లో ఉండి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పేదపిల్లలు మరియు ఇతరులు కావచ్చు వాళ్లు మానసికంగా,దృఢంగా బలంగా ఉన్నప్పుడే వారు బాగా చదువుకోగల్గుతారనే ఉద్దేశంతో మంచి పౌష్టికాహారాన్ని అందిచడం జరుగుతుంది. ఇలాంటి ఫుడ్‌ను తీసుకోవడం వల్ల విద్యార్థులకు ఫిజికల్, మెంటల్ ఫిట్‌నెస్‌లు రావడంతోపాటు వారికి ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ కూడా పెరిగే అవకాశం కూడా ఉంది. కొన్ని డెఫిషియన్సీలు ఉన్న వాటిని మనము ఇంప్రూమెంట్ చేశాము. డైట్ మెనులో standard operative procedures ఏర్పాటు చేసిన వాటిని నేను చూడడం జరిగింది. ఆ ప్రాసీజర్‌లో ఒక కుక్‌ను పెట్టి వారికి వంటను ఏ విధంగా వడడం వల్ల న్యూట్రీషియన్ వ్యాల్యూస్ పోకుండా ట్రైనింగ్ ఇచ్చి తయారు చేస్తున్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నిజంగా ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నాను.

అదే విధంగా మా జిల్లాలో "బాలోత్సవం" అనే ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు మనం క్లాసురూమ్‌లలో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్, లెక్కలు, సైన్స్, హ్యుమన్ సైన్స్, ఆర్ట్స్, ఇంగ్లీష్‌లను బోధిస్తున్నారు. ఇవి కాకుండా ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో మన రూరల్ విద్యార్థులు ఎంత యాక్టీవ్‌గా ఉన్నారంటే కొందరికి writing, painting, మరికొందరికి స్పోర్ట్స్‌లో నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను బాలోత్సవంలో చూస్తూంటే, చైనా, అమెరికా వంటి దేశాలలో చిన్న వయస్సులోనే విద్యార్థులకు ఒకరికి లెక్కల్లో, మరొకరు పెయింటింగ్, మరికొందరు సింగింగ్‌లో నైపుణ్యాలు కలిగి ఉండే విధంగా....., గురుకుల విద్యార్థులు మంచిగా డ్యాన్సు చేయడం నేను చూశాను. వారికి చిన్న వయస్సులోనే వారి అభిరుచులను బట్టి వారి టాలెంట్‌ను బయటికి తీసి వారికి ట్రైనింగ్ ఇవ్వగలిగితే ఖచ్చితంగా అంతర్జాతీయ స్థాయిలో వారు మంచిగా రాణించగల్గుతారని ప్రభుత్వానికి నేను ఒక సూచనను ఇస్తున్నాను. అధ్యక్షా, మా నియోజకవర్గంలో గురుకులంలో చదువుకున్న మాలావత్ పూర్ణగారు World Recordని సృష్టించింది. అదే విధంగా మా దగ్గర ఉన్న రమేష్ నాయక్ కార్తిక్ ఈయన రచయిత జాతీయ స్థాయిలో ఆయనకు అవార్డు కూడా వచ్చింది. వీరు గురుకులాల్లో చదువుకున్న పేద విద్యార్థులు. బాలోత్సవం అనే కార్యక్రమాన్ని చూసిన తరువాత నాకు టౌన్స్‌లో ఉన్న వారి కంటే విలేజ్‌లలో ఉన్న వారికే ఎక్కువ టాలెంట్ ఉంది. గురుకులాల్లో వారందరూ చదువుకుంటున్నారు కాబట్టి, వారికి ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ కొరకు అదనంగా ఒక గంట క్లాసులను పెట్టి వారికి దేనిలో నైపుణ్యం ఉంటే దానిలో స్పెషల్ ట్రైనింగ్ ఇస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించి దేశానికి ఉపయోగపడే విధంగా మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దిన వాళ్లము అవుతామని తెలియజేస్తున్నాను.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్:- నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న మన పిల్లలకు డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచినందుకు ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారికి, గౌరవ మంత్రివర్గ పెద్దలందరికీ కూడా ధన్యవాదాలు. ఎందుకంటే ఆ వర్గం నుండి వచ్చినవాడిగా, ఆ హాస్టల్స్ పరిస్థితులను చూసిన వాడిని కాబట్టి ఆ ఛార్జీలను పెంచినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. చాలా సంతోషకరమైన విషయమేమిటంటే మన పిల్లలకు సంబంధించిన 15వతేదీన రాష్ట్ర వ్యాప్తంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా స్పెషల్ అధికారులను, ప్రతి హాస్టల్స్‌కు డైట్ మరియు కాస్మెటిక్స్ సంబంధించిన లాంఛన ప్రాయంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యుడిగా నేను నా నియోజక వర్గంలో 3,4 గురుకులాల్లో అటెండ్ అయ్యాను.

6.50 సా. ఆ రోజు రెండో శనివారం. పిల్లల తల్లిదండ్రులందరూ కూడా బాక్సులు పట్టుకొని వచ్చారు. బాక్సులు పట్టుకొని వచ్చినా కూడా నేను అయ్యప్ప స్వామి మాలలో ఉన్నాను. నేను వారితోభోజనం చేయనప్పటికీ, భోజనం చేయడం అయిపోయిన తరువాత నేను, మా పెద్దపల్లి కలెక్టర్ గారు అక్కడున్నాం. మల్లాపూర్‌లో సుమారు 720 మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఆ పిల్లల తల్లిదండ్రులు ఒకటే మాట అన్నారు. చాలా సంతోషంగా ఉంది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో మేము ఏ విధంగానైతే భోజనం తీసుకొచ్చామో ఆ విధంగా మీరు మంచి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఇదే విధంగా ఎప్పుడూ ఉండాలని వారు కోరడం జరిగింది.

ముఖ్యంగా నేను ఈ రోజు ఈ సభ ద్వారా సభ్యులందరినీ మనవి చేసేదేమంటే డైట్ అండ్ కాస్మోటిక్స్ ఛార్జీలు పెంచిన తరువాత ఒక టేబుల్ బుక్ ఇచ్చారు. ఆ బుక్‌లో క్లియర్‌గా అక్కడున్న ప్రిన్సిపల్ దగ్గర సోమవారం రోజు ఏం మెనూ ఉంటుంది, మంగళవారం ఏ మెనూ ఉంటుంది అక్కడున్న తల్లిదండ్రులు ఎవరూ వచ్చినా కూడా ఆ బుక్ పరంగా మెనూ ఉందా లేదా చూసుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టడానికి కూడా మనస్ఫూర్తిగా మరొక్కసారి అభినందిస్తూన్నాను.

ముఖ్యంగా గురుకుల పాఠశాలకు సంబంధించిన పిల్లలందరూ కూడా, ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ముఖ్యంగా మా జిల్లాకు, మా ప్రాంతాలకు వచ్చేసరికి నాకు బాధకరమైన విషయమేమంటే, మా గౌరవ మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నగారు ఆయన సొంత ఊరు మా నియోజకవర్గం ధర్మపురిలోని పగిడిపల్లి గ్రామం. అదేవిధంగా మా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మొన్నటి వరకు మా జిల్లాలోనే సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా చేశారు. మా ధర్మపురి నియోజకవర్గంలో ఒక్క కొత్త పర్మినెంట్ బిల్డింగ్ కూడా ఏర్పాటు చేయలేదు. మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్స్/హాస్టల్స్‌కి కిరాయి బిల్డింగులే. మీరు మాట్లాడుతూ మేము పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలు మంజూరు చేశాము. పెద్ద ఎత్తున దళితులను గాని, బలహీన వర్గాలను గాని, మైనారిటీలను గాని మేము అన్ని విధాలుగా మేలు చేశామని మాట్లాడుతున్నారు. మా జిల్లాకు సంబంధించిన ఇద్దరు మంత్రివర్యులు ఉన్నారు. ఒకరేమో ఉమ్మడి రాష్ట్ర జిల్లాకు సంబంధించిన పర్యాటక శాఖ బలహీన శాఖకు సంబంధించిన మంత్రివర్యులు, అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు. ఇద్దరూ ఉంటారు ఒక బిల్డింగ్‌కు ముగ్గు పోయలేదు. ఒక్క బిల్డింగ్ కూడా కట్టివ్వలేదు. తీరా మా శాసనసభ్యుడు వచ్చిన తరువాత చూస్తే, అక్కడున్న గొల్లపల్లి మండలంలో ఉన్న గురుకుల పాఠశాలల పిల్లలకు సంబంధించిన అకాల వర్షం వస్తే అక్కడి నుండి మగ్గిడికి సంబంధించిన పాఠశాలకు షిఫ్ట్ చేయడం జరిగింది. వారు ఏం అంటున్నారంటే పక్కా బిల్డింగులు లేవని అంటున్నారు. ఆ భవనాలకు సంబంధించిన విడుదలయ్యాయి కాని, టెండర్ వేస్తే స్థలం చూపించలేదు. గతంలో అధికారంలో ఉన్న పెద్దలు ఇన్ని కాగితాలు చూపిస్తున్నారు మా కమలాకర్ అన్న. ఏమిని చూపించారంటే ఈ పది సంవత్సరాల్లో ఈ జిల్లాలో ఈ రాష్ట్రంలో గురుకులాల్లో చదువుకునే బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులకు విపరీతమైన కష్టాలు ఎదురవుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటే అన్న అది నీ సొంత నియోజకవర్గం, నీ సొంత ఊరు. నీ ఊరిలో జ్యోతిరావు పూలే బిల్డింగ్ కట్టివ్వలేదు. బిల్డింగ్‌కు నిధులు తీసుకురాలేదు. బిల్డింగ్ ప్రారంభించడానికి ముగ్గు పోయలేదు. నువ్వు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా. అదేవిధంగా డిగ్రీ కళాశాలలు వచ్చిన తరువాత అడ్మిషన్లు జరగలేదు. దానికి ఎవరు బాధ్యులంటే అప్పుడున్నటువంటి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు. ఇప్పుడే మాకు అధికారులు ఇచ్చినటువంటి విషయం. (ఈ సందర్భంగా అధికారులు ఇచ్చిన పత్రాన్ని చూపిస్తూ అన్నారు.) మాకు ఇక్కడ డిగ్రీ కళాశాల అవసరం లేదు. అగ్రికల్చర్‌కు సంబంధించిన కళాశాలను ఏర్పాటు చేయాలని వ్రాతపూర్వకంగా రాసిచ్చారు. కోరుట్లలో భవనం లేక అక్కడ ఎలాంటి వసతులు లేకపోవడం వలన దాంట్లో అడ్మిషన్లు

రావట్లేదు. వీటన్నింటికి ఎవరు బాధ్యులు. బలహీన వర్గాలకు, దళిత వర్గాలకు, మైనారిటీ వర్గాల విషయంలో గానీ, ఎక్కడైనా పది సంవత్సరాల పరిపాలనలో ఉన్న గౌరవ ప్రజాపతినిధులు, టీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మంత్రులు గానీ, శాసన సభ్యులు గానీ, పిల్లలకు ఏమైనా కష్టాలు వచ్చినప్పుడు ఎక్కడైన హాస్టళ్ళకు వెళ్ళి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్నారా?

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) పోయినాము.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్:- అధ్యక్షా, మా నియోజకవర్గానికి సంబంధించిన మంత్రి మా జిల్లాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధర్మపురి నియోజకవర్గం ఎక్కడో కాదు 2004 నుండి 2009 శాసనసభ్యుడిగా, ప్రభుత్వ విప్‌గా, మంత్రిగా ఉన్నప్పటికీ కూడా ఒక్క భవన నిర్మాణాన్ని మంజూరు చేసి ప్రారంభించలేదు. అధ్యక్షా, వారి ఆలోచన విధానం ఏ విధంగా ఉందంటే, కులాకర్ అన్న మాట్లాడుతూ, మా కొండగట్టు ఆంజనేయ స్వామి దగ్గర బస్సులో ప్రయాణం చేసి 70 మంది ప్రయాణికులు చనిపోతే ముఖ్యమంత్రి, రాలేదు, మంత్రులు కూడా రాలేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది. పార్లమెంట్ సభ్యుడై ఉండి, పార్టీని ఎదిరించి అధిష్టానాన్ని ఎదురించి మా ప్రభాకర్ అన్న తెలంగాణ కోసం కొట్లాడితే ప్రభాకర్ మీద ఎదురుదాడి చేస్తుండు. అధ్యక్షా, మాట్లాడేటప్పుడు.., మేము జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా చేశాము. ఆ ప్రాంతాంలో పుట్టి పెరిగాము. గెలిచిన, ఓడినా 20 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో ఉన్నాము. మా పిల్లలకు సంబంధించిన విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు గౌరవ డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు, గౌరవ మంత్రి వర్గం అంతా కూడా ఖచ్చితంగా రాబోయే కాలంలో ఇంటిగ్రేటెడ్‌కు సంబంధించిన అన్ని గురుకుల పాఠశాలలకు సుమారుగా 25 ఎకరాల భూమిని కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరిన వెంటనే మా ధర్మపురిలో 25 ఎకరాల భూమి ఇస్తే, ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళు మంజూరు చేయడం జరిగింది. నేను వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. దీనిద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, చదువుకునే బలహీన వర్గాలకు చెందిన పేద పిల్లలకు ప్రైమరీ నుండి టెన్త్ మరియు ఇంటర్మీడియట్ వరకు మంచి విద్యను అందించే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని కోరుకుంటూ, మరొక్కసారి ఇక్కడున్న పెద్దలందరినీ కూడా మనవిచేస్తున్నాను. గురుకుల పాఠశాలలకు సంబంధించి చలికాలం అవడంతో ఉదయం 8.00 గంటలకే పాఠశాలకు వెళ్ళాలంటే కొద్దిగా ఇబ్బంది ఏర్పడుతుందని, ఆ సమయాన్ని ఉదయం 9.00 గంటలకు పెడితే బాగుంటుందని మొన్న పోయినప్పుడు పిల్లల తల్లిదండ్రులు కోరడం జరిగింది. అదేవిధంగా విపరీతమైన చలి ఉంది. మాకు హాట్ వాటర్ ఏర్పాటు చేయాలని, సోలార్ ప్యానల్ ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని మా దృష్టికి తీసుకొచ్చిన విషయాన్ని సభ ద్వారా గౌరవ మంత్రివర్యులు మా సీతక్కకు తెలుపుతున్నాను.

చివరగా ఆ వర్గం నుండి వచ్చిన వాడిగా ఇక్కడే పెద్దలందరినీ మనవి చేస్తున్నాను. మొదటి నుండి మా దళితులను, బీసీలను అన్ని విధాలుగా నష్టం చేసిన పార్టీ ఈ దేశంలో గాని, రాష్ట్రంలో గాని ఉందంటే బీఆర్ఎస్, టీఆర్ఎస్ పార్టీ అని తెలుపుతున్నాను. మొదలు మమ్మల్ని ఏమన్నారంటే, మీరే ఉద్యమంలో ముందు వరసలో ఉన్నారు డప్పు కొట్టేది మీరే, కట్టె కట్టేది మీరే అని మాట్లాడి ముఖ్యమంత్రి చేస్తామని అని అన్నారు. ముఖ్యమంత్రి పదవి అడగట్లేదు అధ్యక్షా. ముఖ్యమంత్రి పదవి అవసరం లేదు, మేము గౌరవాన్ని, మర్యాదను, మా ఆత్మగౌరవాన్ని అడిగాము. అంతే తప్ప మేము ఏమి అడగలేదు. ఈనాడు హరీష్ రావు అన్న గారు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. మళ్ళీ కరీంనగర్‌లో చదువుకున్న అని అంటున్నారు. మా నీళ్ళు మొత్తం ఎవరు పట్టుకొని పోతున్నారు? సిద్ధిపేటకు, సిరిసిల్లకు, గజ్వేల్‌కు మా నీళ్ళు పోతున్నాయి. పాపం నోట్లో నాలుకలేని మా ఈశ్వరన్న..

శ్రీ టి. హరీష్ రావు: (మైక్ లేకుండా) ధర్మపురిలో స్టార్ట్..

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్:– తప్పకుండా అధ్యక్షా. మా గౌరవ ముఖ్యమంత్రివర్యులు, మా జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ అన్న వారందరి సహకారంతో... పత్తిపాక దగ్గరకు వచ్చి దొరవారి ఇంట్లో పడుకున్నావు. నీళ్ళు ఇస్తానని ఇచ్చినవా మాకు. ఈ విధంగా చెప్పుకుంటే పోతే ఎన్నో విషయాలు ఉన్నాయి. దళితులకు, బీసీలకు, మైనారిటీలకు అన్ని వర్గాలకు నష్టం కలిగించిన ప్రభుత్వం టీఆర్ఎస్/బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, ఆన్సర్ చేయమని అంటే లక్ష్మణ్ గారికి అంతకంటే గట్టిగా, ఎఫెక్టీవ్‌గా చెప్పగలుగుతాను. సబ్జెక్ట్ మాట్లాడమని అంటారా? వాళ్ళని ఏదంటే అది మాట్లాడనిస్తున్నారు. నన్నేమో సబ్జెక్ట్ కన్‌ఫైన్ చేస్తారు ఏట్లా సార్.

మిస్టర్ స్పీకర్:– వారు కొత్త సభ్యులు, మీరు సీనియర్ సభ్యులు సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, I will confine sir, మీ యొక్క గౌరవాన్ని, సభ యొక్క గౌరవాన్ని కాపాడే ప్రయత్నం చేస్తాను. ఈరోజు ఇప్పటివరకు చర్చ చూస్తున్నాము. గౌరవ సభ్యులు పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదు, మా హాస్టళ్ళు, మా స్కూళ్ళు బాగోలేవని మా మీద మాట్లాడుతూ వచ్చారు. ఈ రాష్ట్రాన్ని 56 సంవత్సరాలు పరిపాలించింది మీరే కదా. (ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అనడం జరిగింది.) మీరంతా ఉద్ధరించి అద్దంలాగా తయారు చేసి ఇస్తే, పదేళ్ళ పరిపాలనలో మేము ఖరాబ్ చేశామా? ఆరోపణలు చేసే ముందు దయచేసి ఒకసారి వెనక్కి చూసుకోవాలి. ఎందుకంటే నేను చెప్పదలచుకున్న పాయింట్ ఏమిటంటే ఇది నిరంతరం ప్రక్రియ. నిజానికి కేసీఆర్ గారి హయాంలో చాలా మంచి పనులు జరిగాయి. మీరు ఇంకా బాగా పేరు తెచ్చుకునే ప్రయత్నం చేయండి. అంత మాత్రాన పదేండ్లు ఏమి చేయలేదంటే, 56 ఏండ్లలో మీరు బాగా ఉద్ధరించి బాగా చేసి ఇస్తే మేము ఖరాబ్ చేసినట్లా?

7.00 రా.

అప్పుడు ఉన్నది కూడా కాంగ్రెస్ పార్టీనే.

అధ్యక్షా, కొన్ని పాయింట్స్ చెబుతున్నాను. 1971 నుంచి 2014 వరకు, 1971 అని ఎందుకంటున్నానంటే 1971లో మొదటి రెసిడెన్షియల్ పాఠశాలను గౌరవనీయులు పి.వి నరసింహారావు గారు సర్వేల్‌లో పెట్టారు. అప్పటి నుంచి యుగం మొదలైంది. 1971 నుంచి 2014 వరకు 43 సంవత్సరాల్లో రాష్ట్రంలో 203 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ కాలంలో 819 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. అంటే 56 సంవత్సరాల మీ పాలనలో మీరు పెట్టినవి 203 అయితే, పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో 819 గురుకులాలు పెట్టాము. ఆ రోజు గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య దాదాపు రెండు నుండి మూడు లక్షలుంటే ఈ రోజు దాదాపు ఎనిమిది నుండి పది లక్షలు పెరిగిందంటే అది బీఆర్ఎస్ పార్టీ చేసిన కృషి. ఆ రోజు హాస్టళ్ళల్లో కొలిచి అన్నం పెట్టేవాళ్ళు. దొడ్డు బియ్యంతో, నూకల బియ్యంతో, ముద్ద అన్నము కొలిచి పిల్లలకు అన్నం పెడితే, కేసీఆర్ గారు రేపటి భావి భారత పౌరులకు కొలిచి అన్నం పెడతారా అని చెప్పి సన్న బియ్యంతో, పాత బియ్యంతో కడుపు నిండా అన్నం పెట్టిన ఒకే ఒక రాష్ట్రం భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం.

అధ్యక్షా, అదే విధంగా ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ విషయానికి వస్తే, ఈ భారత దేశంలో గిరిజన పిల్లలు, దళిత పిల్లలు, బిసి పిల్లలు, మైనారిటీ పిల్లలకు ఓసీల లాగా, ధనికుల లాగా విదేశాల్లో ఉన్నత విద్య చదవాలని అప్పు లేకుండా, మళ్ళీ కట్టేది లేకుండా 20లక్షల నగదు డబ్బిచ్చి గిరిజన, దళిత , బిసి పిల్లలని చదివించిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షా.

అదే విధంగా మెడికల్ కాలేజీల గురించి ఈ రోజు గర్వంగా చెబుతున్నాను. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రతి లక్ష జనాభాకు అతి ఎక్కువ ఎంబిబిఎస్ సీట్లు ఉన్న రాష్ట్రం ఈరోజు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రమంటే అది కేసీఆర్ గారి ఘనతే. మేమొచ్చిన నాడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలుంటే ఈ రోజు 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో దేశంలో ప్రథమ

స్థానంలో నిలిపినమంటే అది కేసీఆర్ గారు, బీఆర్ఎస్ పార్టీనే అధ్యక్షా.

అదే విధంగా ఇంగ్లీష్ మీడియం విషయానికి వస్తే, ప్రపంచంతో పోటి పడాలంటే మన పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవాలని ఈ రాష్ట్రంలో అన్ని పాఠశాలలను కూడా ఇంగ్లీష్ మీడియంలోకి మార్చి ఉత్తమమైన పిల్లల్ని తయారు చేసే కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ చేపట్టింది అధ్యక్షా. స్కూల్స్ బాగు చేయాలని 9వేల కోట్ల రూపాయలతో "మన ఊరు-మన బడి" కార్యక్రమాన్ని ప్రారంభించి ఆల్‌మోస్ట్ 1000 పాఠశాలలను పూర్తి చేసి ప్రారంభించాము. దాన్ని మీరు కొనసాగించండి, లేదు పేరు మార్చుకుంటే మార్చండి కానీ వాళ్ళకు బిల్లులు ఇవ్వక, ఆ పని ఆగిపోయింది, దాన్ని పూర్తి చేసే ప్రయత్నం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా ఈ రోజు సమస్య ఏంటంటే, ఇలా చెప్పితే ఇంకా మా ప్రభుత్వం చేసినవి చాలా ఉన్నాయి. నిజానికి కొంత మంది మిత్రులు కేజీ టూ పీజీ గురించి కూడా మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని గురుకుల పాఠశాలలని జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశాము. 83 గురుకుల డిగ్రి కాలేజీలు పెట్టాము. 5 గురుకుల పీజీ కాలేజీలు పెట్టాము. 4 గురుకుల లా కాలేజీలు కూడా ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టింది. ఇంత కన్నా బాగా చేస్తే చేయండి.

నేను 21 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నాను. 15 సంవత్సరాలు ప్రతి న్యూ ఇయర్‌కు 31వ తేది నైట్ ఒక ఎస్సీ హాస్టల్‌లో అన్నం తిని అక్కడే ఎస్సీ పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యేను నేను. 15 సంవత్సరాలు వెళ్ళాను. అధ్యక్షా, నిన్న గాక మొన్న గత వారం కూడా సిద్ధిపేటలోని ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్‌కు వెళ్ళి పిల్లలతో భోజనం చేశాను. ఆరోజు అక్కడున్న వార్డెన్స్ ఆరు నెలల నుంచి మెస్ బిల్లులు రాలేదని నాకు చెప్పారు. అధ్యక్షా, ఆ రోజు నేను మాట్లాడిన తదుపరి రోజు నాలుగు నెలల బిల్లులు పడ్డాయి. ఆ వార్డెన్ పేరు మల్లేశం. ఈ రోజు కూడా ఫోన్ చేసి మాట్లాడాను. ఏమి మల్లేశం అన్ని వచ్చినాయా అని అడిగితే సార్ ఇంకా రెండు నెలల మెస్ బిల్లు పెండింగ్ ఉంది అన్నాడు. ఇంకా రెండు నెలల కాస్మెటిక్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయి, పిల్లలకు ట్యూషన్ చెప్పే టీచర్లకు ఆరు నెలల నుంచి జీతాలు రావడం లేదు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎనిమిది నెలల నుంచి జీతాలు రాలేదని ఆ వార్డెన్ చెప్పారు. నేను వారం క్రింద పోయి సిద్ధిపేట ఇంటిగ్రెటెడ్ హాస్టల్‌లో భోజనం చేసి వచ్చాను. నేను అబద్దాలు చెప్పడం లేదు, వేగ్‌గా ఆరోపణలు చేయడం లేదు. ముఖ్యమంత్రి గారెమో గ్రీన్ ఛానెల్, గ్రీన్ ఛానెల్ అనలు హాస్టళ్ళకు రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఒక్కపైసా ఆగదని చెబుతారు. ఇప్పుడు ఎవరి మాట నమ్మాలి. ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుంది. దయచేసి మీరు ఆలోచించండి. ఈరోజు ఇంత ముఖ్యమైన అంశం మీద మనం మాట్లాడుతున్నాం. ఈ రోజు పివి నరసింహా రావు గారు ప్రారంభించిన మొట్టమొదటి రెసిడెన్షియల్ స్కూల్ సర్వేల్‌లో ఈ రోజు పిల్లలతో వంట వండిస్తే ఆ పిల్లవాడి (ఎనిమిదవ తరగతి విద్యార్థి) మీద వేడి వేడి నూనె ఆ అబ్బాయి కాళ్ళ మీద పడి కాళ్లు కమిలిపోయాయి(కొన్ని ప్రింట్ తీసిన పేపర్స్ చూపించారు). హాస్పటల్‌లో జాయిన్ అయ్యాడు. మీరేమో మేము హాస్టళ్ళకు వెళ్ళాము, బాగా చేస్తున్నాము, మా ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు అని అంటారు. సర్వేల్‌లో స్కూల్ ఈ రోజు ఉదయం 9.00 గంటలకు ఎనిమిదవ తరగతి విద్యార్థితో వంట వండిస్తే ఆ పిల్లవాడి మీద నూనె పడి రెండు కాళ్ళు కాలి పోయాయి అధ్యక్షా. పరిస్థితి ఏ రకంగా ఉందో మీరు ఆలోచించండి. ఈ రోజు ఇంకొక సంఘటన. కోరుట్ల నియోజవర్గం, పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇప్పటికే నలుగురు పిల్లలకు పాము కరిచింది. ఇద్దరు పిల్లలు చనిపోయారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు అక్కడకు పోయి వచ్చారు. మళ్ళీ ఈ రోజు ఐదవ విద్యార్థికి (ఆ అబ్బాయి పేరు అఖిల్) మరలా ఈ రోజు పాము కరిచింది. ఇంత మనం మాట్లాడుతున్నాం. ఒక గురుకుల పాఠశాలలోనేమో వేడి వేడి

నూనె పడి పిల్లవాడి కాళ్ళు కాలిపోయాయి. పిల్లవానితో వంట వండిస్తారా? అంటే is it not the failure of your Government? నాలుగు సార్లు పాము కాటుకు గురై, ఇద్దరు పిల్లలు చనిపోయినా రెసిడెన్షియల్ స్కూల్‌లో మీ నుంచి చర్యలు లేవు గనుక ఈ రోజు మరలా పాము కాటుకు గురయ్యారు. ప్రభుత్వం పట్టించుకోలేదు గనుక సమస్యలు పునరావృతం అవుతున్నాయనడానికి ఇది ఉదాహరణతో మీకు చెబుతున్నాను అధ్యక్షా.

మా ప్రభుత్వంలో సమస్యలు రాలేదని కాదు. ఆ రోజు సంవత్సరానికి దాదాపు మూడు నుంచి నాలుగు వందల మంది పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయితే ఈ రోజు వేల సంఖ్యలో ఫుడ్ పాయిజన్ అవుతుంది. అసలు సమస్య జరగని రోజే లేదు. (కొని పేపర్ క్లిప్పింగ్స్ చూపించారు) ఇక్కడ చూడండి అధ్యక్షా, సాంబార్‌లో ఎలుక, గురుకులంలో ఎలుకల కలకలం, విద్యార్థికి పాము కాటు ఇలా చెప్పుకుంటూ పోతే వంద ఉన్నాయి. I dont want to go into that. నేను సిన్సియర్‌గా మిమ్మల్ని కోరేది ఏంటంటే ఇప్పటికైనా మీ కలెక్టర్లను బాధ్యులను చేయండి, చిన్న జిల్లాలు అయ్యాయి. ఇద్దరిద్దరు అడిషనల్ కలెక్టర్లు ఉన్నారు. మీ ప్రభుత్వం నుంచి మంత్రులు లేరు. సమస్య ఏమైంది. ఎస్సీ శాఖ ముఖ్యమంత్రి దగ్గరనే, ఎస్టీ శాఖ ముఖ్యమంత్రి దగ్గరనే, మైనారిటి శాఖ ముఖ్యమంత్రి దగ్గరనే ఉన్నాయి. ముఖ్యమంత్రి గారికి సమయం లేక డిపార్టుమెంట్ మీద దృష్టి పెట్టక సమస్యలు తీవ్రమవుతున్నాయి. అది మీ ఇంటర్నల్ మ్యాటర్. ఎడాది అయ్యింది, ఎందుకు కేబినెట్ ఎక్స్‌పాన్షన్ చేసుకోలేకపోతున్నారో, చాలా మంది టాలెంట్ ఉన్న వాళ్ళు ఉన్నారు. I will leave it to you. కానీ ముఖ్యమంత్రి గారిన్నా చేయమనండి. మరి ప్రతి రోజు ఈ సమస్యలేంటి. దయచేసి ఆలోచన చేయండి.

అధ్యక్షా, మెస్ ఛార్జీల విషయానికి వస్తే, కొత్తగా మెస్ బిల్లులు పెంచారు. మా ప్రభుత్వంలో కూడా 2018లో పెంచాము. మీరు పెంచారు సంతోషం. కానీ దానిలో చిన్న డిస్టబెన్స్ ఉన్నది. మీరు పోస్ట్ మెట్రిక్, కాలేజీ పిల్లలకు 2,100 రూపాయలు పెట్టారు. ప్రీ మెట్రిక్ 1,400 రూపాయలు పెట్టారు. అందరికీ కామన్ మెనూ అంటే హాస్టల్ వార్డెన్లు చెప్పేది ఏంటంటే, అసలు ఇడ్లీ చేసే వంట సామానే మా దగ్గర ఉండదు. చపాతీ చేసే వంట సామానే మా దగ్గర ఉండదు అని చెప్పారు. ముందు దాని మీద దృష్టి పెట్టండి. ఒక గురుకుల పాఠశాల ఉంటే జూనియర్ కాలేజీ దాకా ఉంటే మెనూలో కొంత 2,100 రూపాయలు, కొంత 1,400 రూపాయలు వస్తే వ్యానేజ్ చేసి మేము మెనూ ఇవ్వగలుగుతాము. కేవలం పదవ తరగతి వరకు ఉండే దానిలో వంట సామాను లేదు, ఇది మేనేజ్ చేయడం కష్టం, అయితే కొంచెం జాగ్రత్తగా ఆలోచించి పెంచాలని చెప్పి వాళ్ళు చెప్పడం జరుగుతోంది.

ఇకపోతే అధ్యక్షా, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సంవత్సరానికి దాదాపు మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు ఎస్సీ, బీసీ హాస్టళ్ళకు మెయింటనెన్స్‌కి ఇచ్చే వాళ్ళము. బుగ్గలు పోయినా, సున్నం వేయాలన్నా, డోర్లు పోయినా వాడుకోవడానికి ఇచ్చే వాళ్ళము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మెయింటనెన్స్ డబ్బు విడుదల కావడం లేదు. దాని మీద దృష్టి పెట్టాలని నేను సలహా ఇస్తున్నాను.

ఇకపోతే అధ్యక్షా, ఇప్పుడు చలికాలం వచ్చింది. గతంలో బిసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ళలో స్వెటర్లు గానీ, బ్లాంకెట్లు గానీ వచ్చేవి. ఇప్పటికీ కొన్ని హాస్టళ్ళలో రాలేదు. కొన్ని డిపార్టుమెంట్లలో వచ్చాయి, కొన్నింటిలో రాలేదు. నేను మొన్న హాస్టల్‌కు పోతే పిల్లలు చెప్పారు, సార్, ప్రతి సంవత్సరం మన ప్రభుత్వంలో ప్లేట్, గ్లాస్, స్పూన్, కటోరా వంటివన్నీ వచ్చేవి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాలేదన్న విషయం చెప్పారు. రెవ్యూ చేయండి. రాకపోతే ఏ హాస్టళ్ళలో రాలేదో వాళ్ళకు ఇప్పించండని చెప్పి నేను కోరుతున్నాను. మొన్న మిట్టపల్లి ఎస్సీ గురుకుల పాఠశాలకు వెళ్ళాను. అక్కడ ఆడపిల్లలు ఉన్నారు. ఈ సంవత్సరం రావాల్సిన నాలుగు జతల బట్టలు

ఇంకా రాలేదు సార్, మాకు బట్టలు ఇప్పించండి, విద్యా సంవత్సరం అయిపోతుందని చెప్పారు. ఎస్సీ గురుకుల పాఠశాలలో బట్టలు రాలేదన్న విషయం పిల్లలు మాకు చెప్పడం జరుగుతోంది. These are the issues. మనమేదో భేషజాలకు పోవాల్సిన అవసరం లేదు. మాకన్న మంచిగా చెస్తామన్న మీరు కనీసం మేము చేసిన దాన్ని కూడా కొనసాగించలేక పోతున్నారన్నదే మా ఆవేదన అధ్యక్షా.

సరే మిడ్‌డే మీల్స్ విషయానికి వస్తే ఈరోజు కూడా ప్రభుత్వం కోడిగుడ్డుకు ఇచ్చే ధర ఐదు రూపాయలే ఉన్నది. ఆ కోడి గుడ్డు బిల్లు కూడా నేను క్రాస్‌చెక్ చేసుకొని బయటకు పోయి ఫోన్ మాట్లాడి చెబుతున్నాను. జూన్‌లో స్కూల్స్ మొదలైతే మనం డిసెంబర్‌లో ఉన్నాము. ఇప్పటి వరకు కోడిగుడ్డు బిల్లులు ఎక్కడ కూడా చెల్లింలేదు. ఆరు నెలల నుంచి కోడిగుడ్డు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మార్కెట్‌లో ఒకటి ఏడు రూపాయలు ఉంది. ప్రభుత్వం ఐదు రూపాయలు ఇస్తున్నది. వారం మూడు సార్లు కోడిగుడ్డు ఇవ్వమంటే వాళ్ళు రెండు సార్లు ఇస్తున్నారు, ఒక సారి ఎగరగొడుతున్నారు. వాళ్ళది కూడా తప్పు లేదు. కాబట్టి మెస్ ఛార్జీలు పెంచినట్లు కోడిగుడ్డు ధర కూడా ఐదు రూపాయల నుంచి ఏడు రూపాయలకు పెంచాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. This is a practical issue. ఇకపోతే చాలా చోట్ల ఆడపిల్లలు చలి కాలంలో చల్ల నీళ్ళతో స్నానం చేయలేరని సోలార్ ప్యానెల్స్ పెట్టించాము.

7.10 రా. నేను మొన్న కొన్ని హాస్టల్స్‌కి వెళితే .. సార్, కోతులు వచ్చి సోలార్ ప్యానల్స్‌ను డిస్టర్బ్ చేసున్నాయి, ఎంత రిపేర్ చేసినా ఉండడం లేదని, గీజర్స్ పెట్టించే ఆలోచన చేయమని అడుగుతున్నారు. కనీసం బాలికల హాస్టల్స్ వరకైనా వాటర్ హీటర్స్ పెట్టి ఆడపిల్లలు వేడినీళ్లతో స్నానం చేసే విధంగా ఒక ప్రయత్నం చేయమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిడ్‌డే మీల్స్‌లో కూడా సెప్టెంబర్ వరకు బిల్స్ ఇచ్చారు. అక్టోబర్, నవంబర్ రెండు నెలల మిడ్ డే మీల్స్ బిల్స్ పెండింగులో ఉన్నాయి. అదేవిధంగా వంట వండే వాళ్లకు కూడా.. ఎవరైతే అన్నం వండిపెడుతున్నారో వాళ్ల జీతాలు కూడా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. శ్రీధర్‌బాబుగారూ దబాయించకండి, దండం పెడతాను. ఇప్పుడే బీజేపీ ఎమ్మెల్యేగారు మీకు ఒక బిరుదు ఇచ్చారు. the most intellectual Minister of this Cabinet అని మా రాకేష్ రెడ్డిగారు బిరుదు ఇచ్చారు. అందుకైనా నన్ను వదిలేయండి. నేను మిమ్మల్ని తిడుతున్నానా? సలహాలు ఇస్తున్నాను. కొంచెం ఆగండి. సైగ చేయకండి. అధ్యక్షా, నేను ఇంత మంచిగా చెబుతున్నాను. తిట్టేవి చాలా ఉన్నాయి కానీ ఈ రోజు నేను తిట్టడం లేదు. ఏదో పిల్లలకు మంచిగ కావాలనీ.. 12లక్షల మంది పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నేను ప్రాక్టికల్‌గా మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాను.

బ్రేక్ ఫాస్ట్ స్కీమ్– ఉదయం బ్రేక్ ఫాస్ట్‌ను కూడా పిల్లలకు పెడితే బాగుంటుంది. చాలామంది తల్లిదండ్రులు పొద్దున వ్యవసాయ పనులకు వెళ్లడం వల్ల ఆ పిల్లలు పొద్దున పూట తినకుండా వస్తున్నారు. రక్తహీనత పెరుగుతున్నది. పిల్లలు వీక్‌గా ఉంటున్నారని బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ మొదలపెట్టాము. దయచేసి ఆ బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను కూడా కొనసాగించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంటర్మీడియట్ వాళ్లకు కూడా మధ్యాహ్న భోజనం ఆలోచన ఉండేది. ఇంటర్మీడియట్‌లో రోజురోజుకు డ్రాపవుట్స్ పెరుగుతున్నాయని మీరు గమనించి లెక్క తెప్పించండి. year on year ఇంటర్మీడియట్ కాలేజీలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తున్నది. అక్కడ కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించి పిల్లలను ఇంకా బాగా చదివించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు అన్నాను కదా మా Intellectual Minister of the Cabinet. వారే పాపం చాలా కష్టపడి అభయహస్తం మేనిఫేస్టో రాశారు. వారే దీనికి ఛైర్మన్. ఎంతో కష్టపడినందుకు వారి కష్టానికి నేను వారిని అభినందిస్తున్నాను. విద్యాశాఖకు సంబంధించి ఆ మేనిఫెస్టోలో ఏమి చెప్పారో ఒకసారి గుర్తు

చేసి ప్రభుత్వాన్ని వీలైనంత త్వరగా చేయాలని కోరుతున్నాను. విద్యార్థి భరోసా కార్డు క్రింద రూ.5లక్షలు వంద రోజుల్లో ఇస్తామన్నారు. 365 రోజులైంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, దయచేసి మేనిఫెస్టో పైన చర్చ పెట్టండి. అందులో మాట్లాడుదాము. ఈ రోజు ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన అంశంపై, ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితులపై మేము తీసుకునే చర్యలపై ఇప్పుడు సీతక్కగారు సవివరంగా వివరించారు. మేనిఫెస్టో మీద చర్చ పెట్టమంటే పెడదాము. వాళ్లు మేనిఫెస్టోలో పది సంవత్సరాలు ఏమి చేశారనేది వాళ్లు చెబుతారు, మేము కూడా చెబుతాము. సంవత్సరంలో మేము ఏమి చేశామో చెబుతాము. ఇంకా నాలుగు సంవత్సరాలలో పూర్తి స్థాయిలో అమలు చేసే కార్యక్రమం కూడా చేస్తాము. మేము ప్రజలకు జవాబుదారితనంగా ఉన్నాము. ఇవాళ కాకుంటే రేపు సమయం తీసుకొని మేనిఫెస్టోలో పెట్టిన అలాగే విద్యాశాఖకు సంబంధించిన అన్ని అంశాలను అమలులోకి తీసుకొచ్చే కార్యక్రమం చేస్తాము. దిగులు పడవద్దని హరీష్‌రావుగారికి చెబుతున్నాను. ఎందుకంటే ఇది మా బాధ్యత , ఆ బాధ్యత భాగంలోనే ముందుకు వెళుతాము. అధ్యక్షా, మీరు వారికి ఇంతసేపు సమయం ఇస్తే ఎలా? అధికారపార్టీ సభ్యులు చాలా మంది చెప్పారు. 25నిమిషాల సమయం హరీష్‌రావు గారికి ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేను మాట్లాడింది పదినిమిషాలు, మా శ్రీధరన్న ఇంటలెక్చువల్ మినిస్టర్ గారు 25నిమిషాలని అన్నారు. ఆ 25నిమిషాలు సమయం ఇవ్వండి చాలు. లెక్క పెట్టండి నేను 25 నిమిషాల కంటే ఒక్క సెకండ్ ఎక్కువ మాట్లాడను. నేను కోరేదేమంటే, స్కూళ్లు బాగుపడాలంటే మూలాలు అర్థం కావాలి. నేడు హాస్టల్స్‌లో బేసిక్‌గా ఎందుకు సమస్య వచ్చింటే, మెస్ బిల్లులు ఇవ్వకపోవడం వల్ల సమయానికి బిల్లులు రిలీజ్ చేయకపోవడం వల్ల ఫుడ్ క్వాలిటీ దెబ్బతిన్నది. దయచేసి మీరు గ్రీన్ ఛానల్ అని చెప్పారు కదా దాన్ని ఎన్‌షూర్ చేయండి. తప్పకుండా క్వాలిటీ ఇంప్రూవ్ అవుతుంది. అడిషనల్ కలెక్టర్లు ఇద్దరిద్దరు ఉన్నారు. వర్క్ డివైడ్ చేయండి. వాళ్లను వెళ్లమని చెప్పండి. రెగ్యులర్ విజిట్స్‌కు కలెక్టర్‌గారు, జిల్లా అడ్మినిస్ట్రేషన్ వెళితే తప్పకుండా దీన్ని ఇంప్రూవ్ చేసే అవకాశం ఉంటుంది. ఈరోజు బాధకలిగేదేమంటే సర్వశిక్ష అభియాన్‌కు సంబంధించిన 19వేల ఉద్యోగులు డిసెంబర్ 9వ తేదీ నుంచి వాళ్లు పూర్తిగా సమ్మె చేస్తున్నారు. 100 శాతం సమ్మె చేస్తున్నారు. అదేవిధంగా ITDA లో పని చేసే వేలాది మంది సిఆర్‌టి టీచర్లు సమ్మె చేస్తున్నారు. మీరు అర్థం చేసుకోండి. ఇప్పుడు వాళ్లు సమ్మె చేస్తే అక్కడ జరిగేదేంటి.. చదువు చెప్పే ఉపాధ్యాయులు లేరు.15 రోజులైపోయి స్కూళ్లు మూతపడే పరిస్థితి వచ్చింది. వాళ్లతో చర్చించి ఆ సమస్యను పరిష్కారం చేయండి. గతంలో ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే,వరంగల్ జిల్లాలో ఏకశిల పార్కువద్ద మాట్లాడుతూ ఆ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మా ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లో మిమ్మల్ని సెక్రటేరియట్‌కు పిలుస్తాం, చాయ్ తాగినంత సేపట్లో మీ ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. నెల పోయి 12 నెలలు అవుతున్నది. రోజూ చాయ్ తాగుతున్నారు, మా చాయ్ ఎందుకు గుర్తుకురావడం లేదు, మమ్మల్ని ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారని ఆ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు బాధపడుతున్నారు. దయచేసి వారికి ఇచ్చిన మాటను నిలుపుకోవాలని కోరుతున్నాను. సిఆర్‌టి టీచర్‌ను కూడా రెగ్యులరైజ్ చేస్తామని గతంలో హామీ ఇచ్చారు. వారు ఇప్పుడు నిరవధిక సమ్మెలో ఉన్నారు వారిని పిలిచి మాట్లాడి వాళ్లను సమ్మె విరమింపచేసి రెగ్యులరైజ్ చేయించండని కోరుతున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో పదేపదే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. గత ప్రభుత్వం

ఇవ్వలేదని అంటున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాడు 2014-15 సంవత్సరంలో రూ. 2,350 కోట్లు గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను మా ప్రభుత్వం చెల్లించింది. భేషజాలకు పోకుండా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దయచేసి ఆ ఫీజు రియంబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేసి పిల్లల భవిష్యత్తు కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

గెస్ట్ లెక్చరర్లకు, పార్ట్‌టైం లెక్చరర్లకు జీతాలు రూ.42వేలు, రూ. 50 వేలు చేస్తామని మీ మేనిఫెస్టోలో పెట్టారు. పరిస్థితి ఏమంటే పెంచుడు మాట దేవుడెరుగు. ఆరు నెలలు నుంచి గెస్ట్ లెక్చరర్లకు, కాంట్రాక్ట్ లెక్చరర్లకు జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఆ జీతాలు విడుదల చేయండి. ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు పెంచండని మీ ద్వారా కోరుతున్నాను.

మిడ్ డే మీల్ వర్కర్స్‌కు మీరు రూ.10 వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. అసలు జీతం రావడం లేదు. పది వేల రూపాయలు పెంచండి. బకాయిలు విడుదల చేయండని కోరుతున్నాను.

మరో ముఖ్యమైన విషయమేమంటే, మేము గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కూళ్లు మూతపడుతున్నాయి, ప్రభుత్వం స్కూళ్లు మూసివేస్తున్నదని మా మీద ఆరోపణలు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1913 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. దయచేసి మీరు ఆ స్కూళ్లను తెరిపించండి. 1831 ప్రైమరీ స్కూల్స్ మూతపడ్డాయి. 49 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ మూతపడ్డాయి. 33 హైస్కూల్స్ మూతపడ్డాయి. మీరు ఆరోజు పెద్దపెద్ద మాటలు చెప్పారు ఈరోజు స్కూళ్లు మూతపడుతున్నాయి. దయచేసి 1913 స్కూళ్లల్లో పిల్లలని చేర్పించండి. అక్కడ టీచర్లను నియమించండి. అవసరమైతే స్థానిక ప్రజలతో ప్రజాప్రతినిధులతో చర్చించి ఆ స్కూళ్లను తెరిపించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బాధకలిగేదేమంటే, బడిలోనో, అమ్మఒడిలోనో ఉండాల్సిన పిల్లలు నేడు ఆసుపత్రుల పాలవుతున్నారు. నేడు పిల్లల ప్రాణాలు పోతున్నాయి. వెంటిలేటర్ల మీద పిల్లలు ఉన్న పరిస్థితి చాలా బాధాకరం. ఖమ్మంలో ఎలుకలు కొరికి ఆసుపత్రిలో పిల్లలు ఉన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో పిల్లలు విష ఆహారంతో ఆసుపత్రిలో ఉన్నారు. నేడు కోరుట్లలో పాము కాటు వల్ల పిల్లలు ఆసుపత్రిలో ఉన్నారు. సర్వేల్‌లో వేడివేడి నూనె కాళ్ల మీద పడి పిల్లలు ఆసుపత్రుల్లో ఉన్నారు. నేను ఈ నిమిషానికి ఉన్న పరిస్థితిని చెబుతున్నాను. నేను ఎప్పుడో జరిగింది చెప్పడం లేదు. ఇక్కడ మనం చర్చిస్తున్నాము. అక్కడ పిల్లలు ఆసుపత్రుల్లో ఉన్నారు. దయచేసి రెవ్యూ చేయండి. సిచ్యువేషన్‌ను ఇంప్రూవ్ చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గౌరవనీయులు సీతక్కగారు చనిపోయిన విద్యార్థుల వివరాలు పంపమని ఇందాక అడిగారు. 54మంది పిల్లలు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకుల హాస్టళ్లలో ఉండే పిల్లలు పాముకాటు, కరెంటు షాకు, విష ఆహారం వల్ల చనిపోయారు.ఈ లిస్టు గౌరవ మంత్రిగారికి పంపిస్తున్నాను. వాళ్లను మానవతా దృక్పథంతో 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాను.

7.20 రా. | శ్రీ పొన్నం ప్రభాకర్:– అధ్యక్షా, తప్పకుండా వారి పది సంవత్సరాల కాలంలో ఎవరైనా చనిపోయినప్పుడు వారికి రూపాయి ఏమైనా ఇస్తే, మేము మార్పు చేసే ప్రయత్నం చేస్తాం. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, గత 56 సంవత్సరాల్లో ఏమి చేశారని అడుగుతున్నారు. అప్పుడు ఏమి కాలేదనే తెలంగాణ కావాలని కొట్లాడాము కదా. అప్పుడు వివక్షకు గురవుతున్నాము కాబట్టే, అనేక సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని ఈరోజు తెలంగాణ ఏర్పాటు చేసుకున్నాము.

దాని తరువాత కూడా మళ్లీ ఆడికే పోయి మాట్లాడితే ఎలా? తెలంగాణ వచ్చినాక ఏమైందో చెప్పండి? తెలంగాణ వచ్చినాక ఏమైందని అడిగితే, ఊరికే 56 సంవత్సరాలని

మాట్లాడుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గతంలో ఉన్నటువంటి హాస్టళ్లను మాడిఫై చేసి గురుకులాలు ఏర్పాటు చేశారు. ఇంతకుముందు గౌరవ సభ్యులు హరీష్ రావు గారు సభను తప్పుదోవ పట్టిస్తూ 2014 నాటికి 200 గురుకులాలు ఉండేవని చెబుతున్నారు. ఇంకో సభ్యుడు మాట్లాడుతూ 19 ఉన్నాయని చెబుతున్నారు, రికార్డు తీయమనండి.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

దాని తరువాత జగద్గిరి గుట్ట.....

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ గంగుల కమలాకర్ మరియు ఇతర సభ్యుల నుండి అంతరాయం) మాట్లాడు(సభ్యులు గంగుల కమలాకర్‌ను ఉద్దేశించి), మైకు తీసుకొని మాట్లాడు, ఏయ్... మైకు తీసుకొని మాట్లాడు. దొడ్డుగా ఉన్నానని బాగా ఉంటే, ఆకారం అనుకుంటున్నావా? మైకు తీసుకొని మాట్లాడమను అధ్యక్షా. అప్పటినుండి చూస్తున్నాను, ఏమనుకుంటున్నాడు. దొడ్డుంటే భయపడుతాను అనుకుంటున్నాడా? భయపడేది ఏమి లేదు. నేను హరీష్ రావు గారిని అడుగుతున్నాను. ఏం మొదటి సభ్యులైతే మాట్లాడరా? చిల్లర, చిల్లరగా మాట్లాడుతున్నాడు, పిచి పిచ్చి. ఆయన అన్నడు కాబట్టి నేను అంటున్నాను. నన్ను అన్నడు, ఆ మాట. నేను ఏమన్నా.. వారు తప్పు చెప్పారు. ఈరోజు అక్కడి మిలటరీ పాఠశాలకు సంబంధించి బి.బి. నగర్‌లో మూసేశారని అన్నారు. అది తప్పు, దానిని జగద్గిరి గుట్టకు మార్చాము. గౌరవ సభ్యులని ఇప్పుడు రమ్మంటున్నాము. మొదటిసారి సభ్యులు అని.. దయచేసి అర్థం చేసుకోండి. నేను మళ్లీ చెబుతున్నాను. నేను ఒక విద్యార్థి నాయకుడిని. మా ప్రభుత్వం కాంగ్రెస్. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం కోసం ఆలోచన చేస్తుంది. నేను ఒక బి.సి. బిడ్డను. నేనేమి ధనవంతుల ఇండ్లల్లో, బంగారు స్పూన్లతో పుట్టలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివాము. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల ఇబ్బందులు మాకు తెలుసు. మా ప్రభుత్వంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు, సహచర కేబినెట్ మంత్రులం అంతా కలసి వీటిని మార్చాలని ప్రభుత్వం ఏర్పడగానే అనుకున్నాము. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ, అమ్మ ఆదర్శ పాఠశాలలు ప్రారంభించి మెస్ చార్జీలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నాము. రైట్.. వారు బాధ్యతగల ప్రతిపక్షంగా, మొన్న పది సంవత్సరాలు అధికారంలో ఉన్నవారు, వారు చేసినదానికి ఇప్పుడు మార్పు జరిగి తప్పు జరిగితే నిర్మాణాత్మకంగా సలహా ఇస్తే తీసుకుంటాము. కానీ, పొద్దున లేస్తే మొదటి నెల నుండే విమర్శలు. ఇప్పుడే ఖమ్మం కలెక్టర్ గారికి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ చేసి ఆదేశించడం జరిగింది. బీఆర్ఎస్ నాయకులు ఏమి చెబుతున్నారు.. అక్కడ ఎలుక కరిసింది, పదిహేను సార్లు కరిసింది అని చెబుతున్నారు. వాళ్లకు సంబంధించిన ప్రైవేట్ ఆసుపత్రిలో పెట్టి తప్పుడు మెడికల్ రిపోర్ట్ ఇచ్చారు. ఇప్పుడే ఆదేశించడం జరిగింది. మెడికల్ టెస్ట్ చేసించి రిపోర్ట్ ఇవ్వమని చెప్పాము. రిపోర్ట్ రాగానే దానిని సభలో పెడుతాము. తప్పుడు మాట్లాడిన వారిపై చర్య తీసుకోవాలి అధ్యక్షా.

ఒకరు మాట్లాడుతూ, ఆసుపత్రికి వెళ్లలేదని అంటారు. దురదృష్టకరమైన సంఘటనలు జరగవద్దని కోరుకుందాం. జిల్లా కలెక్టర్ల, ఎస్పీల సమావేశంలో గౌరవ జిల్లా కలెక్టర్ల, ఎస్పీల బాధ్యత అని ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఫుడ్‌కి సంబంధించిన కమిటీలు వేశాం. మేము కూడా తిరుగుతున్నాము. వారి సిద్ధిపేటలోని కోఆర్ నగర్‌లోని గురుకులానికి కూడా వెళ్లి వచ్చాం. ఈరోజు మేము మా బాధ్యత నిర్వహిస్తున్నాము. పది సంవత్సరాల్లో చాలా గురుకులాలు ఇచ్చినట్లుగా వారు చెబుతున్నారు. మా దగ్గర కరీంనగర్‌లో గురుకులం పెట్టారని చెబుతున్నారు. కానీ, వారికి అకామిడేషన్ లేక అలుగునూరు పాఠశాలలో పిల్లలందరినీ ఇరికించి నడుపుతున్నారు. పదేండ్లల్లో ఒక స్వంత భవనం ఎందుకు నిర్మించలేదు. వాళ్లు నియోజకవర్గానికి ఒకటి ఇచ్చామని అంటున్నారు. నా నియోజకవర్గంలోని సైదాపూర్ పాఠశాల హుజూరాబాద్‌లో నడుస్తోంది. నా హుజూరాబాద్‌కి ఇచ్చినటువంటి పాఠశాల వర్గల్‌లో నడుస్తోంది. మొన్న క్రీడా

పోటీలు జరిగినప్పుడు నన్ను గెస్ట్‌గా పిలవడం జరిగింది. అప్పుడు పరిశీలిస్తే ఓల్డ్ సిటీ పాఠశాల వర్గల్‌లో నడుస్తోంది. ఓల్డ్ సిటీలో ఉన్న పాఠశాలకి వెళ్లాలని టైమ్ చూస్తే, సార్ ఇక్కడ కాదు వర్గల్‌లో ఉందని అధికారులు చెప్పారు. మేము ఇది, పెట్టాం, అది పెట్టాం అని చెబుతున్నారు. ఒక స్వంత భవనం ఇచ్చే ఆలోచన చేశారా? వారు. మా ప్రభుత్వం ఎన్నికైన యాడాది లోపల ఇంటిగ్రేటెడ్ పేరు మీద 216 పాఠశాలలను ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. దానిని హర్శించే ప్రయత్నం చేయడం లేదు. ఆకారాలు పెద్దగా ఉండంగానే ఎంతసేపు వ్యక్తిగతంగా భయపెడుతానంటే ఎవరూ బయపడరు, డబ్బులుండంగానే భయపెడుతామంటే ఎవరు భయపడరు. ఇది ప్రజాస్వామ్యం. పేదోడు, దళితుడు, ఎస్సీ/బి.సి., గిరిజనులు అందరూ వస్తారు. అహంకారం పనికిరాదు. నేను మొదటిసారి ఎన్నికై వచ్చాను. హరీష్ రావు గారు కూడా మొదటిసారి ఎన్నిక కాగానే మంత్రి అయి వచ్చారు. ఆయనకు అవగాహన లేదంటే, నడుస్తదా అట్లా? మేమంటా డూప్లికేట్ పెప్పర్స్‌తో కొట్లాడామంటా. .

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

అన్నారు సార్, నేను అనలేదంటే.. నేను ఏమని అంటున్నానంటే, రాజావారు ఎవరు అంటే, ఎవరు సంకలెక్కారు.. నేను చెప్పే మాట. నేను మళ్లొక్కసారి ఈరోజు చెబుతున్నాను. గురుకులాలకు సంబంధించి, రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి మా ప్రభుత్వం అన్ని రకాల బాధ్యత తీసుకుంటుంది. ఇప్పుడు మేము అధికారంలో ఉన్నాము. వారు అధికారంలో ఉన్నప్పుడు గురుకులాలు పెడతామంటే మేము ఏమి అనలేదు. ప్రైవేట్ బంగ్లాలల్లో పెడితే మేము ఏమి అనలేదు. టిఆర్ఎస్ నాయకుల ఇండ్లల్లో పెట్టి కిరాయిలు ఎక్కువిస్తే మేము ఏమీ అనలేదు. మొన్న కిరాయి కట్టకపోతే తలుపులు వేసి బంద్ చేస్తామంటే, తోడ్కల్ తీస్తామని చెప్పాం. ఎందుకంటే, పిల్లలు ఉండే హాస్టళ్లు బంద్ చేయవద్దని. మేము కిరాయిలు కూడా ఇచ్చాం. 2004 నుండి 2014 వరకు గ్రీన్ ఛానల్ ఉండేది. కానీ, వారి పదేండ్లల్లో గ్రీన్ ఛానల్ తీసివేశారు. ఈరోజు మళ్లీ అడుగుతున్నారు.

మా ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. రాబోయే కాలంలో మెస్ ఛార్జీలు కానీ, అద్దె భవనాలకు సంబంధించి గానీ బకాయిలు లేకుండా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా వారందరికీ మనవి చేస్తున్నాను.

నిజంగానే ఈ ఏడాదిలో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే మాకు చెప్పండి. పదేండ్లల్లో చేసినవి మాత్రం గొప్పగా ఉన్నాయి. యాడాది అయింది, మీరు పనికే రారని మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? యాడాదిలో ఏదైనా పొరపాటు జరిగి, ఇంకా మంచి చేయాల్సి ఉంటే సలహా ఇవ్వండి. మంత్రిగా పనిచేసినప్పుడు వాటికి సంబంధించి ఒక్కనాడు కూడా ఖ్యాలే(సోయి) లేదు. ఈరోజు వచ్చి అవకాశం రాగానే ఏదో మాట్లాడితే ఎట్లా అధ్యక్షా. నేను మంత్రి అయినప్పటికీ కూడా, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలకు సంబంధించి సమస్యం చేసుకొని అన్ని రకాల సమీక్షలు చేసుకొంటూ రిక్రూట్‌మెంట్‌తోపాటుగా అన్ని రకాల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడకూడా వెనకకు పోతలేము. అన్ని రకాల సమస్యలు పరిష్కరించే దిశలో మేము ఉన్నాము. ఏవైనా జరగరాని సంఘటనలు జరిగి ఉంటే మీరూ, మేము వేరు కాదు. మనమంతా తెలంగాణ బిడ్డలం. వాళ్లను కాపాడుకుందాం. రండి, సలహాలు ఏమి ఇస్తారో ఇవ్వండి. చనిపోయిన విద్యార్థుల మీద, ఎవరిమీదనో నూనె వేయాలనో, అనారోగ్యంతో ఎవరో చనిపోవాలనో, ఎవరో ఆత్మహత్య చేసుకోవాలనో అనుకోము. అటువంటిది ఏదైనా ఉంటే, వారికి ధైర్యం ఇచ్చేవిధంగా సభలో చర్చ పెట్టి వారికి ఒక సందేశం ఇవ్వాలి. అక్కడ ఉండేటువంటి అమ్మాయిలు, అబ్బాయిలు వారి తలితండ్రులను వదిలిపెట్టి వారు హాస్టల్లో ఉంటున్నారు. వారికి మీరు, మేము కలిసి ఒక విశ్వాసం కల్పించి మంచిగా చదువుకోండని చెప్పాలి. తల్లితండ్రులకు దూరంగా ఉన్నా, ప్రభుత్వం తప్పు చేస్తే మేము అడుగుతాము, ప్రభుత్వం కరెక్ట్

చేస్తుందనే పద్ధతిలో ఉండాలి. కానీ, ఎంతసేపు బట్ట కాల్చి మీద పారేసి, ఏదో విమర్శ చేసి, అధికారులను అధైర్యపరచి ఇక్కడ మొత్తం వ్యవస్థ నడుస్తనేలేదు, అప్పుడు ఎవరెస్ట్‌లు ఎక్కుతా ఉంటే, ఇప్పుడు ఆసుపత్రి బెడ్‌లల్లో పడుతా ఉన్నారని అంటున్నారు. ఇవి ఏమి మాటలు అధ్యక్షా? దయచేసి ఇది మంచిది కాదు.

నేను కూడా బలహీన వర్గాల బిడ్డను. నేను నా ఆవేదనను మీద్వారా వ్యక్తం చేస్తున్నాను. నేనుగా నా వర్గానికి అన్యాయం చేసుకునేటువంటి పిచ్చిపని చేయను. ఎవరైనా చేసి ఉంటే, వారు పిచ్చోల్లా మంచోల్లా నాకు తెలియదు. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఆ మాటలు అనేటివి ఇక్కడ వాడనే వాడవద్దు. ఇటువంటి సాంప్రదాయం మంచిది కాదు. కానీ, అటువంటి సాంప్రదాయంలో మాట్లాడుతుంటే వాళ్ల పార్టీ చూసుకోవాలి. వాళ్ల పార్టీకి సంబంధించిన నాయకులకు కూడా చెబుతున్నాను. ఈరోజు సభా గౌరవాన్ని కాపాడటానికి.. మొదటిసారి సభ్యుడినే కావచ్చు. ఏ మాట అన్‌పార్లమెంటరీ మాట్లాడినా మీరు శాసన సభాపతిగా ఏ చర్య అయినా తీసుకోవచ్చు. నేను లోక్‌సభ సభ్యుడిగా పార్లమెంట్‌లో పని చేశాను. నేను మరొక్కసారి చెబుతున్నాను. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలతో పాటుగా జనరల్ గురుకులాలకు సంబంధించి కూడా. ఈరోజు మేము ఏమీ పెట్టలేదు అని అంటున్నారు, కాంగ్రెస్ ఏమీ చేయలేదు అని అంటున్నారు. కెజిబివిలు ఎవరు తెచ్చారు అధ్యక్షా? మోడల్ స్కూల్స్ ఎవరు తెచ్చారు అధ్యక్షా? కేంద్రీయ విద్యాలయాలు ఎవరు తెచ్చారు అధ్యక్షా? నవోదయ విద్యాలయాలు ఎవరు తెచ్చారు అధ్యక్షా? అన్ని వీళ్ల హయాంలోనే అయ్యాయా? పది సంవత్సరాల్లో కేవలం గురుకులాలు తెచ్చారు. వైస్ ఛాన్స్‌లర్స్‌ని వేయలేదు. టీచర్లను ఇవ్వలేదు, ప్రమోషన్లు లేవు. అకాడమిక్ మీద జరుగుతున్న సబ్జెక్ట్‌కు సంబంధించి సర్వశిక్ష అభియాన్ గురించి మాట్లాడితే తప్పు లేదు. నిన్ననే మా ఉప ముఖ్యమంత్రి గారు వారి అధికారులతో మాట్లాడారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అయినప్పటికీ కూడా వారికి న్యాయం జరగలేదు. వారి ఆందోళన తగ్గించి ఒక విశ్వాసం కలుగజేసే ప్రయత్నం చేస్తున్నాము. అనేక రకాలుగా సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. ఒకటే సంవత్సరంలో జాదూ మంత్రం ఓం అన్నట్లుగా... వెనకటికి వారెవరో మెజీషియన్స్ ఉండేవారు. అట్ల కాదు కదా అధ్యక్షా. పది నెలలుగా, వారు పది సంవత్సరాల్లో పెట్టిన బురద కడగడానికే సరిపోతుంది. వారు పెట్టినటువంటి బకాయిలను, వారు పెట్టినటువంటి అనేక రకమైన వైఫల్యాలను సరిదిద్దడానికే సమయం పడుతోంది అంటే. ఒకటేసారి మొదట నెల నుండే ప్రభుత్వం కూలిపోతుంది. ప్రభుత్వం ఉండదు అని మాట్లాడుతున్నారు.

నేను మరొక్కసారి తెలియజేస్తున్నాను. గురుకులాల్లో చదువుకుంటున్న ఎనిమిది లక్షల మంది విద్యార్థులకు సభ ద్వారా ధైర్యం ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా సభలోని చర్చ ఫలవంతమై వారికి చేరాలి. దానికి సంబంధించిన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇంతకుముందు హరీష్ రావు గారు మాట్లాడుతూ రెండు, మూడు సూచనలు చేశారు. తప్పకుండా ప్రభుత్వం పాజిటీవ్‌గా తీసుకుంటుంది. మాకేమి అభ్యంతరం లేదు, మేము నెగెటీవ్‌గా మాట్లాడేదే లేదు. కానీ, రాంగ రాంగనే తొడపాశం పెడుతాము, గిచ్చుతామని అన్నీ మాట్లాడుతుంటే ఇక్కడ ఎవరూ ఊరుకోరు. ఇది మంచి పద్ధతి కాదనే మాట మీద్వారా తెలియజేస్తున్నాను.

7.30 రా. | మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు సంజీవరెడ్డి గారు.

శ్రీ పి. సంజీవ రెడ్డి:- అధ్యక్షా, సమయమిచ్చినందుకు ధన్యవాదాలు. నేను విమర్శలు, ప్రతివిమర్శలకు పోదలచుకోలేదు. మా వెనకబడ్డ నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో, నేను గెలవగానే ఎన్నో హాస్టళ్ళు విజిట్ చేయడం జరిగింది. ఎన్నో స్కూళ్ళను విజిట్ చేయడం జరిగింది. కానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అక్కడేదైతే ఉందో, చాలా హీనంగా ఉంది. మా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారు ఏదైతే డెసిషన్ తీసుకున్నారో, అంతకంటే ముందు నేను ఎన్నో హాస్టళ్ళను విజిట్ చేయడం జరిగింది. ఒక స్కూల్‌లో 120

ఫ్యాన్లకు కేవలం 12 ఫ్యాన్లు పనిచేస్తున్నాయి. ఆర్వో ప్లాంట్ పాడై, కనీసం మూడు సంవత్సరాల నుంచి దాని రిపేరుకు గతి లేదు. డైనింగ్ హాల్‌లో నేను భోజనం చేస్తుంటే, ఒక్క ఫ్యాను కూడా అక్కడ లేదు. ఒక్క ట్యూబ్‌లైట్ మాత్రముంది. 8 ట్యూబ్‌లైట్లకు ఒక్కటే ఒక్క ట్యూబ్‌లైట్ ఉందక్కడ. అంటే, ఎంత హీనంగా... నేను చెప్పేదేమంటే, ఇప్పుడిప్పుడు మన ముఖ్యమంత్రి గారి ప్రభుత్వం గతంలో చేసిన తప్పిదాలను అన్నింటినీ రెక్టిఫై చేసి, మంచిగా చేసేవిధంగా చేస్తోంది.

మా నియోజకవర్గానికి సంబంధించి 11 వేల మంది టీచర్లను అపాయింట్ చేసినా కూడా, నియోజకవర్గంలోని స్కూళ్ళలో ఇంకా టీచర్ల కొరత ఉందని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎన్నో గురుకులాలలో కాంట్రాక్ట్ బేసిస్‌లో లెక్చరర్స్‌ని పెట్టుకున్నారు. రెగ్యులర్ టీచర్లు ఇద్దరు ముగ్గురుంటే, కాంట్రాక్ట్ బేసిస్‌లో ఐదారుగురున్నారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అక్కడికి పోతే కూడా ఇద్దరు ముగ్గురే పర్మనెంట్ వాళ్ళున్నారు. మిగిలిన వాళ్ళు కాంట్రాక్ట్ బేసిస్‌పై పనిచేస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్ళలో, ఈవెన్ ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ళలో, ఏ రెసిడెన్షియల్ స్కూలుకు పోయినా అక్కడ కూడా ముగ్గురు నలుగురే పర్మనెంట్ టీచర్లున్నారు. మిగిలినవాళ్ళందరూ కాంట్రాక్ట్ బేసిస్‌పై ఉన్నారు. కాబట్టి అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేదేమంటే, ఈ వెనకబడ్డ ప్రాంతంలో ఇంకా టీచర్ల కొరత ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అయితే అసలే లేదు. (మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్:- గౌరవ మంత్రిగారు, సీతక్క గారూ...

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా..,

శ్రీ గంగుల కమలాకర్:- (మైకు లేకుండా) స్పీకర్ సార్, క్లారిఫికేషన్ కోసం, ఒక్కనిమిషం మైకివ్వండి.

శ్రీమతి డి. అనసూయ:- క్లారిఫికేషన్‌కు తరువాత ఇస్తాం కదా..,

శ్రీ గంగుల కమలాకర్:- (మైకు లేకుండా) స్పీకర్ సార్, ఒక్కనిమిషం...

శ్రీమతి డి.అనసూయ:- అధ్యక్షా..,

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు, ఒక్క నిమిషం..

శ్రీ గంగుల కమలాకర్:- స్పీకర్ సార్, దయచేసి మాకు కూడా రెండు నిమిషాల సమయమివ్వాలి. గురుకులాల మీద.. గౌరవ మంత్రి సీతక్క గారు ప్రవేశపెట్టారు. తమరు సాక్ష్యం. నేను క్లియర్‌గా మెన్షన్ చేశాను. మీ రికార్డులున్నాయి. మీరు మళ్ళీ స్టడీ చేయండి. బి.సి.కి 2014 కన్నా ముందు 19 గురుకులాలు మాత్రమే ఉన్నాయని చెప్పాను. ఇప్పటికీ అదే చెప్తున్నాను. కేసీఆర్ గారు వచ్చిన తరువాత దాన్ని 327కు చేశారని చెప్తున్నాము. అప్పుడు చెప్తున్నా, ఇప్పుడు చెప్తున్నా. తరువాత ఎస్సీకి సంబంధించి చెప్పినా, ఎస్టీకి సంబంధించి చెప్పినా... అధ్యక్షా, నేను చెప్పేది గౌరవ సీతక్క గారికి, మధ్యలో ఈయన్నెవరు లెమ్మనారు?(గౌరవ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని ఉద్దేశించి) ఈయనకి సంబంధమేముంది? అధ్యక్షా. ఈయనకి ఏం సంబంధమున్నది?

(అధికార పక్ష సభ్యుల అభ్యంతరాలతో సభకు తీవ్రమైన అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిస్టర్ గారూ...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- నేను కమలాకర్ గారిని కోరుతున్నాను. మీరు కూడా గతంలో కేబినెట్‌లో పనిచేశారు. any cabinet minister can intervene. మీరు దయచేసి, ఎందుకు? ఆవేశమెందుకు సార్? కేబినెట్ మినిస్టరు సార్, కేబినెట్ మినిస్టరు అతను. మా సహచరులు. Anybody can intervene. హరీష్ రావుగారికీ తెలుసు, మీరు కూడా కేబినెట్‌లో ఉన్నారు. మీరు సలహాలు సూచనలు ఇవ్వాలి గానీ, అదేమి సార్? What is this Sir? ఊరుకోండి సార్.

శ్రీ పొన్నం ప్రభాకర్:- వాళ్ళు రాసిచ్చింది చెప్పాలా అధ్యక్షా. అదే చెప్పాను. పేదోళ్ళు కూడా వస్తారిక్కడికి, మీలాగా డబ్బుల సంచులతోటి రారని చెప్పాను. మాట్లాడకూడదా, సీనియర్ మంత్రిగా చెప్పండి. మీ సభ్యులని కరెక్ట్ చేసుకోండి.

శ్రీ వాకిటి శ్రీహరి (మైకు లేకుండా):- అధ్యక్షా, అవమానం చేయడమే కాదు. నవ్వుతున్నారు. ఇది సరైనది

కాదు అధ్యక్షా. ఒక మంత్రి గారు మాట్లాడుతుంటే, నవ్వడం, వెకిలి మాటలు సరికాదు. ఇంత అవమానపరచడం సరికాదు.

(అధికార పక్ష సభ్యుల అభ్యంతరాలతో సభకు తీవ్రమైన అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– గౌరవ మంత్రి గారు, సీతక్క గారూ..

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలలకు సంబంధించిన షార్ట్ డిస్కషన్‌లో, గురుకులాలు మరియు స్కూల్స్‌కు సంబంధించిన అంశంపై గౌరవ సభ్యులు దాదాపుగా 13 మంది శాసనసభ్యులు చర్చలో పాల్గొనడం జరిగింది. గంగుల కమలాకర్ గారు, యెన్నం శ్రీనివాస రెడ్డి గారు, రాకేష్ రెడ్డి గారు, అక్బరుద్దీన్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, రామ్ చందర్ నాయక్ గారు, పాల్వాయి హరీశ్ బాబు గారు, కుంభం అనీల్ రెడ్డి గారు, రాజేశ్వర రెడ్డి గారు, భూపతి రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ గారు, హరీష్ రావు గారు, సంజీవ రెడ్డి గారు మరియు పొన్నం ప్రభాకర్‌గారు... వీరందరు కూడా మాట్లాడారు. నాయొక్క ఉద్దేశం గానీ, ప్రభుత్వం యొక్క ఉద్దేశం గానీ, వీరందరి యొక్క ఉద్దేశం కూడా... దీనిమీద ఎక్కువ రాజకీయాలు మాట్లాడొద్దనే నేను చాలా సాఫ్ట్‌గానే చర్చ ప్రారంభించడం జరిగింది. కానీ, దాన్ని చాలా వరకు డైవర్ట్ చేయడం జరిగింది.

నేను కూడా నా నోటీసులో ఉన్న విషయాలు సభ్యులడిగిన వాటికి క్లారిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా విద్యాలయాలను అత్యున్నతంగా తీర్చిదిద్దాలనేదే మనందరి భావనగా ఉండాలి. దీనిమీద రాజకీయాలు చేయడం ఎవరికి కూడా తగదని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మన తెలంగాణ బిడ్డలు ఈ దేశంతో, ఈ ప్రపంచంతో పోటీ పడి, ఈ దేశ భవిష్యత్తుని నిర్దేశించే విధంగా వాళ్ళ యొక్క భవిష్యత్తు ఉండాలని దానికి సంబంధించినటువంటి అనేక రూల్స్, రెగ్యులేషన్స్ కావచ్చు ఏది సౌకర్యవంతంగా ఉంటుందో... అది మీరు చెప్తారని నేను అశించాను. కానీ, ఎంతసేపూ అటూ, ఇటూ వెళ్ళడం జరిగింది.

గంగుల కమలాకర్ గారు మాట్లాడుతూ మేము చాలా స్కూళ్ళను ప్రారంభించాం, మీరేం చేయలేదని అన్నారు. నేను ప్రారంభంలోనే చెప్పాను. 1947లో స్వతంత్రం వచ్చేనాటికి మన దగ్గర 12 శాతం అక్షరాస్యత ఉంది. ఆ తరువాత ఇప్పుడు 77 శాతం వరకు వచ్చామని చెప్పాను. రోజు రోజుకూ విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. పెరుగుతున్న జనాభా, సంఖ్యకు అనుగుణంగా, సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను కూడా పెంచవలసిన అవసరముంటుంది. దానికనుగుణంగా, 1971లో పి.వి.నరసింహారావు గారు అప్పుడొక మంచి ఆఫీసర్ అయిన ఎస్.ఆర్.శంకరన్ గారి ఆధ్వర్యంలో..., వారు మా అందరికీ కూడా ఒక ఆదర్శవంతమైన ఆఫీసరు. ఆయన ఆధ్వర్యంలో గురుకులాలను కూడా ఏర్పాటు చేశారు. అంటే, 2014 వరకు 704 గురుకులాలు ఉన్నట్లుగా మా నోటీసులో ఉంది. మీరు వచ్చిన తరువాత కొన్ని పెంచారు. వాస్తవమే. కానీ, మీరు పెంచిన తరువాత 655 గురుకులాలకు స్వంత భవనాలు లేవు. ఇది వాస్తవం. కాబట్టి, మనమిప్పుడు వాటిని నిర్మించుకోవలసిన అవసరముంది. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుకుంటే, మీరైనా, మేమైనా, ఆ గ్యాప్స్, ఆ ల్యాప్స్, ఆ ఇబ్బందులను తొలగించుకోవడానికి అవకాశముంటుంది కాబట్టి, అది మాట్లాడుకుంటే బాగుంటుందని కోరుతున్నాను. ఎస్, నాకొచ్చిన రిపోర్టు ప్రకారం, మా గవర్నమెంట్‌లో కూడా దాదాపుగా 25, 26 మంది పిల్లలు చనిపోవడం జరిగింది. అవి పాము కాటు, తేలు కాటు, విష జ్వరాలు, ట్రైబల్ ఏరియాలలో సెరిబ్రల్ మలేరియా, లేదా ఫుడ్ పాయిజన్‌తో ఒకటి... ఇలా జరిగినాయి. ఇలా జరగొద్దు, ఇది లాస్ట్ కావాలి అని మనం కోరుకోవడం జరుగుతుంది. కానీ, గత గవర్నమెంట్‌లో కూడా మా నాలెడ్జ్‌లో ఉన్న ప్రకారం, 2014 నుండి 2023 డిసెంబరు వరుకు 62 మంది పిల్లల మరణం జరిగింది. మీరు ఇందాక అన్నట్లుగా చాలా స్కూళ్ళలో..., హరీష్ రావు గారు అన్నట్లుగా..., అప్పుడు కూడా ఉంది. పదేళ్ళలో మనం తెలంగాణ తెచ్చుకున్నదే, ప్రత్యేకంగా కాన్‌సన్‌ట్రేట్ చేసి చేయడం కోసం. అయినా కూడా బల్లి

పడ్డది, కప్పు పడ్డది, బొద్దింక పడ్డది, చనిపోయారు... ఇవన్నీ జరిగినాయి. కాబట్టి, ఎక్కడ ఆ లోపం జరుగుతుందో గుర్తించి, దానికి టాస్క్‌ఫోర్స్ గానీ, ఆహార భద్రత కమిటీలు గానీ, డైట్ ఛార్జీలు వంటివి పెంచుకోవడం జరిగింది.

మరి స్పోర్ట్స్ అకాడమీ స్కూళ్ళు కూడా ఎస్సీ గురుకులాల్లో దాదాపు 39 నడుస్తున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ ఏడున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు 20 ఉన్నాయి. ఇందాక మన వాళ్ళు అసలు స్పోర్ట్స్ స్కూల్స్ నడవడం లేదని అడగడం జరిగింది. 66 స్పోర్ట్స్ స్కూల్స్ ఇప్పటి వరకు ఫంక్షనింగ్ సార్. అదేవిధంగా కమలాకర్ గారన్నట్లుగా జగిత్యాలలో టీఆర్ఎస్ స్టార్ట్ చేసింది, టీఆర్ఎస్ ఆధ్వర్యంలో అది క్లోజ్ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ దాన్ని రీఓపెన్ చేసి నడిపిస్తున్నాం. 200ల మంది స్టూడెంట్స్ అక్కడ చదువుతున్నారు. అదేవిధంగా తాండూరు ఆశ్రమ స్కూల్స్‌లో జరిగినటువంటి విషయంలో 13 మందికి కడుపునొప్పితో కూడినటువంటి ఫుడ్ పాయిజన్ జరిగింది. దానిలో వెంటనే వాళ్ళందరినీ కూడా రికవరీ చేయడం జరిగింది. లీలావతి గారికి ఆల్‌రెడీ నిమ్స్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ అందించడం జరిగింది. వారు నిమ్స్ హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు. అక్కడి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. అదేవిధంగా స్పోర్ట్స్‌కు ఎవ్వరూ వెళ్ళడం లేదు, ఎవ్వరూ ఆడడం లేదు, గతంలోనే అడారు అన్నారు. స్పోర్ట్స్‌కు సంబంధించి 12 మంది పిల్లలు ఇంటర్నేషనల్ ఈవెంట్స్‌లో పార్టిసిపేట్ చేయడం జరిగింది.

7.40 రా. అదే విధంగా, 200 మంది విద్యార్థులు నేషనల్ ఈవెంట్స్‌లో కూడా పాల్గొనడం జరిగింది. బీబీనగర్‌లో ప్రైవేట్ బిల్డింగ్ ఉండేది. ప్రైవేటు బిల్డింగ్‌లల్లో ఉండడంతోటి ఓనర్స్ అడిగిన రెంట్లనే ఇవ్వాలని ఇలా రకరకాల ఇబ్బందులు ఉండడం వల్ల దానిని షిఫ్ట్ చేసి జగద్గిరిగుట్టలో 340 మంది విద్యార్థులతో నడపడం జరుగుతోంది. నా ప్రాంతంలో కూడా అలాంటి ఇబ్బందులు ఫేస్ చేయడం జరిగింది. అట్లా చాలా గురుకులాలు ఇతర ప్రాంతాలలో నడుస్తున్నాయి. ములుగులో ఉండే స్కూల్స్ హన్మకొండలో నడుస్తున్నాయి. ఇంకొక దగ్గర ఉండే స్కూల్స్ ఇంకొక జిల్లాలో నడుస్తున్నాయి. ఎందుకంటే, సొంత మౌలిక సదుపాయాలు, భవనాలు లేకపోవడం మూలంగా ఇలా జరుగుతున్నాయి.

అదేవిధంగా, లీలావతికిసంబంధించి చెప్పడం జరిగింది. శైలజ గురించి హరీష్ రావుగారు చెప్పారు. అసిఫాబాద్ జిల్లాలోని గురుకులంలో చాలా మందికి ఫుడ్ పాయిజన్ అయింది. శైలజ దసరాకు ముందు కూడా ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక ట్రీట్‌మెంట్ తీసుకొవడం జరిగింది. ఆమె కేస్ షీట్ కూడా ఉంది. మేము కూడా మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రిలో ఈ ఫుడ్ పాయిజన్ అయిన తరువాత ట్రీట్‌మెంట్ ఇచ్చి అక్కడి నుంచి మళ్ళీ ఇక్కడికి షిఫ్ట్ చేసినాం. షిఫ్ట్ చేసిన కొద్దిరోజుల్లో బాగానే రికవరీ అవుతోందని చెప్పారు. తరువాత మళ్ళీ కార్డియాక్ అరెస్ట్ అయిందని, దానితో కొంచెం ఇబ్బందయిందని కూడా చెప్పడం జరిగింది. కానీ, 12 లక్షల రూపాయలు ఆ విద్యార్థిని బ్రతికించుకోవడం కోసం ఖర్చు పెట్టడం జరిగింది. ఎక్కడా కూడా నిర్లక్ష్యం జరుగలేదు. అటు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి, సి.యం.ఒ. ఆఫీస్ నుంచి కూడా సి.యంగారు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేశారు. అదే విధంగా, నేను వెళ్లాలనుకున్న రోజు వారు ICU లో ఉన్నందున నాకు పర్మిషన్ ఇవ్వలేదు. తరువాత మా పొన్నం ప్రభాకర్‌గారు, సురేఖ అక్కగారు, మా దామోదర్ రాజనర్సింహన్నగారైతే రెగ్యులర్‌గా ఆ 25 రోజులు ఎప్పటికప్పుడు కో-ఆర్డినేషన్ చేసి మంచి ట్రీట్‌మెంట్ అందించడం కోసం ప్రయత్నించడం జరిగింది. కానీ, దురదృష్టవశాత్తు చనిపోయారు. చనిపోయిన తరువాత గతంలో ఎక్కడ కూడా ప్రొవిజన్ లేకపోయినా కానీ ఇప్పుడు మా తరఫున రూ.3 లక్షలు, మొన్ననే శైలజ కుటుంబంలోని ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం, ఒక ఇందిరిమ్మ ఇల్లును కూడా పెట్టివ్వడం జరిగింది. అది తప్పకుండా మా వాళ్ళు వారికి అందజేశారు. కాబట్టి, అది కూడా గమనంలో పెట్టుకోవాలని కోరుతూ ఉన్నాం.

హెల్త్‌కమాండ్ కంట్రోల్ సిస్టమ్ కూడా ఈ మధ్య కాలంలో నేనే పోయి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి గురుకులాలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఆశ్రమ స్కూల్స్‌లల్లో ఏఎన్ఎంలను కూడా పెట్టుకోవడం జరిగింది. వారెప్పడికప్పుడు వైద్యం కూడా చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎస్టీ ఆశ్రమ స్కూల్స్, ఎస్టీ గురుకులాలుగా గత ప్రభుత్వం మార్చినారు. కానీ, వాటిని కన్వర్ట్ చేయలేకపోయారు. బిల్డింగ్స్ లేవు. రెగ్యులర్ స్టాఫ్ కూడా లేకపోవడంతోటి అవన్నీ కూడా ఇప్పుడు మళ్ళీ వాటన్నింటినీ సరి చేసి, 35 గిరిజన గురుకులాలు అద్దె భవనాలలో ఉన్న మాట వాస్తవం. మీరు కన్వర్ట్ చేసినప్పటికీ సొంత భవనాలు లేవు. వాటికి పూర్తి స్థాయి స్టాఫ్‌ను అందించలేకపోయారు. అవన్నీ కూడా మొన్నటిసారి మేము పూర్తి చేయడం జరిగింది. అదే విధంగా, గురుకులాల నుండి ఈ సంవత్సరం IIT కి గానీ, NEET కి గానీ వెళ్ళలేదని అన్నారు. NIIT, IIIT లో 135 మంది ఎస్సీ గురుకులాల నుండి సెలెక్ట్ అయ్యారు.

అదే విధంగా, మెడికల్ ఎడ్యుకేషన్‌కు 187 మంది సెలక్ట్ అయ్యారు. IIIT లో 10 మంది వెళ్ళడం జరిగింది. Fashion Technologyకి సంబంధించి 29 మందిని సెలక్ట్ చేయడం జరిగింది. అందుకనే, సభ్యులు కొంచెం మాట్లాడేటప్పుడు వివరాలు తీసుకొచ్చుకుంటే బాగుంటుంది సార్. అదే విధంగా, ఏకలవ్య స్కూల్స్ కూడా గత ప్రభుత్వం 1997-1998 నుండే స్టార్ట్ చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో కూడా కొన్ని ఇవ్వడం జరిగింది. తప్పకుండా అవన్నీ సక్రమంగా నిర్వహించుకోవల్సిన బాధ్యత మన మీదుంది.

అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ, పెంచిన ధరల్లో డైట్‌కు తక్కువుంది, కాస్మాటిక్స్‌కు ఎక్కువుందన్నారు. ఇందులో కాస్మాటిక్స్‌కు సంబంధించి మనం డైరెక్ట్‌గా కొనాల్సిందే. ఫుడ్‌కు సంబంధించి మన ప్రభుత్వం రైస్‌కు ఏమీ వాళ్ళ మీద డబ్బులు వేయడం లేదు. 9 నుంచి 10వ తరగతికి పెంచిన ధర రూ.11.79 పైసలు, గుడ్డు ధరతోబాటు రాష్ట్రం ఇస్తుంది. 1 నుండి 8వ తరగతి వరకు గుడ్డు ధర ప్రత్యేకంగా అదనంగా ఇస్తున్నాం. ఇప్పుడు గుడ్డు ధరని రూ. 6/- పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆలోచనలో ఉంది. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌కు సంబంధించి మూడు స్కూల్ బిల్డింగ్స్‌ను ఓనర్స్ లాక్ చేయడం జరిగింది. అట్టి బిల్డింగ్‌లను అదే రోజు మళ్ళీ ఓపెన్ చేసి లాక్ చేసిన వాళ్ళ మీద చర్యలు తీసుకొని, ఆ మైనారిటీ స్కూల్స్‌ను రన్ చేయడం జరుగుతుంది. డైట్ ప్లాన్ అనేది కార్బొహైడ్రేట్, ప్రొటీన్ మరియు కొవ్వు పదార్థాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని తయారు చేయడం జరిగింది, రూ. 52.50 పైసలు పర్ హెడ్. బియ్యం ఉచితంగా ఇస్తా ఉన్నాం కాబట్టి, డైట్ ఛార్జెస్ తక్కువ అనిపిస్తుంది. కానీ, కాస్మాటిక్ ఛార్జెస్ బయటి దేశాల నుంచి import చేసుకునే ఐటమ్స్ ఉంటాయి కాబట్టి ఆ కాస్మాటిక్ ఛార్జెస్ 16 ఏండ్ల నుంచి పెంచుకోలేదు. కాబట్టి అది 200 శాతం పెంచడం జరిగింది. 8 ఏండ్ల క్రితం డైట్ ఛార్జెస్ మనం పెంచుకున్నాం. ఇప్పుడు మళ్ళీ 40 శాతం పెంచడం జరిగింది. కాబట్టి, పెరిగిన ధరలను, ఇప్పుడున్న రేట్లను దృష్టిలో పెట్టుకొనే ఈ డైట్ పెంచడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాం. అక్బరుద్దీన్‌గారు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 500 ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగున్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ మూలంగా బ్యాక్‌లాగ్‌లో మిగిలిపోయినాయి. దీనిపై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని తొందరలోనే డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని సోదరుడు అక్బరుద్దీన్‌గారికి తెలియజేస్తున్నాం.

అదే విధంగా, స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ క్రింద మూడు స్పోర్ట్స్ స్కూల్స్ రన్ అవుతున్నాయి. ఒకటి, స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్, హైదరాబాదులో, రెండవది స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్, మూడవది స్పోర్ట్స్ స్కూల్, అదిలాబాద్‌లో రన్ అవుతా ఉన్నాయి. టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి డిఎస్సీ ద్వారా ఆగస్టు, 2024లో కండక్ట్ చేయడం జరిగింది. దానిలో టీచర్స్ 11,062 పోస్టులను మనం నోటిఫికేషన్ ఇస్తే 10,006 మంది టీచర్లు జాయిన్ అయ్యారు. ఎవరూ రాలేదని అక్బరుద్దీన్‌గారన్నారు. 10,006 మంది టీచర్లు on dutyలో ఉన్నారు. రెండు, మూడు రకాల పరీక్షలు పెట్టడంతోటి

వాళ్ళు వేరే ఛాన్స్ తీసుకొని అటు వెళ్ళడం జరిగింది. అలాగే, చంచల్‌గూడా డిగ్రీ కాలేజికి సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉందని సభ్యులు చెప్పారు. తప్పకుండా తొందరలోనే క్లియర్ చేస్తాం.

అంగన్‌వాడీలకి సంబంధించి కూడా సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొని మేము ఇదివరకే అంగన్‌వాడీ టీచర్లకు సంబంధించి మా మ్యానిఫెస్టోలో ఉంది, ఖచ్చితంగా మాట ప్రకారం నిలబెట్టుకుంటామని తెలియజేస్తున్నాం. అదే విధంగా, మా సోదరుడు రాకేష్ రెడ్డిగారు ఆర్మూర్‌లో పాఠశాలలంతా ఏమీ పని చేయడం లేదని చెప్పారు. 755 పాఠశాలలున్నాయి. అన్ని పాఠశాలల్లో మేమీమధ్య కాలంలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులను చేపట్టడం జరిగింది. 45 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఆర్మూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి పాఠశాలలో కూడా మౌలిక వసతుల కల్పన క్రింద మరుగుదొడ్లు, ఇవన్నీ పూర్తి చేయడం జరిగింది. ఆ నియోజకవర్గానికి 45 కోట్ల రూపాయలు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఖర్చుపెట్టడం జరిగింది.

అదే విధంగా, హరీష్ రావు గారు కోడిగుడ్ల బిల్లులకు సంబంధించి రూ.55 కోట్లు, VRO వాటి గురించి అడిగారు. ఇదివరకే మేమిచ్చేసినాము. ఇది కూడా మేము మాట్లాడినాకనే ఇచ్చారని మీరు అనుకోవద్దు. బిల్ అనేది continuous process. డెవలప్‌మెంట్ ఎలాగైతే నిరంతరంగా జరిపిస్తామో, బిల్లులు కూడా అదే విధంగా జరుగుతుంది. సభ్యులు మేము అడుగగానే ఇచ్చామని అంటున్నారు, అడుగగానే ఎలా వస్తుంది? దానికొక ఆర్థిక శాఖ, ఒక కార్యదర్శి, బిల్స్ రాయడం జరగాలి కదా? కాబట్టి...

శ్రీ టి. హరీష్ రావు:- క్రెడిట్ అంతా సీతక్కకే. (మైక్ లేకుండా)

శ్రీమతి డి. అనసూయ:- నాకేం వద్దు, పిల్లలకు మంచి జరిగితే సరిపోతుంది అధ్యక్షా. అదే విధంగా ఈరోజు 55 కోట్ల రూపాయలు కూడా రిలీజ్ చేయడం జరిగింది. మిడ్ డే మీల్స్ బిల్లులను నవంబర్, 2024 వరకు ఇవ్వడం జరిగింది. ఇంకా రెండు నెలలు ఇవ్వాల్సి ఉన్నాయి. తప్పకుండా అవి కూడా గ్రీన్ ఛానల్ ద్వారా ఇవ్వాలని డిసైడ్ చేసుకోవడం జరిగింది. ఆ పద్ధతిలోనే కోడి గుడ్లుగానీ, బిల్లులకు సంబంధించి, మిడ్ డే మీల్స్‌కు సంబంధించి కానీ, తప్పకుండా చెల్లించడం జరుగుతుంది. మీరొచ్చిన తరువాతనే అటూ, ఇటు చేశారు కానీ, గతంలో గ్రీన్ ఛానల్ ద్వారానే నడిచింది. మధ్యలో చాలా బిల్లులు ఆగిపోవడం జరిగింది.

పెద్దలు గౌరవనీయులు కూనంనేని సాంబశివరావుగారు కూడా ఉపాధ్యాయుల నియామకం తరువాత రేషియో పెరగడం లేదు, విద్యార్థుల నిష్పత్తి తక్కువ ఉందన్నారు. కానీ, విద్యార్థుల యొక్క నిష్పత్తి ఈరోజు మెరుగ్గా ఉంది. ఎందుకంటే, 1:16 ప్రకారంగా ఉందిప్పుడు. రూల్స్ ప్రకారం 1:30 ఉండాలి. కానీ 16 వరకు మేమున్నాం. తొందరలోనే మిగతాది కూడా రీచ్ అవుతాం.

7.50 రా. టీచర్లు మొన్నమొన్ననే విధుల్లోకి చేరారు కాబట్టి, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది. అదేవిధంగా పాల్వాయి హరీష్‌గారు మాట్లాడుతూ మిడ్ డే మీల్స్ పథకం మొత్తం సెంట్రల్ ఫండ్ అని చెప్పారు. కానీ ఈ మిడ్ డే మీల్స్ పథకంలో స్టేట్ ఫండ్ ద్వారా 100% ఎగ్ కాస్ట్ పూర్తిగా రాష్ట్రమే భరిస్తుంది. రాగిజావ కూడా 25% రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే 75% సత్య సాయి ట్రస్టు నుండి సి.ఎస్.ఆర్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది అధ్యక్షా. హెల్పర్లు, వంటచేసే మహిళలకు ఇచ్చే జీతభత్యాలలో కేంద్రం రూ. 600 ఇస్తే, రాష్ట్రప్రభుత్వం రూ. 2400 అంటే మొత్తం కలిపి రూ. 3000. వారి జీతభత్యాలల్లో కేంద్ర ప్రభుత్వం రూ. 600/- రాష్ట్ర ప్రభుత్వం రూ. 2400/- మొత్తం రూ. 3000/-లు మిడ్ డే మీల్స్ పథకం ద్వారా వంటచేసే మహిళలకు ఇస్తుంది.

సైనిక్ స్కూల్స్ ఇచ్చాము అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్క సైనిక్ స్కూల్ కూడా లేదు. ఇప్పుడైనా దయచేసి ఉత్తర తెలంగాణాకు ఒకటి, దక్షిణ తెలంగాణకు ఒకటి, హైద్రాబాదుకు ఒకటి తీసుకొచ్చే విధంగా మా గౌరవ సభ్యులు,

సోదరులు, బీజేపి ఎం.పిలు, ఎం.ఎల్.ఎలు ప్రయత్నించాలని కోరుతున్నాము.

హరీష్‌రావుగారు గతంలో మెయింటెనెన్స్ ఇచ్చాము అన్నారు. కానీ అదైతే ఇప్పటివరకు రాలేదు. ఒక్కసారి చెక్‌చేసుకోవాలని వారిని కోరుతున్నాను. డైట్ బిల్లులు చాలా రోజుల నుంచీ పెండింగులోనే ఉన్నాయి. అప్పుడు ఉన్నాయి కాబట్టి ఇప్పుడు మేము ఉంచుతాము అనడంలేదు. ఆర్థిక పరిస్థితి.. మేము అధికారంలోకి వచ్చిన తరువాత బిల్లుల క్లియరెన్సు ఇవన్నీ కూడా ఇప్పుడే ఒక దారిలో పడుతున్నాయి కాబట్టి ఖచ్చితంగా పిల్లలకు సంబంధించిన బిల్లులు పెండింగులో ఉంచకుండా క్లియర్ చేసే విధంగా ఎప్పటికప్పుడు ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అదేవిధంగా సి.ఆర్.టిల కోసం గతంలో కూడా నేను ఇదే అసెంబ్లీలో మాట్లాడాను. ఆరు నెలలు, ఏడు నెలలు పెండింగు ఉంటే మొన్ననే మా ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ గారికి చెప్పడం జరిగింది. వారు ప్రాసెస్‌లో పెట్టారు. తప్పకుండా తొందరలోనే తీసుకుంటాము. సి.ఆర్.టిల రెగ్యులరైజేషన్ కూడా నియమనిబంధనల మేరకు తప్పకుండా జరుగుతుందని తెలియజేస్తున్నాను.

సర్వేల్ స్కూలుకు సంబంధించి, అది ఆయిల్ కాదు. లైన్‌లో ఉండి ఆయన జావ పట్టుకుంటుంటే జావ కాలుమీద పడి కాలిపోయింది. రాగిజావ పట్టుకుంటుంటే కాలింది. ఇప్పుడు దానిమీద పూర్తి స్థాయిలో అక్కడ ఉన్న డి.ఇ.ఓ గారు విచారణ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

చాలా మంది సభ్యులు చాలా మాట్లాడారు అధ్యక్షా. మెడికల్ కాలేజీల గురించి మాట్లాడారు. మెడికల్ కాలేజీలకు జి.ఓలు ఇచ్చారు కానీ, ఆ పోస్టులను క్లియరు చేయలేదు. మొన్న మా దామోదర్ రాజనర్సింహ గారు, సి.ఎం గారు ఢిల్లీతో కొట్లాడి అవన్నీ కూడా తీసుకువచ్చారు. సిటీలల్లో 20,30 ఏళ్ళ నుంచి ఉన్నటువంటి ప్రొఫెసర్లను మారుమూల ప్రాంతాలకు ఆసిఫాబాద్ లాంటి ప్రాంతాలకు మీరు పంపించారు కానీ అక్కడ పోస్టులు లేవు. ఫ్యాకల్టీ లేకపోవడంతో ఇక్కడ నుంచి పిట్ట చేస్తే మళ్ళీ మీ పత్రికలే, మీరే మొత్తం సీనియర్లను పట్టుకుపోయి అడవి ఏరియాలో వేశారు అంటున్నారు. మరి అడవి ఏరియాలల్లో ఎవరు చేయాలి? అక్కడే ఎక్కువ రోగాలు వస్తున్నాయి గదా! కాబట్టి నిజంగా సి.ఎం గారికి, దామోదర రాజనర్సింహ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు సార్. గత ప్రభుత్వంలో జి.ఓ ఇచ్చారు కానీ ములుగులో ఏ పోస్టు ఫిలప్ కాలేదు ఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదు. అది ఉంటదా, పోతదా అనుకున్నాం కానీ అంతిమంగా కొట్లాడి, తీసుకొచ్చి ఫుల్ స్టాఫ్‌ని ఇచ్చి ఈరోజు మెడికల్ కాలెజీతో పాటూ 16 నర్సింగ్ కాలేజీలను కూడా ఇచ్చినందుకు సి.ఎం గారికి, దామోదర రాజనర్సింహ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము సార్.

గౌరవనీయ అక్బరుద్దీన్‌గారు 2014వ సంవత్సరం నుంచీ గురుకులాలను ఆడిట్ చేయాలి అని అడగడం జరిగింది. తప్పకుండా మా అధికారులను ఆదేశించి ఎవరు తప్పుచేసినా, ఎక్కడ రూపాయి మిస్‌యూజ్ చేసినా దాన్ని రికవరీ చేస్తాము. ఆడిట్ చేసే విధంగా ఆదేశించడం జరుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఈరోజు చాలా మంది సభ్యులు మంచి లక్ష్యంతో ఈ సబ్జెక్టు మీద ఇంటరాక్ట్ అవడం జరిగింది. అందరి లక్ష్యం, అందరి ఆశయం.. చిన్న పిల్లలు దేవుళ్లతో సమానం అనుకుంటాము. హాస్టళ్ళలో ఉండేటువంటి పిల్లలు.. కాబట్టి వాళ్ళమీద రాజకీయాలు లేదా కుట్ర రాజకీయాలు ఎవరూ చేయకూడదు. ఖచ్చితంగా దేవుణ్ణి నమ్మే వాళ్ళు, లేదా ఈ దేశం భవిష్యత్తు బాగుండలి అనుకునే వాళ్ళు పిల్లలకు ఎక్కడ ఏ అవసరం ఉన్నా మానవతా దృక్పథంతో సూచనలు, సలహాలతోపాటూ వారి అవసరాలను తీర్చగలిగేవిధంగా చొరవ తీసుకోవాలని కోరుతున్నాము అధ్యక్షా.

ఇంకా చాలా మంది సభ్యులు వివిధ అంశాలను మా దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే కమిటీలో అవన్నీ చర్చిస్తాము. విద్యాశాఖకు మురళీ అనే ఒక రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ ఆఫీసరుని విద్యాకమీషన్ ఛైర్ పర్సన్‌గా నియమించడం జరిగింది. వారి ఆధ్వర్యంలో ఇంకా మెరుగైన నిర్ణయాలు

తీసుకుంటూ ఖచ్చితంగా.. నాకు కూడా కోపం ఉంది.. ఎందుకంటే కొన్నిసార్లు కొంతమంది అధికారులకు కొంత భయం లేదు అనిపిస్తుంది. ఇన్ని జరుగతావుంటే, వాళ్లెనా కొంత చొరవ తీసుకోవడం, కొద్దిగా క్రమశిక్షణతో పనిచేయడం.. తరువాత ఫుడ్ కూడా.. ఎవరైతే సప్లైదారులు ఉన్నారో చాలా సంవత్సరాల నుంచీ ఒకరిద్దరే ఫుడ్‌ని సప్లై చేస్తున్నారు. బయటనుంచి హాస్టళ్లకు వచ్చే ఫుడ్, ఆ ముడిసరుకు ఏదైతే ఉందో దాన్ని కొంతమందే సప్లై చేయడానికి ఫిక్స్ అయిపోయారు. వాళ్లమీద కూడా నిఘా పెట్టాలి. హాస్టళ్ళలో ఈ కమిటీలు ఖచ్చితంగా యాక్టివ్‌గా పనిచేయాలి. అవసరమైతే సర్వీసునుంచి తొలగించాలి. ఇది నా పర్సనల్ ఒపీనియన్ సార్. ఖచ్చితంగా చేయాలి. వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. ఎందుకంటే పిల్లలకు సంబంధించింది కాబట్టి క్రిమినల్ కేసులు పెట్టాలి..

శ్రీ డి. శ్రీధర్ బాబు:– చేస్తామని చెప్పండి.

శ్రీమతి డి. అనసూయ:– ఓకే. చేస్తాము. మా శ్రీధర్‌బాబుగారు చెప్పడం జరిగింది కాబట్టి తప్పకుండా చేస్తాము. ఈ కమిటీలన్నీ కూడా ఎప్పటికప్పుడు విజిట్ చేస్తాము. ఇప్పుడు మాట్లాడుతుంటే కూడా అక్కడొకటి ఇక్కడొకటి జరిగిందని తెలుస్తుంది. అంటే భయం ఉండాలి, భక్తి ఉండాలి, బాధ్యత ఉండాలి. భయం, భక్తి, బాధ్యత ఇవన్నీ మీకుండాలి మాకుండాలి, మన దగ్గర పనిచేసే సిబ్బందికి ఉండాలి. ముడిసరుకు తీసుకువచ్చి హాస్టళ్ళకు సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా మానవత్వంతో మంచి నాణ్యతతో కూడుకున్న వాటిని ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాబట్టి విద్యాలయాలను గొప్పగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం కృషిచేయాలని మీ అందరికి అప్పీల్ చేస్తూ మిగతా సభ్యులు ఎవరైనా చెప్పి ఉంటే , వాటికి రిప్లై రాకుంటే ఖచ్చితంగా మళ్లీ వేరే రూపంలో రిప్లై చేయడం జరుగుతుందని తెలియజేస్తూ ధన్యవాదాలు. నమస్కారం.

MR.SPEAKER:- Short Discussion on "Providing of infrastructure facilities in Gurukulams and Government Schools" is completed.

GOVERNMENT BILL:

THE TELANGANA PAYMENT OF SALARIES AND PENSION AND REMOVAL OF DISQUALIFICATIONS (AMENDMENT) BILL, 2024.

MR. SPEAKER:- Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for leave to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce The Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs to move the motion for taking into consideration of The Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That The Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024 be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. I request the Minister for Legislative Affairs to explain about the Bill.

8.00 రా. **శ్రీ డి. శ్రీధర్‌బాబు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియజేస్తా ఉన్నా. ఇది "Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024". మన తెలంగాణ Adoption of 2014కి సంబంధించిన చిన్న సవరణ అధ్యక్షా. ఆ సవరణలో భాగంగా ఈరోజు ప్రభుత్వం పౌరుల అవసరాలకు అనుగుణంగా మరియు ప్రభుత్వ నిర్దిష్ట అవసరాలు, లక్ష్యాలపై ఆధారపడి అత్యుత్తమమైన, ప్రభావవంతమైన మరియు ప్రతిస్పందించే విధానపరమైన నిర్ణయాలను రూపొందించుటకు, సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను మెరుగ్గా అమలుపరచుటకు వివిధ రంగాలనుండి, వివిధ నేపథ్యం కలిగిన ప్రభుత్వ సలహాదారులుగా నియమించుటకు నిర్ణయం చేయడం జరిగింది. ప్రభుత్వం తెలంగాణ జీతం మరియు పింఛన్ల అనర్హతల తొలగింపు 1953,1954 లోని రెండవ చట్టం యొక్క సంబంధిత నిబంధనలను శాసనము ద్వారా సవరించుటకు ఈ రోజు అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నాము. చాలా చిన్న సవరణ. ఇంతకు పూర్వం కూడా అనేక సందర్భాలలో తీసుకురావడం జరిగింది. నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నా. ఇదొక చిన్న సవరణ. అందరూ ఆమోదించాలని వారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి, పెద్దలు శ్రీధర్‌బాబు గారు ప్రవేశపెట్టిన బిల్లుకు సంపూర్ణమైన మద్దతు ఇస్తూ, రెండు,మూడు సూచనలు. ఎందుకంటే ఇది ఎంప్లాయీస్‌కి సంబంధించిన ఇష్యూ కనుక మీ ద్వారా వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. రెండే నిమిషాల్లో ముగిస్తాను. దయచేసి ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగులు అనేక ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ డిఏలు తొందరగా ఇవ్వాలని,అదే విధంగా పిఆర్‌సి కూడా ఆరు నెలల్లో ఇస్తామని చెప్పాం. ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ పిఆర్‌సిని ఉద్యోగులకు అందించి, నిజంగా వాళ్లు కూడా పండుగ చేసుకునేటట్లు చేయాలని కోరుతున్నాను అధ్యక్షా.

ఎంప్లాయీస్ హెల్త్ స్కీం ఒకటి. వాళ్ల కోరిక మేరకు మేము గత ప్రభుత్వంలో, నేను హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు నిర్ణయం తీసుకున్నాం. ఆ ఎంప్లాయీస్ హెల్త్ స్కీం అన్‌లిమిటెడ్‌గా చేసేటట్లు, వాళ్లు కూడా వన్ పర్సెంటు కంట్రిబ్యూషన్ ఇస్తామంటున్నారు. వాళ్ల జీతంలో వన్ పర్సెంట్ ఇస్తామంటున్నారు కాబట్టి, వాళ్లకు మంచి వైద్యం వస్తుందని కోరారు. కాబట్టి దయచేసి వాళ్ల కంట్రిబ్యూషన్‌ను తీసుకుని అమలు చేయండి. అందుకు రూల్స్ కూడా మేము ఫ్రేమ్ చేశాము. దానిని అమలులోకి తేవాలని మీ ద్వారా వారిని కోరుతూ, అలాగే రిటైర్డ్ ఉద్యోగులు తమ పెన్షన్ బెనిఫిట్స్ రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతా ఉన్నారు. చాలామంది హైకోర్టుకి వెళ్లి ఆర్డర్లు తెచ్చుకునే పరిస్థితి వస్తున్నది కనుక వారికి రావలసిన బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ, ధన్యవాదాలు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరీష్‌రావుగారు ఉద్యోగులకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఆవిషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాము. This is with regard to specially MLAs and MLCs కి సంబంధించిన అంశం. వారు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాము. Now, I thank all the Members for concurring with us.

MR.SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs to move the Motion for consideration of the Bill.

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024" be taken into consideration."

MR.SPEAKER:- The question is:

"That the Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024" be taken into consideration."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is considered.

CLAUSES-2 AND 3, CLAUSE-1 ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the clauses to vote.

There are no amendments to Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That those who are for Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title, Please, say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it

Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill.

I shall now request the Minister for Legislative Affairs to move the Motion for passing the Bill.

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024" be passed.

MR.SPEAKER:- Motion moved. The question is :

"That the Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2024" be passed.

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it

The Motion is carried and the Bill is passed.

Now, the House is adjourned to meet again tomorrow at 10:00 A.M. on Thursday, the 19th December, 2024.

(Then, the House adjourned at 8:05 P.M. to meet again at 10:00 A.M. on Thursday, the 19th December, 2024.)

" Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."